ج ٢٠٠٩٦٦

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Twenty Sixth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday the 6th July 1967*

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### ABOLITION OF CONTROLS AND RATIONING

241—

*54-1 Q -Sarvasri S Jagannadham (Narasannapeta) N Ramulu (Tekkali) T Satyanarayana (Srikakulam) Y Venkata Rao (Vemur) M. Ch. Nagiah (Prathipadu) T C Rajan — Will the hon Minister for Revenue and Civil Supplies be pleased to state

(a) whether the State of Andhra Pradesh is contemplating to abolish controls and rationing in the State ;

(b) whether the Government have instructed the Collectors of various districts in the State to procure paddy from the ryots, and

(c) if so, whether a copy of the communication given to the Collectors be placed on the Table of the House ?

The Minister for Revenue (Sri V B. Raju) - (a) No, Sir.

(b) Collectors have been instructed to requisition paddy from big producers when necessary.

(c) A copy of the instructions is placed on the Table of the House,

### STATEMENT LAID ON THE TABLE

GOVERNMENT MEMO NO. 1496/C S,I/67-1 DATED 14TH APRIL, 1967 PLACED ON THE TABLE OF THE HOUSE-VIDE-ANSWER TO CLAUSE (C) OF L A Q No 241

Sub Civil Supplies - Paddy - Requisitioning of paddy stocks from big producers - Instructions - Issued

The Government have decided that paddy should be requisitioned from big producers in the state when necessary in order to meet the rice requirements of the State and that there should be,

however, no harassment of small producers under any circumstances Great care should be taken in this regard, and also to avoid requisitioning any quantity of paddy/rice from producers which is bonafide needed by them for domestic or agricultural purposes. The District Collectors are, therefore, requested to keep in view the above instructions and take necessary action for requisitioning paddy stocks from big producers under the provisions of clause 4 (1) of the Andhra Pradesh Paddy and Rice (Declaration and Requisitioning of stocks) Order, 1966,

2 The District Collectors are also requested to issue suitable instructions to their subordinate officers in the matter

శ్రీ టి సత్యనారాయణ:—ఇప్పుడు ఆంధ్ర స్టేటు surplus State అని ఒప్పుకొంటూ, మరి ఈ controls ఉండడంలో అంతర్యం ఏమిటి? Is it the policy of the Government to introduce controls irrespective of production?

శ్రీ వి బి రాజు —అధ్యక్షా, నిన్ననే, debate సందర్భంలో demand మీద మనవి చేశాను, Surplus State అయినప్పటికీ, ఈ surplus అనేది కొన్ని districts లో ఉన్నది ఇతర districts లో లేదు, deficit pockets ఉన్నాయి. తరువాత, procurement చేసి బయట రాష్ట్రాలకు పంపించవలసినటువంటి బాధ్యత state కు ఉన్నది, central pool కు ఈ కారణాలవల్ల procurement చేయాలి. Procurement చేసేటప్పుడు controls ఉండాలి Controls ఉంటే, movement control తప్పకుండా ఉండాలి. Price control తప్పకుండా ఉండాలి.

శ్రీ బి హెచ్ విజయకుమార్ రాజు (భీమవరం) —అధ్యక్షా, ఈ procure చేసేటప్పుడు గ్రామాలలో అక్కుళ్ల ధాన్యం, local labour [illegible] అక్కడ ఉన్నటువంటి పెద్ద రైతులకు ఇస్తూ ఉంటారు [illegible] procure చేయడంలో వారికి ఇవ్వడానికి లేకపోతే actual గా అక్కడ labour కు తిండి ఉండదు అందుచేత procure చేసేటప్పుడు తనిఖీ చేసేవాళ్లకు ఉండేటట్లు చూస్తారా ప్రభుత్వము?

శ్రీ వి. బి రాజు:—అక్కుళ్ల విషయంలో, Akkullu have gone under-ground. అందుచేత దాని విషయంలో ఇబ్బంది ఉన్నది. Second crop procurement ఉన్నది. మరి Collectors వాళ్ల జిల్లాలో ఎంత అవసరమో, గ్రామాలలో ఎక్కడెక్కడ ఎంతెంత అవసరమో కనుకొని అక్కడ సరఫరా ఏర్పాటుకోసం district లో buffer stocks కోసం ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి(లక్కిరెడ్డిపల్లి) —అధ్యక్షా, రాయచోటి తాలూకాలో, ఈ second crop ధాన్యం ఎక్కువగా నిలువ అయిపోయిందని ప[illegible] తెలిసిఉంది. అందుకు ఆక్కడ చర్యలు ఏమి తీసుకొన్నారు [illegible] పడిపోయింది. గవర్నమెంటు [illegible] అమ్మే ధరకంటె కూడా ఎక్కువపడిపోయింది. [illegible] ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా?

శ్రీ వి. బి. రాజు:—ఇప్పుడు Food Corporation వారికి చెప్పామండి, బియ్యమేకాదు వడ్లు కూడా తీసుకొమ్మని. ఎక్కడైతే మిల్లు లేవో,

boiled rice mills కూడా లేవో, అక్కడ paddy procure చేసి paddy ని export చేయవలసిందని లేకపోతే mills ఉన్నచోటికి పంపించవలెనని, ప్రతిచోట agents ను ఏర్పాటుచేయవలెనని కూడా Food Corporationకు చెప్పాము. అది ఏర్పాటు అవుతున్నదండి.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) — ఇక్కడ మనకు order ఒకటి పెట్టారు "requisitioning of paddy stocks" అని. చిన్న రైతుల దగ్గర నుంచి తీసుకోకూడదని అన్నారు. పెద్ద రైతుల దగ్గర caution ఉపయోగించి చేయాలని అన్నారు. అసలు మనది rationing రాష్ట్రమా, de-rationing రాష్ట్రమా? ఏది అసలు మన policy? హైదరాబాదు, విశాఖపట్నం ఇట్లాంటి ప్రాంతాలలో rationing ఉన్నది, ఇతర ప్రాంతాలలో అసలు rationing లేదు కనుక అసలు policy ఏమిటి. మీ ఉత్తరువు యొక్క ఉద్దేశం ఏమిటి?

శ్రీ వి. బి రాజు:—దీనికి ఏమీ rigid line లేదండి ఇట్లాగే ఉండాలి లేకపోతే అట్లాగే ఉండాలని. Two-extremes ఏమీ లేవు ఇటు right, అటు left అని. There is a middle of the road also అటువంటి పరిస్థితులలో, procurement ఎవరి దగ్గర ఎక్కువ ఉన్నదో, 50 క్వింటాల్సుకంటె, వారి దగ్గర తీసుకోవాలని, రైతుల యొక్క అవసరాలు local అవసరాలకు వదలిపెట్టాలని అందుకని procurement అంటె [illegible] వారి దగ్గర పట్టుకొని తీసుకోవడంకాదు. రెండవది, density అంటె. ఎక్కడైతే urban density non-producing population density ఎక్కువగా ఉన్నదో, purchasing power ఎక్కడ ఎక్కువగా ఉన్నదో, అక్కడ restrictions పెట్టి, and giving actually consumable commodity at a reasonable price in a reasonable quantity ఇది రెండు cities లోనే ఉన్నాయి. మొత్తం state అంతా rationing లేదు. కాని ఎక్కడైనా deficit pockets ఉన్నట్లయితే, అక్కడ fair price shops పెట్టి వాళ్ళందరికి ఇవ్వడం జరుగుతుంది. అవి non-statutory, rationing areas అని అనిపించుకొంటాయి. కనుక Rationing, non-statutory rationing ఈ రెండు ఉన్నాయి stateలో.

శ్రీ సి హెచ్. వెంకటరావు (మైలవరం):— ఈ procurement గురించి [illegible] officers procure చేసి ఆ సమీపంలోని మిల్లుకు కాకుండా ఏదో లావాదేవీలు [illegible] 4, 5 మైళ్ళ దూరంలో ఉన్న మిల్లుకు ఇస్తే, వీరు తీసుకోము ధాన్యం [illegible] ఉందని, ఇది ఉందని, అది ఉందని దిగ్గొడుతున్నారు. దాన్ని గురించి instructions [illegible] rice millsకు అప్పచెప్పవలెనని. 4, 5 మైళ్ళ దూరాన వున్న మిల్లుకు ఇవ్వాలని చెప్పుతున్నారు వారికి వీరికి లావాదేవీలు ఉన్నాయి. అక్కడ పోతే, దీంట్లో ఏదో foreign matter ఉంది అని అంటున్నారు. ఈ ధాన్యము తీసుకోము అంటున్నారు. Procurement చేసిన తరువాత నెలల తరబడి తీసుకోకుండా రైతుల దగ్గర ధాన్యం వదిలిపెట్టిన సంఘటనలుకూడ వున్నాయి.

శ్రీ వి బి. రాజు:—అది చాలా తప్పు. దూరంగా ఉండే మిల్లుకు తీసుకుపోవడం తప్పు. అటువంటి individual cases ప్రభుత్వ దృష్టికి, నా దృష్టికి వస్తే

Government నుండి orders పోతాయి అంతేకాకుండా general orders కూడా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. అటువంటి పొరబాటు జరగకుండా.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, ధాన్యం జిల్లాలలో ఎక్కడైతే ఉంటాయో, ఆ నిలువ ఉన్నచోట తీసుకొమ్మని అన్నారు, సరే బాగానే ఉన్నది. కాని ఆ ప్రాంతములో తతిమ్మావాళ్లు, లేనివాళ్లు ధాన్యంకొనుక్కోవాలన్నా ధాన్యంలేదు. అలాంటప్పుడు ఆ ప్రాంతములో rationing అయినా ఏర్పాటు చేస్తారా? లేకపోతే వాళ్ళకు supply చేయడానికి ఏమి ఆలోచిస్తారు?

శ్రీ వి. బి రాజు :—నేను ఇప్పుడే మనవిచేసాను. Deficit pockets rural areas లో గాని, లేక చిన్న towns లో గాని ఉన్నట్లయితే అక్కడ R. D. Os., ink shops, fair price shops పెట్టి అక్కడకూడా సరియైన ధరలకు, control ధరలకు supply చేయవలసిందిగా, district లో buffer stocks build up చేసి ధాన్యం supply కి. ..

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—ఇప్పుడు rationing areas అంటే, హైదరాబాదు, విశాఖపట్నంలో మరి హైదరాబాదులో ఏమైనా బియ్యము లేవు, పంచదార లేదు మరి జిల్లాలలో ఏదైనా rationing కోసం కావలసినటువంటి కనీస requirements ఇస్తున్నారా?

శ్రీ వి బి రాజు:—హైదరాబాదు సిటీలో బియ్యము లేదు, పంచదార లేదు అంటే మాత్రం నేను ఒప్పుకోను ఎందుకంటె బియ్యం ఎంత అవసరమో అంత బియ్యం ఉన్నది రెండవది, మేము godowns లో కూడా [illegible] stock build up చేయమని అన్నాము ఇప్పుడు 15 months stocks build up అయింది. బియ్యము ఏ variety కావలెనో ఆ variety బియ్యము లేదు, అక్కళ్లు లేవు. B T (బంగారు తీగలు) ఉన్నాయి నిన్ననే M L A Quarters నుంచి ఒక complaint వచ్చింది చెడ్డ బియ్యాన్ని తీసుకువచ్చారని. అసలు తీసుకురావడం పొరబాటు అది ఎక్కడనుంచి తీసుకువచ్చారని నేను enquire చేశాను. అది హాకానుంచి తీసుకువచ్చారు. కొన్ని హోటల్సువారికి కూడా మేము అవకాశము ఇచ్చాము, వాళ్ళు బయటనుంచి మంచి బియ్యాన్ని permit మీద తీసుకురావచ్చునని. వాళ్ళకు మాత్రం permission ఇచ్చాము. హైదరాబాదు జిల్లాలో బియ్యము ఉన్నది. ఇంకొక విషయం ఈ సందర్భములో మనవిచేస్తున్నాను. ఎప్పుడైతే rationining ఉంటుందో, అక్కడ ghost population ఎక్కువ అవుతుంది. అసలు real population కంటె అది ఎక్కువగా ఉన్నది అందుచేత ఇవన్నీ కూడా అసలు consumer hoarding అనేది కూడా ఒక evil మనదగ్గర [illegible], వీటన్నింటిని stop చేయడం జరుగుతుంది. హైదరాబాదులో [illegible] ఉన్నది పంచదార [illegible] 42 percent Government of India [illegible] చేసింది దీనినిబట్టి instructions [illegible] ఇచ్చినాము, individual consumer కు తగ్గించవద్దు, bulk consumer కే తగ్గించవలసిందని. ఇంకా individual consumer కు కావలసినట్లయితే, Assistant Rationing Officer దగ్గరకు పోయి ఇంకా ఎక్కువ కావాలన్నట్లయితే, ఇవ్వవలసిందని, Sufficient precautions తీసుకోబడుతున్నాయండి.

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం) —అధ్యక్షా, శ్రీకాకుళంలో 1-8-0 కిలో అమ్మబడుతున్నది కొన్ని ప్రాంతాలలో ఆ details చెప్పడం చాలా కష్టము కాబట్టి దయచేసి ఈ ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో అయినా major పంచాయతీలలో కరువు ప్రాంతాలలో ఈ చౌక డిపోలు నెలకొల్పించాలని, ఆ విధంగా అక్కడ ప్రజలకు ఆహారము విషయంలో తోడ్పడుతారా?

శ్రీ వి. బి. రాజు. — కలెక్టర్లందరికి చెప్పడం అయింది శ్రీకాకుళం జిల్లాలో కూడా అక్కడ local procurement చేసి, surplus stocks నుంచి కూడా ఈ distribution కోసం ఏర్పాటు చేస్తున్నామండి.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) —తూర్పు గోదావరి జిల్లాలో ధాన్యం procure చేస్తున్నారు. కాని అక్కడ గ్రామాలస్థాయిలో చౌక డిపోలు పెట్టి బియ్యం సప్లయి చేయడం లేదు. ఏ జిల్లాలో ప్రొక్యూర్ చేసిన బియ్యం ఆ జిల్లాలో వారికి సరిపడినంత ఉంచి మిగిలిన బియ్యం మాత్రమే ఎగుమతి చేయవలయునని కలెక్టరుకు instructions యిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—food budget ప్రతి జిల్లాకు తయారుచేయవలసి కలెక్టర్సును కోరారు ఆ జిల్లాలో ప్రొక్యూరు అయ్యేది, ఆ జిల్లా అవసరాలు, buffer stock కూడా ఎంత కావాలో తయారుచేయమన్నారు. ఆ జిల్లా అవసరాలు తీరిన తరువాతనే ఆ జిల్లా నుంచి బయటకు పంపడం జరుగుతుంది జిల్లా అవసరాలు తీరకుండ తీసుకుపోవడం [illegible] తూర్పు గోదావరి జిల్లా నుంచి శ్రీకాకుళం, విశాఖపట్టణం బియ్యం పోకతప్పదు.

శ్రీ ప్రగడకోటయ్య (చీరాల) —Deficit pockets అంటే—అదనంగా పంట పండిన తరువాత ధాన్యం procureచేసినతరువాత అక్కడ కొరత ఏర్పడుతుంది. పంట లేకపోయినా కొరత ఏర్పడుతుంది —Deficit pockets అంటే నిర్వచనం ఏమిటి ? పంటలు పండిన ప్రాంతమా ? లేక ఆహారధాన్యాలు కొరత కృత్రిమంగా సృష్టించబడిన ప్రాంతమా ? కలెక్టర్సుకు ఆదేశాలు యిస్తున్నామంటున్నారు. ఇచ్చిన ఆదేశాలు ఎంతవరకు అమలు జరుగుతున్నవో ఇవాళ కొరత ప్రాంతాలు—పంటలు పండవి కొరతరావీ, రెంటివీ deficit pockets అని మంత్రిగారు ఉద్దేశిస్తూ ఉంటే ఆ ప్రాంతాల్లో పేదప్రజలకు —non-agricultural population కు బియ్యం కంట్రోలు [illegible] తీసుకున్న [illegible] చర్యలు ఏమిటి ?

శ్రీ వి బి రాజు :—Deficit pockets [illegible] కొరత ఉన్నటు వంటివి. ప్రతి జిల్లాలో [illegible] shops ఏర్పాటైనవి. అన్నింటికన్న ముఖ్యమైన విషయం మొత్తం బియ్యం షెల్లర్ మిల్సుకు రావడం లేదు. నూటికి 50 వంతులకు పైగా మిల్లర్సుద్వారా చిన్న మిల్సుకు వెళ్ళి బియ్యం తయారయి పెద్ద రైతులద్వారా పంపకం అవుతున్నవి. Rural areas లో normal trade ఉన్నది. తీసివేయలేదు. బియ్యం సప్లయి అవుతోంది. ఎక్కడైనా కొరత ఉంటే seasonal conditions వల్లగాని friction (movement) వల్లగాని అయి ఉంటుంది. ఇబ్బందులు ఉంటే కలెక్టర్సు సహాయం చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—అధ్యక్షా

Mr. Speaker – At this rate I think this one question itself will take one hour Now nearly as many as 30 members still want to put supplementaries This question has taken 13 minutes, it is left to the House If they want me to give an opportunity to every member I will do so But then we will take one hour for this one question itself Now, yesterday this matter has come up before the House and more than once, I think, nearly about 3 or 4 times during this sitting itself Yesterday the Minister made an exhaustive statement about this, if I remember correct and if still members have doubts, then what shall we do?

Sri C V. K. Rao (Kakinada) – The Minister has made a very serious allegation aginst the consumer, Sir - that the consumers are hoarding. Unless an answer like that is checked the purpose of questioning also will be lost

Sri V B. Raju – Let not my answer be misinterpreted by any hon Member. I have got my words–ghost population వస్తుంది ఈ రేషనింగువల్ల which is a fact I can prove

Sri C. V K Rao – Consumer hoarding అని, అన్నారండి రికార్డు తీసి చూడండి. Consumers' hoarding ఏమిటి?

Mr. Speaker – If the Members do not understand properly I cannot help it

Dr T. V S. Chalapathi Rao (Vijayawada-East)·– One supplementary from this side, Sir. I have been requesting.

Mr Speaker – That is so far as the hon. Member is concerned. What about those other members who want to put supplementaries. They are important so far as they are concerned.

Dr T V S. Chalapathi Rao..I need not submit that food is such an important thing and that it is suffering from so many draw-backs. Your devoting more time is not a waste, Sir.

Mr Speaker.– If all the members agree, they can have half-an-hour discussion from 1–30 p m to 2o'clock to-day itself.

Sri V. B Raju.– What is the subject, Sir?

Mr. Speaker.– About the same thing.

Sri V. B. Raju – If the subject is actually specified I will be in a position also to answer if necessary

Mr. Speaker – About rationing and all that.

Sri V. B Raju.– About rationing and procurement–these are the two things?

Mr Speaker—If the members agree we will have half-an-hour discussion from 1–30 to 2-00 p. m.

Dr T V S Chalapathi Rao - Please permit me one supplementary

Sri C. V. K Rao.— It is better the distribution of food and procurement and rationing are discussed,

Mr. Speaker.- Everythig will come under that

Sri V B Raju· It will be a very wide subject. If it is confined to rationing and procuremnnt, it will be a specific thing

Mr Speaker – Even if it is a wide subject it will be finished in half-an-hour

శ్రీ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు ·—అధ్యక్షా, బెజవాడ పట్టణంలో జూలై మాసంలోనే బియ్యం లేవు ఇపుడుదొరికేవి కూడ human consumption కు ఉపయోగకరమైనవి కాదు-మిల్లర్సు చెప్పేది-అక్కు-క్కు-గవర్నమెంటు రేటు క్వింటల్ రూ. 31 లు. కాని రూ 50 లకు కూడ రైతుల నుంచి రావడం లేదు. అందువల్ల better quality యివ్వలేము-అని బహిరంగంగా చెబుతున్నారు. జనరల్‌గా మామూలు సమాధానాలు చెప్పకుండ మంత్రిగారు drastic steps - దీన్ని గురించి గట్టి చర్యలు తీసుకుంటారా ? లేక వారు బెజవాడకు వచ్చి చూస్తే అర్థం అవుతుంది ! బెజవాడకు వస్తారా ?

శ్రీ వి బి. రాజు :—అట్లాగే బెజవాడ వెళ్తాను.

DISTRICT COLLECTORS' CONFERENCE

242—

* 954 Q.—Sarvasri R Satyanarayana Raju (Narsapur) and C. V K. Rao —Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state ·

(a) whether District Collectors' Conference has been held at Hyderabad on 12th and 13th April, 1967 ,

(b) if so, the items discussed in the said Conference ;- and

(c) the decisions taken ?

Sri V. B. Raju:—(a) Yes, Sir.

(b) A copy of the Agenda showing the subjects discussed in the District Collectors Conference is placed on the Table of the House.

(c) The Conference was held with a view to elicit the views of the District Collectors on certain problems pertaining to the subjects referred to in the Agenda It was not meant for taking decisions on the spot.

STATEMENT PLACED ON THE TABLE

VIDE ANSWER TO ITEM (b) OF L A. Q No 242 (* 954)

DISTRICT COLLECTORS' CONFERENCE

12 TH, 13 TH AND 14 TH APRIL, 1967

AGENDA

1 Administrative reforms with reference to the administrative set up at the District level and below bearing in mind economy and efficiency

2 Administrative problems arising out of the implementation of the judgment of the Supreme Court on Land Revenue Addl. Assessment Act–Land Revenue Assessment.

3 Expeditious disposal of Land Assignment cases with a view to completing issue of pattas before the end of the year 1967-68.

4 Quantum of relief to drought affected areas and also to the victims of Natural Calamities such as Fire and Flood avoidance of administrative delays

5 Prohibition.

6 Fertiliser Distribution

7 Family Planning programme

8 Public Relations

9 Food production-procurement-distribution and prices.

10 National Savings-Review of collections during the Third Plan period and First Year of the IVth Plan programme for the current financial year

11 Economy in Expenditure

12 Introduction of the system of District Budgets-effective checks on flow of expenditure by the District Treasury Officers against Budget provisions

13 Drive for collection of arrears in order to improve receipts and improve the ways and means position of the Government.

14 Maintenance of communal peace.

15 Government and Co-operative Sugar Factories and their problems

శ్రీ సి వి కె. రావు — ఏమి డెసిషన్సు తీసుకున్నారు? ఏమి నిర్ణయాలు తీసుకున్నారని అడిగితే ఎజెండా పడేశారు. ఎజెండా—నిర్ణయాలు ఎట్లా అవుతాయి. "Agenda" is an answer to my question and that is the paper put on the Table and this is very scant respect to the House, Sir, but anyway I would like to ask the hon Minister to let me know what are the actual decisions that are made 'Decisions' meanit need not be resolution-but what is the direction that the Government has given in regard to administrative reforms to the Collectors, Prohibition and Food Production and have not the Collectors said that these have become failures because of much of political interference ?- I am going to ask that question.

Sri V B Raju —I would request the hon Member to put a supplementary and not actually throw any aspersions on all these things, it is not for the question hour But, anyhow a question is answered as it is asked and Sir, item (b) is "if so, the items discussed in the said conference"- what is meant by it, Sir? Is it [illegible] ? Has it any other meaning? There is no scant respect for anybody. Regarding the decisions- I have answered. This conference was not meant to take any decisions on the spot. Certain discussions have taken place-the Collectors to understand the Government's point of view and the Government to understand the filed experience of the Collectors The hon. Member could have asked- "What has esulted out of the discussions", A straight supplementary would

have been all right, Sir Anyhow, I will answer, there is nothing confidential about it

Mr Speaker —Is it lengthy? Please tell me

Sri V B Raju —It will take two minutes, Sir.

శ్రీ ఆర్ సత్యనారాయణరాజు ·—15 అంశాలతో కూడిన ఎజెండా పెట్టారు. ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకొనడం జరగదని చెప్పారు కనీసం ఆ విషయాల మీద వచ్చిన అభిప్రాయాలు-చర్చల సారాంశమైనా సెలవిస్తారా ?

శ్రీ వి బి రాజు —Strengthening of District Administration విషయంలో సమగ్రంగా చర్చ జరిగింది M T Raju Committee కూడ ఒక రిపోర్టు సబ్మిట్ చేయడానికి ఏర్పాటు జరిగింది.

Sri V B Raju —Strengthening district administration, defining the relationship between the Collector and the district heads of departments as well as the place of Panchayat Samithis and Zilla Parishads and also reorganising the administration at taluk and village levels Regarding future set up of land revenue pattern four alternatives were posed by the Minister and they were discussed Then a suggestion was made that jamabandi might be postponed The work of the distribution of all the available cultivable land before the financial year The Government suggested to the Collectors that they may take care The Collectors also expressed the view that at least 50 000 rupees must be kept with each Collector for deepening of drinking water wells in any case of emergency-they made a request to the Government, Sir Then the District Collectors suggested that the District needs should be first met by the Civil Supplies and therefore they must be allowed to build buffer stocks and so on this year These are some of the main things

శ్రీ సి వి కె. రావు ·—అధ్యక్షా, మీరు మంత్రిగారికి అవి నాకు 'pass on' చేయమన్నారు. వారు చేయలేదు

శ్రీ వి. బి రాజు —ఇందులో చదివి చెప్పాను—యిప్పుడు.

శ్రీ సి వి. కె రావు —వారు అమాం బాపతు చదివేశారు

Mr. Speaker.—What does the hon. Member want me to do?

Sri C. V K. Rao —Let him answer, Sir After all I have put the question.

Mr Speaker —The hon Member has put a question. I cannot spare five minutes or ten minutes for his question only

Sri C V K Rao —Two minutes, Sir

Mr Speaker —Please hear me Even at the rate of two minutes- for his questions- supposing for the Minister to read it takes two minutes, supplementaries are two minutes and then putting the question and all that will be nearly one or two minutes, At that

ate, how can I cover the entire list He does not realise my difficulty. request the members to co-operate with me

Sri C. V K Rao —We have also our difficulty, Sir.

Mr Speaker —I request the Members to co-operate with me in exhausting the list He is not the only member in this House to put questions There are a number of other members who have sent their questions

PADDY CULTIVATION

243—

*1147 Q —Sri M Baga Reddy (Zahirabad) -Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state .

(a) whether it is a fact that the acreage of irrigated paddy in Zaheerabad taluk is less than 500 acres ,

(b) the quantity of rice supplied to Zaheerabad taluk in the months of January, February, March and April, 1967 ,

(c) the reasons for reducing quota in the month of April, 1967,

(d) whether any rationing has been introduced in Zaheerabad town ,

(e) whether the District Collector, Medak received representations to increase the rice quota for Zaheerabad taluk , and

(f) if so, the action taken on the representation ?

Sri V B Raju —(a) Yes, Sir

(b) January 1967-1 500 quintals.
February 1967-1,000 quintals.
March 1967-1,200 quintals
April 1967-1,051 quintals (851+200)

(b) The Collector, Medak allotted rice according to the assessment of the demand and stock position

(d) No rationing has been introduced but identity cards were issued to facilitate equitable distribution of rice and sugar.

(e) Yes, Sir

(f) On representation, the Collector, Medak, made additional allotment of 200 quintals of rice

EMPLOYMENT EXCHANGE, SRIKAKULAM

244—

*985 Q —Sri P Gunnayya —Will the hon. Minister for Information and Public Relations and Labour be pleased to state

the number of persons who have got employment through the Employment Exchange in Srikakulam District during 1965-66 and 1966-67 and the number of them yet to be employed ?

The Minister for Information, Public Relations and Labour (Sri Konda Lakshman Bapuji) —895 and 797 persons were placed in

employment through the Employment Exchange, Srikakulam during 1965-66 and 1966-67 respectively. 3,275 person were on the Live Register of the Exchange at the end of 31-3-1967

1965-66 సంవత్సరములో 895 మందిని, 66-67 లో 797 మందిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఉద్యోగాలలోనికి తీసుకోవడం జరిగింది

31-1-1967 కు 3,275 మంది తమ పేర్లను ఉద్యోగాల కొరకు వ్రాయించినారు

శ్రీ ఎ మాధవరావు — ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా కాకుండా ఇతరత్రా, నేరుగా వేసుకొన్న ఎంప్లాయ్‌మెంట్స్ ఏమైనా వున్నాయా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా అవసరం లేని అంటే—ఆ కేటగిరిలోకి ఏవిరావో అవి డైరెక్టుగా ఎంప్లాయిమెంట్ చేసుకొంటాయి. కాని కంపల్సన్ వున్నప్పుడు రికమెండ్ చేసి పంపినపేర్ల వారిని ఇంటర్వ్యూ జరిపి వారికి సరిపోతే తీసుకొంటారు. లేకపోతే మళ్ళీ వ్రాస్తారు

శ్రీ పి గున్నయ్య — హరిజనులకు, గిరిజనులకు 15 పర్సెంటు ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కాని వారిలో సీనియారిటి చూసి ఇవ్వడంలేదు. దాని మీద ఏమైనా చర్య తీసుకొంటారా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — స్పెసిఫిక్ కేస్ వుంటే వ్రాసి పంపించండి. దానిమీద చర్య తీసుకొంటాము.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) — ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఒక ప్యూన్ పోస్టు నింపటానికి 7 సంవత్సరాలు పట్టిన ఉదాహరణలు వున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ప్రజలకు ఉపయోగపడడం లేదు కాబట్టి దానిని రద్దు చేసే ఆలోచనఉన్నదా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — వారు తప్పు అభిప్రాయపడ్డారు

డాక్టర్ టి ఎస్. మూర్తి (వరంగల్) — ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లో పేర్లు రిజిష్టరు చేసుకొని రెండుమూడు సంవత్సరాలు అయినా ఉద్యోగాలు రాకుండా రిజిష్టరు చేసుకొన్న వారం రోజులలోగా కొందరికి రావడం జరుగుతున్నది కనుక అటువంటివి జరుగకుండా చూస్తారా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — ఈ విధంగా అనేక కంప్లయింట్స్ వచ్చాయి డైరెక్టరుగారిని ఇటువంటివి ఎగ్జామిన్ చేయవలసిందని చెప్పినాను.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నక్రేకల్) — ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా మన స్టేటులో ఎంతమంది నిరుద్యోగులున్నారని లెక్కలవల్ల తెలుస్తున్నది ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — ఈ డిమాండ్ డిస్కషన్ సమయంలో ఆ లెక్కలు అందించటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :— ఎడ్వైజరి కమిటి ఏదైనా వేసే ఆలోచన వున్నదా ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— అటువంటిది లేదు.

శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్నం) :— విశాఖపట్టణం జిల్లాలోని ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్‌లో 7, 8 సంవత్సరాల క్రితం రిజిష్టరు చేసుకొన్నవారికి ఉద్యోగాలు రాకుండా వారికంటే జ్యూనియర్స్‌కు రికమెండేషన్స్‌తో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. ఇలాంటివాటిని సరిదిద్దటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటారా ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— స్పెసిఫిక్ కేసు తీసుకువస్తే చర్య తీసుకోటానికి వీలుంటుంది.

శ్రీ పి సుబ్బయ్య :— రాష్ట్రంలోని ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ రిజిష్టరు చేసుకొన్నప్పుడు వారి పేర్లను జిల్లాలకు పంపినప్పుడు వారి కోటా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసులు అమలు జరిపేటట్లు చూస్తారా ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది. 65 వ సంవత్సరంలో ఆ జిల్లాలో మాత్రం ఒక డిసైబుల్ పర్సన్‌కు ఉద్యోగం ఇవ్వడం జరిగింది.

శ్రీ కె ఈశ్వరరెడ్డి (పత్తికొండ) :— తిరుపతిలో టి టి డి ఎడ్మినిస్ట్రేషన్‌లో చాలా పోస్టులు వున్నాయి. అవి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌కి రిఫర్ చేసి రిక్రూట్ చేయిస్తారా ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— అది దీని పర్వ్యూలోకి వస్తుందా రాదా అని నాకు సందేహం. కనుక్కొంటాను.

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) :— అనేక ఫ్యాక్టరీలలో — విశాఖపట్టణంలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలాంటి వాటిలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌తో నిమిత్తం లేకుండా ఉద్యోగాలలోకి తీసుకొంటున్నారు వస్తే ? అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, వస్తే ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— స్పెసిఫిక్ కేస్ ఏదైనా మా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటాము. ఇన్స్పెక్టర్ జనరల్ విజిట్ చేస్తూ వుంటారు. వారు వేకెంట్ లిస్టు మా ఆఫీస్‌కు పంపుతూ వుంటారు.

శ్రీ కె అంజనరెడ్డి (హిందుపూర్) :— కొన్ని లిస్టులు పంపినా మళ్ళీ వాపసు వస్తూవుంటాయి. వారికి నచ్చినవారినే తీసుకొంటున్నారు. పంచాయితి ఎగ్జిక్యూ[illegible] ఆఫీసర్ తనకు నచ్చేవారు వచ్చేవరకూ అలాగే పోస్టు వుంచుతూవున్నా[illegible] ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నుండి వచ్చిన పేర్లలోని వారినే [illegible] చెబుతారా ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— [illegible] పంచాయితిరాజ్‌లో త్రూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ జరగటంలేదు. అంగీకరించినట్లు వుంది.

శ్రీ పి గున్నయ్య :— విశాఖపట్టణంలో ఎన్నో ఇండస్ట్రీస్ అభివృద్ధి అవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఎంతోమంది నిరుద్యోగులు వున్నారు. కనుక అక్కడి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ — ఆంధ్రప్రదేశ్‌లో నివసించేవారికి ఉద్యోగాల్లో ప్రిఫరెన్స్ ఇవ్వాలనేది జనరల్ పాలసి దానిని ఇంప్లిమెంట్ చెస్తారు సరౌండింగ్ ఏరియాస్ నుండి వచ్చె కాండిడేట్స్‌కు మొదట ప్రిఫరెన్స్ ఇస్తారు

శ్రీ సి. మల్లిఖార్జున (ఎల్లవరం) —ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ఆఫీసులో ముందు పేర్లు వెనుకకు. వెనుక పేర్లు ముందుకు వస్తున్నవి మరొకటి, ఏజన్సిలోని ట్రైబ్స్ విద్యార్థులకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌లో రిజిష్టరు చేసుకోవడం తెలియదు కనుక బి డి.వో అఫీసులో రిజిష్టరు చెసుకొనే ఎర్పాటుచేయటానికి ఆలోచిస్తారా ?

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ —ఏజన్సి ఏరియాలలోని కాండిడేట్స్‌కు ప్రిఫరెన్స్ ఇవ్వాలని వుంది ఎక్కడైనా అలా జరుగకపోతే మా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటాము

శ్రీ వై వెంకటరావు·—Employment Exchange లో register చేసుకొన్నతరువాత ప్రతి రెండుమూడు నెలలకు అక్కడకుపోయి renew చేయించుకోవలెననే నిబంధన ఉన్నది ఉద్యోగంలేకపోగా డబ్బు ఖర్చుపెట్టుకొని బస్తీకిపోయి renew చేయించుకొనేదానికన్న renewal కు interval ఎక్కువ, సంవత్సరం 6 నెలలు యిస్తే బాగాఉంటుంది. అది ఏమైన ప్రభుత్వం ఆలోచిస్తారా?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపుజి —స్వయంగా వెళ్ళవలసిన అవసరంలేదు Letter ద్వారా కూడ renewal కోరవచ్చు

శ్రీ కె బుచ్చిరాయుడు (కొవ్వూరు) — Employment Exchange లో registration చేసుకొన్నవారికి ఉద్యోగాలు యిచ్చేపద్ధతిలో ఆర్థిక స్థోమత లేనటువంటి candidate కు preference యివ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపుజి.-నిజంగా వారి ఆర్థికపరిస్థితి ఎలాఉన్నదని examine చేయడం కష్టము.

### DEPARTMENT IN WHICH TELUGU WAS INTRODUCED AS OFFICIA LANGUAGE

245—

*1113 Q —Sarvasri Vavilala Gopalakrishnayya, G. Sivaiah (Puttur) A Madahwa Rao :—Will the hon. Minister for Health and Medical be pl ased to state ·

what are the departments wherein Telugu was implemented as Official Language and the progress made thereon ?

The Minister for Health and Medical (Sri P. V Narasimha Rao —Telugu was originally introduced in 1960-61 and 1965 by executive instructions in certain departments In December 1966 a notification was issued under section 3 (1) of the Andhra Pradesh Official Language Act, 1966, introducing Telugu, from 26-1-1967, in all the official correspondence of a non-statutory nature in the Government offices *inter-se* specified in the schedule to the notification and also in the said offices for the official purposes specified therein. The

following departments are covered by the orders issued in the notification.

1 Agriculture Department
2 Animal Husbandry Department
3 Roads & Buildings Department.
4 Commercial Taxes Department
5 Co-operative Department
6 Education Department.
7 Excise and Prohibition Department
8 Fisheries Department.
9 Forest Department
10 Hindu, Religious and Charitable Endowments Department.
11 Indian Medicine Department
12 Labour Department.
13 Muncipal Administration Department.
14 Panchayathi Raj Department
15 Police Department
16 Prisons Department.
17 Public Works Department
18 Public Libraries Department
19 Registration and Stamps Department
20 Revenue Department.
21 Treasuries and Accounts Department.
22 Ware Housing Department.
23 Weights and Measures Department

The progress of implementation is being watched by obtaining returns every two months The scheme is making steady progress.

TELUGU KEY-BOARD

246—

*952 Q —Sarvasri R Satyanarayana Rao, G. Sivaiah, A. Madhava Rao —Will the hon. Minister for Health and Medical be pleased to state

(a) whether the Government have recognised any key-board for the Telugu Typewriter .

(b) if so, of what make , and

(c) whether the Government have taken any steps to propagate Telugu Typewriting in Andhra Pradesh ; if so, on what lines ?

Sri P V. Narasimha Rao — (a) and (b) Yes, Sir. The key Board for Telugu Typewriter approved by Government was the one recommended by the Technical Committee which evolved the key board after conducting efficiency tests on various key boards sent by different designers

(c) Goverement do not consider that any special steps are necessary to propagate Telugu Typewriting But so far as persons already employed in Government service are concerned a scheme for training the Typists in Telugu Typewriting is under the consideration of the Government

ఇప్పటికి ఈ notification వచ్చి 6 మాసాలు దాటవస్తున్నది. కాబట్టి యిదివరకు అమలుఅయింది చూడడానికి, యింకా అమలుచేయడానికి సిఫార్సులు చేయడానికి, ఒక కమిటిని వేస్తామని యిదివరకు ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసిఉండిరి ఈ అసెంబ్లి sitting లోనే ఆ కమిటిని వేయాలని నిర్ణయము తీసుకొన్నాము నేను hon Members కు letters కూడ వ్రాస్తున్నాను ఎవరైన serve చేయదలిస్తే as members they may offer their services because we do not know who are interested So, I am sending D O letters individually to Members Before the session is over, it will come into existence

శ్రీ ఎ మాధవరావు — న్యాయస్థానాలలో judgments తెలుగులో వ్రాసే టట్లుగా నియమిస్తే బాగాఉంటుంది. న్యాయస్థానాలకు తెలుగు key board ఉన్నటు వంటి type writer యిప్పటివరకు నెల్లూరుజిల్లాలో నేను చూడలేదు వారికి ఏమైన supply చేస్తారా?

శ్రీ పి వి. నరసింహారావు:—Type writer గురించి కొంతయిబ్బంది వచ్చింది. ఇటీవల High Court లో writ petitions వేయడం జరిగింది. వాళ్ళ stay order కూడ ఇవ్వడంజరిగింది ఆ stay vacate అయ్యేవరకు type writers మళ్ళీ మనచేతికి వచ్చేటట్లులేదు. ఎంతోకష్టపడి ఒక సంవత్సరంలోగానే దీనిని అంతా finalise చేసి మనచేతికి వస్తాయి typewriters అని మనం orders యిచ్చిన సందర్భంలో High Court నుంచి stay orders రావడంవల్ల యిక మనం ముందుకు పోలేక పోయేస్థితి ఏర్పడింది అయినా ప్రయత్నం చేస్తున్నాము ఆ stay orders ను తీసివేయించడానికి అదితీసివేసినట్లయితే వెంటనే యిదివరకు మనం order యిచ్చిన firms వారు typewriters supply చేస్తారు. ఆ తరువాత training programmes అన్నీ బాగా నడుస్తాయి. వారు కోర్టులగురించి అడిగారు. That is linked up with certain constitutional difficulties. So, we have not added 'Courts' to the list

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ·—ఇదివరకు కొన్ని departments notification యిచ్చారు. చేస్తున్నది ఆ notification ఒకసారి చూపిస్తారా? Official Language Act ప్రకారం కొన్ని Offices కు అప్లయిస్తున్నాము అని notification కు యిచ్చారు. Legislature కు, Secretariat కు ఎప్పుడు యిస్తారు?

శ్రీ పి. వి. నరసింహారావు —అది కూడ చట్టానికి constitution కు సంబంధించినది. ఇటువంటి యిబ్బందులు లేనటువంటి department సాధారణంగా ప్రజలతో దైనందిన సంబంధం ఉండే departments ను మొట్టమొదట తీసుకోవాలనే ఉద్దేశ్యముతో 20 departments తీసుకున్నాము. ఇప్పుడు 6 మాసాలు అయి పోయింది. ఈ కమిటీ వచ్చిన తరువాత వారు యింకా ఏమి తోచు పాతులలోకి

వెళ్ళడానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను తక్కినవి తప్పక తీసుకోవడం జరుగుతుంది

Sri G Si ayya —Inspite of all these difficulties mentioned by the hon Minister, will the Government get the persons trained and obtain the typewriters and also give aid to the private typewriting institutions to open a Centre to train the Government employees and also the others who in turn can train others?

Sri P V Narasimha Rao — When the typewriters with new key board arrive—in fact 200 are arriving on the stay being vacated—the first programme is to conduct training classes for typists who are already in Government Service This will be done under the aegis of the Government There is no question of entrusting this to others. As for other institutions training others, that would be examined So far as our employees are concerned there is already a scheme and that scheme will be implemented after the stay of the High Court is vacated

శ్రీ బి నరసింహారెడ్డి (కొల్లాపురం).—తెలుగు అధికార భాషగాను, College విద్యబోధనాభాషగా తెలుగు ఉండేటట్లుగా ఎప్పుడు అమలు జరపడుతుంది? ఇప్పటికి చాలకాలం గడిచింది

శ్రీ పి వి నరసింహారావు —అధికార భాషగా యిదివరకే వచ్చేసినది విద్యాబోధనాభాషగా విశ్వవిద్యాలయాలలో ఎప్పుడు చేస్తారు అనేది మొన్ననే నిర్ణయం జరిగింది దానిమీద కూడ చర్యలు తీసుకోబడుతున్నాయి.

శ్రీ బి నరసింహారెడ్డి —ఎప్పుడు చేస్తారు? నిర్ణయం జరిగింది అన్నారు. నిర్ణయం ఏమి జరిగిందో చెప్పకుండా నిర్ణయం జరిగింది అంటే ఎలా?

Sri P V. Narasimha Rao.—That question pertains to Education department. ఇప్పుడు off hand గా ఎప్పుడు వాళ్ళు చేయదలచుకొన్నారో నేను చెప్పలేను అదేగాక University Autonomy అవన్నీ ఉన్నాయి గదా! అమలు చేయడానికి నిర్ణయం జరిగింది. They have decided to introduce Telugu as medium of instruction at the University level. From what date and in what phasing th y will do, it will be difficult for me to say at this stage

శ్రీ సి వి. కె రావు :—Judgments తెలుగులో వ్రాయడం constitution difficulty అన్నారు ఎట్లా constitution difficulty యో అర్థం కావడం లేదు. సాక్ష్యాలు తెలుగులో ఉంటాయి. వాదించేవాళ్ళు తెలుగు వాళ్ళు. తీర్పు యిచ్చే వాళ్ళు తెలుగు వాళ్ళు గదా! అందుచేత తెలుగులో వ్రాయడానికి constitution difficulty ఏమి ఉంటుంది?

Sri P. V. Narasimha Rao :—There is an Article about the Courts . and the language to be used in Courts, in the Constitution So, we have to complete other preliminaries before we introduce it in Courts. అందుకని అటువంటి యిబ్బందులు [illegible] departments ముందు తీసుకోవడం జరిగింది అని చెపుతున్నాను. దాని అర్థం

కోర్టులలో ఉండనే ఉండదని. ఎల్ల కాలం ఇంగ్లీషే నడుస్తుందని కాదు. That will come a little later

శ్రీ బి నరసింహారెడ్డి :— ఇదివరకే తెలుగు అధికార భాష అమలులో ఉన్నదని అన్నారు అది ఎలా అమలులో ఉన్నది ? అమలులో లేదు అనేది వాస్తవ విషయము తెలుగు అధికార భాషగా అమలులో ఉన్నదని మంత్రిగారు చెప్పగలరా ? ఉన్నది అన్నారు అంటే—దాని అర్థం ఏమిటి ?

శ్రీ పి వి నరసింహారావు —దీనికి సంబంధించిన చట్టంప్రకారము తెలుగు అధికార భాషగా అమలులో ఉన్నదని మనవిచేస్తున్నాను ఏప్రయోజనాల కొరకు, ఏఏ departments లో అది అమలులో రావాలని ఆ చట్టం ప్రకారం ప్రకటించడం జరిగిందో ఆ యా ప్రయోజనాల కొరకు ఆ యా departments లో అది అమలులో ఉన్నది.

శ్రీ పి సుబ్బయ్య — గత సంవత్సరం మనం తాలూకా level వరకు అధికార భాష తెలుగు ఉండాలని నిర్ణయించుకున్నాము అది వెంటనే అమలు జరపాలని అనుకున్నాము. Universities వంటి పెద్ద పెద్ద level లో కాకుండా తాలూకా level లో అయినా ప్రజలందరికి మన rules, regulations అందుబాటులో ఉండాలంటే తెలుగులో ఉండాలని మనం చేసిన నిర్ణయాన్ని ఎంతవరకు అమలు జరిపారు ? చాలవరకు అమలు జరపలేదు అని నేను అంటున్నాను.

శ్రీ పి వి నరసింహారావు . — అందుకనే కమిటి వేస్తున్నాము గదా !

శ్రీ పి సుబ్బయ్య — Glossary and Vocabulary Committee అది. ఇది అమలు జరిపేదానికి యింతవరకు కమిటి వేసుకోలేదు.

Sri P V Narasimha Rao —I am sorry Sir. Glossary Committee is entirely different Translation Committee is different The Committee of which I have just spoken is a committee now to be formed by the Government.

## HALF FEE CONCESSION TO THE MEDICAL STUDENTS

247—

*451 Q —Sri K Govinda Rao :—Will the hon Minister for Health and Medical be pleased to state :

(a) whether the half-fee concession is allowed to girl students in the Andhra Medical College, Visakhapatnam, whose parents have an income of less than 3,600 rupees per annum as in the case of other professional colleges ,

(b) whether this concession is made applicable for the academic year 1966-67 , and

(c) if not, the reasons therefor ?

Sri P V Narasimha Rao — (a) & (b) Yes, Sir

(c) Does not arise.

శ్రీ కె. గోవిందరావు : — వారందరికి concessions 1966-67 సంవత్సరంలో యిచ్చాము అంటారా ?

శ్రీ పి వి. నరసింహారావు — అందులో ఆలస్యం జరిగింది. చివరకు యివ్వడము జరిగింది నాకు యిక్కడ వచ్చిన information బట్టి ఒక్క candidate కు మాత్రం సుశీల అనే అమ్మాయికి యివ్వడం జరిగింది. The presumption is that there is only one applicant If there are more applicants, we will again see that they get it

శ్రీ కె గోవిందరావు — ఒక్క student కు యిచ్చారని దీనిని బట్టి తెలుస్తున్నది Actual గా 3,600 రూపాయల కంటె తక్కువ ఆదాయము కలిగిన parents యొక్క పిల్లలందరికి half-fee concession వర్తిస్తూ G O Pass చేసిన మాట వాస్తవమే కాని Andhra Medical College కి పంపించలేదు. పంపించనందువల్ల ఏ ఒక్క student కు పెట్టుకోడానికి అవకాశం లేకపోయింది. ఇది అందరికి వర్తించేటట్లుగా చేయాలి గాని ఒకే student కు వర్తిస్తే ఉపయోగం ఏమి ఉన్నది? ఇంతకు ముందు ఏ girl students last year దీని క్రిందకు వస్తారో వారందరికి యిది యిప్పించేటటువంటి orders జారీ చేస్తారా?

శ్రీ పి వి నరసింహారావు — అందుకనే నేను మనవిచేశాను. The presumption is that there is only one applicant and therefore one got it ఒకవేళ ఎక్కువ ఉన్నారు అంటే దానిని మళ్ళీ examine చేయాల్సి ఉంటుంది Last year కు సంబంధించినది ఆలస్యంగా ఈ G O వారికి పంపించడం వల్ల జరిగినటువంటి ఆలస్యం తక్కిన అన్ని Colleges కు దొరికింది. ఈ Medical College కి దొరకలేదు ఇంకా ఎక్కువమంది ఉన్నారా అనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంటుంది.

## Rural Dispensary at Rangampet

248—

* 863 Q —Sri A. Eswara Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased to state

(a) the reasons for not opening a Rural Dispensary at Rangampet in Chandragiri Block, Chittoor District ; and

(b) whether the Government propose to start a dispensary at least now ?

Sri P V Narasimha Rao :— (a) No proposals have been received by Government either from the secretary Zilla Parishad, Chittoor or Block Development Officer, Panchayat Samithi, Chandragiri for opening of a subsidised Rural Ayurvedic Dispensary at Rangampet.

(b) No, Sir

Sri G. Siviah .— Whether the Government will consider to open one rural dispensary for every 5,000 population in view of the dire necessity, Sir ?

Sri P. V. Narasimha Rao :— While admitting that there is necessity, paucity of funds will not allow us to start those dispensaries on that scale,

## PRIMARY HEALTH CENTRE AT DORAVARISATRAM

249—

* 246 Q.—Sri P. Venkata Subbayya (Sullurpet):—Will the hon Minister for Health and Medical be pleased to state

whether there is any proposal to open either a Primary Health Centre or a Local Fund Dispensary at Doravarisatram of Sullurpet taluk, Nellore district?

Sri P. V. Narasimha Rao:—No, Sir.

శ్రీ పి వెంకటసుబ్బయ్య :— దొరవారి సత్రం సూళ్ళూరిపేటకు నాయుడు పేటకు మధ్యలో ఉన్నది ఎటుపోవాలన్నా 10 మైళ్ళు ఉంటుంది ఎప్పుడు దానిని ప్రారంభిస్తారు?

శ్రీ పి వి నరసింహారావు :— ఇప్పుడు ఏమి అటువంటి proposal లేదు దానికి 10, 15 మైళ్ళ దూరంలో primary health centre ఉన్నది కాబట్టి యిప్పుడేమి అవసరంలేదని అనుకుంటున్నాము. ప్రస్తుతానికి అటువంటి proposal ఏమిలేదు.

శ్రీ పి. గున్నయ్య :— లేనిచోట లేనేలేదు. ఉన్న hospital లో అయినా మందులు లేవని 100 కి 75 చీట్లు దుకాణాలకు వెళ్ళి కొనుక్కోమంటున్నారు ప్రభుత్వంవారు మందులు supply చేస్తున్నారా? లేకపోతే ప్రజలు కొనుక్కుంటే డాక్టర్లు ఇంజక్షన్ యిస్తారా?

శ్రీ పి వి. నరసింహారావు :— దీనికి సంబంధం లేకపోయినప్పటికి మందుల గురించి ఒక చిన్న మనవి చేయదలచుకొన్నాను. There seems to be an impression, Sir, that as a result 10% cut, there is going to be a cut in the amount of money sanctioned for medicines. I would like to say that it is not correct. 10% cut అనేది మందులకు, diet కు ఈ రెండింటికి వర్తించదు అని మనవిచేస్తున్నాను. అయినా మనకు కొరత ఉన్నది. లేదని చెప్పను గాని ఈనాటి ఆర్థికపరిస్థితులలో దానిని పెంచడానికి అవకాశం కల్పించడంలేదు.

శ్రీ కె. గోవిందరావు :— ఏ రకమైన మందులలోను, ఆహారం విషయంలోను cut అనేది ఉండదు అని చెప్పారు. Costly medicines విషయంలో కూడ వారు చెప్పినది అమలు జరుపుతున్నారా?

శ్రీ పి. వి నరసింహారావు :— Costly medicines, తక్కువ cost అనే సమస్యలేదు. అన్నిటికి అమలు జరుగుతుంది. అయితే costly medicines యిచ్చేటప్పుడు చూడండి. Whether it is absolutely necessary to administer that medicine యింకా ఎక్కువ జాగ్రత్తగా చూడండి అని చెప్పారు గాని cut చేయడం మాత్రం జరగదు.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి (ఎల్లారెడ్డి) :— వేరే Districts లో కూడ లేనిచోట primary health centres open చేయడానికి ప్రభుత్వం దగ్గర proposals ఉన్నాయా?

Sri P V Narasimha Rao —I want, notice, Sir, for that question I cannot say about all districts Primary Health Centres అన్నిచోట్ల ఉన్నాయి 20, 30 బాకీ ఉన్నాయి అవి అక్కడి formalities complete అయినకొద్ది చేస్తూనే ఉన్నాము దానిలో ఏమి యిబ్బంది లేదు.

Mr Speaker —As far as opening of primary health centres is concerned, it is the hon Minister for Panchayat Raj that has to answer

Sri P. V Narasimha Rao —We are both concerned, Sir. But there is no cut in that As the formalities are completed they are given....

Mr Speaker .— According to the present arrangement, only one is....

శ్రీ ఎ. మాధవరావు —Diet restriction ఏమిలేదు ఈ మధ్య ఎఱ్ఱగడ్డ T B hospital లో rations లేవని రెండురోజులు భోజనం పెట్టలేదు. అది మంత్రివర్యులకు తెలుసునా ?

శ్రీ పి వి నరసింహారావు — అది 10% cut వల్ల వచ్చినది కాదు. ఆ బాధ అందరికి వస్తుంది ఆహారకొరత ఉండడంవల్ల రెండురోజులు దొరికిందో దొరకలేదో తెలియదు. అది ఏదైన specific గా చెపితే పరిశీలనజేస్తాను. I will also see that it is examined

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ) .— మందులు గవర్నమెంటు supply చేస్తున్నది. ఎంతమందు supply చేసినప్పటికి డాక్టర్లులేదు అనిపిస్తారు. ఎందుకంటె private practice people కు use చేస్తున్నారు. ఆ పద్ధతి పోగొట్టి సాధ్యమైనంత వరకు hospital లో ఉపయోగించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ?

Sri P. V. Narasimha Rao —Sir, we have started with one topic and travelled into a number of different topics, Sir

SALE OF COLOURS, CHEMICALS ETC., BY THE CENTRAL WEAVING CO-OPERATIVE SOCIETY, HYDERABAD

250—

* 1374 Q.—Sri Ch. Rajeshwar Rao (Sircilla) .—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether it is a fact that the Central Weaving Co-operative Society, Hyderabad has sold colours, chemicals and art silk valued at Rs. 2,00,000 to Aravinda Colour Company, Bombay, through its Branch in Secunderabad in the first week of October, 1962 ;

(b) if so, what action has the Government taken in this regard and

(c) if not, what are the reasons therefor ?

The Minister for Industries (Sri B V. Gurumurthy) :—(a) The Hyderabad Handloom Weavers Central Cooperative Association sold the imported dyes and chemicals valued at Rs. 1,04,007.43 to Aravinda Colour Company, Gulberga during the first week of October 1962 through its branch Secunderabad. It has been reported

that there was no sale of art silk to private merchants during that period.

(b) The Joint Registrar of Cooperative Societies, Secunderabad is pursuing the matter

(c) Does not arise

శ్రీ కె. గోవిందరావు :— ఇప్పుడు దీనినిబట్టి ఆసలు అరవింద రంగుల కంపెనికి అమ్మవలసిన అవసరం ఏమి వచ్చింది ? ప్రాథమిక సొసైటీలకు యివ్వాలి గదా ?

శ్రీ బి వి గురుమూర్తి — ప్రాథమిక సొసైటీలకు యిచ్చే ఉద్దేశ్యంతోనే వారికి allot చేయడం జరిగింది వారు stocks lift చేయనందువల్ల వీరికి యివ్వాలనే తీర్మానం ఒకటి కేంద్ర సంఘంవారు చేసి వేరే వారికి అమ్మారు.

శ్రీ టి నాగేశ్వరరావు (మంగళగిరి) :— విదేశాల నుంచి రంగుల దిగుమతి కొరకు Co-operatives తో పాటు actual users, లైసెన్సు వాడకం దారులకుకూడ యివ్వడానికి ప్రభుత్వం యోచిస్తుందా ?

శ్రీ బి వి గురుమూర్తి :— ఇది కూడ actual users licence క్రిందనే యిచ్చినది. ఆ irregularity తప్పకుండా వచ్చినది Clandestine కాదు గాని irregularity అయింది అదే విచారణలో ఉన్నదని మనవిచేస్తున్నాను.

Sri G Sivayya :—Whether there is any definite procedure in the bye-laws of the said society to sell those colours etc., through primary societies ? If so why those rules have been violated and what action has been taken if they have been violated ?

Sri B V Gurumurthy —I have just now said, Sir, that this issued under the actual users' licence scheme So it is incumbent on the part of the society to distribute to the allottees Since they have not done it, an irregularity has occured and that is being enquired into.

శ్రీ పి సుబ్బయ్య :— ఇది అరవిందో Colour Company, Private Company అమ్మడు పోలేదు కాబట్టి ఆ కంపెనీకి యిస్తున్నాము అని చెప్పడం సరిపోలేదు. Private Co-operative Societies ఉన్నాయిగదా ! వాటికి నేరుగా యిచ్చి, తరువాత వారు కొన్నారా లేదా అనేది ఆలోచనచేయాలి ప్రైవేటు కంపెనికి అమ్మడంలోనే ఉన్నది దురుద్దేశ్యము. దానిని ఏమైన ఆలోచన చేశారా ? అది కనీసం సక్రమమైన rates కు అమ్ముతున్నదా ?

శ్రీ బి. వి గురుమూర్తి :—Primary Weavers Co-operative Societies ఎవరికైతే యిచ్చినారో వారు తీసుకోనందువల్ల Executive Committee కూర్చొని తీర్మానం చేసి వీరికి యిచ్చినది. అది irregular అనేమాట నేను స్పష్టంగా చెప్పినాను. అది enquiry జరుగుతున్నది.

BLACKMARKETING OF DYES AND CHEMICALS

251—

* 1375 Q —Sri Ch. Rajeshwara Rao (Put by Sri G. Siviah) :— Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether it is a fact that the dyes and chemicals imported from other countries on 20th April, 1963, by Central Handloom Weavers' Society, Hyderabad have been sold at Rs 75 thousand in blackmarket without supplying the same to the Primary Societies ;

(b) whether it is a fact that an enquiry is going on into this case, and

(c) if so, the findings of the enquiry ?

Sri B V. Gurumurthy.—(a) No, Sir,

The Hyderabad Handloom Weavers Central Cooperative Association Limited was issued Essentiality Certificate for the import of dyes and chemicals to the extent of Rs 75,000/- during the period of October, 1961 to March, 1962 Some irregularities were reported in the distribution of this quota

(b) The Hyderabad Handloom Weavers' Central Cooperative Association constituted a Sub-Committee to go into the question of irregular distribution of dyes and chemicals in respect of the above allotment.

(c) According to the findings of the Sub-Committee, 2 subordinates in-charge of distribution of dyes and chemicals were responsible for the irregularities As a result of these (findings) one of the employees was demoted and the increment of other employee was stopped for 3 months

శ్రీ కె. గోవిందరావు — హైదరాబాదు కేంద్ర చేనేతసంఘం అంటే మంత్రి బాపూజీగారి ఆధ్వర్యాన నడిచిన సంఘమేనా ?

శ్రీ బి వి. గురుమూర్తి —ఇప్పుడు కాదు, ఒకానొకప్పుడు-before 1960

## GUDUR CERAMIC FACTORY

252—

* 571 Q —Sri A Bhagavantha Rao (Kuchinapudi) :—Will the hon Minister for Industries be pleased to state.

(a) whether the Government is aware that articles produced in Gudur Ceramic Factory are bad in quality and as a result of which it is being run on loss, and

(b) if so, what steps the Government propose to take for its improvement ?

Sri B V Gurumurthy :—(a) Government are aware that the products of the Government Ceramic Factory, Gudur, are not able to compete with the similar products in the market due to poor finishing

(b) The Government of India have been requested to make available more foreign exchange for import of Tinoxide in order to improve the quality of the products.

శ్రీ కె. బుచ్చిరాయుడు: —రాజమండ్రిలో ప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీ ఉన్నది, అది లాభంలో ఉందా, loss లో ఉందా?

Mr Speaker,—Separate question

శ్రీ ఎ మాధవరావు —గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీలో తగిన టెక్నికల్ పర్స నల్ లేనందువల్ల సరిగా push up చేసి advertise చేయనందువల్ల సరుకులు పోవడం లేదని అంటున్నారు. ఆ విషయంలో ఏమైనా చర్య తీసుకుంటే అది బాగా run అయే అవకాశం ఉంది. ప్రభుత్వ అశ్రద్ధవల్ల నడవడంలేదు.

శ్రీ బి. వి. గురుమూర్తి —వారు చెప్పినదానిలో యథార్థం ఉండవచ్చును. నా వద్ద భోగట్టాలో లేదు. 1961 నుంచి 1967 వరకు లెక్కలు తీసుకుంటే అయిదు సంవత్సరాలు లాభం వచ్చింది, పోయిన రెండు సంవత్సరాలు మాత్రమే నష్టం వచ్చింది Finished product కు tinoxide దొరకడం లేదు Import ఎక్కువ చేయాలని అడుగుతున్నాము ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వపరంగా ఉన్న పరిశ్రమలలో తయారయే వస్తువులను consumer department వారు విధిగా కొని తీరాలని చెప్పాము దీనిని అనుసరించి తప్పకుండా లాభాలు గడిస్తాము అనుకుంటాము

INDUSTRIES PROMOTED BY SMALL SCALE INDUSTRIAL DEVELOPMENT CORPORATION

253—

* 610 Q —Sri K Rajamallu (Chinnur) —Will the hon. Minister for Industries be pleased to state

how many industries have been promoted by the Small Scale Industrial Development Corporation during the last five years from its inception?

Sri B V Gurumurthy —The Andhra Pradesh Small Scale Industrial Development Corporation Limited, has promoted 69 industries by way of sanctioning loans and participating in their capital structure

శ్రీ సి వి.కె. రావు —హైదరాబాదు టానరీస్‌లో 20 లక్షలు పెట్టుబడి పెట్టి నప్పటికి అయిదు తోళ్లు తయారు చేయడం వాస్తవమేనా?

Mr Speaker —Please put a separate question.

Sri C V K Rao —It is with regard to Small Scale Industrial Development Corporation And Hyderabad Tanneries comes under that, Sir

Mr Speaker —Next question

శ్రీ కె రాజమల్లు —ఇక్కడ చెప్పిన 69 Industries లో ఎన్ని industries ప్రొడక్షన్ స్టేజిలో ఉన్నాయి.

Sri B V Gurumurthy:—All are under production Besides them, the Government also is managing 20 commercial units and 6 raw material units I have got a list also, Sir. It is too big a list. All the 69 industries are mentioned there

శ్రీ పగడ కోటయ్య — ఈ 69 industries కు గాను Small Scale Industrial Development Corporation ద్వారా పెట్టిన పెట్టుబడి ఎంత? బైట నుంచి తీసుకున్న రుణాలు ఎంత? ఎంతమందికి ఉద్యోగాలు లభించాయి?

Sri B V Gurumurthy —That is too big a question Sir. I can only say .

Mr. Speaker —They have started 69 industries and given financial aid or whatever it is, and some of them are still under consideration

Sri Pragada Kotiah —The Corporation has directly participated in the capital structure What is the total amount of capital invested in all the 69 industries and how many people are employed therein?

Sri B V Gurumurthy — The amount actually sanctioned is Rs 32,34,546 About the employees employed in all these industries, I have no information, Sir

PROTECTED WATER SUPPLY TO MUNICIPALITIES

254—

* 590 Q —Sarvasri Ch Vengaiah (Markapur) and P. Subbaiah —Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) the number of Municipalities which are without protected water supply , and

(b) at what stage the scheme for protected water supply at Markapur Municipality stands at present ?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—(a) 38

(b) The question of according Administrative approval for the estimates and plans is under consideration of Government.

శ్రీ పి సుబ్బయ్య:— 1960 నుంచి ఎస్టిమేటులో ఉన్నది. 1967 లో ఉన్నాము తొందరగా శాంక్షన్ accord చేసి పని చేయిస్తారా?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు:—శాంక్షన్ చేయడానికి ద్రవ్య వసతి సక్రమంగా లేదు Draft Fourth plan లో include అయి ఉన్నది. దీనికి తీసుకోడానికి ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేనందువల్ల మునిసిపాలిటీ వారు take up చేస్తారా అని అడిగి ఉన్నాము. రిప్లై రాలేదు; వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ సి. హెచ్ వెంగయ్య :—15-1-64 వ తేదీన మార్కాపురం ప్రజలకు మంత్రిగారు Pongal greetings పంపారు. D. O. 8906/63 లో "I am to inform you that it has been possible to sanction the protected water supply scheme" అన్నారు.

మిస్టర్ స్పీకర్:—ఎవరు ఆ మంత్రిగారు.

శ్రీ సి. హెచ్. వెంగయ్య:—డాక్టర్ చెన్నారెడ్డిగారు. అప్పుడు 20 వేల గ్రాంటు release చేసాము అన్నారు. ఇప్పుడు paucity of funds అంటే అర్థం కావడం లేదు. దానికి ప్రత్యేకంగా special preference ఇచ్చి [illegible] అయినా వచ్చేదానికి మంత్రిగారు ఏర్పాటు చేస్తారా?

మిస్టర్ స్పీకర్:—ఏ పొంగల్‌కు తయారు అవుతుందో చెప్పండి.

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —పంచాయతీగా ఉన్నపుడు ఇచ్చి ఉంటారు; ఇటీవల మునిసిపాలిటీ అయినది

శ్రీ సి హెచ్ వెంగయ్య —పంచాయతీలో శాంక్షనై మునిసిపాలిటీ వచ్చిన తరువాతరద్దయిపోయిందని మంత్రిగారు చెబుతున్నారా?

Mr Speaker —It has been promoted That is the advantage he got by promotion (Laughter)

శ్రీ ఆర్ మహానంద — నెల్లూరు మునిసిపాలిటీనుంచి protected water supply extend చేయడానికి డబ్బుకావాలని దరఖాస్తు చేసి ఉన్నారా?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —నెల్లూరు మునిసిపాలిటీ విషయం ఏమీలేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి —సూర్యాపేట గురించి ఏమైనా ఇవ్వడానికి ఆలోచన ఉన్నదా?

శ్రీ ఏన్. చెంచురామానాయుడు —ప్రస్తుతం ఏమీలేదు. నాలుగవ ప్లాన్‌లో ప్రొవిజన్ లేదు.

Sri P Narasing Rao (Huzurabad)·—On a point of order, Sir, ప్రశ్న మార్కాపురం గురించి. మిగతా అన్ని మునిసిపాలిటీలు గురించి అడుగుతున్నారు.

Mr Speaker ·—I am here why is he worried? (Laughter) Why does he think that I won't safeguard the interests of the House? The first question relates to the number of municipalties without protected water supply The next question relates to Markapur That is why they are asking.

శ్రీ కె గోవిందరావు:—వారికి ఏమైనా మంత్రి పదవి రాబోతుందా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య·—మీరు మాకు వార్నింగ్ ఇచ్చారు మీరు ఇటు చూడడంలేదు నమస్కారం.

Mr. Speaker:—I am not able to understand his difficulty. I am only allowing supplementaries to members who have sent the question. Now it is time. What am I to do? I do not know; at this stage, if every member has a complaint against me, I do not think I can discharge my duties at all I am really sorry that I could not give an opportunity to Mr. Gopalakrishnayya. I will allow now only questions 258 and 259

FOREST WATCHERS

255—

* 64 Q.—Sri P Subbaiah ·—Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the services of the Forest Watchers are going to be regularised shortly ;

(b) if so, when , and

471—4

(c) whether the Government is paying the increased D A of Rs 7 p m to the Forest Watchers regularly?

Sri N Chenchurama Naidu —(a) & (b) The matter is under consideration

(c) The Government have now decided to sanction an adhoc increase in D A by Rs 9/- p m, with effect from 1-4-67.

SEIZURE OF RECTIFIED SPIRIT

259—

* 1090 Q —Sri K Govinda Rao .—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state,

(a) whether the samples collected from each of the barrels containing rectified spirit carried in the false label of denatured spirit from the Anakapalli Co-operative Agricultural and Industrial Society, Ltd., Anakapalli, Visakhapatnam District in a lorry which was seized in the year 1965 by the Excise Police have been sent for chemical analysis,

(b) when were the samples sent and what is the result;

(c) whether the investigation has been completed by the Vigilance Commission in this regard, and

(d) when was the report of the Anti-corruption Bureau recived by the Vigilence Commission?

The Minister for Excise and Prohibition (Sri V. Satyanarayana Rao) —(a) Samples were taken from all the 46 barrels but only one sample was sent to the Board's laboratory for chemical analysis.

(b) The sample was sent to the Board's Laboratory for Chemical analysis on 9-6-65 On analysis it was found that the sample contained Alcohol Rectified Spirit with the sediments as Iron Compound.

(c) and (d) —The investigation has not yet been completed by the Anti-Corruption Bureau The Vigilance Commission will examine only the final report when received from the Anti-Corruption Bureau and give recommendations to Government.

(ఎ) 46పీపాలనుంచి శాంపిల్సు తీసుకొనబడినవి. ఒక శాంపిలు కెమికలు యెగ్జామినేషనుకు పంపించారు.

(బి) 9-6-65 తేదీనాడు బోర్డు లేబొరేటరీకి పంపించారు. ఎనాలిసిసులో ఆల్కహాలుకు రెక్టిఫైడు స్పిరిటు ఉన్నదని రిజల్టు వచ్చింది.

(సి) (డి) యాంటి కరప్షను బ్యూరోనుంచి రిపోర్టురాలేదు, వచ్చిన తరువాత విజిలెన్సు కమిషను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తారు.

శ్రీ కె. గోవిందరావు :—శాంపిల్సు పంపించారు కదా, రిపోర్టు యెప్పుడు వచ్చింది? యేమని వచ్చింది?

* L. A. Qs. Nos 256, 257 and 260 are not taken up, and hence included under Written Answers.

* * L. A. Q No. 258 is answered after L. A. Q No. 259

శ్రీ పి సత్యనారాయణ :—15-6-65 తేదీనాడు ఆల్కాహాలు రెక్టిఫైడు స్పిరిటు అని వచ్చింది

శ్రీ కె గోవిందరావు —1965 లో జరిగిన పనికి యిప్పటికైనా యెనాలిసిసు వచ్చింది వచ్చినటువంటి సందర్భంలో దీనిపైన ప్రభుత్వం ఏ రకమైన తీవ్ర చర్య తీసుకొనబోతున్నారో శలవిస్తారా ?

శ్రీ పి. సత్యనారాయణ ·—కెమికలు యెగ్జామినేషను రిజల్టు 15-6-65 తేదీనాడే అంటే 10 రోజులలోనే వచ్చింది అనకాపల్లి అగ్రికల్చరు కో-ఆపరేటివు సొసైటీని సస్పెండు చేసినారు వారు హైకోర్టుకు వెళ్లగా స్టే యిచ్చినారు కేసు నడుస్తున్నది దీనికి సంబంధించి గుంటూరులో మెహరు కంపెనీ ఒకటి ఉన్నది. దానికి కూడా కలెక్టరు లైసెన్సు కాన్సిలు చేశారు. వారు హైకోర్టుకి వెళ్లారు. స్టే యివ్వలేదు దీనికి సంబంధించిన మూడు కేసులు పెట్టినారు ఒక కేసులో యిద్దరు డ్రైవయిర్సుకి 20 రూపాయలు శిక్షవేశారు బేరల్సు తీసుకుని వెళ్లేవారికి 100 రూపాయలు శిక్ష వేశారు. కెమికల్సు కంపెనీ మ్యానేజరు మీద కేసుపెట్టినారు. ఈ మధ్య నెలక్రితం పెట్టినారు దీనికి సంబంధించిన డిస్టిలరీ ఆఫీసరును సస్పెండు చేసినారు. సబ్ యిన్స్పెక్టరును సస్పెండు చేసినారు కేసునడుస్తున్నది.

WITHDRAWAL OF RECOGNITION TO SUBSIDISED HOSTELS

258—

* 172 Q.—Sri T. Nageswara Rao ·—Will the hon Minister for Social Welfare be pleased to state ·

(a) the number of subsidised hostels for which recognition was withdrawn between June, 1966 and January, 1967, and

(b) the alternative arrangements made to accommodate the students affected by the closure of such hostels ?

The Minister for Social Welfare (Sri A Ramaswamy) —(a) Ninety five, Sir.

(b) Government hostels were opened in places where there were sufficient number of boarders In all other cases the District Social Welfare Officers were instructed to adjust the boarders in other nearby hostels

శ్రీ టి నాగేశ్వరరావు —నెల్లూరు డిస్ట్రిక్టులో నాసమాచారం యేమిటంటే క్వశ్చనులో సూచించిన పీరియడులో దాదాపు 18 హాస్టల్సు క్లోజుచేశారు. వాటిబదులు సబ్సిడైజ్డు హాస్టల్సు 12 తెరవాలని ఆర్డర్సు వేశారు. ఇప్పటివరకు తెరవబడ లేదు. మధ్యలో హాస్టల్సు క్లోజు చేయడంవల్ల హరిజన గిరిజన విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతున్నది కాబట్టి పాలసీ నిర్ణయించవలసి ఉంటే సంవత్సరం మొదటిలో యెనన్సియేటుచేస్తే బాగుంటుంది. ఆ విధముగా చేస్తారా ?

శ్రీ ఎ రామస్వామి —95 హాస్టల్సు యేవయితే మూసివేయబడినవో అందులో చాలా అవకతవకలు ఉన్న కారణం చేత తీసివేయబడినవి ఇప్పుడు వాటి ప్లేసులో నేర గవర్నమెంటు హాస్టల్సు వాపసు చేయబడుతవి, అందులో చేర్చుకోవలసినదని తెలియజేయబడినది అట్లాకాకుండా వేరే హాస్టల్సు యేవయిన దగ్గర ఉన్నాయో అడ్జస్టు చేసుకోవలసినది, యేర్పాటు జరిగే పర్యంతం అని తెలియజేయబడినది,

Mr Speaker —There is no question of trying to sastisfy individual Members I want the House to give some directions and instructions as to how I should conduct myself during question hour Unless members co-operate with me, how can I give opportunity to every Member who wants to put supplementaries ? They do not realise my difficulty It is already 9 38 a m , and I have already exceeded the question hour by 8 minutes

శ్రీ అహమ్మదు హుస్సేను (సీతారామ్‌బాగ్) —ముస్లిము బ్యాకువార్డు క్లాసెసు గురించి ఒక హాస్టలైనా ఉందేమో మంత్రిగారు తెలవిస్తారా ?

శ్రీ ఎ రామస్వామి —ముస్లిము బ్యాకువార్డుక్లాసెసుకు నిర్మాణం యింతవరకు యేర్పాటుకాలేదు.

శ్రీ టి. విజయకుమారరాజు —అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది కాబట్టి కొంత టైము యివ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్ సత్యనారాయణరాజు —అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తముగా వున్న హాస్టల్సు లోని బాలబాలికలకు సరియైన తిండి పెట్టడములేదని చాల complaints వున్నవి. ఈ hostels ను private management నుంచి తీసివేసి ప్రభుత్వమే నేరుగా నడిపే ఆలోచన వున్నదా ?

శ్రీ ఎ రామస్వామి.—Private hostels ఏవైతే తప్పుడుగా నడుస్తున్నవో అటువంటి వాటిని ఆపి గవర్నమెంటు హాస్టల్సు ఏర్పాటు చేయబడినవి.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు —అధ్యక్షా, Private hostels ను రద్దుచేసి ప్రభుత్వమే నడిపే విధానమును ఆలోచిస్తారా ?

శ్రీ ఎ రామస్వామి —అన్నింటిని ఒకేసారి చేయడముకాదు. 1,600 హాస్టల్సులో 95 మాత్రమే తీసుకోబడినవి

Mr Speaker.— Even the people who are prompting him are not prompting him properly.

The question is, whether the Government propose to run hostels under the management of the Government itself'

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ:—Private hostels ను రద్దుచేసి వాటి బదులు ప్రభుత్వమే run చేస్తారా అని అడిగారు అన్నింటిని కాదు. Private hostels ఏవి చక్కగా పనిచేయడములేదో వాటినిమాత్రము రద్దుచేసి వీలున్నచోట గవర్నమెంటు నడుపుతుంది. అన్ని తీసుకుని నడపాలనే స్కీము లేదు అని అన్నారు.

శ్రీ జి. సి. వెంకన్న.— అధ్యక్షా, private hostels ను దఫాలవారిగా ప్రభుత్వము తీసుకోవాలని [illegible] సంవత్సరములో ఒక పాలసీను declare చేశారు. అట్లా [illegible] ప్రభుత్వము [illegible]

శ్రీ ఎ. రామస్వామి:—తప్పులు లేకుండా run చేయబడితే తీసివేయవలసిన అవసరము లేదు ఇప్పుడున్న హాస్టల్సును చక్కగా నడుపుతాము. కొత్తగా పెట్ట వలసిన అవసరము వుండదు.

## SHORT-NOTICE QUESTIONS AND ANSWERS

### EXPANSION TO THE EXISTING GOVERNMENT HOSPITAL AT NARASAPUR

S No 260—A

S N Q No 1482— Sri R Satyanarayana Raju :—Will the hon Minister for Health & Medical be pleased to state

(a) whether there is any scheme to expand the existing Government Hospital at Narasapur West Godawari district,

(b) if so, the particulars of that scheme, and

(c) if not, the reasons therefor?

Sri P. V Narasimha Rao —(a) Yes, Sir

(b) An amount of Rs 1 60 lakhs has been provided in IV Five Year Plan for increase of bed strength of Government Hospital, Narasapur, West Godavari from 30 to 50 beds

(c) Does not arise.

శ్రీ ఆర్ సత్యనారాయణరాజు:—అధ్యక్షా, 30 సంవత్సరాలనుంచి ఏమాత్రము అభివృద్ధిలేకుండా వుంది. 30 వేలు జనాభా కల్గిన పట్టణము. కొన్ని beds అయినా పెంచడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. వి నరసింహారావు:—అందుచేతనే ప్రణాళికలో చేర్చాము. కొన్ని అని ఏమీ లేదు 30 నుంచి 50 వరకు పెంచడము జరుగుతుంది.

### 260–B. EXTENSION TO THE PRESENT NON-TECHNICAL SPECIAL OFFICER

S N Q No 1483-U Sri A. Madhava Rao — Will the hon. Minister for Health & Medical be pleased to state

(a) the reasons for granting extension for another year to the present non-technical Special Officer when his term is over,

(b) the reasons for not posting another person; and

(c) whether there are no suitable Deputy Collectors in the State?

Sri P V Narasimha Rao — (a) and (b) Administrative convenience Sir,

(c) Does not arise in view of the answer to (a) & (b).

Sri A Madhava Rao – There are non technical officers who are neither seasoned nor experienced in the medical department They have not utilised all the funds available and they did not send useful proposals for the development of this system of medicine Is it a fact?

Sri P V Narasimha Rao – It is not a fact Inability to use funds has nothing to do with the officer being technical or non-technical It was due to many other reasons, and this is absolutely incorrect?

Sri A Madhava Rao – There are technical persons who are available but have not been employed.

Sri P V Narasimha Rao.–Actually, this is a controversial question, whether for administrative posts technical personnel should be appointed or whether their talents should be used only in the technical field We are experimenting on both On the medical side we have a technical man, on the Indian medicine side, we have a non-technical person We have not come across any difficulties in this arrangement. Moreover, the present officer is under a contract basis which is being continued and his present term will expire by December.

## WRITTEN ANSWERS TO QUESTION

### DISTINCTION BETWEEN HARIJANS AND CHRISTIANS

256—

*56-(Y) Q — Sarvasri Ch Mallikharjuna, D Prakasam (Addanki) - Will the hon Minister for Social Welfare be pleased to state:

(a) the distinction between Harijans and Christians;

(b) whether both Harijans and Girijans converting into Christian religion, will be recognised as Scheduled Tribes, and

(c) if not the reasons therefor ?

A.—

(a) 'Harijans' is a term generally used for Scheduled Castes.

Christians are those who have embraced Christian religion. Harijans embracing Christian religion are not Sheduled Castes.

(b) The question of treating Harijans as Scheduled Tribes does not arise.

Harijans converted into Christian religion are not recognised Scheduled Castes while Girijans even if they convert themselves as Christians continue to be recognised as Scheduled Tribes.

(c) Harijans converting into Christian religion are not recognised as Scheduled Castes since the persons professing Hindu and Sikh religions alone suffering from the stigma of untouchibility are listed under Scheduled Castes, while Girijans remain as tribals irrespective of the religion they profess as they retain their tribal characteristics

### HOUSE SITES TO HARIJANS

257—

*192 Q – Sarvasri T C Rajan, G. Sivaiah.— Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) the amount allotted in the year 1964-65 and 1965-66 for land acquisition to provide house sites to Harijans in Chittoor District;

(b) the amount lapsed in the said period and the reasons for lapse of the amount, and

(c) whether it is a fact that the representation of Harijans of Gowdamakulapalli, Puganur Taluk, Chittoor District is pending since a long time, and if so, the reason therefor ?

A —

(a) 1964–65. 1965–66
Rs 1,32,200 Rs. 45,700

(b) As there were no proposals for acquiring house sites to Harijans, the sum of Rs 1,15,910–25 allotted in 1964–65 had to be lapsed.

(c) Post award action has since been completed and the Harijans have been issued 'B' forms (Pattas) by the Tahsildar on 15-4-1967

PROHIBITION CASES

260—

*445 Q — Sri P Gunnayya —Will the hon Minister for Excise and Prohibition be pleased to state ,

(a) the talukwise number of prosecutions launched against the persons who distilled and sold illicit liquor in Srikakulam District during 1966-67, number of persons convicted with imprisonment out of them, and the number of persons on whom penalty has been levied and

(b) the talukwise number of prohibition officers and the staff in the said district ?

A —A Statement in pleced on the Table of The House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE L A Q NO 260 (* 445)

Clause (a)

| Sl. No | Taluk | Prosecutions launched against the persons who | | Pesons convic-ted with imprison-ment | Persons fined. | Remarks. |
|---|---|---|---|---|---|---|
| | | Distilled illicit liquor | Sold illicit liquor | | | |
| 1 | Srikakulam | 11 | 301 | 47 | 260 | The remaining cases may be either pending or acquitted |
| 2 | Chipuruaplli | 4 | 100 | 4 | 18 | |
| 3 | Narasannapet | 26 | 222 | 79 | 148 | |
| 4 | Tekkali | 57 | .. | 57 | .. | |
| 5 | Sompet | 23 | . | 23 | .. | |
| 6 | Itchapuram | 12 | . | 12 | . | |
| 7 | Pathapatnam | 6 | | 6 | | |
| 8 | Bobbili | 24 | 214 | 32 | 205 | |
| 9 | Salur | 18 | 279 | 47 | 248 | |
| 10 | Parvathipur | 18 | 165 | 15 | 167 | |
| 11 | Palakonda | 13 | 179 | 11 | 180 | |

Clause (b)

The following are the Talukwise Prohibition staff working in Srikakulam District

| | Taluk | A. P O | S I. | P Os Including A P. Os staff. | P.Gs including A P Os-staff. |
|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 1 | 1 | 3 | 7 |
| 2 | Chipurupalli | — | 1 | 2 | 4 |
| 3 | Narasannapet | — | 1 | 2 | 4 |
| 4 | Tekkali | — | 1 | 2 | 4 |
| 5 | Sompet | 1 | 1 | 3 | 7 |
| 6 | Ichapuram | — | 1 | 2 | 4 |
| 7 | Pathapatnam | — | 1 | 2 | 4 |
| 8 | Bobbili | 1 | 1 | 3 | 7 |
| 9 | Salur | — | 1 | 2 | 4 |
| 10 | Parvathipur | — | 1 | 2 | 4 |
| 11 | Palakonda | — | 1 | 2 | 4 |

## BUSINESS OF THE HOUSE

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా. నేను Rule 63 క్రింద ఒక adjournment motion కు నోటీసు యిచ్చాను పొట్ట కూటికోసము జూన్ 29 వ తేదీ నుంచి రేపల్లెలో చేనేత కార్మికులు సత్యాగ్రహము చేస్తున్నారు ఈ సందర్భములో నిన్న సాయంకాలంవరకు 130 మందిని ఆడవారిని. మగవారిని. బిడ్డలను నిర్బంధములోకి తీసుకొన్నారట. వారిని రేపల్లె సబ్-జైలులోనే వుంచారో లేక ఇతర సబ్-జైల్సుకు మార్చినారో తెలియదు. చేనేత పారిశ్రామికుల విషయములో ప్రభుత్వము అవలంబిస్తున్న విధానము ఫలితముగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను సర్దుబాటు చేయడానికి, ప్రభుత్వము తప్పనిసరిగా వెంటనే పూనుకోవలసిన అవసరము వున్నది గత సంవత్సరముగా ప్రభుత్వము అవలంబిస్తున్న ఈ విధానాల ఫలితముగానే నేడు చేనేత పారిశ్రామికులు చాల క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినది. చేనేత పారిశ్రామికులు జీతాలు పెంచాలనికాని, D.A. కావాలనిగాని, లేక provident fund కావాలని కాని కోరడము లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఆ నోటీసు నిన్ననే వచ్చినది. అది disallow చేస్తూ rule 74 క్రింద admit చేశాను మినిష్టరుగారికి ఏ తేది అనుకూలముగా వుంటుందో ఆ తేదీన ఎజండాలో include చేయాలని ఆర్డరు వేశాను What is the date convenient to you ? 8th ?

Sri B. V Gurumurthy :—Why not on 11th, Sir.

Mr. Speaker :—The matter seems to be an urgent one. Number of people have been arrested.

Sri B V Gurumurthy :—All right, Sir.

Sri C. V K. Rao—Minister Siddareddy was involved in an encounter with some goondas,

Mr. Speaker -Why use such words as encounter. It is not an encounter. ఏదైన పదాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉపయోగించాలని సలహా యిస్తున్నాను 'Encounter' అంటే వారు వీరు అంతా కలపడినారన్న మాట

శ్రీ సి వి కె రావు —కలపడ్డముకాదు Gun man వారిని రక్షించారు అని అన్నారు. ఆయన safe గా వున్నారా. పలకరించలేక పోయాము. తమద్వారా వారి యోగక్షేమాలను అడగాలికదా. మంత్రిగారు పచ్చారు మీరు ఏదైన మాట అంటే మాకు కొంచెము అపాయము ఎందుకు అంటే misinterpret అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ ·—నేను అంటే అపాయమా కాదు మీరు అంటూవుంటే అపాయం. Beccause when he says 'Encounter' వారితో యుద్ధం చేశారు అనే అర్థము అవుతుంది It is a very serious allegation against the member

శ్రీ సి వి కె రావు —House లో, మంత్రిగారు కనుక పరామర్శచేయాలి కదా.

మిస్టర్ స్పీకర్ :—పరామర్శచేయవలసినదే Fortunately, he escaped and let me congratulate him on behalf of all of you I do not know how it happened But I do not know whether I can allow such a thing in the House. It should not be proper for me to allow such things in the House

శ్రీ ప్రగడకోటయ్య·—ఇప్పటికి 130 మందిని నిర్బంధములోకి తీసుకొన్నారట. ఉద్రిక్త పరిస్థితులు రాష్ట్రము మొత్తము మీద ఏర్పడే ప్రమాదం వుంది. మంత్రిగారు 11వ తేదీకి వేయాలని అంటే ఎట్లా తమరు 8 వ తేది అంటున్నారు అనుకోండి Adjournment motion క్రింద allow చేసి చర్చకు అవకాశము యివ్వాలని కోరుతున్నాను

Mr Speaker -11 వ తేదికాదు 8thన తీసుకొంటున్నాము.

శ్రీ ప్రగడకోటయ్య :—మంత్రిగారు 11 వ తేది అంటున్నారు తమరు 8 వ తేది అంటున్నారు అక్కడ పరిస్థితులు ఏ విధముగా వున్నాయో ఏమిటో.

Mr Speaker ·-It will be taken up on 8th.

శ్రీ ప్రగడకోటయ్య ;—రేపల్లె సబ్ జైలు ఎలాంటిది ఎంతమంది అక్కడ వున్నారు ఏవిధముగా ఇబ్బంది పడుతున్నారు ఇవన్నీ వెంటనే .. ... ...

మిస్టర్ స్పీకర్ -రేపువారికి అనుకూలమోకాదో, తెలుసుకొంటాను. Tomorrow t will be taken up i e , 7th

Sri B. V Gurumurthy -Yes Sir.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

*re* : Forcible collection of subsidy grants, and loans from agriculturists in Parkal Block and Rayalaseema districts.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల్).—అధ్యక్షా, 1959 లో పంచాయతిరాజ్ రాకముందు 750 రూపాయలు సబ్సిడి బావులకు ఇచ్చారు. ఆ డబ్బు వారికి ఇచ్చిన తరువాత బావులు త్రవ్వకోటానికి కొంత పిరియడ్ ఇచ్చారు. తరువాత పంచాయతి రాజ్ వచ్చిన పిదప ఇన్స్పెక్టింగ్ అథారిటీ మారినందువల్ల వారు బావులు త్రవ్వ కొన్నప్పటికి వారు రిపోర్టు చేయలేదని, అప్లికేషన్ ఇచ్చినా ఎంక్వయిరి చేయకుండా కొర్రెలు వేసి నానా ఇబ్బందులు పెట్టటం జరుగుతున్నది. ఇప్పుడు వారు బావులు త్రవ్వకొన్నప్పటికి కూడా ఫోర్స్‌బుల్‌గా వసూలు చేస్తున్నారు దాని గురించి పంచాయతి సమితి అధ్యక్షులు 1-12-66 న పంచాయతిరాజ్ మినిస్టరు గారికి, రెవెన్యూ మినిష్టరుగారికి లెటర్స్ వ్రాసినప్పటికీ దానికి ఇంతవరకు జవాబు రాని కారణాన రైతులు నానా బాధలు పడుతున్నారు. సి.డి. ఫండ్స్ విషయంలో కూడా 25 పర్సెంట్ మాఫి ఇచ్చింది సక్రమంగా అమలు జరిగటం లేదు. ఈ మధ్యనే బి.డి.వో. మొత్తం కిస్తిలో 75% కడితే 25% మాఫి అవుతుందని లోన్ తీసుకొన్న వారికి కబురు చేసినట్లు తెలిసింది. ఇక సబ్సిడి బావులకు డబ్బు తీసుకొన్న వారు ఇన్‌టైమ్‌లో బావులు త్రవ్వకొన్నప్పటికీ ఆర్.డి.వో. ఆఫీసులో ఇన్స్పెక్టింగ్ ఫైల్స్ పోయిన కారణాన అధికారుల నిర్లక్ష్యంవల్ల డిలే జరిగి ఇన్‌టైమ్‌లో త్రవ్వ లేదు అనే నెపంతో ఇప్పుడు కలెక్ట్ చేస్తున్నారు ప్రభుత్వం దీనిని ఆలోచించి ఒకటి రెండు సంవత్సరాలు పొడిగించాలని కోరుతున్నాను

శ్రీ జి. శివయ్య —అధ్యక్షా, అభివృద్ధికోసం వెనుకబడిన ప్రాంతాలకు అప్పులు ఇచ్చారు. కేవలం వ్యవసాయాభివృద్ధి కోసం, ఇన్‌టెన్సివ్ మెన్యూర్ స్కీమ్ క్రింద దాదాపు 750 రూపాయలు అప్పు ఇచ్చారు: మూడు నెలలలోపు వసూలు చేసుకోవాలని, మూడు నెలలు కాదు కదా ప్రభుత్వం 30 సంవత్సరాలు నిద్రపోతూ, నీకు డబ్బు ఇచ్చాము? ఇస్తావా లేదా అని అడుగకుండా వుంది. తక్కావిలోన్స్ అని పంప్ సెట్స్ కొనుక్కోటానికి, అయిల్ ఇంజన్స్ కొనుక్కోటానికి వేయి రూపాయలు మొదలు మూడు వేల రూపాయల వరకు అప్పులు ఇచ్చారు టైమ్ లోపల ఇన్‌స్టాల్ చేస్తే నాలుగోవంతు ఫ్రీ సబ్సిడి వుంటుందని దానిలో వుంది లాండ్ ఇంప్రూవ్‌మెంట్, లోన్స్ అండ్ ఎగ్రికల్చరల్ లోన్స్ క్రింద 2 వేల వరకు అప్పులు ఇవ్వవచ్చు 5 యాన్యువల్ ఇన్‌స్టాల్‌మెంట్స్ క్రింద ఇవ్వవచ్చు. బావులు త్రవ్వకోటానికని, అనేక స్కీముల క్రింద అప్పులు ఇచ్చారు. అనేకమంది రైతులు అప్పులు తీసుకొని సకాలంలోనే త్రవ్వకొనడం జరిగింది. త్రవ్విన తరువాత రిపోర్టు ఇచ్చారు రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా చిత్తూరు ప్రాంతంలో బావులు త్రవ్వుతుంటే బండలు వస్తున్నాయి. ఆ బండలు త్రవ్వడం మనిషికి సాధ్యం కాదు. వాటికి మిషన్ పెట్టాలి. ఆ బండలు కట్ చేయాలి కొంత డబ్బు ఇన్వెస్టుచేయాలి ఇటువంటి కష్టాలన్ని వారికి వున్నాయి. అయినా అన్ని పనులు చేసుకొని బావులు త్రవ్వకొన్నా టైమ్‌లోపు మీరు చేయలేదు కాబట్టి రూల్స్ ప్రకారం మీరు ఈ విధంగా చాలా గ్రామాలలో నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. 15

సంవత్సరాల నుండి ప్రభుత్వం నిద్రపోతున్నది ఇప్పుడు ఒక్కసారి మేల్కొని డబ్బు ఇవ్వవలసిందని కాబూలీవాలా మాదిరి వసూలు చేస్తున్నారు అటువంటి తీవ్ర పరిస్థితులు వున్నాయి మేము రిప్రజెంట్ చేశాము They said our hands are tied up, better go and represent to Government Properties were attached They are brought for auction sale All such things are there నిర్బంధం చేస్తున్నారు కనుక కలెక్షన్ ఆఫ్ లోన్స్ పోస్టుపోన్ చేయాలని కోరుతున్నాను ప్రభుత్వం బావులు త్రవ్వకోటానికి డబ్బు ఇచ్చినప్పుడు వారు ఇంతవరకు కొన్ని ఇబ్బందులవల్ల పూర్తి చేయకపోతే, ఇంకా త్రవ్వకోక పోయినా ఇంకా సమయం ఇవ్వాలని, సంవత్సరంలోపు త్రవ్వకొనేవారికి సబ్సిడి ఇస్తామని ఆర్డర్ ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ వి బి రాజు —అధ్యక్షా, శివయ్యగారు చెప్పినదానిలో, జంగారెడ్డిగారు చెప్పిన దానిలో రెండు స్కీములు వున్నాయి. ఒకటి సబ్సిడి బావులది, రెండవది లాండ్ ఇంప్రూవ్ మెంట్ లోన్స్ స్కీమ్ రెండు స్కీమ్స్ వున్నాయి. సబ్సిడి బావులకు 750 రూపాయలు సబ్సిడి ఇస్తారు ఈ స్కీమ్స్ ఇన్ టెన్ సివ్ ఎగ్రికల్చరల్ డెవలప్ మెంట్ కోసం అంటే తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధిని సాధించడం కోసం అని ఏ 15,20 సంవత్సరాలలో సాధించడం అంటే ఈ స్కీముకుఅర్థమేలేదు. అందుచేత ఈ స్కీమ్స్ కు టైమ్ లిమిట్ వుంది, ఈ కాలంలో పూర్తి చేస్తేనే ఈ ప్రతిఫలం వస్తుంది Time is essential ఇందులో కాలము చాల ప్రాధాన్యత వహిస్తున్నది. 1959 స్కీము 1961 వరకు పొడిగించాము 1957 స్కీము 63 వరకు పొడిగించారు, 1959-60 ది 65 వరకు పొడగించడం జరిగింది. ఇక Land improvement, Land development లో R D O కలెక్టరు అధికారాలక్రింద ఉన్నది. ఈ సంవత్సరం శిస్తులు వసూళ్లు చేయాలని కోరాము అప్పులు యివ్వాలి దానిని వసూలు చేయాలి అని అనడం నిజంగా పొరబాటే అధ్యక్షా : అప్పులు యిచ్చినవాళ్ళే వసూలు చేసుకోవాలి అనడం మంచిదికాదు. అప్పులు తీసుకొన్నవారిమీదే చెల్లించే బాధ్యత పెట్టాలి. Agriculture Department వారికి పంపించాము Now it is proposed to give extension to wells sanctioned under the schemes upto 1962-63 till the end of June 1968 I will Sir, with your permission, lay it on the Table to-morrow

Mr. Speaker - Please communicate it to all the Collectors.

Sri V B Raju -Sir, we have communicated even by telegrams to Collectors. I will see that the decision is placed on the Table of the House to-morrow morning

re -Delay in the issue of memorandum of marks and certificates to successful candidates in S S L C. and H S. C. Examinations

శ్రీ సి మల్లిఖార్జున :—అధ్యక్షా! విద్యాశాఖామాత్యులను నేనుకోరేది ఏమనగా ప్రభుత్వ అధ్వర్యములో జరిగిన S. S L C, H. S C. Multi-purpose

పరీక్షల రిజల్ట్సు కొన్ని ప్రకటించారు ఇంకా కొన్ని ప్రకటించ లేదు. కాలేజీలకు దరఖాస్తులు పంపుకొనే గడువు జూన్ 25, 30 వ తేదిలతో పూర్తి అయింది. ఇంతవరకు విద్యార్థుల మార్కులు, సర్టిఫికెట్టులు చేరలేదు. ఆయా విద్యార్థుల పై చదువులకు పోవలెనన్న యిబ్బందిగా ఉంటున్నది. ఇతర రాష్ట్రాలలో కూడ, మన రాష్ట్ర విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చును. వారికి కూడ యిబ్బందిగా ఉంది. కాబట్టి త్వరలో మార్కులు పంపునట్లు, దరఖాస్తులు పెట్టుకొనుటకు గడవు పెంచుటకు మంత్రిగారు ఆలోచిస్తారా ?

విద్యాశాఖమంత్రి (శ్రీ టి. వి. రాఘవులు): —అధ్యక్షా! నేను ఈ సందర్భంలో చిన్న ప్రకటన చేయదలచాను ఈ సంవత్సరం S S L C., H. S. C. Multi-కొంత purpose పరీక్షలు ఆలస్యంగా జరిగిన మాట యదార్థమే. అదికూడ విద్యార్థుల కోర్కెలు అనుసరించే, వారికి అవకాశం యివ్వడంకోసం ఆలస్యంగా జరిగింది. ఉక్కు ఫ్యాక్టరీ మొదలైన agitations లో కోర్సులు పూర్తికాకపోవుటవల్ల, సమయం యివ్వడం జరిగింది అందువల్ల పరీక్ష ఫలితాలు ఆలస్యంగా వచ్చాయి. ఇప్పుడు S S L C. రిజిష్టర్లు, మెమోరాండం ఆఫ్ మార్కులు వారికి పంపడం జరిగింది కాని ఇందులో కొంతమంది మాల్‌ప్రాక్టీసెస్‌లో involve అయినవారివి పంపలేదు 33 S. S L C , 79 Higher Secondary, 169 H. S. C. తెలంగాణా నుంచి నిలుపుదల చేయడం జరిగింది. ప్రయివేటు విద్యార్థులు 40 ; ఆంధ్ర S. S L C 31, Higher Secondary 72 మందివి, నిలుపుదల చేయుట జరిగింది తరువాత గౌరవసభ్యులు పిల్లలు విశ్వవిద్యాలయాలలో చేరుటకు, వృత్తి విద్యలలో చేరుటకు time అయిపోతున్నది అని అన్నారు, దీని విషయంలో Director of Technical Education, మూడు విశ్వవిద్యాలయాలకు, విషయం గమనించి dates extend చేయమని కోరడమైనది.

*re*,– Alleged death of two Coolies due to explosion of dynamite at Nadigudem Quary area

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—7–6–1967 తేదీన డైనమెట్‌వల్ల ఇద్దరు కూలీలు చనిపోయారు. వారి కుటుంబాలకు ఏమైన యిచ్చారా ? ప్రభుత్వం ఏమి చేసినది ? దాని గురించి ఏమి ఆలోచిస్తున్నది.

Sri Konda Lakshman Bapuji .—The Andhra Civil Construction Company at Nadigudem branch have taken up the construction work of digging out the left canal of Nagarjunasagar about five years ago and the work is in progress The Company is an authorised licensed one in dealing with explosives for blasting purposes having their own maxim for dynamites and the detonators which are being ignited by means of high voltage electric current. On 7 th June 1967 in the early hours at about 5 the dynamites and detonators were taken and kept at the work site by the diseased Sri D Veerayya and J. Satyanarayana and the injured for the blasting purposes, soon after the drilling work was over But all of a sudden there occured a terrific

explosion on this dynamite As a result the diseased who were nearby met with instantaneous death as their bodies were torn to pieces and mutilated The other five persons namely, D Gantanna, B Kotiah, B Kondiah, Abdul Raheem and Shaik Yakub who sustained injuries were rushed to the Nadigudem Hospital where necessary medical treatment was rendered by the Medical Officers promptly As the condition of the injured D Gantanna and B Kotaiah was dangerous they have been sent to the Osmania Hospital, Hyderabad in the same evening for getting expert medical treatment The remaining three persons who received slight and simple stone injuries are progressing in the local hospital On receipt of a report from the said Company, a case under Crime No 32 and 33/67 under Section 174 Cr P C was registered and investigation taken up The Deputy Superintendent of Police, Suryapet visited the spot of accident on the evening and investigated the case on the 7th and 8th June 1967 Enquiries disclosed that this is purely accidental The Inspector of Explosives, South Circle, Madras, visited the spot by about 15th June 1967 and destroyed the remaining dynamites and detonators His report to the District Magistrate has not been received The District Magistrate, Nalgonda has ordered the Sub-Divisional Magistrate, Miryalaguda to enquire into the accident and his report is awaited Compensation is being paid to the dependants of the affected persons

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Compensation ఏమైనా యిచ్చారేమో తెలియజేస్తారా ?

Sri Konda Lakshaman Bapuj — That is being looked into. There is no data with me If the Member is interested, when its decided, I can inform him.

Mr. Speaker.—The very object with which the Member gave notice was to see that compensation is paid to the families of the victims If that information is not available, what is the use ?

Sri Konda Lakshman Bapuj :—Telegraphically I have got the information That is under process and actually it has not been paid. Therefore, they have not mentioned By telephone also he was contacted It was not actually decided yet.

మిస్టర్ స్పీకర్ —హఠాత్తుగా చనిపోయినప్పుడు Interim relief ఏదైనా porvide చేసి final గా ఏదైనా యివ్వవచ్చు 100, 200, 500 మొత్తం యిచ్చి then you can decide the quantum of compensation finally.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ —అట్లా యివ్వకపోతే_I shall arrange it immediately.

*re* Notices served in accordance with the Factories Act to the Satyaveedu weavers to raise their weaving sheds up to 10 feet

శ్రీ సి హెచ్. నాగయ్య :—అధ్యక్షా ! సత్యవీడు గ్రామంలో చేనేత పనివారు వారి వసతి గృహంలోనే మగ్గాలు ఏర్పాటుచేసుకొని నిర్మించడానికి గాను అక్కడ కొన్ని నిర్మాణాలు ఏర్పాటుతో గృహాలు నిర్మించకుండా Factory Act క్రింద 10 అడగుల ఎత్తు వుండాలని Inspectors ఆటంకాలు పెడుతూ పెట్టుకోవానికి వీలులేదని చెప్పారు. ఇవి మంత్రిగారు సామాన్యంగా వుండే చేనేత పరిశ్రామికుల కష్టాలను గ్రహించి యిది ధనంతో కూడుకున్న పనికాబట్టి ప్రభుత్వం సహాయపడి ఆయా Departments కు తగిన ఆదేశాలను యిస్తారా అని నా ప్రశ్న ?

( Mr Deputy Speaker in the Chair )

శ్రీ పి వెంకటేశం — అధ్యక్షా ! సత్యవీడులో వున్నటువంటి చేనేత కార్మికుల గురించి ఈ factories act క్రింద Inspectors Noticeజారీ చెయ్యడంలో అక్కడి ప్రజానీకం భయాందోళనలు చెందుతున్నారు. ఆర్థిక పరిస్థితులు వారివి బాగుండలేదు కాబట్టి ప్రస్తుతం వున్నటువంటి సౌకర్యాలతోనే వాళ్ళు యిళ్ళు కట్టుకోడానికి, పరిశ్రమను నడుపుకోడానికి ఏర్పాటు చేయించవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

( An hon. Member rose in his seat )

Mr Deputy Speaker :—I do not think it is permissibe. Originally, it was the practice But now it is restricted only to the Members who have given notice.

శ్రీ బి. వి గురుమూర్తి :—అధ్యక్షా ! Factory rules ప్రకారంగా ఇంత ఎత్తు వుండాలని నియమాలు వున్నాయి. దానికి కారణం అందులో పనిచేసే కార్మికులకు కావలసిన గాలి, వెలుతురు living conditions ensure చెయ్యడానికి ఇటువంటి rule చెయ్యడం జరిగింది. నియమాలు సదుద్దేశ్యముతో చెయ్యబడినవే. కార్మికుల శ్రేయస్సుకొరకు చేయబడినవే. చేనేత పారిశ్రామికులకు యిబ్బందులు కలుగుతున్నాయని మిత్రులు చెప్పారు వారికి existing ఏవైతే వున్నాయో పాత వాటిని గురించి ప్రసక్తిలేదు, ఈ నియమాలు వర్తించాలని మాత్రం లేదు కొత్త వాటికి మాత్రమే నియమాలు వర్తించవలసిన అవసరం వుంది. అవికూడా మనవి చేశాను. ప్రధానమైన కారణాలు వున్నాయి. కొన్ని cases లో ఇబ్బందులు వున్నాయి. అంటే Chief Inspector of Factories కు exemption యిచ్చే అధికారం వుంది. వారు ఏ కారణంచేతనైనా యివ్వకపోతే అప్పీలు గవర్నమెంటుకు చేసుకొనే అధికారం వుంది. కనుక Chief Inspector of Factoriesను కలువవచ్చు. కొన్ని సందర్భాలలో యివ్వడానికి అధికారం వుంది. ఇది పాతది అయితే అసలు ఏమీ లేదు కొత్త వాటిని గురించి నియమాలు. వాటిలో ఏమైన కష్టాలు వుంటే Chief Inspector of Factories వారి దగ్గరకు వెళ్ళితే వారు కొంత సహాయం చేస్తారు. ప్రభుత్వానికే అప్పీలు సరియైన కాలంలో వస్తే చూడడానికి అవకాశం వుంటుంది.

శ్రీ పి కోటయ్య :—ఒక Point clarify చెయ్యాలండి గృహ పరిశ్రమకు Factories Act కు సంబంధం ఏమిటండి సమాదానం చెప్పరు యింట్లో మగ్గం వేసుకొన్న వారికి factories act ఏ విధంగా వర్తిస్తుంది Factories act ఒకటి వుంది కాబట్టి 10 అడుగుల ఎత్తు, గాలి వెలుతురు, కిటికీలు వుండాలని చెప్పడం Factories Act ఏవిధంగా apply అవుతుంది Handloom Industry కి ? పూరిపాక కావచ్చు తడికెల కొంప కావచ్చు అసలు Factories Act ఎందుకు Handloom Industry కి వర్తింపచేస్తున్నారు అది చెప్పకుండా Factories Act rules అన్నీ చెపుతారేమిటి మంత్రిగారు—?

Sri G Sivayya —The exact prolem at Satyavedu is only one, to apply or go along with rules and regulations. There are about 30 workers working in that particular unit When the Factory department has issued notice to construct the building according to the rules and regulations, the owner has determined to close it down and get out as he feels it is not remunerative The 30 workers who are working there have come forward that if the Government insists on the rules, we will be unemployed Therefore, we want that the Government shonld relax the rules and allow the present conditions to continue. That is the exact problem, whether the Government will consider in view of this to allow the workers to continue This is more a workers' problem rather than the management problem

Sri B V Gurumurthy –Sir, perhaps he has posed the question correctly He himself has admitted that all the employees who are employed in a particular handloom unit have complained that on account of this, they will be unemployed I have made it very clear that under the Factory Act and the Rules therein certain conditions have be fulfilled and one of which is that the height of the building or the structure should be 10 After all, whether it is handloom industry or any other industry, whoever employees more than 20 or 10 should come under the purview of the Factory Act and are liable to observe the rules made there–under. It is for the good of the workers the rules are made, It is to ensure ventilation, free air and certain conditions like the provision of a few pots for drinking water, provision of urinals where human beings are involved Whether it is handloom industry or any other industry, minimum basic amenities for the workers to work in a congenial atmosphere are necessary. Keeping this view, rules are framed. It is for the good of the workers that when 30 workers are working, it is necessary they should have the bare essential amenities provided to them.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇది ప్రమాదకరమైనది. తేలికగా పోవడానికి వీలు లేదు Handloom weavers ను Factory Act ప్రకారం sheds పెట్టమంటే అసలే వారు బ్రతకడానికి చోటు లేకుండా వుంటే ఎట్లా వేయగలరు ? లేట్రిన్ కావాలి, వెలుతురు కావాలి, gate కావాలి, office కావాలి, కుర్చీలు కావాలి,

ఏమిటి యిది? రాజ్యమా లేకపోతే జనాన్ని పీల్చుకుతింటమా ? ఎక్కడ Factory Act ఎక్కడ Handloom Industry ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—జవాబు ఏమి వస్తుంది.

శ్రీ బి వి గురుమూర్తి :—అవి Factory Act, rules. ఏదైనా Hardship వుందంటే తొలగించే discretion, Chief Inspector of Factories కు వుంది. Appeal చేసుకునేందుకు వీలు వుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Cottage Industries యిది. అక్కడే పిల్ల, అక్కడే మంచం వారు అక్కడే పూడ్చి పెట్టడానికి కూడా చోటు వాలదు. అయినా ఫ్యాక్టరీసు Act అమలు జరుపుతాం అంటున్నారు.

శ్రీ బి వి. గురుమూర్తి :—పాతవాటిని గురించి ప్రసక్తి లేదండి. కొత్త వాటి విషయం—Hardship వుంటే చెప్పమనండి. He is a bit emotional. Sir

Sri Vavilala Gopalakrishniah :—We are actually emotional There is no question about that. When we see the picture, we must be emotional Otherwise, we must be dead

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—Mutual గా remarks చేసుకోకూడదు. Please address the Chair

ఒక గౌరవ సభ్యుడు :—అధ్యక్షా ! ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు కాని, కోటయ్యగారు కాని చెప్పిన, మంత్రిగారు యిచ్చిన సమాధానం చూస్తే ఒకని ఒకరు అర్థం చేసుకున్నట్లు కనిపించడం లేదు. Handloom Industry అనేటటువంటిది ఎవరి యింట్లో వారు చేసుకుంటే ఈ Factory Act apply కాదని వారు చెబుతున్నారు. 10 మందికి మించి వున్నట్లయితే Factory Act వర్తిస్తుందని వారు చెప్పారు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—30 మంది వున్నారన్న సంగతి వారే చెప్పారండి. అటువంటప్పుడు వారికి వర్తించకపోవడం అంటూ వుండదు. ఒకరిద్దరైతే వర్తించదు.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1967-68

### Voting of Demands for Grant

Demand No XXV – Community Development Projects National Extension Service and Local Development Works Rs. 4,68,78,000

Demand No. XL – Municipal Administration Rs. 54,17,000

శ్రీ కె. గోవిందరావు.—అధ్యక్షా ఈ పంచాయతీరాజ్ demand మంత్రిగారి యొక్క statement సామాత్రం కూడా ఉత్సాహం కలిగించడంలేదు. మన annual plan తో కొంత తగ్గింది కాబట్టి దానిలో మనం కోత పెట్టవలసి వచ్చిందని సూచించారుతప్ప ఈ రోజున యే పంచాయతీరాజ్ ద్వారా మొత్తం మన గ్రామసీమలకు

అభివృద్ధిని సాధిద్దామని చెప్పడం జరిగిందో. యే పంచాయతిరాజ్‌ద్వారా మొత్తం గ్రామసీమల్లో ప్రజానీకాన్ని ఉత్సాహపరచి, ఉత్పత్తిని పెంచుదామని భావించామో అది అంతాకూడా యిప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నదో నిజమైన వాస్తవ పరిస్థితులు ఏ విధంగా వున్నాయో ఒక assessment చేయడంకోసం ప్రయత్నం చేయలేదు. అంతేకాకుండా ఇప్పుడు వున్నటువంటి దారుణపరిస్థితి వారు brake చేసి, గ్రామాల్లో ఒక ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాన్నిగాని, ఉత్పత్తిని అభివృద్ధిచేసే మార్గం ఏమిటి అని ఒక ఆలోచనగాని. కార్యాచరణ గాని, ఈ రకమైనటువంటిది సూచనప్రాయంగా అయినా అందులో చెప్పడం జరగలేదు. ఈ speech లో చెప్పకపోయినా మంత్రిగారు లేచి వారు యిటువంటి పరిస్థితులు వున్నాయని ఈ statement లో లేకపోయినా, నిజమైన పరిస్థితులు ఇట్లా వున్నాయి కాబట్టి వాటిని brake చేయడానికి ఫలానా మార్గం అనుసరించబోతున్నామని యేమాత్రం కూడా ఎత్తుకోకుండా, inscipid గా, stale గా కొన్ని లెక్కలను మాత్రం ముందు వుంచారు. అధ్యక్షా, ఈ రోజున ప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించకపోయినా ఈ పంచాయతీరాజ్ కార్యక్రమాలన్నింటిలో ఒక రకమైన stagnation పూర్తిగా ఆవరించింది. నేను అతిశయోక్తిగా చెప్పడం లేదు. అందుకనంటే 4th five year plan లో agriculture ఉత్పత్తిని basis గా తీసుకుని ముందుకు వెళ్ళాలని అనుకున్నాం. కాని ఈ రోజున irrigation కనుక తీసుకుని చూస్తే 1966_67 లో 74.77 లక్షలు, కోత సమయములో grant చేస్తే 1967_68 లో allot చేసింది 74.7 లక్షలు అని వ్రాశారు కాని restoration of breached tanks వగైరాలకు గతంలో 50 లక్షలు ఖర్చుపెడితే ఈ సంవత్సరం 37.50 లక్షలు ఖర్చుపెడుతున్నారు. కాని ఈ వేళ నేను అడుగుతున్నది ఏమంటే మీరు ఏ జిల్లాలో ఎక్కడ చూచినప్పటికిని, ఈ రోజున మీరు allot చేసిన మొత్తం గత సంవత్సరములో చేసినటువంటి మరమ్మతులు ఏవైతే వున్నాయో వాటికి యివ్వడానికే చాలదని నేను మనవిచేస్తున్నాను Contractor లు అనేకమంది సగం మరమ్మతులుచేసి ఆ చెరువులను విడిచిపెట్టారు కొన్నిచోట్ల పూర్తిచేసినా డబ్బు రాకపోవటంవల్ల కొత్తగా Contractors తీసుకుందామంటే భయపడి ముందుకు రావడంలేదు. కాబట్టి irrigation కు సంబంధించినంతవరకు ఈ సంవత్సరం allot చేసిన allotment ను ఎన్నో రెట్లు పెంచితే తప్ప కొత్తగా యే work తీసుకొనడానికి Contractor లు సిద్ధంగా లేరనేది వాస్తవమైన విషయం. ఇక అన్నింటికన్నా ప్రధానమైనటువంటిది మానవుడికి ముఖ్యమైన మంచినీటి సదుపాయం గురించి statement లో కొన్ని లెక్కలు యిచ్చారు. ఇప్పటికీ 20 వేల గ్రామాలకు యింకా మంచినీళ్ళ supply చేయలేకపోయినామని వారు తెలియజేసారు ఈ budget లో. మనం Third five year plan అయ్యేసరికి దాదాపు ప్రతి గ్రామానికి, ప్రతి మనిషికి మంచినీళ్ళ supply చేస్తామని అనుకున్నాం అనుకున్న targets ఏమి అయిపోయినాయో తెలియదు. ఈరోజున మనం 20 వేల గ్రామాలకు మంచినీళ్ళ సదుపాయాలకు ఇవ్వలేని దుస్థితిలో మనం వున్నాము. ఇప్పుడు 8.5 కోట్లు పెట్టి ఈ 20 వేల గ్రామాలకు మంచి నీళ్లు కావలసిన investigation చేయడంకోసం. ప్రయత్నం చేద్దామనుకొన్నాను. కాని ఈ 8.5 కోట్లలో ఈ సంవత్సరానికి allot చేసింది 1966_67 లో 60 లక్షలు మాత్రమే. ఇందులో actual గా ఎంత ఖర్చు అవుతుందో మనకు తెలియదు.

ఈ rate ప్రకారంగా ఖర్చుపెడితే 1981 నాటికి కాని మనం ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు యివ్వలేమని తమకు తెలుసు 9 సర్కారు జిల్లాలలో కలరా వచ్చింది. గోదావరి, కాలవలు వున్నప్పటికినీ, బ్రహ్మాండమైన నీటి ప్రవాహం వున్నప్పటికినీ కలుషితమైన నీటిని త్రాగడంవల్ల ఈ కలరా వచ్చిందని పత్రికల్లో వార్తలు వచ్చాయి. కాని ఈ budget అంతా తిరగవేస్తే 1966–67 లో ఏ ఒక్క scheme నుంచి revenue తీసుకువస్తున్న గ్రామాలలో సహితం — తాడేపల్లిగూడెంలాంటి గ్రామాలకు కూడా protected water scheme పెట్టలేనటువంటిది దారుణమైన విషయం అని మనవిచేస్తున్నాను. అంటే తెలంగాణాలో పెట్టవద్దని కాదు. తెలంగాణాలో కూడా పెట్టాలి. వేటికైతే priority యివ్వాలో వాటిని మరచిపోయి ఖర్చు చేస్తున్నామని మనవిచేస్తున్నాను పోనీ investigation ఏ దశలోవున్నదో చూస్తే ఈ మంచినీళ్ళ విషయంలో మొట్టమొదటి cut లేనప్పుడు 969 schemes క్రింద 10 కోట్ల రూపాయలు విలువచేసేవాటిని investigate చేయాలనిఅనుకున్నాం. కాని ఆచరణలో మొత్తం 969 లోను investigation complete అయినవి 10 schemes మాత్రమే అని statement ను యిచ్చారు 193 schemes లో 223 లక్షలు ఖర్చుపెట్టవలసిన schemes లో 24 లక్షలు మాత్రమే sanction చేశామన్నారు. These are not the protected water supply schemes. మంచినీటి సౌకర్యములు కలుగజేయలేని పరిస్థితిలో వున్నామంటే — దానికి కారణములను ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇలాంటి పరిస్థితులతో ప్రజలతో ఉత్సాహం ఎక్కడనుండి రాగలదని అడుగుతున్నాను. ఈ పంచాయతీరాజ్ యెందుకువచ్చిందని అనుకుంటున్నారు మొదట్లో రైతులు contributions యిచ్చారు. కాని యీ రోజు యివ్వననే పరిస్థితి యెందుకుగాను వచ్చిందని అడుగుతున్నాను. సామాన్య ప్రజలకు, రైతులకు యీ పంచాయతీరాజ్ కార్యక్రమాలవల్ల యే మాత్రం ప్రయోజనం కలగడంలేదు. దాని ఫలితంగా ప్రజలలో ఉత్సాహం సన్నగిల్లుతున్నది. విత్తనాలు సప్లయిలో, యెరువుల సరఫరాలో, loans యివ్వడంలో గాని తదితర సౌకర్యములు కలుగజేయడంలో గాని వీరికేమాత్రం ప్రయోజనంలేదు. ఇవన్నీకూడా గ్రామాలలో ప్రభుత్వానికి ఆటపట్టులుగావున్నటువంటి 4, 5 మాత్రమే లభించుచున్నవి. వాటివలన యీ పంచాయతీరాజ్‌ను రద్దుచేయాలనే అభిప్రాయం ప్రజలలో కలుగ జేస్తున్నారని మనవిచేస్తున్నాను లంచగొండితనం గురించి కొందరు మిత్రులు మాట్లాడినారు. Official లంచగొండితనం గురించి రిపోర్టుచేస్తే చర్య తీసుకొనడం జరగదు Non-official ఉద్యోగిపైన రిపోర్టుచేస్తే చర్య తీసుకొనుటకు సింహాసనం వణుకుతున్నది జిల్లాపరిషత్తులాంటిది, ప్రతిపక్షాల చేతులోవుంటే, దానిని వుండడానికి అవకాశం లేకుండా చేశారు. కాని అధికారపక్షానికి సంబంధించినవి అవకతవకలు చేసినప్పటికి చర్యలు తీసుకొనడంలేదు. క్రితం సంవత్సరం విశాఖపట్టణం జిల్లాలో పంటలు పోయినందున విత్తనములు దొరకక బాధపడ్డారు. అప్పుడు Collector permission తీసుకొని ప్రజలవద్ద నుండి డబ్బులు ప్రోగుచేసికొని వెళ్ళి తూర్పుగోదావరిలో విత్తనాలను కొనడం జరిగింది. అక్కడ 32 రూ.లకు కొనడం జరిగింది. అలాంటి విత్తనాలను ఉద్యోగస్తులు, పంచాయతి సమితి అధ్యక్షులు కలిసి బాహాటంగా 54 రూ.లకు అమ్మడం జరిగింది. ఈ విషయం యెవరికి

చెప్పినప్పటికీ చర్యలు తీసుకొనలేదు ఒక గ్రామంలో నేను పంచాయతీరాజ్ యెస్టిమేట్సు కమిటీలో సభ్యునిగా వున్నాను. ఆ గ్రామంలో ఒక స్కూలు భవనం కట్టించారు దాని conditions బాగున్నప్పటికీ అక్కడున్నటువంటి కొంతమంది ఉద్యోగస్తులు, contractors కలిసి ఆ Building conditions బాగా ఉన్నప్పటికీ దాని roofing క్రిందకు లాగారు. ఎందుకుగాను అలాచేయడం జరిగిందంటే-రిపేరు కోసం revised estimates తయారవుతున్నాయని చెప్పారు స్కూలు teachers transfers విషయంలో చాలమంది మిత్రులు మనవిచేశారు మొన్నటి జనరలు ఎన్నికలలో నాతో పోటీచేసినవారిలో సమితి అధ్యక్షులొకరు వున్నారు. ఒక గ్రామంలో సమితి అధ్యక్షుల తాలూకు ప్రచార సమయంలో ఆ గ్రామంలోని Post-master, Teacher గా వున్నటువంటి వారి యింటిపై వారి ఎన్నిక గుర్తుగల బొమ్మను వేస్తుండగా, ఆ ఉపాధ్యాయుని భార్య వేయవద్దని చెప్పడం జరిగిందట కనుక ఎన్నికల అనంతరం వారిని అక్కడనుండి transfer చేయడం జరిగింది. ప్రభుత్వ రూల్సుకు వ్యతిరేకంగా transfer చేయడం జరిగింది. భార్యచేసిన తప్పుకు భర్తను శిక్షించే పరిస్థితులున్నాయని మనవిచేస్తున్నాను. మనం నిస్సహాయంగా వుంటే పరిస్థితులు బాగుపడగలవా అని అడుగుతున్నాను ఈ department ను రద్దుచేయాలనే విషయంలో కొంత వాస్తవముంది. దీనిని మార్పువేయుటకై నా ప్రయత్నం చేయాలి. లేనిచో దీనిని రద్దుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పరిషత్తు, సమితుల ఎన్నికల విషయంలో direct elections వుండడం మంచిదని మనవిచేస్తున్నాను. లేనిచో ప్రజలకు దగ్గరగా వున్నవారు అధ్యక్షులుగా రావడం అసంభవమని మనవిచేస్తూ శెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె ప్రభాకరరావు (బాపట్ల) — అధ్యక్షా, ఈ పంచాయతీ సమితుల, పరిషత్తులకు సంబంధించినటువంటి Act 1958-59 సం.లో ప్రవేశపెట్టబడినది. ఒక కొత్త రివల్యూషనరీ పద్ధతి తీసుకొని రావడానికిగాను, administration అంతా lowest level లో ప్రజలచేతనే run చేయించాలనే ఉద్దేశ్యంతో బ్రహ్మానందరెడ్డి గారు Finance Minister గా వుండగా వి బి. రాజుగారు దీనిని పెట్టడం తటస్థించింది. ఈ బిల్లు గురించి వివిధ పార్టీలవారు వారివారి అభిప్రాయాలను ఎలా వెలిబుచ్చడం జరిగిందో అనే విషయంలో రికార్డు చదివితే యీ Act యొక్క వికేంద్రీకరణ సూత్రాలకు అన్ని పార్టీలవారు యేకగ్రీవంగా ఆమోదించినట్లువుంది. సూత్రాలను అందరూ అంగీకరిస్తున్నారు గాని powers యెక్కువ యివ్వాలనే విషయంలో వివాదం జరిగింది. గోవిందరావుగారు చెప్పినట్లుగా సమితి, పరిషత్తుల అధికారుల ఎన్నికలు direct గా జరగడం అవసరమని అప్పట్లో వచ్చింది Powers lowest level కు యిచ్చినప్పుడే developmental programmes లో యెక్కువగా ప్రజలు పాల్గొనే అవకాశముంటుందనే అభిప్రాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు దానిని Act చేశారు. కాని యీ Act తయారుచేసినప్పటినుండి ఒక్కొక్క power ను సమితినుండి ప్రభుత్వం తిరిగి తీసుకొనడం జరిగింది. ఒక్కొక్క G O. ప్రవేశపెట్టి క్రమేణా powers అన్నింటినీ తిరిగి స్వాధీనంచేసుకొనడం జరిగింది. చివరకు ఉపాధ్యాయుల transfers మాత్రమే సమితి అధ్యక్షుల చేతుల్లో వుండడం వలన

కాబోలు వారిపై యీ teachers' transfers విషయంలో ఆరోపణలు రావడం జరుగుతున్నది అదొక్కటే మిగిలింది కనుక వారి అధికారమును చూపించడానికే ప్రయత్నం చేస్తున్నారేమో తెలియదు. Act లో యేదైతే చేయాలనుకొన్నామో, అదిలేకుండా కేవలం skeleton గా మాత్రమే వుంచారు. తమరు చూస్తే Schedule లో, Act కు సంబంధించిన Schedule లో సమితికి ఇచ్చినటువంటి అధికారాలు, functions సూచింపబడినాయి. అందులో ఉదహరణకు districts లో distribution of fertilizers, agricultural loans వగైరా అని, distribution of seeds అని. ఎందుకంటె అధికమైనటువంటి ఆహారోత్పత్తి చేయాలంటే, రైతులకు దగ్గరగా ఉన్నటువంటి సంస్థలకు ఈ అధికారాలు అప్పగించినట్లయితే ఈ ఆహారోత్పత్తికి సావకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఈ fertilizers ఇవ్వడం గాని seedlings ఇవ్వడంగాని దీనికొరకు వారికి ఈ అధికారాలు ఇచ్చారు. కాని ఈ రోజున చాలామందికి తెలియదేమో. సమితులకు ఈ అధికారాలులేవు. సమితులు ఈ రోజున చేయగలిగిందేమిటంటే, వారివారి areas లో సాగుబడిలో ఉన్నటువంటి వివిధ రకాలైనటువంటి పంటలను ఎన్నిఎకరాలలో ఏమేమి చేస్తున్నారో, ఈ లెక్కలు మట్టుకే సమితియొక్క ప్రయోజనంగాని, దరిమిలా fertilizers quota నిర్ణయించడం గాని, ఏయే సొసైటీలకు ఎంత ఇవ్వాలని నిర్ణయించడం గాని, ఏయే రైతులకు ఎంత యివ్వాలని నిర్ణయించడం గాని, ఈ latest G O. ప్రకారం ఈ సమితులకు లేవు. అలాగె ఈ seedlings supply చేయడంలో కూడా, ఇది మనము statutory గా, గౌరవప్రదమైనటువంటి ఈ సభ ఆమోదించినటువంటి Act లో ఇవ్వబడినటువంటి అధికారాలకు వ్యతిరేకంగా ఇట్లాంటి G. O. లు సృష్టింపబడినాయి. ఈ విషయాలను లోగడ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. 1, 2 సార్లు వారి పరిశీలనకు తీసుకొని వచ్చినాను కాని ఇంతవరకు ఏమీ జరగలేదు. అనేది ప్రతివారియొక్క అభిప్రాయము. సమితులకు అధికారాలు ఇచ్చారు. మరి వారేమో fertilizers సకాలానికి ఇవ్వడంలేదు. అలాగె seeds ఇవ్వడంలేదు అనేటటువంటి నెపం మాత్రం వారిమీద పడుతున్నది. వారికి అధికారాలు లేవు అనే సంగతిగుర్తుకు తీసుకోవడంలేదు. పోతె, Act క్రింద ఇచ్చినటువంటి అధికారాలను ప్రభుత్వ యంత్రాంగములో ఎలా దుర్వినియోగము జరుగుతున్నదో చెప్పడానికి ఇంకొక చాలా ఘోరమైన ఉదాహరణం చెప్పుతున్నాను. దాదాపు ఒక సంవత్సరం క్రితం Cabinet decision తీసుకొనిండి 15, 16 పంచాయితీ సమితుల headquarters ను మార్చాలని decision తీసుకొని సంవత్సరమైనకూడా ఈ రోజువరకు ఆ head-quarters మార్చడం జరగలేదు. ముఖ్యంగా బాపట్ల పంచాయితీ సమితి అని ఉన్నది. దానికి ఎక్కువ area పరుచూరుకు centre గా ఉన్నటువంటిదైతే, లోగడ పరుచూరుకు పంచాయితీ సమితి పేరుతో వ్యవహారింపబడి, పరుచూరులో సమితి ఉండాలని, cabinet decision కూడా అమలుపరచకుండా ఇబ్బందిలోకి వచ్చింది. ఇప్పుడు మనము అధికారాలు ఇస్తున్నాము. ఇచ్చినప్పటికీ, కూడా వాళ్ళకు కావలసినటువంటి financial assistance ఇవ్వడంలో లోగడ ఈ Act చేసినప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ఇచ్చిన statement లో, అప్పుడు చాలామంది గౌరవసభ్యులు raise చేశారు ఈ ప్రశ్న. మనము ఈ Act లోనే, వీటికి ఈ

cesses లో, land revenue లో ఇంత భాగమని Act లో నిర్వచించవలెనని చెప్పి rules లో అప్పుడు పెట్టుకుందామని, తరువాత చూసుకొంటామని, లేకపోతే అవసరాన్నిబట్టి మార్చడానికి సావకాశం ఉండేది అనేటటువంటి సమాధానం అప్పుడు చెప్పి ఉన్నారు ఇప్పుడు మనం ఇచ్చినటువంటి అధికారాలు, వారు చేయవలసినటువంటి పనులు చాలా అధికంగా ఉన్నాయి. ఉన్నప్పటికికూడా దానికి సరిపోయేటటువంటి ఆర్థికస్తోమత కల్పించలేదు మొన్ననే ఈ మధ్యనే land revenue గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు ఒక సూచన చెప్పారు వీలైతే, మొత్తము land revenue అంతా కూడా ఈ సమితులకు పంచాయితీలకు అప్పజెప్పి, దానిని వసూలుచేయడం కూడా వారే చేసుకొనే ఏర్పాటు కూడా ఆలోచన చేస్తున్నాను. అట్లే జరిగితే, ప్రతి గ్రామంలో ఏదోవిధంగా కొంత అభివృద్ధి కల్పించడానికి సావకాశం ఉంటుంది, అంతేకాకుండా చాలామంది సభ్యులు పంచాయితీ సమితులను, జిల్లా పరిషత్‌లను కూడా రద్దుచేయాలనేటటువంటి భావాలను తెలియపరచారు. అది సక్రమమైంది కాదు, సమంజసమైంది కాదు. ఎందువల్లనంటె, మనము accept చేసిన సూత్రము మంచిదని ఒప్పుకొంటున్నారు ఏదైనా మనము అమలుపరచే విధానంలో గాని, ఏదైనా వ్యక్తులవల్ల గాని దోషాలుఉంటే, అది సరిదిద్దుకోవాలి గాని కేవలం Act మంచిదికాదని తీసివేయడం అది సక్రమమైన పద్ధతికాదు అని నేను మనవి చేస్తున్నాను తరువాత, ముఖ్యంగా roads, village roads అనేవి, inter-village roads, village communications చాలా అధ్వాన్నంగా ఉన్నాయి జిల్లా పరిషత్తు roads అంతకంటె అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి కాని వారికి roads వేయడానికి jurisdiction ఇచ్చాముగాని, అవి వేయడానికి తగిన ధన సహాయంలేదు. ఇప్పుడు చాలా areas లో sugar cane cess అని special గా collect చేయడము, దానికి సంబంధించి, factories కి వాటికి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసే నిమిత్తం రోడ్లు ఎట్లాగు ఇస్తున్నామో, ఆలాగె వివిధపంటలకు సంబంధించినటువంటి cess లు special గా arrange చేసి, వరి ప్రాంతమైతే paddy మీద cess వసూలుచేసి paddy roads లు, వేయించడము, ఆలాగె tobacco మీద వసూలుచేసి tobacco roads వేయించడము—ఎందువల్లనంటె పంటలు అధికంగా పండించవచ్చుగాని, అది market కు రావలసినటువంటి అవసరం ఉన్నదికదా. ఎంత సేపటికి మనము రోడ్లు అంటె మనుష్యులు నడవడానికి, cars తిరగడానికి అనే ఉద్దేశంతోనే ఉన్నాము. పంటలు market కు చేర్చాలనేటటువంటి ప్రధానమైన సూత్రాన్ని మనము accept చేసినట్లయితే అట్లాగె వాటికి cesses ఏర్పాటుచేసి, దానితో roads ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నది ఇప్పుడు పంచాయితీ సమితులు special agricultural tax వేసుకోవచ్చు. కాని దానిని వారు సక్రమంగా అమలుపరచలేకుండా ఉన్నారు. కాబట్టి ఈ అధికారాలను సమితులకు, జిల్లా పరిషత్తులకు ఇచ్చి, ఈ రోడ్లను ఏర్పాటుచేయవలెనని కోరుతున్నాను.

డాక్టర్ టి ఎస్. మూర్తి:—అధ్యక్షా, నేను 1967-68-"Demands for Grants for Municipalities' విషయంలో నా అసంతృప్తిని తెలియపరచడంకోసం నిలుబడ్డాను. ఇదివరకు municipalities మొత్తంమీద ఆంధ్ర ప్రదేశ్‌లో [illegible]

తక్కువగా ఉన్నందువలన, దాన్ని గురించినటువంటి view point ఎక్కువగా ఇక్కడ చెప్పబడలేదు Town లో పుట్టి, పెరిగినటువంటి మాలాంటివాళ్లు ఇదివరకు అక్కడ ఉన్నటువంటి కష్టసుఖాలు వారి దృష్టికి తీసుకురావడం కోసం నేను నిలబడినాను. Municipalities ఈ de-centralization అనేటటువంటి experiment లో ఇప్పటికి అనేక సంవత్సరాలుగా అన్నిటికంటె మొట్టమొదలుగా form అయినటువంటివి. ముఖ్యంగా అనేక రకాలైనటువంటి franchise తోటి ఈ తేదీవరకు, ఆఖరుకు adult franchise వరకు కూడా వచ్చి Municipalities ఏర్పడి ఈ de-centralization experiment జరుగుతున్నది. రాబోయ్యేటటువంటి నాయకులను, administrators ను తయారు చేసేటటువంటి ground గా తయారైనటువంటి Municipalities ఈ రోజు ఏ విధంగా function చేస్తున్నాయి అనేది చూచినట్లయితే చాలా శోచనీయంగా కన్పడుతుంది. సరే, వెనుకటి రోజులలో ఏమి జరిగిందో జరిగింది, ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 20 ఏళ్లలో కూడా ఇప్పటికి ఉన్నటువంటి Municipalities లో ఒక Municipalty కూడా అభివృద్ధి చెందబడలేదు. సరికదా అంతకంతకు, రోజు రోజుకు వెనుకకు పోతున్నటువంటి పరిస్థితి చూచినట్లయితే. ఈ Municipalities ఎందుకోసం నిర్మింపబడినాయో, ఇంతకంటె, elected representatives ను తీసివేసి పూర్తిగా అధికారులకే వీటిని అప్పజెప్పితే బాగా నడుస్తాయేమో అనేటటువంటి నిస్పృహ ప్రజలలో కలిగేటటువంటి పరిస్థితులు ఏర్పడినాయి, ఇంతవరకు ఏవో master plans అట, అవి తయారు చేస్తారు, అక్కడ పెడతారు. కాని, ఒక master plan కూడా ఇంతవరకు అమలు జరిగినటువంటిదిలేదు, పైగా ఆ master plan కు విరుద్ధంగా రోజూ ఇళ్లు కట్టడం గాని, అనేకమైనటువంటి పేటలు తయారుకావడం జరుగుతూ ఉంటుంది. దానిమీద చర్యతీసుకోవడం అనేటటువంటిది ఏమీలేదు. Taxation చూస్తే Government నుంచి ఏ విధమైన సహాయం Municipalities కు ఉండదు. ఎన్ని improvements చేయవలసివచ్చినప్పటికీ అక్కడ ఉన్నటువంటి ప్రజలమీద taxation వేసి డబ్బు వసూలు చేసుకోండి అంటారు. Towns లో ఒక్క డబ్బు ఇవ్వగలిగినటువంటి మనుష్యులే ఉండరు. అనేకమైనటువంటి industries లో గాని కొన్ని కొన్ని వాటిలో పనిచేసేటటువంటి middle clas, people, low income group వారు అనేక వేలమంది ఉంటారు. వీళ్లందరి దగ్గర కూడా వసూలు చేయడం చాలా కష్టము. అందుచేత, పన్ను భారము ఒక group మీదే పడుతుంది ఎంత tax చేసినా వాళ్ల మీదే వేయవలసియుంటుంది. ఆ taxation రోజు రోజుకు పెరుగుతూ ఉంటుంది వాళ్లుకూడా అవినీతికి పాల్పడేటటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఆ taxation సరిగా వసూలు కాదు. Municipality కి సరియైన ఆదాయము ఉండదు. Improvements, వసతులు అసలు ఎంతమాత్రం కూడా ఏర్పడడంలేదు, మునిసిపాలిటీస్ గురించి చూచినప్పుడు వరంగల్ మునిసిపాలిటీ తీసుకుంటే 13 మైళ్ల పొడగున హనుమంతుని తోకలాగ ఏర్పడింది. జనాభా 1 లక్ష 70 వేలు. చుట్టు ప్రక్కల చిన్న పల్లెలు కలిపి మునిసిపాలిటీగా తయారు చేసి, సెలెక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలని స్టేటస్ యిచ్చారు. టూరిస్టు సెంటర్‌గా డెవలప్ చేస్తామంటున్నారు. కాని "కస్తూరివారి యిల్లు గబ్బిలాయల కలవు" అన్నట్లుగా ఉంటున్నది-మరి అక్కడకు వచ్చే టూరిస్టులకు, మునిసిపాలిటీ గురించి ఏ విధంగా

అభిప్రాయం ఏర్పడుతుందో ఆలోచించి పోలీసు యాక్షన్ అయిన తరువాత కలెక్టరు పళనియప్పన్ గారు వేయించిన రెండుమూడు సిమెంటు రోడ్లు తప్పితే వరంగల్‌లో ఆ రోజునుంచి యీరోజువరకు టౌన్ డెవలప్‌మెంట్ పూర్తిగా మృగ్యం. డబ్బు లేదు అంటారు వసూలయిన డబ్బు సిబ్బంది జీతభత్యాలకు సరిపోతుంటుంది. రెండు మూడు లక్షలు మిగిలితే ఒకరోడ్డు రిపేరుకు కూడరాదు. Road works కంట్రాక్టర్లకు యిచ్చే పద్ధతిలో లోపాలుఉన్నవి. కంట్రాక్టరు మెటీరియల్ వదేస్తే యడ్వాన్సు యిస్తారనే రూలు ఉన్నది దానిని సాకుగా తీసుకొని కంకరపోసి పది పన్నెండు వేలు తీసుకుంటాడు. తరువాత పని చేయించడు. ఇంటికి వెళ్ళిపడుకుంటాడు ఆ కంకర అక్కడ మూడేళ్లు నాలుగేళ్లు పడి రహదారితో నలిగి ఉంటుంది రోడ్డు వేయడం జరగదు మళ్లీ కొత్త టెండర్లు పిలచి కొత్త కంట్రాక్టర్లకు యివ్వాలంటారు అక్కడకు వచ్చే అధికారులు మంచివారా అంటే ఆ మునిసిపాలిటీల దురదృష్టం ఏమోగాని రిటైర్ అయ్యేముందు ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో ఎందుకు పనికిరాని రకంగా ఉన్న వారిని తీసుకువచ్చి మునిసిపల్ ఇంజనీర్లుగా వేయడం, వారేమో రిటైర్ అయ్యేముందు ఖుషీ జాబ్ దొరికిందిగదా అని తడికెలు కట్టుకొని నీరు పోసుకొని లోపల కూర్చొనడం తప్ప పనిచేయరు వారికి interest లేదు. Water Mains Width ఎంతో చెప్పలేని ఇంజనీర్లను చూశాను. హెల్త్ ఆఫీసర్లు ఉన్నారు 20 సంవత్సరాలైనది-స్వాతంత్ర్యం వచ్చి, అయినా టైఫాయిడ్‌గాని, small-pox ను గాని అరికట్టలేకుండ ఉన్నారు ఇంగ్లాడులో ఒక మునిసిపాలిటీలో చాలకాలం క్రిందట ఒకమాటు టైఫాయిడ్ వస్తే ప్రజలు కోర్టుకుఎక్కి compensation తీసుకొన్నారు. ఇటువంటి వ్యాధులు వచ్చి చస్తూంటే మునిసిపాలిటీస్‌కు బాధ్యతలేదా? Protected water supply schemes పల్లెటూళ్లకు కావాలని అడుగుతున్నాము కాని పట్టణాలలోనే-selection grade municipalities లో అయినా protected water supply లేకుండా ఉంటోంది. ఒక భాగంలో ఉంటే యింకొక భాగంలో ఉండదు స్కీమ్సు ఉన్నా అమలులోకి రావు గ్రాంట్సు యివ్వరు డబ్బులేదు అంటారు. Drainage గురించి చూస్తే ఒక్క సిటీ కూడలేదు బెజవాడలోనో ఎక్కడో ప్రారంభించారు సగము అయిపోయింది. వరంగల్‌లో యింతవరకు drainage గురించి తలబెట్టడమే లేదు. Slum clearance కు కేంద్ర ప్రభుత్వంనుంచి డబ్బు వస్తుందని-45 కోట్లో ఎంతో-ప్రతి మునిసిపాలిటీకి యింత యిస్తామని, స్కీమ్సు యివ్వండి అంటే 1 కోటి, కోటిన్నర వస్తుందని, city beautiful అవుతుందని స్కీమ్సుతయారుచేసి యిచ్చాము. కాని 4th Plan వచ్చేటప్పటికి అన్నీ అడుగంటి పోయినాయి. Drainag లేదు; protected water supply నెమ్మది నెమ్మదిగా ఒక్కొక్క ఏరియాకు పాకేటప్పటికి 40, 50 ఏళ్లకు గాని వచ్చే పరిస్థితిలేదు ఎంత శ్రద్ధ తీసుకున్నప్పటికీ డబ్బు లేదనే విషయం అడ్డు వస్తోంది. సీరియస్‌గా ఆలోచించాలి. ఒకచోట humanity conglomeration, concentrate అవడానికి opportunity create చేస్తున్నారు-industries, schools, institutions grow కావడానికి chance యిస్తున్నప్పుడు అక్కడ చేరేవారికి కనీస ప్రాథమిక అవసరాలు తీర్చవలసిన బాధ్యత మునిసిపాలిటీస్‌కు లేదా? లేకపోతే పంచాయితీల క్రింద విడదీసి satellite towns పెట్టి డెవలప్ చేయండి. అంతేగాని, రెండు లక్షలు, మూడు లక్షలు జనాభ gather అయ్యేందుకు opportunity యిచ్చి gather

అయిన తరువాత వారిని మానవులుగా కాకుండ పశువులుగా treat చేసే అధికారం గవర్నమెంటుకు లేదు. డబ్బు గవర్నమెంటు యివ్వాల్సిన బాధ్యత ఉన్నది. చేత కాకపోతే మునిసిపాలిటీస్ grow కాకుండా చేయాలి. Grow అవనిస్తే డబ్బు,-grants అప్పులు యివ్వాలి, improve చేయాలి, వెనకనుంచి సహాయం చేయాలి; అ విధంగాచేయనివారిని supersede చేయాలి. డెమాక్రసీ ఎక్సపరిమెంటుకు అడ్డు వస్తుందని దానివి ఆగపట్టడం. రెండో ప్రక్క డబ్బు యివ్వక మాడ్చడం. ముదుగు గుంటలుగా మునిసిపాలిటీస్‌ను తయారు చేయడం దురన్యాయం. అంతకంతకూ population పెరుగుతోంది. 40; 50 ఏళ్ళ క్రిందట వేసిన రోడ్లు. Traffic problem కష్టముగాఉన్నది. ఉన్నరోడ్లు ఇరుకుగాఉన్నవి; పెద్దవి చేద్దామంటే ఇటూఅటూ ఇళ్లుకట్టడంవల్ల encroachments అయినవి. వాటికి compensation యివ్వాలంటారు; రోడ్లు పెరగడానికి వీలులేకుండ పోతోంది. రోడ్ల గురించి గవర్నమెంటు శ్రద్ధతీసుకొనకపోతే విపరీతంగా road-accidents పెరుగుతాయి. priority క్రింద తీసుకొని రోడ్లువేయాలి. Slum clearance grant యిచ్చి చేయాలి. లేనిచో యీ మ్యునిసిపాలిటీన్ పరిస్థితి- ఎక్కడవేసిన గొంగలి అక్కడేఉన్నట్లు ఉండటమేగాక deteriorate అయ్యేపరిస్థితి ఏర్పడి అక్కడ బ్రతకడమే కష్టమైపోతుంది

ఈమధ్య integrated Act ఒకటి pass చేశారు. అది అటు ఆంధ్ర మ్యునిసిపాలిటీస్ ఆక్టుకాదు, ఇటు తెలంగాణా ఆక్టుకాదు. మధ్యలో కలగాపులగం Act తయారుచేసినట్లు చేశారు. ముందుఉన్న తెలంగాణా ఆక్టు ideal గా ఉండేది. అది ఎందుకుమార్చాలని అభిప్రాయం కలిగిందో తెలియదు. హడావిడిగా తెచ్చి మార్పులు చేశారు. ఈ మార్పులవిషయంలో నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఇప్పుడు Executive Committees అని పెట్టారు. ఎందుకోసం? ఇదివరకు Special Committees అని ఉండేవి. అవి రద్దుచేసి Executive Committees పెట్టారు. ఇల్లుకట్టుకోవాలంటే ఒక్కరివద్దకువెళ్లి పర్మిషన్ తీసుకొనేపరిస్థితిపోయి యిప్పుడు 9 గురు చుట్టూతిరిగి మూడుసంవత్సరాల తిరుపతిగుడి చుట్టూ తిరిగినట్లు ప్రదక్షిణాలు చేయాల్సివస్తోంది ఇదివరకుపద్ధతిలో ఒకరిని సంతృప్తిపరస్తే సరిపోయేది ఇప్పుడు 9 మందిని సంతృప్తిపరచాలి. ప్రతివిషయానికి ఆదేపరిస్థితి. ఇప్పుడున్నరూల్సుప్రకారం, ఎవరైనా encroach చేసి యిల్లుకట్టితే దానిని demolish చేసేఅధికారం ఉండదు. ముందు అతనికి నోటీసుయిచ్చి జవాబుకు wait చేయాలి అది వచ్చినతరువాత Executive Committee ముందుపెట్టాలి. Executive Committee, demolition చేయాలని pass చేస్తే అది అతనికి notice యివ్వాలి. మళ్ళీ దానిమీద అతను కోర్టుకు ఎక్కే అధికారం ఉన్నది. అక్కడ కోర్టువారుకూడ encroachment అని వప్పుకుంటే అప్పుడు demolish చేయాలి. ఈ లోపల పూర్తిబిల్డింగు ఇక్కడ తయారవుతుంది. అంతా పడగొట్టడంఅంటే కుదరనిపరిస్థితి ఏర్పడుతుంది. దానికి నల్లభైనాలుగు పైరవీలు, 54 రికమెండేషన్లు తెస్తాడు. ఆఇల్లు అట్లాగేఉంటుంది. రోడ్డుమాత్రం బాగుపడదు.

ఈ చట్టంలో మార్పునుగురించి కొన్ని చెబుతాను. వారికి కాపీకూడ యిస్తాను. అది ఉపయోగించేట్లుగా చేయమని చెబుతున్నాను. ఇప్పుడు Executive Committee గురించి చెప్పాను. మెంబర్సు పవర్సు subordinate officials కు delegate చేయడానికి అధికారంలేదు. ప్రతిదీ మ్యునిసిపల్ కౌన్సిల్ చైర్మన్, సెక్రటరీకి రావాలి. పని delay అవుతోంది. Delegation of power యీ మ్యునిసిపల్ ఆక్టులో యివ్వకపోతే పని సొంతరగా నడవడానికి ఉపయోగించదు. Assessment of property యిదివరకు యిటీ రెంటల్ రూల్సు పద్ధతి ఉండేది. ఇంటిలో ఓనరు ఉంటే ఆ చుట్టుప్రక్కల ఇండ్లకు వచ్చే rent average కట్టి ఆ రేటు ప్రకారం వేసేవారు. లేక ఇంటిలో అద్దెకుంటే దానినిబట్టి వేసేవారు. ఇప్పుడు capital value introduce చేశారు. ఇది చాల కష్టంగాఉన్నది. నేను ఎప్పుడో 30 ఏళ్ళ క్రిందట 13 వేలకు వరంగల్‌లో ఇల్లుకట్టాను. అది ఇప్పుడు capital value అంటే లక్షరూపాయలంటారు. రోజురోజుకు capital value మారిందని వేస్తే కష్టం. Rental value మీదనే వేయాలని అమెండ్ చేయాలి. ఎంక్రోచ్‌చేసి కట్టినఇండ్లను వెంటనే డిమాలిష్‌చేసే అధికారం సెక్రటరీకి అప్పగించాలని చెబుతున్నాను. ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌కు మొహమాటాలు ఉంటాయి. ఇండ్లు ఎంక్రోచ్‌చేసి కడుతున్నారు. ప్రొసీజర్ అంతా అయ్యేటప్పటికి సంవత్సరం పడుతుంది. దానివల్ల రోజురోజుకు ఎంక్రోచ్‌మెంట్స్ పెరుగుతున్నాయి. దానివల్ల రోడ్స్ ఇరుకు అవుతాయి. ఎంక్రోచ్‌మెంట్ చేస్తే నోటీసుఇచ్చి డిమాలిష్‌చేసే అధికారం సెక్రటరీకి ఇస్తే కొంత భయంవల్లనైనా అటువంటివి జరగవని ఆశిస్తున్నాను. ప్రొఫెషనల్ టాక్స్ వసూలుచేయటంలో మునిసిపాలిటీస్‌కు చాలాకష్టం అవుతున్నది. ఒక్కొక్క ఆఫీసులో 50, 70 మంది ఉద్యోగులు పనిచేస్తే బిల్ కలెక్టర్ వాళ్ళ ఇండ్లన్నీ వెతుక్కుంటూ వెళ్ళేటప్పటికి యీ ప్రొఫెషనల్‌టాక్స్ వసూలుచేయటం కష్టం అవుతున్నది. ఇన్‌కమ్‌టాక్స్ వగైరా ప్రభుత్వమే వారిజీతంనుండి కోసి, ఆ పద్దుకు కడుతున్నారు. అదేవిధంగా యీ ప్రొఫెషనల్‌టాక్స్ కూడ ప్రభుత్వమే వారి జీతం నుండి వసూలుచేసి మునిసిపాలిటీస్‌కు క్రెడిట్‌చేస్తే యీ కష్టం చాలామటుకు తగ్గుతుందని మనవిచేస్తున్నాను. అసలే మునిసిపాలిటీస్‌కు ఉన్న ఆదాయం తక్కువ. ఆ ఉన్నఆదాయంలో చాలాతక్కువ వసూలుఅవుతున్నది. ఈ ప్రొఫెషనల్‌టాక్స్ గురించి యాక్టులో తగిన సవరణ చేస్తే బాగుంటుంది. గవర్నమెంట్ ఎందుచేతనో గాని - ఇక్కడ మునిసిపాలిటీస్‌నుండి రిప్రజెంటేషన్ ఎక్కువ లేకపోవటంవల్లనేమో గాని - మునిసిపాలిటీలను చాలా నెగ్‌లెక్టు చేస్తున్నది. ప్రభుత్వం హెచ్చుశ్రద్ధ తీసుకొని, యీ మునిసిపాలిటీస్ ఇంతకంటె అభివృద్ధిగా ఉండటానికి యాక్టు సవరించి తగిన అధికారాలు తీసుకొని, మునిసిపాలిటీస్‌పై తగిన దృష్టి కేంద్రీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మనుగోడు) —అధ్యక్షా, పంచాయితీరాజ్‌మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండ్‌ను బలపరుస్తున్నాను. పంచాయితీరాజ్ సంస్థలను నడపటానికి 468 లక్షల 75 వేల రూపాయలు డిమాండ్‌ను మన పంచాయితీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టారు. దానిలో 285 లక్షల 41 వేల రూ॥లు ఒక్క స్టాఫ్

మీదనే ఖర్చుఅవుతుంది 173 లక్షల 37 వేల రూ.లు మాత్రమే బ్లాకులలో వ్యవసాయాభివృద్ధికిగాని, మైనర్ ఇరిగేషన్‌కుగాని, ఇతర డెవలప్‌మెంటల్‌వర్క్సుకు గాని ఖర్చుపెడుతున్నాము మనం డెవలప్‌మెంటల్‌వర్క్సుపై కంటె మన స్టాఫ్ పైననే ఖర్చు ఎక్కువచేస్తున్నాము ఈ రోజు పంచాయితీసమితులలో అనవసరమైన స్టాఫ్ ఎక్కువఅయినది. ఉన్న స్టాఫ్‌కూడ బ్లాక్ హెడ్‌క్వార్టర్స్ కదలకుండా, తాము గ్రామాలు పర్యటించినట్లు ప్రజలతో సన్నిహితసంబంధాలు ఉంచుకొన్నట్లు దొంగ డైరీలు వ్రాయటం అలవాటు అయినది. మనం ప్లానులేకుండా ఇష్టంవచ్చినట్లుగా ఎవరి ఇన్‌ఫ్లుయన్స్ ప్రకారం వారికి రోడ్స్ బిల్డింగ్స్ కడుతూ వస్తున్నాము. ఒక రోడ్‌కు ఒక రోడ్‌కు లింక్‌లేకుండా ఉంది ఒక రోడ్‌మీదకూడ ఏ వాహనంగాని బండ్లుగాని పోయే అవకాశం ఏమాత్రంలేదు. ఏ నాలుగైదు సంవత్సరాలకో ఒక ప్లానువేసి, ఆ ప్లానుప్రకారం రోడ్స్‌వేస్తే, ఆసమితికి ఆ ప్రాంతానికి లాభం ఉంటుంది. దానివిషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించాలని కోరుతున్నాను. తెలంగాణాప్రాంతంలో తెలంగాణా ధనంతో అయితేనేమి, ప్రభుత్వధనంతో అయితేనేమి చాలా స్కూలు బిల్డింగ్స్ సమితి బిల్డింగ్సు కడుతున్నాము. ఆ బిల్డింగ్సు నిర్మాణానికి గ్రాంట్స్ చాలా తక్కువఇస్తున్నారని, ఇంకా ఎక్కువడబ్బు ఇవ్వాలని చెప్పి. ఆ బిల్డింగ్సు బాగా కట్టటంలేదు మాపంచాయితీసమితి బిల్డింగు క్రేక్ ఇచ్చింది. ప్రయిమరీ హెల్త్ సెంటర్ బిల్డింగు బేస్‌మెంట్‌లోనే క్రేక్ ఇచ్చింది. నాలుగు సంవత్సరాలనుండి ఆ పని వొట్టిగా పెట్టారు మైనర్ ఇరిగేషన్ స్కీమ్సుకు మనం డబ్బు గ్రాంట్ చేస్తున్నాముగాని, పని జరగటంలేదు. బిల్లుమాత్రం ఇస్తున్నారు. ఆ టాంక్స్‌మాత్రం అట్లాగేఉన్నాయి దానివల్ల మన దేశప్రగతి దెబ్బతినే అవకాశంఉంది. వాటిని ఏవిధంగా రిపేర్‌చేస్తే బాగుంటుందో ప్రభుత్వం ఆలోచించాలి. పంచాయితీబోర్డు అధ్యక్షులు, పంచాయితీసమితి అధ్యక్షులు తెలంగాణా ఫండ్స్ పుణ్యమాఅంటూ, గవర్నమెంట్ ఫండ్స్ పుణ్యమాఅంటూ వారంతా పి.ఆర్.సి.లుగా తయారైనారు. ఈ పంచాయితీసమితికి అల్లుళ్లగా యీ పంచాయితీబోర్డు అధ్యక్షులు సమితి అధ్యక్షులు తయారైనారు. వారుచేసినపని ఒకటికూడ ప్రయోజనకరంగాలేదు. వారు డెవలప్‌మెంటల్ వర్క్స్ వదలిపెట్టి కంట్రాక్టర్స్‌పైన పూర్తిగా దృష్టి కేంద్రీకరించారు ప్రభుత్వం దీని విషయంలో ఒక జి.ఓ. ఇస్యూ చేసిందని విన్నాను. ఆ జి.ఓ. ఎంత వరకు అమలు జరుగుతున్నదో ఒకసారి ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తే బాగుంటుంది. పంచాయతీ సమితులను ముఖ్యంగా ఎగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌కోసం ఉద్దేశించాము. గ్రామాన్ని మనం ఒక యూనిట్‌గా చేసి విలేజిలెవల్ వర్కర్స్‌ను నియమించాము. ఇవాళ విలేజ్‌లెవెల్ వర్కర్ గ్రామాలుపోయి ఎగ్రికల్చర్ విషయంలో ప్రజలకు సహాయం చేసేటట్లు లేదు. ఐదారు చిన్నచిన్న గ్రామాలకు సంబంధించిన విలేజ్ లెవల్‌వర్కర్ గ్రామాలు అసలు తిరగటం లేదు. మా పంచాయతీ సమితిలో— ఇప్పటికి నాలుగైదు సం॥లు అయినా, ఇంత వరకు ఒకసారి కూడ ఎగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ గ్రామాలకువెళ్లి ప్రజలను కలిసి ఎగ్రికల్చర్ డెవలప్‌మెంట్ విషయం ఏ మాత్రం చెప్పటంలేదు. అతడికి పంచాయతీ సమితి హెడ్‌క్వార్టర్స్ లెవెల్‌లో బోలెడంత పని ఉంది. యీ సబ్సిడీపేపర్స్, యీ లెక్కలు చూడటానికి అతడికి సమయం చాలటంలేదు. అతను పంచాయతీ సమితిలోని గ్రామాలకు వెళ్ల

వ్యవసాయ దారులను కలిసి ప్రోగ్రెసివ్ ఎగ్రికల్చర్ ఏ విధంగా చేయాలనే విషయం చెప్పటానికి సమయం చాలటంలేదని చెబుతున్నారు మనం ప్రతి సంవత్సరం చాలా సబ్సిడీ వెల్స్ గ్రాంట్ చేస్తున్నాము. కాని ఆ సబ్సిడీవెల్స్ పేదవారికి రావటంలేదు ధనవంతులకు ఒక్కొక్కరికి రెండు మూడు బావులు ఉన్నవారు, వారిపేర, వారి భార్య పేర, వారి కొడుకులపేర ఆ బావులు తీసుకొంటున్నారు పాత బావులను కొత్త బావులుగా చూపించడం జరుగుతున్నది ఆ విషయంలో కుంభకోణం జరుగుతున్నది మంత్రిగారు హెచ్చు శ్రద్ధ వహించి, ఇక ముందు ఇటువంటివి జరగకుండా, అప్లికేషన్స్ పెట్టిన తర్వాత అన్ని ఏరియాలకు సమాన అవకాశం ఉండేటట్లు చేయాలి ధరఖాస్తు పెట్టినదాంట్లో—అందరికంటె యీ పేదవారికి సబ్సిడివెల్స్ వచేటట్లు చేస్తే బాగుంటుంది కుటుంబానికి ఒక బావి ఉండేటట్లు యీ సబ్సిడివెల్స్ ఇస్తే బాగుంటుంది మనం ఏ ఉద్దేశ్యంతో యీ పంచాయతీరాజ్యం నడుపుతామని అనుకొన్నామో, ఆ ఉద్దేశ్యం పూర్తిగా భంగం అయిపోయింది నేను ఒక సూచన చేస్తున్నాను లోకల్ ఎం ఎల్ ఎ. పంచాయతీ బోర్డ్స్ నుండి ఇద్దరు రిప్రజెంటిటివ్స్, బి డి.ఒ, తహశీల్‌దార్, ఆర్ డి.ఒ లతో ఒక హైపవర్ కమిటీ వేసి యీ డెవలప్‌మెంటల్‌వర్క్స్ ఎడల శ్రద్ధ కలిగేటట్లు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను ప్రభుత్వం దీనిని గురించి తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. విలేజ్ పంచాయతీలను ఒక బేసిక్ యూనిట్‌గా స్ట్రెంగ్‌దెన్ చేయవలసిన అవసరం ఉంది ఆ విషయంలో ప్రభుత్వం చాలా అశ్రద్ధ వహిస్తున్నది ఏ విలేజి పంచాయతీ ప్రోగ్రెసివ్‌గా లేదు మా గ్రామానికి చెందిన విలేజ్ పంచాయతీ చూస్తే, దానికి గత సంవత్సరం 1300 రు లు ఉంటే, ఆ పంచాయతీలో ఉన్న ఒక కారోబార్ ఒక ప్యూన్, ఊడ్చటానికి ఒక వ్యక్తి-యీ ముగ్గురికి కలిసి 1040 రు ఖర్చు అయింది. ఇక ఆ గ్రామం డెవలప్‌మెంట్‌కు మనం ఏ విధంగా శ్రద్ధ తీసుకొంటామో అర్థం కావటంలేదు ఈ గ్రామ పంచాయతీలకు ఎక్కువ డబ్బు వచ్చేటట్లు చూసి, ఆ డబ్బు సక్రమంగా వినియోగించేటట్లు ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. తెలంగాణా ఫండ్స్‌తో మా ప్రాంతంలో చాలా రోడ్స్ బిల్డింగ్స్ పని మొదలు పెట్టారు చాలా రోడ్స్ అసంపూర్తిగా ఉన్నవి. వాటికి యీ సంవత్సరం కేటాయింపు చాలా తక్కువ ఉంది 30 లక్షల రు లు మాత్రమే కేటాయించారు. ఇంకా 20 లక్షల రు.లు కేటాయిస్తే, కనీసం స్పిల్‌వోవర్‌వర్క్స్ అయినా కంప్లీట్ అయ్యే అవకాశం ఉంది మనం మంచి ఉద్దేశ్యంతో యీ స్కూల్స్ సమితులకు అప్పగించాము కాని, అక్కడ విద్య సరిగా సాగటంలేదు. పంచాయతీబోర్డు, పంచాయతీ సమితి అధ్యక్షులు వి ఆర్ సి అయిపోయిన తర్వాత, ఎడ్యుకేషన్ విషయంలో శ్రద్ధ తక్కువ అయినది దానిని తిరిగి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు ఇవ్వటమో, ఎట్లా స్ట్రెంగ్‌దెన్ చేయటమో—ప్రభుత్వం చూడవలసి ఉంది. ట్రయిన్డ్ బి ఇడిలను ఇ.ఒ ఎడ్యుకేషన్‌గా పెట్టారు అది అనవసరము కాబట్టి ఆ విషయంలో శ్రద్ధ వహించి, యీ పంచాయతీ రాజ్యం సక్రమంగా జరిగేటట్లు చేస్తే బాగుంటుంది పంచాయతిరాజ్ పూర్తిగా అబాలిష్ చేయడం నా వుద్దేశం కాదు దీనికి ప్రత్యామ్నాయంగా ఒక సంస్థ క్రియేట్ చేసి పంచాయతి బోర్డులు అభివృద్ధి చెందేటట్లు చేస్తే

బాగుంటుంది. నా సూచనలు గవర్నమెంటు పరిశీలిస్తుందని ఆశిస్తూ, యీ అవకాశ మిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను. జై హింద్.

Sri A. Madhava Rao :—Mr. Speaker, Sir, this Demand moved by the Panchayat Raj Minister does not reflect the ideals of Panchayat Raj—ideals adumbrated by those that conceived it, that propagated it and kept the people on high hopes. This Demand is like any other Demand, patterned on a moribund system of budgeting ushered in by the British half a century ago. This Demand should have informed us as to how the Government managed to form the outlook and avocation of the people in developing the State. This Demand should have concerned itself with the plan and strategy aimed at enthusing the people in developing themselves as enlightened members of an independent country striving to uplift itself from the morass of backwardness into a forward country among the nations of the world. In fact, we have not become forefront among the world nations because of the failure of Panchayat Raj. Therefore, the British master would feel glad that the pattern and style which he had set out is blindly being continued. The same is the case with the budgets of Samithies and Parishads. They are evidently acquainted with the bradlee that is being blindly followed by the State Government. May the soul of Sri Balwant Rai Mehta rest in peace! He did not conceive a mere change in names.

An hon. Member :—May I know whether it is permissible for a member to read ?

Sri A. Madhava Rao :—Not reading exactly, but pointing out certain things.

Mr. Deputy Speaker :—Even reading is allowed with the permission of the Speaker.

Sri A. Madhava Rao :—As I said, Sri Balwant Rai Mehta did not conceive a mere change in names—District Board into Zilla Parishad and Taluk Board into Panchayat Samithi. Any Rao Saheb or Rao Bahadur could have managed these bodies with greater loyalty to the Government and Ministers much better than those persons who are doing it now. One point which should be taken note of is, the Ministers are quite aware of the existing circumstances that are prevailing in Zilla Parishads. Even the Panchayat Raj Minister knows how the Panchayat Raj institutions are working. The only thing is because he is a Minister he can know what files are literally moving on. Although he knows, he cannot evidently air his feelings. Does not the Minister know that no Mukhya Sevak or Sevika or Public Health Assistant is able to enthuse the people about family planning, though for family planning several lakhs of rupees are being spent. Does not the Minister know that the Panchayat Raj officials do not have an outdoor mind ? What is the amount that is being spent and is it not a wastage ? Does not the Minister know that the hiearchy of the officialdom does not allow the subordinates to swerve from the path of the official tradition set by Tottenham ? Some of the officials have no work other than following the elected representatives and filling up some files. This cannot be denied by the Panchaya Raj Minister, under any circumstances.

Withdraw the Government grants and find out yourself what remains The non-existent popular enthusiasm will be exposed fully This also the Panchayat Raj Minister is aware, because the funds are there and the persons are expressing their enthusiasm The moment the funds are withdrawn, no Zilla Parishad Chairman, much less any committee, will have any enthusiasm to approach a Minister in connection with the affairs of the Zilla Parishad Then, the estimates are boosted up This is also known to the Minister—to include local contributions Officers are not trained or allowed to move with people I can definitely say, whatever other things may be, that none of these Zilla Parishad people as such are moving in public so as to enthuse the people about the work they are doing Then, rules are not changed Sometimes, it is by way of punishment that an officer gets into Panchayat Raj Department and sometimes he gets in because he was favoured by some influential politician who considers him to be capable of twisting the administrative functioning to benefit him This also cannot be denied by the Minister This is a fact which speaks for itself Even officer, high or low, in this Department has learnt to depend on politicians. In short, the administration has lost semblance of impartial service to the people It has become a hand-maid of group politics The officials are not serving the people, but serving the politicians. This also cannot be denied by the Panchayat Raj Minister, much less by any other person as such who is conversant with what is exactly happening in Zilla Parishads and Panchayat Samithies. This department was conceived as an omnibus department embracing the activities of all departments, but this has become again another routine department to the exclusion of other departments. There is no-co-ordination This fact cannot be denied by any person as such Even among the Chairman of the zilla parishads or samithis, or the members themselves, there is no co-ordination and fight is being done in the presence of the hon Minister himself, who has to witness scenes which are not expected to be witnessed by him I may be excused for making this statement. A capable administrator is required to shake the department. It is strange that the various departments which should have had the single purpose of serving the people have become incongruous cells with individuality, each functioning in its set groove, each opposing the other, resulting in huge correspondence, unpardonable delays and irksome chaos. Is not any of the Ministers aware of the chaotic condition which we are witnessing in Zilla Parishad? They must close their eyes for not knowing it. If their eyes are open, the only result should be to abolish the zilla parishads and the Panchayat Raj Ministry I doubt if the Minister would tell us that the British colonial pattern of administrative set-up has changed If he could, it should be mere audacity and terminological inexactitude. Panchayat Raj cannot survive in this administrative set-up and the present Ministers cannot thing of changing this set-up due to limitations imposed by restricted thinking that they have acquired by too much indulgence in fruitless group politics

One thing which I wish to mention is that the zilla parishads came into play only for the purpose of creating an organic structure of Samaj, but that is not there and could not be infused All these systems of block development and other things were envisaged only

for the purpose of infusing and inculcating the ideals of Samaj and co-ordination and for the people to know how to live together as one individual entity, but, on the other hand, we have got two groups in every village as a result of Panchayat Raj and my learned friend who opposed my reading certain things might also concede this aspect.

Now, in the light of experience and as matters stand today, I personally feel that the zilla parishads cannot exist and if they continue to exist it will only generate a filthy atmosphere.

So far as municipal administration is concerned, I wish to mention three points. My learned friend, Dr. Murthy, pointed out one important fact in regard to capital valuation of owner-occupied houses. It is a pity that the levy that is being charged is much higher than for a rented house. That is why, when I think of it, I am reminded of the old adage "Fools will construct buildings for wise men to live in them." Our Municipal administration has brone out the truth of this and it has been stated in the Act itself. The Minister is aware that the underground drainage scheme so far as Nellore is concerned will be implemented, but however, on the ground that the funds have to be expended within the time-limit, the roads would be laid just a few months or a few days before the scheme is put into execution. The roads are laid with huge estimates and will be demolished with huge estimates and ultimately when the underground drainage comes once again they would lay these roads. Therefore, one could see how the public funds are being misused by the municipalities. The third and most important thing which I wish to say is that all poor people are living in slum areas which are situated in the heart of the town. Such being the case, the municipality should at least consider the desirability of constructing tenements for the purpose of those slum-dwellers and giving it out to them on small rents, as was done in the case of Hyderabad. All these suggestions may be considered for improving the panchayat raj and municipal administration.

Irrespective of other considerations, every other aspect being ignored, one should say that if the zilla parishads are to continue the Minister should take strong steps and effectively implement the philosophy behind the establishment of the institution.

Thank you.

శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి (పీలేరు).—అధ్యక్షా, ప్రభుత్వ పరిపాలన ప్రజాస్వామ్యములో ప్రజలకు అందుబాటులో వుండాలనే ఉద్దేశంతోనే 1959 నవంబరు ఒకటిన మనరాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ జరపాలని పంచాయితి సమితులు, జిల్లా పరిషత్తులు స్థాపించడం—పంచాయతిరాజ్ స్థాపించడం జరిగింది. జిల్లా పరిషత్తులు, పంచాయితి సమితులు స్థాపించిన తరువాత ఎంతో అభివృద్ధి సాధించ గలిగామని చెప్పక తప్పదని మనవిచేస్తున్నాను. ఈనాడు పల్లెపట్టులలో ఏ గ్రామానికి వెళ్ళినా వ్యవసాయ రంగంలోనేమి, పశుపోషణ విషయంలోనేమి, సహకార రంగంలో అయితేనేమి. త్రాగునీటి వసతి, రవాణా సౌకర్యాలు ఇటువంటివి కలిగించామా లేదా అనే విషయం కూడ యీనాడు గౌరవ సభ్యులు చూడాలని మనవి చేస్తున్నాను. [illegible] యీ సమితులను దుయ్యబట్టడం జరుగుతోందని ఈనాడు సందేహం

కలుగుతోంది పంచాయతి అధ్యక్షులు, శాసన సభ్యులు కలసి పనిచేసిన చోట చాల బాగా పని జరుగుతోందని ఒప్పుకోక తప్పదు శాసన సభ్యునికి పంచాయతి సమితి అధ్యక్షునికి కొంత అభిప్రాయభేదమున్నచోట మాత్రం ఇటువంటి విమర్శలు బోడ చూపుతున్నాయని మనవి చేస్తున్నాను పంచాయతి సమితి, జిల్లా పరిషత్తుల ఆక్టులోనే ఆ సంస్థలలో శాసన సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించారు గౌరవ సభ్యులు ఇక్కడ చేసే విమర్శలన్నీ పంచాయతి సమితులలోను జిల్లా పరిషత్తులలోను కూడ చేయడానికి అవకాశమున్నదని మనవి చేస్తున్నాను అక్కడే ఇటువంటివన్నీ చెప్పి, సరిదిద్దుకోడానికి అవకాశం వుంది ఇక్కడ అపోజిషను పార్టీ వున్నట్లుగానే సమితులలో కూడ ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ ప్రకారం అపొజిషను మెంబర్స్‌కు ప్రాతినిధ్యం వుంది. అందువల్ల, అక్కడనే యీ విషయాలన్నీ చెప్పి సరిదిద్దుకోడానికి అవకాశం వుంది. ఈనాడు గౌరవ సభ్యులు చెప్పిన అన్ని విషయాలమీద కూడ పంచాయతి రాజ్ డిపార్టుమెంటునుంచి ఇన్‌స్ట్రక్షన్సు యివ్వబడినాయి సబ్సిడీ విషయం మాట చెప్పారు తక్కువ శిస్తు కట్టేవారు ఎవరున్నారో వారి అప్లికేషను వస్తే ముందుగా వారికి యిచ్చి తరువాత ఇతరులకు యివ్వాలని చట్టములోనే వుందని మనవిచేస్తున్నాను ఈ విధంగా ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చిన తరువాత కూడ సరిగా జరగడం లేదంటే దీనికి ముఖ్యమైన కారణం.అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసిమెలసి పనిచేయక పోవడమే అవుతుంది ప్రజలు, అధికారులు, శాసన సభ్యులు—వీరంతా కలిసి పనిచేస్తేనేగాని యీ కార్యక్రమం జరగదని మనవి చేస్తున్నాను. కొందరు సభ్యులు దీనికి పంచాయతి అయువుపట్టుఅని చెప్పారు పంచాయత్ ఈజ్ ది బేసిక్ యూనిట్, అని తెలియ చేశారు పంచాయతులను అభివృద్ధి పరచాలని పంచాయత్ రాజ్ మంత్రులకు అనేక సార్లు కాన్ఫరెన్సులలో కూడ తెలియజేయడం జరిగింది. పంచాయతీలకు అన్ని బాధ్యతలు కలుగజేయడం జరిగింది ఈ కొత్త ఆక్టు పాస్ చేసిన తరువాత, సంవత్సరానికి రెండుసార్లు గ్రామసభలు జరిపి పంచాయతీలలో కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఇది పెట్టారు కార్యభారం, బాధ్యతలు ఎక్కువ యివ్వడం జరిగిందేగాని పంచాయతి అధ్యక్షులకు కావలసిన సహకారం—గ్రూపు ఎక్జిక్యూటివ్ ఆఫీసర్సును యివ్వాలనే వుద్దేశం వుంది, మూడు సంవత్సరాలనుంచి కేంద్రం నుంచి డబ్బు రాలేదనే దృష్టితో పోస్టుపోన్ చేస్తున్నారు. తొందరగా 4,5 గ్రామాలకుకలిపి ఒక ఎక్జిక్యూటివ్ ఆఫీసరును వేసుకొని సహకరించడానికి పంచాయతీలు సిద్ధంగా వున్నారు, ఆక్ట్ ప్రకారం తెక్కాలు వ్రాయటం ఇటువంటివి పంచాయతి అధ్యక్షులకు తప్పించవలసి వుంటుంది బేసిక్ యూనిట్‌గా పనిచేయడానికి అవకాశముంటుంది. వి ఎల్ డబ్ల్యులు వున్నారు. స్టాండింగ్ కమిటీలలోను, స్టాఫ్ మీటింగ్సులోను రెవ్యూచేయడం జరుగుతూ వుంటుంది వాటిలో శాసనసభ్యులుకూడ మెంబర్సుగా వుండి ఏమయ్యా, నీవు ఫలాన గ్రామం ఎందుకు వెళ్ళలేదు అని అడగవచ్చు. అందరి సహకారంతో ఇదంతా జరిపించాలని సదుద్దేశంతో ఇది జరిగిందని మనవిచేస్తున్నాను, గౌరవసభ్యులు కొందరు వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించలేదని తెలియజేయడం జరిగింది దీనికి చాలా కారణాలు వున్నాయి. ఈనాడు పంచాయతి సమితులకు ఇంప్రూవ్‌డ్ సీడ్స్ సప్లయి చేయడానికి స్టోరేజి వసతిలేదని విమర్శించడం జరిగింది ఇంప్రూవ్‌డ్ సీడ్సుగురించి డిపార్టుమెంటులో

కొన్ని ఇన్‌స్పెక్షన్స్ అవసరం వున్నాయని మనవిచేస్తున్నాను. ఈనాడు కంట్రోలురేటు రూ. లు 30 ఉంటే మార్కెటు రేటు రూ. లు 50 ఉంటుంది. రైతు improved seed ఇవ్వాలంటే రూ. లు 50 ఇస్తేనే ఇస్తాను అంటాడు. మనం రైతుకు సకాలంలో విత్తనాలు, ఫర్టిలైజర్లు సప్లయి చేయలేని పరిస్థితిలో ఉన్నాము. మనం Village Level Worker వద్ద Extension Officer వద్ద తయారుచేసి గ్రామాలకు కావలసిన సౌకర్యాలు ఇవ్వలేకుండా ఉన్నాము. అంతేకాని సమితులు, జిల్లా పరిషత్‌లు సరిగా పనిచేయలేకపోవడం కాదని మనవిచేస్తున్నాను. ఉపాధ్యాయుల విషయం చెబుతూ వచ్చారు. 1959 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయులు ఎట్లా పనిచేసేవారు, ఇపుడు ఎట్లా పనిచేస్తున్నారు అని అడుగుతున్నాను. అపుడు 100, 150 మైళ్లు వరకు మార్పిడులు వుండేవి. ఇపుడు ఉపాధ్యాయులంటే పంచాయతీ సమితి అధ్యక్షులే భయపడుతున్నారు. ఏ పల్లెనుంచి వస్తే ఆ పల్లెలోనే ఉద్యోగం కావాలనే సందర్భాలున్నాయి. 90-95% వారికి కావలసిన చోటికే ట్రాన్స్‌ఫర్లు జరుగుతున్నాయి. ఎక్కడైనా పొరపాట్లు ఉండవచ్చును కాని ఉపాధ్యాయులను ఏదో చేస్తున్నారనడం నిర్హేతుకమని మనవిచేస్తున్నాను. గ్రామాలకు నీటి వసతి కల్పించాలనే విషయంలో ప్రభుత్వం చాలా తక్కువ డబ్బు కేటాయించడం జరిగింది. మూడవ ప్రణాళిక ఆఖరు కాకముందే ప్రతి గ్రామానికి త్రాగునీటివసతి కల్పించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుంది. అది నెరవేర్చకుండానే నాలుగవ ప్రణాళికలో కూడా ప్రవేశిస్తున్నాము. పోయిన సంవత్సరం equalization grant త్రాగే నూతులకు ఇస్తామని చెప్పారు. కాని ఆ విధంగా ఇవ్వడం లేదని మనవిచేస్తున్నాను. Equalization grant, local development grant త్రాగే నీటిబావులకు ఇచ్చిన తరువాత protected water supply కి ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. Protected water supply కి వేచిఉండవచ్చును. త్రాగేనీరుకూడా లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి కాబట్టి అక్కడ త్రాగేనీటి వసతి కల్పించాలని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ విషయంలో పద్ధతి మార్చారు. ఎకరానికి మూడున్నర రూపాయల చొప్పున లెక్కవేసి అయిదు సంవత్సరాలకు ఒక్కసారి చెరువుల మరమ్మతు చేయాలని అంటున్నారు. ఈరకంగా లెక్కవేస్తే అయిదు సంవత్సరాలలో ఎకరానికి 17½ రూపాయలు అవుతోంది. కొన్ని జిల్లాలలో చాలా చిన్న చెరువులున్నాయి. అక్కడ ఆయకట్టు 5, 10 ఎకరాలు కూడా ఉన్నది. వీటికి రిపేరు చేయడానికి అవకాశం ఉండదని మనవిచేస్తూ ఇంతకు ముందు ఉండే పద్ధతినే అమలుచేయడం మంచిదని మనవిచేస్తున్నాను. అపుడు భూమి శిస్తు కంటె ఇరవయిరెట్లు తీసుకోవడం జరుగుతూ వచ్చింది. ఆ ప్రకారం ఎస్టిమేటు తయారుచేయడం మంచిది. వెయ్యి రెండువేలు ఎస్టిమేట్లుకూడా ఎస్.ఇ కి పంపాలని ఆదేశము ఈనాడు ఉన్నది. ఆరకంగా పంపితే ఆరునెలలో సంవత్సరమో ఎస్టిమేటు శాంక్షను చేయడానికే పడుతుందని మనవిచేస్తున్నాను. రాష్ట్రస్థాయిలో నుమాయిషీ లేని చెరువులు చాలా ఉన్నాయి. వాటిని రెవిన్యూ డిపార్టుమెంటువారు రిపేరు చేస్తున్నారు. వాటిని పంచాయతీరాజ్‌వారి దృష్టికి తెచ్చారు. మైనర్ ఇరిగేషన్‌ను పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించిన తరువాత నుమాయిషీలేని టాంకులను తీసుకోవద్దని ఆర్డర్లు ఉన్నవి. దానిని మంత్రిగారికి గుర్తుచేస్తున్నాను. 20 ఎకరాలు లోపు ఉండే abandoned resources ను పంచాయతీరాజ్‌వారు ఎస్టిమేట్లు వేసి రిపేర్లు

చేయవచ్చును దానిని పెంచి అదనంగా భూమిని సాగులోనికి తీసుకు రావచ్చును. ఇక Rural man power project విషయాలు గడచిన సంవత్సరాలలో sky is the limit అని చాలా ఎక్కువ పనులు తీసుకోవడం జరిగింది కేంద్రం నుంచి వచ్చే డబ్బు చాలా తక్కువగా ఉంది. దానికి అడిషనల్‌గా అలాట్‌మెంటు యిస్తే spill over works డబ్బువాపసు చేయడానికి వీలుఉందని మనవిచేస్తున్నాను స్పెషల్ గ్రాంట్లు జిల్లా పరిషత్తులకు release చేస్తున్నారు కొంత మంది గౌరవ సభ్యులు పనులు జరుగలేదని అంటున్నారు జిల్లా పరిషత్తులలో వెయ్యి మైళ్ళు బస్సులు పరుగెత్తే రోడ్లు ఉన్నాయి ఈ డబ్బు వాటి sheer maintenance కే సరిపోదు జిల్లా పరిషత్తులు ఎట్లా maintain చేయగలుగుతాయని అడుగుతున్నాను. రోడ్లు improve చేసుకోడానికి మెటల్ వేసుకోడానికి black top వేసుకోడానికి 20 మైళ్ల నుంచి 70 మైళ్ళు వరకు contribution ఎక్కడనుంచి వస్తుందని మనవిచేస్తున్నాను. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల విషయంలో పోయిన సంవత్సరం ప్రతి పంచాయతీసమితికి కేటాయించే డబ్బు లేదు Primary Health Centre కు రూ 1200 లు cut చేసి state level లో ఒక organization పెట్టి జీపులను రిపేరు చేయడానికి మూల ప్రాంతాలనుంచి పంపాలని ఒక ఆదేశము ఇచ్చారు Vehicles ను ఇక్కడకు పంపారు వాటి స్థితిగతులు తెలిసేఅవకాశంలేదు మిగతా సమితి జీపులను అక్కడ రిపేరు చేసుకుంటున్నారు దీనిని ఆ organization తో కలిపితే బాగుంటుంది సకాలంలో రిపేరు చేసి పంపక పోవడంవల్ల సరియైన organization లేదేమో అనిపిస్తుంది ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. Village level workers కు పనిలేదని వారిని తీసివేయాలని Administrative Reforms Committee లో సిఫార్సు చేసారు. అది సరియైనదికాదని మనవిచేస్తున్నాను He is the backbone of the Panchayat Samithi, he is a multi-purpose worker వానిని తీసివేసిననాడు జిల్లా పరిషత్తులను, పంచాయతీ సమితులనుకూడా wind up చేయవలసి ఉంటుంది. వారికి సరియైన ప్రోత్సాహం ఇస్తే సవ్యంగా జరిగే వీలున్నది. అధికార వికేంద్రీకరణ జరిగిన తరువాత తహసిల్దారు వద్దకుపోయి ప్రజలు మాట్లాడే విధానం చూడండి; అదే ఉద్యోగి బి డి వో, అయితే అక్కడ మాట్లాడే తీరు చూడండి, ప్రతి సమితి ఆఫీసుకు పోయి వారి వారి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని కట్టుదిట్టాలు చేస్తే సక్రమంగా పని జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎమ్. టి రాజుగారి రిపోర్టు ప్రకారం జిల్లా డెవలప్‌మెంటు బోర్డులో శాసనసభ్యునికి నామినేషన్ ఇచ్చే విషయమై శ్రద్ధ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు ఎట్లా జరుగుతున్నాయో వాటిని సమన్వయం చేయడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ డి పాండురంగారెడ్డి (గిద్దలూరు) —అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు డిమాండు చూస్తే చాలా నిరాశగా ఉంది. 1960 లో బలవంత రాయ మెహతాగారి సిఫార్సుల ప్రకారం వీటిని ఏర్పాటుచేసుకున్నాము. అప్పటినుంచి గత అయిదు సంవత్సరాలలోను జరిగిన అభివృద్ధిని పోల్చి చూస్తే ఎంతో ముందుకు పోయామని చెప్పుకోవలసి ఉంది. మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ బాగా జరుగు

తోందని ఇతర రాష్ట్రాలలోకూడా మంచిపేరు మనకు ఉన్నది. ఇపుడు ఈ డిమాండు క్రింద ప్రవేశపెట్టిన ఈ అంచనాలను చూస్తే కొంత నిరాశ, నిరుత్సాహము కలుగుతుంది. 1966-67 బడ్జెటులో 732 లక్షలు కేటాయిస్తే 1967-68 బడ్జెటులో 468 లక్షలు కేటాయించారు. సుమారు రెండున్నర కోట్లు తగ్గించారు. పంచాయతీ రాజ్ పరిపాలనలో ముందుకు సాగిపోతూ గ్రామాలలో బల్వంతరాయిమెహతాగారి సిఫార్సు ప్రకారం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగా పంచాయతీ అధ్యక్షులు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తూంటే రోడ్లు, బావులు వగైరా అన్నీ చేసుకుంటూంటే ఇంత తక్కువ డబ్బు ఇవ్వడం చాలా నిరాశగా ఉంది. ఇతర రాష్ట్రాలలో మనకు ఉండే మంచిపేరుకూడా పోయే పరిస్థితి ఇది. పంచాయతీ సమితులను రద్దుచేయాలని కొంతమంది సభ్యులు సూచించారు వారు ఉద్దేశం లేదు. రెండు సంవత్సరాలుగా కేటాయించే డబ్బు చూస్తే ఎంతో బాధపడాలి. మా సమితిలో సుమారు 150 వేలు ఖర్చు అవుతుంది. అక్కడ 50 వేలు ఖర్చుపెడితే ఎందుకు నిరుత్సాహం కలుగదు? ఆ ఉద్దేశముతో అడుగుతున్నారే కాని పంచాయతీ సమితులను రద్దు చేయాలని కాని జిల్లా పరిషత్తులు నిరుపయోగమని కాదు. పంచాయతీ సమితులకు ఏదో విధంగా డబ్బు సమకూర్చాలి కాని మంచి అభివృద్ధి చెందుతూన్నప్పుడు ఈ విధంగా break వేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. వారు తప్పకుండా ఆలోచించి అన్ని రంగాలలోను ఎక్కువ డబ్బు కేటాయించాలి పంచాయతీరాజ్ సాధించే అభివృద్ధి ముందుకు పోయేటట్లు చేయాలి మనకు 320 బ్లాకులున్నాయి Classification of blocks పెట్టారు. వెనుకబడిన ప్రాంతాలు కొన్ని, advanced ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. నిధులను కేటాయించేటపుడు వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయిస్తే బాగుంటుంది. కాని ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన ప్రాంతాలున్నపుడు జనాభానే దృష్టిలో పెట్టుకుని కేటాయించడం బాగాలేదు. రాయలసీమ, తెలంగాణా, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు ఎక్కువ కేటాయిస్తే బాగుంటుంది. ముందుకు పోయినవారిని వెనుకబడివున్న వారిని ఒకే త్రాసున తూస్తే బాగుండగాని మనవి చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించకపోతే అవి అట్లాగే వెనుకబడి ఉంటాయి. అపుడు జనాభాప్రాతిపదిక పెడితే బాగుంటుంది. కాని అంతవరకు వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. Rural water supply schemes విషయమై చాలా బాధాకరంగా ఉంది. స్వరాజ్యం వచ్చి 19 సంవత్సరాలయినప్పటికి త్రాగడానికి మంచినీరులేదంటే చాలా బాధాకరంగా ఉంటుంది. అయిదు సంవత్సరాలలో కొంత మంచినీరుకు ఖర్చు చేసాము. కొంతవరకు సప్లయి చేసాము. మేజర్ పంచాయతీలలోను మునిసిపాలిటీలలోను protected water schemes ఇచ్చారు. చాలా సంతోషం. అయినప్పటికీ యిప్పుడు యీ సంవత్సరం కేటాయించిన డబ్బు చూస్తే 66-67 లో రూరల్ వాటరు సప్లయి స్కీముకి 74 లక్షలు కేటాయిస్తే 67-68 లో 40 లక్షలు మాత్రమే కేటాయించినారు. సుమారు సగానికి సగం తగ్గించినారు. మంచినీటిని సప్లయిచేయడం ప్రభుత్వం యొక్క కనీస ధర్మం. It is the primary duty of the Government to provide water-supply కనీసం డ్రింకింగు వాటరు సౌకర్యము కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఇతర దుబారా ఖర్చుల

నైనా తగ్గించి మంచినీటి సరఫరాకు ఖర్చుపెట్టడం మంచిదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను అటువంటిది తగ్గించారు దానిగూర్చి తిరిగి ఆలోచించి పోయిన సంవత్సరం ఖర్చుపెట్టినంతయినా కేటాయించాలని కోరుతున్నాను మైనరు యిరిగేషను విషయంలో యెక్కడ చూసినా ఆహార కొరత ఉంది. ఈ విషయం ఉభయ శాసన సభలలోను పదేపదే ప్రస్తావించడం జరుగుతున్నది దేశనింగు ఆహార పంపిణీవిధానంలో యెంతో లోటు ఉన్నది. మన ఉత్పత్తి తగ్గిపోతున్నది కారణం యేమిటి ? రైతుకు కావలసిన అన్ని అవసరాలు తీర్చినప్పుడే వ్యవసాయరంగంలో వృద్ధిచేసుకొనడానికి అవకాశం ఉంటుంది మంచి విత్తనాలు సరఫరాచేయాలి సబ్సిడీ బావులను త్రవ్వించాలి గ్రామాలలో విద్యుచ్ఛక్తి సప్లయిచేస్తే రైతులు యెక్కువ పండించడానికి అవకాశం ఉంటుంది అటువంటి అవకాశాలు కలిగించాలి జనాభా పెరిగిపోతున్నది ఆహార సమస్య హీనస్థితిలో ఉన్నది. మిగులు రాష్ట్రమే యింత కష్టంలో ఉంటే తరుగు రాష్ట్ర ప్రజలు యెంత బాధపడతున్నారో అర్థం చేసుకోవాలి. మైనరు యిరిగేషను విషయంలో డబ్బు తగ్గించకుండా పోయిన సంవత్సరం యెంత కేటాయించినారో అంతయినా కేటాయించాలని కోరుతున్నాను. పైలటు ప్రాజెక్టు స్కీము దీని ఉద్దేశ్యము పనిలేని కాలంలో రైతులకు కూలీలకు కొంత ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యముతో స్కీము ప్రవేశపెట్టినారు గిద్దలూరు సమితిలో 2 లక్షల పని ప్రారంభమై మూడు సంవత్సరాలైనది ఇప్పటివరకు బిల్సు యివ్వలేదు. 2 లక్షల పనికి 86 వేల డబ్బు యిచ్చినారు మార్చిలోపల డిస్బర్సు చేయవలసినది లేకపోతే లాప్సు అవుతుందని చెప్పినప్పటికిని 10% యిస్తేనేగాని యివ్వనని బి డి. వో జాప్యము చేస్తున్నాడు. ఈ విధముగా కరప్షను అలవాటు అవుతున్నది కాబట్టి యిటువంటివి జరగకుండా మంత్రిగారు చూడాలి. ఇటువంటి పైలటు స్కీములకు పనిచేసిన సంవత్సరం లోపల డబ్బు కాకపోతే ప్రెసిడెంటు కంట్రాక్టరు శ్రద్ధతీసుకోరు పంచాయతి సమితులరోడ్లు సరిగా లేవు జిల్లా పరిషత్తులలో రోడ్సు మెయింటెనెన్సు కోసం 202 లక్షలు పోయిన సంవత్సరం యిస్తే యీ సంవత్సరం 126 లక్షలు యిచ్చినారు ఇది చాలా తక్కువ పంచాయతి సమితులలో వేసిన రోడ్సుకు మెయింటెనెన్సుకు డబ్బు కేటాయించడమే లేదు. సమితిలో ప్రతిరోడ్డుకు మెయింటెనెన్సుకు తప్పనిసరిగా కొంత డబ్బు కేటాయించకపోతే చాలా దెబ్బ తింటుంది ఈ విషయం మంత్రిగారు దృష్టిలో ఉంచుకుని పంచాయతి సమితిరోడ్సుకు మెయింటెనెన్సుకు గ్రాంటుసు యేర్పాటు చేయడం మంచిది ప్రయిమరీ హెల్తు సెంటర్సు పోయిన సంవత్సరం 395 ఉన్నాయి ఈ సంవత్సరం 53 యెక్కువచేస్తున్నారు. 448 మొత్తం కాబోతున్నాయి హెల్తు విషయంలో తాలూకాకు ఒక లేడి డాక్టరున్న హాస్పిటలు లేకపోవడం విచారకరం. స్వతంత్రం వచ్చిన 20 సంవత్సరాలకుకూడా తాలూకాకు ఒక లేడి డాక్టరు లేకపోవడం కష్టంగా ఉన్నది స్త్రీలు తాలూకానుంచి జిల్లాకు వెళ్లడం కష్టంగా ఉంటుంది తాలూకాకు ఒక లేడి డాక్టరు ఉండే హాస్పిటలు యేర్పాటు చేయవలసినదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను వారు జనాభాలో నూటికి 50 కి పైన ఉన్నారు. రోడ్సులో లాండు కాంపెన్సేషను చాలా డిలే చేస్తున్నారు. పంచాయతులకు ఫైనాన్సు కమిషను యేర్పాటు చేయాలి. మునిసిపాలిటీలకుకూడా యేర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పంచాయతి సమితులలో [illegible]కి

జీతాలు సక్రమంగా రావడం లేదు. 9 నెలల గ్రాంటు పంచాయతీ సమితులకు యిచ్చే యేర్పాటు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. వెంగయ్య :—అధ్యక్షా, అవసరమైతే మధ్యాహ్నమయినా కూర్చుందాము. మాకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

Mr Deputy Speaker:—I will consult the leaders in this matter.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:—అధ్యక్షా, పంచాయతి రాజ్ డిమాండు పైన మాట్లాడుతూ గౌరవసభ్యులు చాలమంది రకరకాలైన విమర్శలు ముందుకు తెచ్చారు. మొత్తము పైన పంచాయతి రాజ్ మనదేశానికి అరిష్టమని, రావణ రాజ్యముగా తయారైనదని, వట్టి దండుగమారి ఖర్చని, అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని పలువురు గౌరవ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు విమర్శ చేసారు మొట్టమొదట యీ పంచాయతి యినిస్టిట్యూషన్సు అనేవి ఏ ఉద్దేశ్యములో మన రాష్ట్రంలో స్థాపించబడినవో పరిశీలించవలసి ఉంటుంది మొట్టమొదట మన స్టేటు లెవెలులో డెమోక్రాటిక్ సెటప్ యెట్లా స్థాపించుకున్నామో అదేవిధముగా జిల్లా లెవెలులో పల్లెసీమలలో డెమోక్రాటిక్ స్పిరిటు ఇంక్రీజు చేయడం అవసరం. లోకలు లీడరు షిప్పు తయారు చేస్తేనే గాని రాష్ట్రానికి వచ్చినప్పుడు యెఫెక్టివు లీడర్సు ఉండడానికి వీలులేదనే ఉద్దేశ్యముతో స్థాపించబడినది ఆ ఉద్దేశ్యము చూసుకుంటే తప్పకుండా అది నెరవేరడం జరిగిందని అనుభవంలో తెలుస్తున్నది. ప్రతి పల్లెలో పంచాయతి సభ్యులున్నారు. పంచాయతి సమితి ప్రెసిడెంటులు, అక్కడ జరిగే చర్చలు వింటే తెలుస్తుంది. ప్రతి సభ్యుడు కష్టసుఖాలను చెప్పుకొనడానికి వీలుంది. పంచాయతి యినిస్టిట్యూషన్సు లేనిరోజులలో ఆఫీసర్ రాజ్యముగా ఉండేది 50 గ్రామాలకు ఒక పంచాయతి సమితి యేర్పాటు చేసుకుని యేవిధముగా రాష్ట్రం శాసనసభలో క్షుణ్ణంగా విషయాలను చర్చ చేసుకుంటున్నామో అదే విధముగా లోకలు ప్రాబ్లెమ్సు గురించి లోకలు వర్క్సు గురించి యీ విధముగా సర్దుబాటు చేసుకోవాలని చర్చించుకుంటున్నప్పుడు డెమోక్రాటిక్ స్పిరిటు అందులో ఉందంటారా లేదంటారా? దండుగమారి ఖర్చులున్నాయి. కరెప్షను ఉందని చెబుతున్నారు కరప్షను దేశానికి పట్టిన అరిష్టము గాని కేవలము పంచాయతి రాజ్ యినిస్టిట్యూషన్సుకు మాత్రం పరిమితమేలేదు. గవర్నమెంటులో ఉన్నది. ఇంజనీరింగు డిపార్టుమెంటులో ఉంది. దానిని పునాది పెకిలించడానికి ప్రయత్నం చేయాలి గాని ఒక టీచరును మార్చడంలోనో యెక్కడో పంచాయతి యినిస్టిట్యూషనులో లోను యివ్వడంలోనో పది రూపాయలు తీసుకున్నాడని యీ విధముగా విమర్శ చేయడం వల్ల డెమోక్రసీకి దెబ్బతీసినట్లు అవుతుంది. పంచాయతి రాజ్‌ను రామరాజ్యం అనడం దండుగమారించవడం చాలా దురదృష్టకరం. మనం ప్రభుత్వంలో భాగస్వాములమనే మాట మరువకూడదు. పంచాయతీ యినిస్టిట్యూషన్సులో డెమోక్రాటిక్ స్పిరిటును ప్రోత్సహించినప్పుడు చాల దోహదకారిగా ఉన్నాయని విస్పష్టదేహం. ఈ అభిప్రాయంతో ప్రతిపక్షసభ్యులు యేకీభవిస్తారని నేను గట్టిగా నమ్ముతున్నాను.

అవకతవకలు లేకుండా పోలేదు ప్రతి గవర్నమెంటు డిపార్టుమెంటులో అవకతవకలున్నవి దానినిబట్టి చూసి పంచాయతీ రాజ్ పనికిమాలినది అని చెప్పడము దురదృష్టకరమైన విషయము

టీచర్సును పంచాయతీ రాజ్ డిపార్టుమెంటునుంచి తీసి వేరే డిపార్టుమెంటుకు అప్పగించాలని అంటున్నారు ఏ డిపార్టుమెంటుకు అప్పగించినా కూడ టీచర్సులో ఒక విధమైన మార్పురానంతవరకు నిరుపయోగముగానే వుంటుంది లాభదాయకముగా వుండదు Teachers cause ని champion చేయడములో ఎవ్వరము తీసిపోము కాని వారుచేసే కార్యక్రమము ఏమిటి. భారత పౌరులను తయారు చేయవలసిన బాధ్యత వారిపైన వున్నప్పటికి కూడ వారు ఏమైన ఆ బాధ్యతను నెరవేరుస్తున్నారా? I am talking about elementary education not about secondary education because samithis are concerned with elementary education My idea is to discuss about elementary education in the villages Elementary education చాల అధ్వాన్న పరిస్థితులలో వున్నది. వారి cause ని గురించి మనము ఎక్కువగా champion చేయడమే కారణము టీచర్సును మార్చారు అని సమితులలో గలాభా జరుగుతున్నది అసెంబ్లీలో గలాభా జరుగుతోంది అసలు సక్రమముగా పనిచేయనప్పుడే మార్చుతారు సక్రమముగా పనిచేస్తే ఏ టీచరును మార్చరు. D E O కో, ఇంకొకరికో ఇస్తే మార్పులు జరగకుండా వుంటాయా. అప్పుడు కూడ మార్పులు జరగవలసిన అగత్యము వుంటుంది టీచర్సును అక్కడనుంచి ఇక్కడకు, ఇక్కడనుంచి అక్కడకు మార్చినంత మాత్రాన పంచాయతీ రాజ్ అధ్వాన్నమైపోయినది, సరిగా జరగడము లేదు అని చెప్పడము అన్యాయము అన్ని డిపార్టుమెంట్సులోను ఈ transfers వ్యవహారము జరుగుతూవుంటుంది. Unless we improve the quality of the human being we cannot avoid all these things. We must aim at the quality of the human being instead of denouncing these institutions as something undesirable and which cannot be continued further పంచాయతీ రాజ్ చాల అవసరము ప్రతి పల్లె సీమలోను democratic spirit ను అభివృద్ధి చేయాలి అక్కడ తయారై ఇక్కడకు వస్తారు కాబట్టి అత్యవసరమని మనవిచేస్తున్నాను. ఈ డిమాండుపైన బడ్జెటు ప్రొపోజల్సును యిచ్చారు Panchayat Raj institutionsకు development activities ని యిచ్చారు Minor irrigation, rural water supply schemes ఈ రెంటిని వారికి అప్పగించారు డబ్బును సరిగా మనము ఇవ్వలేకపోతున్నాము ఆర్థిక ఇబ్బందులవల్ల Minor irrigation కు tanks restoration, maintenance of minor irrigation schemes కు కావలసిన డబ్బు ఇవ్వలేదని తెలుస్తున్నది పోయిన సంవత్సరము యిచ్చిన దానికంటె తక్కువగా ఇచ్చారు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో త్రాగే నీటికి బావులు త్రవ్వవలసిన అవసరము వుంది. ప్రతి పల్లెలోను త్రాగే నీటికి సౌకర్యాలు కలుగచేయాలి అంటే ఎక్కువగా డబ్బు అవసరమువుంటుంది. I hope the Minister for Panchayat Raj will be in a position to release some more funds under this Head not only for drinking water supply schemes but also under irrigation I thank you, Mr Speaker, very much for giving this opportunity in an unscheduled manner

श्री बदरी विशाल पित्ती (महराज गंज) :—अध्यक्ष महोदय। कम्युनिटी डेवलपमेंट के लिये ४६८ लाख रूपये का डिमांड रखा गया है। इस में से ३१२ लाख रूपये आंध्र के इलाके में और १९५ लाख रूपये तेलंगाना के इलाके में खर्च किये जायेंगे। अध्यक्ष महोदय! सभी मानते हैं कि तेलंगाना का इलाका बहुत ही पिछडा हुआ है इस लिये मैं यह चाहूंगा कि सरकार इस बात पर विचार करे कि तेलंगाना पर जो खर्च किया जा रहा है क्या उस में वृद्धि की जा सकती है या नहीं।

दूसरी चीजें अध्यक्ष महोदय जो मैं आप के ध्यान में लाना चाहता हूं वह यह है कि जो कामों पर उतना खर्च नहीं किया जाता जितना कि काम करने के इन्तेजाम पर खर्च किया जाता है। मिसाल के लिये कम्युनिटी डेवलपमेंट प्राजेक्ट पर १३९ लाख रूपये खर्च किये जायेंगे और इस के जो परसेनेल है उन पर २९५ लाख रूपये। यदि इस का अनुपात निकाले तो यह पूरे खर्च का ६३% होता है।

जहां तक पीने के पानी की समस्या है आंध्र प्रदेश में २७२९६ ग्राम हैं और २० साल में अब तक केवल ७००० ग्रामों में पीने के पानी का इन्तेजाम किया गया है। अभी २०,००० ग्रामों में पीने के पानी का इन्तेजाम नहीं है। यदि हम इसी गति से चले तो सब ग्रामों को पीने का पानी उपलब्ध होने के लिये साठ साल लगेंगे।

म्युनिस्पल एडमिनिस्ट्रेशन के सबन्ध में पहले ही कहा गया है कि १९६५ में चुनाव नहीं हुये हैं। इस के लिये कारण यह बतलाया जाता है कि नेशनल एमरजन्सी थी इस लिये चुनाव नहीं किये गये। लेकिन एक चीज जिसपर हम सब को ध्यान देना है वह यह है कि नेशनल एमरजसी के बावजूद लोक सभा और राज्य सभा के चुनाव होते हैं। तो यह प्रश्न पैदा होता है कि म्युनिस्पालटीज के चुनाव क्यो नहीं होसकते। म्युनिस्पल एडमिनिस्ट्रेशन में, अध्यक्ष महोदय, हमको दो तीन सिद्धान्त लेकर चलना चाहिये। एक तो यह स्वच्छता दूसरे सुन्दरता। जहां तक स्वच्छता का सवाल है मैं दो ही मिसालें देना चाहता हूं। पहली मिसाल यह है कि हैदराबाद नगर में जो उसमानिया अस्पताल है उस के बाजू एक चमन है। इस चमन के सामने कई कोढ के मरीज जमा रहते हैं। यह सभी जानते है कि कोढ एक छूत की बीमारी है और हमारे हार्ट आफ दी सिटी में एक ही जगह इतने अधिक कोढी रहते हैं। इसी तरह धूलपेट एक बहुत ही गुनजान बसती है जिसकी आबादी ४५, २० हजार है। वहां एक लिपरेसी सेन्टर है। इस के कारण वहां के लोगो के स्वास्थ्य प्रभावित हो सकता है।

इसी के साथ साथ दूसरी मिसाल यह है कि आंध्र प्रदेश में ८१ म्युनिस्पालटीज है। मंत्री महोदय ने जो प्रतिवेदन दिया है उसमें यह कहा गया है कि केवल एक म्युनिस्पालटी में पारशल अंडरग्राउंड ड्रेनेज है। और चौथी पंचवर्षीय योजना में ६ म्युनिस्पालटियां ली जायेंगी। इस लेहाज से जो आंध्र प्रदेश की ८१ म्युनिस्पालटीज में अंडर ग्राउंड ड्रेनेज लाना हो तो उस के लिये मैंने हिसाब लगाया है कि करीब ७० साल लगेंगे।

सुन्दरता का प्रश्न बहुता ही अजीब है। अध्यक्ष महोदय। सभी जानते है कि हैदराबाद शहर मे सुन्दर्ता पर बहुत सा रूपया खर्च किया जाता है। सरदार पटेल की मूर्ती यहा लगाने पर ५० हजार रूपये खर्च किया गया। तोन और मूर्तिया लगाने की योजना है। नहरू साहब की राजेन्द्र बाबू की और सुभाष बाबू की। मूर्तिया लगाना चाहिये या नही लगाना चाहिये इस बारे में अलग राये होसकती है। मैं इस बारे मे कुछ नही कहूगा। लेकिन हमको एक सवाल यह भी जाचना चाहिये कि डाक्टर अबेडकर जिन्होने भारत सविधान का निर्माण किया है और जिनको सब लोग आधुनिक मनु मानते है उनकी मूर्ति के लिये हैदराबाद म्युनिस्पल कारपोरेशन के पास पैसा नही है। इस बारे मे कोअी नियम होना चहिये कि किन किन लोगो को मूर्तिया बनाअी जाये कहा कहा और कब लगाअी जाये और इन पर कितना पैसा खर्च किया जाये।

दूसरा सिद्धान्त जो किसी भी सभ्य म्युनिस्पल एडमिनिस्ट्रेशन को ध्यान मे रखना और उसपर अमल करना चाहिय वह यह है कि पानी, बिजली, प्राथमिक शिक्षा, वाहन स्वास्थ, इन चीजो की जिम्मेदरी म्युनिस्पालटियो पर हो। इन विभागो में जो उन्नति नही हो रही है उस का सब से बडा कारण यह है यह विभाग सरकार के तहत है। म्युनिस्पालटी के तहत नही है। जहा तक पानी का सवाल है ८१ म्युनिस्पालिटियो मे से ४३ म्युनिस्पलटीज में शुद्ध पानी मिलता है। यानी आबादी के दस आदमियो मे एक आदमी को इस तरह से सुविधा मिलती है। चौथी योजना मे कहा गया है कि और दस म्युनिस्पालटियो में शुद्ध पानी देने का प्रयत्न किया जायेगा। इस हिसाब से सब को शुद्ध पानी मिलने के लिये २० साल लगेगे। जब कि म्युनिस्पालटियो मे रहने वाले प्रत्येक आदमी को पीने के लिये शुद्ध पानी मिलसकेगा। इस प्रकार ड्रेनेज के लिये ७० साल और पीने के पानी के लिये २० साल लगेगे। यह भी मैं आज के आधार पर कह रहा हू। बाद मे अगले साल मे निश्चित रूप से कह सकता हू कि कोअी न कोअी कारण आजायेगा और यह कहा जायेगा कि हमारे पास पैसा नही है। इस प्रकार होसकता है कि यह ७० साल १४० साल हो जाये। और यहा पर जो सदस्य है मैं नही कह सकता कि उनमे से कोई उस समय तक रहेगे भी या नहीं।

आन्ध्र प्रदेश में प्रतिव्यक्ति बिजली की खपत २७ किलोवाट है। यदि बिजली को म्युनिस्पालटी के तहत रखा जाता तो बिजली की खपत अधिक बढ सकती थी।

प्राथमिक शिक्षा का जहा तक सवाल है आंध्र प्रदेश मे ४० हजार स्कूल्स है। उनमे ३४ लाख बच्चे शिक्षा पाते है। इस प्रकार ८०, ९० लाख बच्चे अब भी शिक्षा से वचित रहजाते है। उनके बारे मे यह एक ही बात कहना चाहता हू। और उसी से अपने आप मे टीका होजाती है।

आर टी सी के लिये १४ करोड रूपय की पूजी मागी जारही है और उसपर मुनाफा केवल १५ लाख होता है यानी मुनाफा केवल १% के करीब है। हस्साल सिर्फ १४

हजार है। और इनमे ग्रेड स्ट्रेन्थ ३० हजार है। यदि यह विभाग म्युनिस्पालटियो के पास हो तो होसकता है कि इस विभाग से अधिक लोगो को लाभ मिलसके।

म्युनिस्पालटीज एक्ट मे संशोधन के बारे मे मैं यह कहना चाहता हू कि हमारे पास जो म्युनिस्पल कारपोरेशन एक्ट बना है वह सर फीरोज शाह महता ने बंबई के लिये जो एक्ट बनाया था करीब करीब उसी का चरबा है। इस एक्ट में काफी संशोधन और परिवर्तन की गुजाईश है। एक सब से बडा संशोधन जो जरूरी है वह यह है कि चुनाव मशीनरी म्युनिस्पल कारपोरेशन के पास रहती है। मदरास में म्युनिस्पल कारपोरेशन के चुनाव को मशीनरी मदरास सरकार के पास रहती है। इस के कारण चुनाव मे जो धाधलिया होती है उनमे रोकने मे सहायता मिलसकती है। और हैदराबाद कारपोरेशन के लिये जाच कमीशन नियुक्त करने की जो माग है उसका कारण भी यही है।

इस प्रतिवेदन में नबर एक यह कहा गया है ट्रेफिक कंडीसस को साधारन के लिये म्युनिस्पल कारपोरेशन को ९ हजार रूपये दिये गये है वहा ट्रेफिक कडीशन किस प्रकार सुधारा जारहा है उसको एक उदाहरण हमारे सामने है। मोअज्जम जाही मारकेट से गाधी भवन को जो रोड जाता है उसके बीच मे मे पटरिया बिछाई गई और कुछ ही दिनो के बाद इनको तोड दिया गया। खैर इन को निकालकर तो अच्छा किया लेकिन इनको बिछाया क्यो गया था। इसमे मालूम होता है कि सार्वजनिक पैसे की कैसे दुर्गति होती है और ट्रेफिक कडीशन सुधारने के नाम पर क्या किया जाता है। वहां के हिसाबों की जाच के बारे मे बहुत सी बाते सामने आती है। यह जो फेर प्राइस शाप्स म्युनिस्पल एडमिनि‑स्ट्रेशन के तहत दी गई उनमे बहुत बडे पैमाने पर गबन हुआ, मालूम हुआ है कि इसके लिय कई बडे अफसर और कई सदस्य भी जिम्मेदार हैं। और इसमें हिस्सेदार है।

म्युनिस्पल कारपोरेशन ने साढे तीन लाख रूपये सेलस टेक्स वसूल किया। यह रकम सेल्स टेक्स डिपार्टमेंट मे जमा करवाना चहिये था लेकिन वह पैसा जमा नही करवाया गया। जिसपर सेल्स टेक्स डिपार्टमेंट न अपने सेलस टेक्स की वसूली के लिये एटेचमेंट हासिल किया। यह सब चीजे है। इतना ही नही। ड्रेनेज पर एक लाख रुपये और बजारा हिल्स पर सवा चार लाख रूपये बिना मजूरी के खर्च किये गये। यह पूरी बस्ती पर खर्च किये जाते तो बात कुछ समझ मे आ सकती थी। मगर सिर्फ तीन मकानों पर यह रकम खर्च की गयी। यह तीन मकान कौन कौनसे है यदि मत्री महोदय दिलचस्पी रखते है और सरकार इस बात को जानना चाहती है तो मै उनको बतलाने के लिये तैयार हूं।

बेटरमेंट चारजेस की वसूली मे कई धाधलिया होती है। सोमाजीगुड में सेंट्रल एक्साइज के नाजू बडे बडे अफसरो के दो मकानात बने है जो अपने अपने विभाग के भूतपूर्व लोग थे। उनमे पानी का इन्तेजाम होगया, ड्रेनेज का इन्तेजाम होगया, नालिया बिछाई गई। सिमेंट की सडके भी बनाओ गई। इस के बारे मे भी मंत्री महोदय को दिलचस्पी है और वह जाच करना चाहते है तो कर सकते है।

एक आधार और है जिनकी बिना पर मै जाच कमीशन की माग करता हू । वह यह कि गैर कानूनी तौर पर म्युनिस्पल कारपोरेशन के अफसरो ने मकान बनवा लिया है .

شری صلاح الدین اویسی (چارمینار): —معزز ممبر یہ کہہ رہے ہیں کہ منسٹر صاحب معلوم کرنا چاہتے ہیں تو وہ یہ سب باتیں کہنے کیلئے تیار ہیں۔ صرف منسٹر صاحب ہی کیوں۔ یہاں کے سب ارکان بھی ان باتوں کو معلوم کرنا چاہتے ہیں۔ آپ هاوس کے سامنے رکھئے۔ هم سب ممبرس ان باتوں کو معلوم کرنا چاہتے ہیں۔ آخر ہم سب بھی تو عوام ہی کے ممبر ہیں۔ ہمکو بھی یہ باتیں معلوم ہونی چاہئیں۔

श्री बदरी विशाल पित्ती :—इसी लिये मै यह कहरहा हू कि इन तमाम चीजो को जाच होनी चाहिये । आप के पास सतानम कमेटी की रिपोर्ट है, ए.सी बी है, विजिलेस बिरो है, पता नही क्या क्या है । हमारे पास विरोधी दल है और जनता की अदालत है । इस लिये मै यह कह रहा था कि शायद मत्री महोदय इन बातो पर कुछ विचार करेगे । सुपरेनटेनडिग इजीनियर साहब ने गैर कानूनी तौर पर मकान बना लिया, और किस जमीन पर बनाया । अगर अपनी जमीन पर बनालेते तो बात कुछ समझ मे आसकती थी । कुछ छूट होसकती थी । मगर उन्हो ने उस जमीन पर गैर कानूनी तौर पर मकान बना लिया जिस को नेशनल पार्क के लिये एक्वायर किया जा रहा था । अध्यक्ष महोदय । इस ढग से हमारा म्युनिस्पल कारपोरेशन चलरहा है । वहा के हिसाबात की जाच की भी आवश्यकता है ।

अब मै केवल एक ही चीज कहूगा, म्युनिस्पालटीज मे प्रजातात्रिक प्रनाली होनी चाहिये । करीमनगर म्युनिस्पालटी को १५ जून १९६७ से सुपरसीड किया गया । और वह १९६९ मे वहाल होगी । उसपर चारजेस लगाये गये है और उन की त्रुटिया बतलाओ गई है । यदि उसओ ध्यान मे रखकर अैसा किया हाता है तो मै आडिट रिपोर्ट पर और दुनिया भर की रिपोरटो पर जो निकलती है उन पर आपका ध्यान आकर्षित करना चाहता हू जिनमे बताया जाता है कि स्टीमेट एक होता है, अचना एक होता है और एकाउट एक होतो है । जितना रूपया दिया जाता है एकाउट उससे कही अधिक रकम के पेश किये जाते है । एक से एक मेल नही खाता । इनको सामने रखा जाये तो अैसा करने वाली म्युनिस्पालटी को और खुद राध्र प्रदेश सरकार को भी सुपरसीड कर देना चाहिये ।

శ్రీ వి సీతారామయ్య (గన్నవరం) :—అధ్యక్షా, పంచాయితీ రాజ్ మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ నేను ఆమోదిస్తున్నాను. ప్రప్రథమంలో యీ సమితులు బ్లాకులుగా పెట్టి, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్స్‌గా డిప్యూటీ కలెక్టర్‌ను పెట్టారు. దరిమిలా 58వ సంవత్సరంలో పంచాయితీ సమితులుగా నిర్ణయించి ఎలక్షన్స్ పెట్టారు. అప్పటినుంచి ప్రజా రాజ్యానికి అనుకూలంగా ఉన్నదని మేము సంతోషించాము. ప్రప్రథమంలో నాలుగు సంవత్సరములు బడ్జెట్ పూర్తిగా ఇచ్చారు. ప్రతి గ్రామంలో కొంతవరకు సౌకర్యాలు జరిగాయి. దరిమిలా బడ్జెట్ తగ్గించారు. అప్పటినుండి

ఏ పనికూడ కావటం లేదు. అక్కడ సిబ్బంది తాలూకా ఆఫీసు కంటె ఎక్కువగా ఉన్నారు. ఆ సిబ్బందికి ఇచ్చినటువంటి బడ్జెట్ సరిపోయి, సరిపోకుండా ఉండే స్థితిలో ఉన్నది కాని రోడ్లు చాలా భీభత్సంగా వున్నాయి. డబ్బు లేక ప్రజలు అసౌకర్యపడుతున్నారు. వెంటనే ప్రభుత్వం వారు రోడ్ల కన్నా డబ్బు యిప్పించ వలెనని మనవిచేస్తున్నాను. మూడు సంవత్సరముల క్రితం శ్రీ చెన్నారెడ్డిగారు మంత్రిగా వున్నప్పుడు మా గన్నవరం సమితిలో 12 గ్రామాలకు మంచినీటి సదు పాయాల క్రింద పథకాలకు శంఖుస్థాపన చేశారు. ఇప్పటికీ ఏ గ్రామము అట్టి సౌకర్యం పొందలేదు. గన్నవరం జనసంఖ్య 7 వేలు వుంటుంది. ఎన్నో offices వుండటంచేత floating population 2, 3 వేలు వుంటుంది. అక్కడ కూడా శంఖుస్థాపన చేశారు estimate sanction అయినాయి. ఒక లక్ష 15 వేలు sanction అయినాయి మూడు సం॥రముల నుంచి పని ప్రారంభించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొని తాలూకా Headquarters లో ఆ పని ప్రారంభం చెయ్యాలని మనవిచేస్తున్నాను. పంచాయితీ సమితిలో Health Centres పెట్టారు. దానికి మంచి building డాక్టరు సిబ్బంది వుంది. ఎంతో ఖర్చు బౌతోంది కానీ మందులు మాత్రం లేవు. Van కూడా యిచ్చారు మనుషులు లేవలేని స్థితిలో వున్నప్పుడు యితర గ్రామాల నుంచి తీసుకువచ్చి వైద్య సహాయం చెయ్యడానికి సదుద్దేశ్యంతో ప్రభుత్వం van ను యిచ్చింది. కానీ మందులు లేవు అందువల్ల patients రావడం లేదు. ఇటు వంటి స్థితిలో ఉన్నటువంటి ఆసుపత్రికి వెంటనే మందులు supply చెయ్యాలని మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :— అధ్యక్షా, పంచాయితీ రాజ్యంలో గ్రామీణ మంచినీటి పథకాలు ప్రధానమైనటువంటివి. మానవుని మనుగడ మంచినీటిపైనే ఆధారపడియున్నది. కనీస అవసరాలలో ప్రజలకు ముఖ్యమైనది త్రాగేనీరు ఆంధ్రదేశంలో గోదావరి, పెన్న యిత్యాది నదులు ఎన్నోకూడా ప్రవహిస్తు న్నాయి. వేసవి వచ్చేసరికి త్రాగడానికి నీరు లభించనట్టి దుస్థితి సంభవిస్తున్నది. ఉదాహరణకు పిఠాపురం తాలూకా మెట్టప్రాంతము, ధర్మవరం, చేబ్రోలు, దుర్గాడ, వన్నెపూడి, తాటిపర్తి, ప్రత్తిపాడు గ్రామాలలో ఇప్పటికి పది సంవత్సరములనుంచి నీటికొరకు ప్రజలు నానా యిబ్బందులకు గురిఅవుతున్నారు. త్రాగటానికికూడా నీరు లేనటువంటి పరిస్థితులు అక్కడ వున్నాయి అని మనవిచేస్తున్నాను. సదరు ఈ విషయంగురించి జలపరిశోధకులను పంపించి ఆ ప్రాంతమంతయు సర్వే చేయించి- హెచ్చు శాఖభాగం కనుక power drills కూడా తొందరలో వచ్చేటటువంటి ఏర్పాటుచేసి గొట్టపుబావులద్వారా ప్రజలకు మంచినీటిని సప్లయి చేయాలి అని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేయుచున్నాను. మెట్టప్రాంతములో చెరువులు minior irrigation schemes వున్నాయి. వాటివల్ల రైతులకు వర్షాధారమువల్ల వచ్చేసాగు నుపయోగపడేందుకు కొంతడబ్బు 'ఎలాట్' చేసి ఈ మెట్టప్రాంతానికి యితోధిక సౌకర్యం కల్పించవలసినదిగా కోరుతూ మంత్రివర్యులు పంచాయితీరాజ్యంలో వారు

యిచ్చిన సలహాలు, పరిపాలనా సౌష్టవాన్ని వారు ప్రవేశపెట్టిన పద్దును ఆమోదిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి పిచ్చయ్య (పాలవంచ) .— అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టిన "Demand" ను ఆమోదిస్తూ దీన్నిగురించి కొన్ని వివరములు మనవిచేస్తాను. కొత్తగూడెం తాలూకా పట్టణం, ఒక లక్ష జనం పైగా ఉంది దానికి మునిసిపాలిటీ లేదు. పంచాయితీ లేదు అది త్రిశంకుస్వర్గములాగా వుంది. దానికి ఎవరి దిక్కు లేదు దానికి తాలూకా పేరుకూడా సమితికూడా పనిచేయదు. వద్దు అన్నారు దానికి దారి దొంక లేకుండా వుంది. మంచినీరు సౌకర్యం లేదు. రోడ్లులేవు. తగిన సౌకర్యాలు ఏమీలేవు. కాలరీసు కంపెనీక్రింద వుంది. వాళ్లు ప్రజల సౌకర్యము చెయ్యరు. గవర్నమెంటు చెయ్యదు దీన్నిగురించి muncipality మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలని, తొందరగా అయినా municipality అయిన అయితేను, రోడ్లు, మంచి నీటి వసతులు, electricity సౌకర్యములు చెయ్యాలి తమరు వెంటనే దృష్టిలోనికి తీసుకోవాలని, మనవిచేస్తున్నాను కాలరీసువారు వారికి యిష్టంవచ్చినవారికి యిళ్లు కట్టుకోడానికి permission యిస్తున్నారు లేనివారికి లేదు యిష్టములేని మనుషులు హైకోర్టుద్వారా డిక్రీలు తీసుకువచ్చి యిళ్ళను కూలగొట్టిస్తున్నారు. కనీసం వారి స్వాధీనం చేసుకుంటే బాగుంటుందిగాని కూలగొట్టించడం మానవుడు చెయ్యవలసిన పని కాదు డిక్రి తీసుకుంటే పేదవాళ్లు కోర్టులో పైరవీ చెయ్యలేకపోవడంవల్ల ఒక పక్షంగా డిక్రీ తీసుకుంటున్నారు కంపెనీకి సొమ్ము ఉంది. పేదవారు కచేరీలో పైరవీ చెయ్యలేకపోతున్నారు. కాబట్టి లక్ష జనాభాపైన ఉన్నటువంటి ఈ కొత్తగూడెం యొక్క దుస్థితి తొందరగా ఆలోచించాలి ముఖ్యమంత్రిగారికి అనేకసార్లు దరఖాస్తులు పంపుకోవడం జరిగింది భూమికాకుండా ఆకాశానికి కాకుండా త్రిశంకుస్వర్గంలాగా ఉంది నేను గ్రామపంచాయితీలోను, సమితి ప్రెసిడెంటుగాను పనిచేశాను. గ్రామ పంచాయితీలో 10 ఏళ్లు, సమితి ప్రెసిడెంటుగా 5 ఏళ్లు పనిచేశాను. ఇప్పుడు కొంత మంది ప్రజాస్వామ్యం వద్దు అంటున్నారు. మొత్తం అధికారం అధికారులకు వప్ప జెప్పమంటున్నారు. పటేలు, పట్వారీలు ప్రజల సమస్యలు తీర్చలేకనేకదా ప్రజా స్వామ్యం కావాలని చెప్పింది. ఇప్పుడు మళ్ళీ వద్దు అంటున్నారు. ఒకప్పుడు కావాలంటారు ఒకప్పుడు వద్దు అంటారు. తమ పార్టీవాళ్లు, తమకు యిష్టమైనవాళ్లు అధికారంలోకి రాలేదనా ఏమిటి? అట్లా చెప్పడం న్యాయంకాదని, చేతకానితనమని చెప్పవలసి వస్తుంది. గ్రామపంచాయితీ president గా ఉండి ప్రజలకు ఉపయోగ కరంగా చేస్తూ వారికి పట్టా land దానం యిస్తే పంచాయితీపేరుతో రిజిష్టర్ చేశాం. 2,180 మామిడిచెట్లు వేశాం 3 సంవత్సరాలకుపైగా అయింది మాకు దగ్గరనేవున్న 5, 6 మైళ్ళలో ఇస్తే ఏటా 10, 12 వేల ఆదాయం వస్తోంది ఒక రూపాయి tax కు పోతే తిట్లు తిట్టి యిస్తున్నారు. పంచాయతీరాజ్యం కొత్తగా వచ్చింది కనుక, కొంత కాలం అయితేగాని అర్థం కాదు. ప్రకృతిసిద్ధమైన ఆదాయాన్ని పెంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలను కలుపుకొని పని చెయ్యాలి బాధ్యత లేనటువంటి ప్రజలు ఉంటారు. సమితి president గా దాదాపు ప్రజలతో ఒక కోయపల్లెలో కొందరు [illegible]ంగా ఉంటారు. కోయటుమాత్రం దొర అని పటేలు అని అంటారు.

ప్రభుత్వమువారి సహాయము లేకుండా మేము 400,500 కుంటలను పోయించాం. మా సమితిలో చెరువులు కుంటలు చేస్తూ ఉంటాం. ప్రజాస్వామ్యం కావాలి వద్దు అని చెపుతూనే ఉంటే అది న్యాయంకాదు. ప్రజాస్వామ్యం తప్పకుండా ఉండాలి. కావలసిన సౌకర్యాలు కల్పించాలంటే ప్రజాస్వామ్యం లేకపోతే ఎట్లా. ప్రజలకు loans కావాలంటే Tahdsildar office లో పనులు కావాలంటే సర్దుబాటు కావు. అట్లాగే gazetted officers ఉంటేనే కావు. Tahasildar rank వాడు gazetted officer village Officer దగ్గరకువెళ్ళి పుస్తకాలు తెప్పించుకుని loans యిచ్చే సౌకర్యం మాత్రం పరిశీలన చేయించాలని మనవిచేస్తున్నాను. పొరపాట్లు ఉంటే ఉండవచ్చు. దయాధర్మం లేనటువంటి ఉద్యోగస్తులుంటారు. ప్రజలు కాళ్లులేని గుర్రాలు. బాధ్యత గల ఆఫీసర్లు మన దేశంలో చదువుకున్నవాళ్లు కాబట్టి ప్రజాస్వామ్యం ప్రజలకు పరోపకారం చెయ్యాలని మనవి చేస్తున్నాను. Officers ఈ విషయం పాటించాలని శాస్త్ర న్యాయంగా ప్రవర్తించాలని చెపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి·— అధ్యక్షా, ఈ పంచాయితీరాజ్ Demand పైననే మాట్లాడుతాను. ఈ demand లో పద్దువారీగా కేటాయింపుచేసే గత సంవత్సరం ఈ సంవత్సరం పద్దుక్రింద తగ్గింది. ఈ పద్దులలో పెట్టడం జరగలేదు. కేంద్ర ప్రభుత్వం రివాజుచేసేది చెయ్యనిది తెలియదుకనుక నామమాత్రంగా పెట్టామని చెప్పుతున్నారు. పంచాయితీరాజ్యం అంటే అధికార వికేంద్రీకరణ అని చెప్పడంకంటే అవినీతి వికేంద్రీకరణ అని పేరు పెడితే బాగుండేది. ఎందుకంటే ఎన్నికలదగ్గర నుంచి ప్రారంభం అయింది ప్రారంభంలో సర్‌పంచ్‌లకు వుండకపోవడం వేలకు వేలు యిచ్చి ఎన్నికలలో కొనడందగ్గరనుంచి ప్రారంభం అయింది ఎన్నికలలో అవినీతి వ్యాపించి వుంది. అట్లాగే గ్రామపంచాయితీలో ఎన్నికలలో కూడా అంతే. గ్రామపంచాయితీ ఎన్నికలలో కొంత స్వంతంగా పనిచేసుకొనే అవకాశం చిక్కింది. అట్లాకాకుండా indirect ఎన్నికలు పెట్టడంవల్ల అవినీతికి అరాచకాలకు దోహదం చేస్తోందని మనవిచేస్తుంది. గ్రామపంచాయితీలకు బ్రహ్మాండమైన అధికారంయిచ్చాం. అట్లాగే జిల్లాపరిషత్తులకు తమ అవసరాలను తామే రూపొందించుకొనే విధంగా యిచ్చాం అని చెప్పడమేకానీ, సమితులలో పరిషత్తులలో ఏ విధంగా పనిచేస్తున్నాయో చూస్తున్నామా. • నా అనుభవంలో distributory agencies గా వున్నాయితప్ప అంతకంటే అధికారాలు లేవు ఆ ప్రాంతం అవసరాలనుబట్టి రూపొందించుకొనే దానికి మంజూరు చేసేదానికి లేవు. ప్రభుత్వంనుంచి ఈ గ్రామానికి యింత మంజూరు చేయడం అని వస్తే యింకొక గ్రామానికి యివ్వడానికి అవకాశముండదు. యిది ప్రధానమైన లోపము. ఉదాహరణకు నకెరేకల్లు సమితి ప్రాంతములో కొన్ని వేల ఎకరాలు ఎండిపోతున్నాయి. జనరల్‌ఫండ్సునుంచి 50 వేల రూపాయలు రైతుకు యిచ్చేటట్లు గ్రామం ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నమెంటుకు పంపించితే మీరు యివ్వటానికి వీలులేదు. భూమితనఖావారిని అడగండి అని వచ్చింది. అందువల్ల 4, 5 వేల ఎకరాల భూమి ఎండిపోయింది. డబ్బు యిక్కడ ఉండదు. అక్కడ పొలాలు ఎండిపోతున్నాయి. అసలు సమితుల్లో జిల్లాపరిషత్తుల్లో అవినీతి ఎట్లా వ్యాపిస్తోందో ఒక పర్యాయం చూడండి. ఏపీకూడా procedure follow కావటం

లేదు Works జరగటంలేదు. నల్గొండ జిల్లాపరిషత్తులో ముప్పదివేల రూపాయలు రోడ్లనిమిత్తం original work కు sanction చేస్తే దానిని revise చేస్తూ ఎనుబది వేలైంది As per rule 5% కన్న revise చేయటానికి వీలులేదు 5% మించి చేస్తే పైనుంచి మంజూరు తీసికొనవలసివుంది. అట్లా చేస్తే అడిగే నాధుడు లేడు. Audit లో కూడా పట్టించుకోలేదు కనుక Local Fund Audit వారు గాక A G ద్వారా చేయించమని కోరుచున్నాను. ఉపాధ్యాయుల విషయం రెండు మూడు సంవత్సరముల తరువాత కారణం చూపించి ట్రాన్సఫర్ చేయవచ్చు ఒక వంవత్స రములోనే 10, 15 సార్లు ట్రాన్సఫర్ చేసిన ఉదాహరణలు ఉన్నాయి Reasons లేకుండానే బ్రతిమలాడలేదనో ఏదో సాకు చూపించి ట్రాన్స్ఫర్ చేస్తున్నారు అందువల్ల సమితి ప్రెసిడెంటును జిల్లాపరిషత్ చైర్మన్‌ను ఏవిధంగా మంచిచేసుకోవాలా అనే ఆలోచనతప్ప విద్యవైపు చూడరు. ఈ పంచాయితీరాజ్యం రాకముందు percentage యిప్పటి percentage చూస్తే ఉత్తీర్ణులు అయినవారి సంఖ్య అప్పుడే బాగుండేది ఈ పంచాయితీరాజ్‌కు ఎన్నో కోట్లు ఖర్చుపెట్టటంతప్ప ఫలితం లేదు minor irrgation కు 30 కోట్లు ఖర్చుపెట్టామని చెప్పారు అదనంగా సేద్యంలోకి భూమి రాలేదు. వాస్తవంగా చూస్తే మైనరు యిరిగేషన్ రిపేరు పేరుతో కాంట్రాక్టర్లకు ముట్టజెప్పడంతప్ప అదనంగా సేద్యంలోకి వచ్చిన భూమి లేదు అట్లాకాకుండా నూతనంగా జిల్లాసమితి ప్రాంతాల్లో ఉన్న వనర్లు ఏమిటి వేటిని చేబడితే సాగులోకి వస్తాయి ఫలితం వస్తుంది అనే విషయం ఆలోచించాలి కొంతమంది భూస్వాములకు అధికారపార్టీవారికి వారి అనుచరులకు యివి పైరవీసంస్థగా కొన్ని గ్రూప్సను organise చేసికోటానికి Agency గా మాత్రమే develop అవుతున్నాయితప్ప ప్రజాస్వామ్య సంస్థల development కార్యక్రమాలు అమలుజరిపేటటువంటి స్వచ్ఛంద సంస్థలుగా లేవని మనవిచేస్తున్నాను ఉదాహరణకు కొద్దిరోజులక్రితం ఆలేరుసమితి ఎన్నిక సమయంలో Hall లోనే దెబ్బలు కొట్టుకోవటం జరిగింది యిప్పటికి తుపాకులు తీసుకొని తిరుగుతున్నారు ఎన్నికలు యింతఘోరంగాఉన్నప్పుడు యిది democratic సంస్థలు ఎట్లా అవుతాయి. ప్రజల opinion ఎట్లా expect చేయగలుగుతుంది అని మనవిచేయుచున్నాను మొదట ఎన్నికల పద్ధతి మార్చుకోవాలి. సమితులు ఎత్తివేసి Land revenue పంచాయితీలకు యిచ్చినట్లయితే Approach Loans, బాల పనులు పూర్తిచేసుకోగలుతాయి. ఒక జిల్లాపరిషత్తు వుంటే సరిపోతుంది. జిల్లాపరిషత్తు క్రింద edudation వుండకూడదు. Education కు కొన్ని సూత్రాలు నిర్వచించి, ఆ సూత్రాలు అమలు జరుగుతున్నాయా లేదా "చెకప్" చేసుకొనే బాధ్యత, జిల్లాపరిషత్‌కు పెట్టి, దానిని అమలుపరిచే బాధ్యత, ఆఫీసర్లకు యిచ్చితే మంచిది అని తెలియచేస్తున్నాను.

శ్రీ యమ్ వెంకటనారాయణ(ఏలూరు):—అధ్యక్షా! పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన, మునిసిపల్ శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దులను నేను బల పరుస్తున్నాను. నేను మునిసిపల్ area కు సంబంధించినవాడనుగాన మునిసిపాలటీల గురించి మాట్లాడుతాను గతసంవత్సరం అత్యవసర పరిస్థితి కారణంగా మునిసి పాలిటీ ఎన్నికలకు nomination అయిపోయినతరువాత, రేపోమాపో election

వున్నాయనగా elections ను వాయిదా వేసారు. తదాదిగా ఈవేళ ఈ మునిసిపాలిటీలు అడిగే నాథుడు లేకుండా Special Officers పరిపాలనలో వున్నాయి. అక్కడ జరిగే కార్యక్రమాలు చాలా ఘోరంగా వున్నాయి. ఏమైనప్పటికి ప్రజాసామ్యంలో ఎన్నికలు జరిగి తీరవలసిందే. ఎన్నికల్లో, అకృత్యాలు, అన్యాయాలు జరుగుతున్నాయంటే, ఆ కారణంచేత మనం వాయిదాలను వేసుకొనడం లేదు, కాని Special Officers చేతుల్లో పరిపాలన పెట్టడం చాలా అవాంఛనీయమైన విషయం. మంత్రిగారు అక్టోబరు ఒకటవ తేదీలోపల కొత్త ఎన్నికలు కొత్త Councilds ను యేర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు చాలా సంతోషం. అంతేకాకుండా ఈ మునిసిపాలిటీలకు grants చాలా అవసరం, మాఏలూరు పట్టణ మునిసిపాలిటీ, విజయవాడ గుంటూరు పట్టణాలకువలె ఆర్థిక స్థోమత వున్నటువంటి పట్టణం కాదు. ఆది కూడలి కాదు, Railway Junction కాదు పడవల Junction కాదు దానికి వాణిజ్య సౌకర్యాలు లేవు. అందుచేత దానికి రాబడి తక్కువ. అందుచేత అటువంటి ఒక్క మునిసిపాలిటీలకు ఎక్కువ grants యివ్వవలసిన అవసరం వుంది. అక్కడ Protected water supply scheme క్రింద మునిసిపాలిటీవారు రూ 35 లక్షల scheme తయారు చేశారు. ఆ scheme యిప్పుడు ప్రభుత్వ పరిశీలనలో వున్నది. దానికి ముందువలె రూ. 35లక్షలకు L.I.C.కు 12 లక్షలు మాత్రం loans క్రింద ప్రభుత్వం వారు sanction చేశారు. అందుకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే ఈ 35 లక్షల్లో 12 లక్షలు 1/3rd మాత్రమే. ఆ 1/3rd scheme ప్రభుత్వం వద్దవున్నదని నాకు తెలిసింది, అయితే departmental గా ఈ రోజున 12 లక్షలు యిచ్చాము కనుక మునిసిపాలిటీ వంతు కూడా యివ్వాలని ఈ Municipal Department వారు తెలియజేశారు. మా ఏలూరు మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితిచూస్తే నెలాఖరు వచ్చేసరికి గుమాస్తాలకు, ఉపాధ్యాయులకు వేతనాలు యిచ్చే పరిస్థితిలో లేదు. ఆర్థికంగా చాలా బలహీనంగా వున్నది. అందుచేత ఎటువంటి షరతులు లేకుండా యిప్పుడు పంపిన రూ. 12 లక్షల scheme ను ప్రభుత్వంవారు పర్శిలించి, మంజూరు సి, తగినటువంటి immediate action తీసుకోవాలని నేను మరీమరీ అభ్యర్థిస్తున్నాను. తెలంగాణా మునిసిపల్ ఉద్యోగులకు pension సదుపాయాలు వున్నాయి కాని సర్కారు జిల్లాలో పనిచేసే మునిసిపల్ ఉద్యోగులకు మాత్రం ఆ pension సదుపాయం లేదు. అది చాలా అన్యాయం. ఒక సంస్థ వున్నటువంటి teaching staff కు pension సదుపాయం వున్నది కాని ఉద్యోగస్తులకు ఆ సదుపాయం లేదు. ఈ demand లో 1-7-67 నుంచి ఆంధ్రప్రాంతంలో ఈ pension scheme పథకం విస్తృత పరిచామని, అందుకుతగిన orders జారీచేశామని చెప్పినందుకు చాల సంతోషం. అయితే 1961 నుంచి తెలంగాణాలో pension సౌకర్యం వుంది, కాని ఈనాడు 6 సంవత్సరాల తరువాత ఆంధ్రప్రాంతానికి వర్తింపచేయడం చాలా బాధాకరంగా వుంటుంది అక్కడవుండే ఉద్యోగస్తులకు. అందుచేత, తెలంగాణాప్రాంతంతో సమానంగా చేయమని నేను ఏలూరు మునిసిపాలిటీల మురికిపేటలు (slum areas) చాలా వున్నాయి కనీసం roads కు patch work అయినా చేయించమని అడిగితే, Special Officer, యింజనీరు, మావద్ద డబ్బు లేదని అంటున్నారు. డబ్బులేకపోతే

ఈ slum areas ఏవిధంగా అభివృద్ధి అవుతాయో నాకు అర్థంకావడం లేదు. ఈ demand లో తెలియచేసినట్లుగా మురికిపేటల బాగుసేతకు 1-4-66 నుంచి 87½ శాతం కేంద్ర ప్రభుత్వం, మిగతా 12½ శాతం రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్నామని చెప్పారు. వాటిలో మా ఏలూరు మురికిపేటల అభివృద్ధికొరకు ఎక్కువ grant యివ్వవలసినదని నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. అదేవిధంగా పేద మునిసిపాలిటీలకు ఎక్కువ సహాయం చేయాలని చెబుతూ నాకు ఈ అవకాశం యిచ్చినందులకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె విజయనరసింహరాజు (అత్తిలి) —అధ్యక్షా : పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను ఆమోదిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. పంచాయతీరాజ్ ద్వారా రామరాజ్యం చేయాలని మొదట్లో అనుకున్నారు రామరాజ్యంగా తయారు అవుతుందని భావించాం కాని అవలేదని మాత్రం నేను అనుకుంటున్నాను. రామరాజ్యం అనడానికి యే పద్ధతులను నిర్వర్తించాలో అవి మనం చేయాలి. కాని ఈ పంచాయతీలలో, సమితులలో, పరిషత్తులలో అనుకున్నది ఒకటి జరిగేది మరోకటి. చాలామంది గౌరవ సభ్యులు transfer గురించి చెప్పారు. కాని కొన్నిచోట్ల transfers చేయకతప్పదు చేయాలి కారణమేమంటే ఉపాధ్యాయుడు తన విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించుకుంటే గ్రామస్తులు బదలీకి అంగీకరించరు. మా ప్రాంతంలో 10, 15 సంవత్సరాలనుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులు వున్నారు కొందరు teaching capacity వుండి, విద్యార్థులకు విద్య గరపడంచేస్తే వారిని గ్రామీణులు వుంచడానికి ప్రయత్నం చేస్తారు. కొందరు వున్నారంటే వారికి విద్య లేదు. చదువు చెప్పడమూ లేదు మనకంటె ఎక్కువగా రాజకీయాల్లో పాల్గొంటారు. అందుచేత కొన్ని, కొన్ని సందర్భాల్లో ఉపాధ్యాయులకు transfers చేయడం అవసరం అవి నేను మనవి చేస్తున్నాను Transfer విషయంలో ఒకసారి పరిషత్తు Chairman కు transfer చేయడానికి permission యిస్తున్నారు. కొంతకాలం తరువాత పరిషత్తు Chairman కు యిస్తే బాగాలేదని Secretary కి యిస్తున్నారు. Secretary కి యిస్తే బాగాలేదని పరిషత్తు Chairman కు యిస్తున్నారు అసలు ఈ ఉద్దేశం మాకు అర్థం కావడం లేదు. ఏదో ఒక పద్ధతి వుండాలిగాని, రోజుకోపద్ధతి వుండడం భావ్యంకాదని ఉద్దేశపడుతున్నాను. అంతేగాక మా ప్రాంతంలో drainage చాలా అవసరం కాని అవసరానికి తగిన drainage పనులు జరగడం లేదు. Drainage లేకపోవడంవల్ల నీరు సకాలంలో వెళ్ళిన చేలు, పంట మునిగిపోయి, పంటకు చాలా నష్టం వస్తున్నది. దీని గురించి ప్రత్యేకశ్రద్ధ వహించకపోతే చేతికి అందిన పంట దెబ్బ తింటుంది. Drainage స్కీము పనులు తొందరగా జరగాలి చక్కెర సెస్సులు విషయం పరిషత్తులకు hand over చేశారు సెస్సులు వచ్చిన ప్రాంతానికి దీనిని వినియోగించకుండా పరిషత్తు చైర్మన్‌గారి ప్రాంతాలకు వినియోగించడం జరుగుతున్నది. పరిషత్తులకు వప్పగించడం చాలా అన్యాయమని మనవిచేస్తున్నాను. దీనివలన సెస్సు చెల్లించని ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతున్నది. Management యెవరికున్నప్పటికీ డబ్బు వచ్చిన ప్రాంతాలకు మాత్రమే

ఖర్చుచేయాలి. ఉదాహరణకు పాలకొల్లు చక్కెర ఫ్యాక్టరీకి సమీపంలో వున్న రోడ్లు సరిగా లేవు. కనుక Sugar Cane factory కి పోవాలంటే కష్టముగా వుంది. ఇందుకు పరిషత్తులోని కలుషిత వ్యవహారాలే కారణమని చెప్పకతప్పదు. పశ్చిమగోదావరి జిల్లాలో Selection Committee ని యేర్పాటు చేశారు. Selections ఆపు యాలని యిక్కడ నుండి instructions వెళ్లినప్పటికీ, selections యడం జరిగింది. దాని నిమిత్తం చర్యలు తీసుకొంటారని మనవిచేస్తున్నాను అందరూకలసి సమిష్టిగా నడిపితే పంచాయతీరాజ్ సరిగా పనిచేస్తుంది. పరిషత్తు అధ్యక్షులు అక్కడి M L As కలిసి పనిచేస్తే సమితులు బాగా పని చేయగలవని మనవిచేస్తున్నాను. సమితి, పరిషత్తు రోడ్లు అనేవి రెండు రకాలు. గ్రామాలలోని రోడ్లు సమితులకు సంబంధించినవి. కనుక ఆ ప్రాంతపు రోడ్లకు యితర ప్రాంతాల రోడ్లకు కేటాయించినట్లుగా కేటాయించక కొంచెం యెక్కువ మొత్తాలను కేటాయించాలి. పంచాయతీ రోడ్లకు యెక్కువ కేటాయించి, వాటి పనులు తొందరలో పూర్తి చేయించాలని మంత్రిగారిని కోరుచూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి కె రావు:—అధ్యక్షా, ఈ రెండు పద్దులు స్థానిక స్వపరిపాలనకు సంబంధించినవి ఈ రెండు విధానాలు ప్రజల యొక్క బాగోగులకు అత్యంత ప్రధానమైనవి. కాని వీటినిర్వహణ చాలా లోపభూయిష్టంగా వుందని చెప్పక తప్పదు. ఎందువలన అలాంటి దుస్థితి సంభవించిందని అడుగుతున్నాను. దాని కారణం యీ పరిపాలనా వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను గుర్తించకపోవడమే కారణమని భావిస్తున్నాను. De-nationalisation, Co-ordination అనే పదాలు తరచు మన ఆలోచనలో వున్నప్పటికీ వాటి తాత్పర్యం అమలు పరచలేకపోవుట కారణం ప్రజలు మన దృష్టి నుండి దూరమగుట. ప్రజలు ప్రజాస్వామిక విధానానికి మూలమని మరచిపోవడం జరిగింది. సమితులు, పరిషత్తులను రద్దు చేయాలని వాదించే వారితో నేను యేకీభవించడం లేదు. Co-ordination, De-centralisation ఆ సూత్రాలను అమలులోనికి రావాలంటే సమర్థత, త్యాగం, శ్రమ అత్యంత ప్రధానం. నేను పంచాయతీరాజ్ diary కొంటూ వుంటాను. దానిలో యితర అంశాలెలా వున్నప్పటికీ బ్రూయిల్ గారి యొక్క నీతి వాక్యాన్ని యిందులో వ్రాశారు. అది మన పరిపాలకుల విషయంలో పూర్తిగా నిజమని అనుకొంటున్నాను. దానిని compose చేసిన వ్యక్తి కొంత ఆలోచనాపరుడై వుండివుండాలి. వారికి చెప్పడానికి అవకాశం లేక యీ పంథాలో చెప్పారేమో అనుకొంటున్నాను విచ్చల విడిగా ఖర్చుపెట్టి కానీకి కొరగాకుండా పోయే వారు తన వారసులకు అన్యాయం చేస్తున్నాడు. అంతే కాకుండా కృపణుడు తానకుతానే అన్యాయం చేసుకొంటున్నాడు కృపణుడు అనే వారికి అర్థం కత్తి ధరించిన వాడు. ఇక్కడ కత్తి ధరించి అంటే అధికారంతో పోలిస్తే, దానిని సద్వినియోగం చేయకపోతే తనకు తానే అన్యాయం చేసుకొంటున్నట్లు చెప్పవలసి వచ్చింది ప్రజలు చెల్లించే పన్నును తన యిష్టంవచ్చినట్లుగా ఖర్చు చేసే వాడు, తన వారసునికి అన్యాయం చేస్తున్నారు Democracy లోని పరిపాలనా విధానాలను అమలు పరచుటకు చాలా త్యాగం కావాలి. దూరదృష్టి కూడా అవసరం. ప్రజల

మనోభావం కలిగి వుండాలి పంచాయతీలు, మునిసిపాలిటీలు అవినీతికి ఆలవాలమైనాయని అనేక మంది మిత్రులు ఉపన్యాసాలలో చెప్పారు దాని కారణంగా పనులు జరుగుట లేదని అన్నారు ఇందులో యే మాత్రం కూడా అసత్యం లేదు. మంత్రిగారిచ్చిన notes, statement లో డబ్బును ఎక్కడ యే విధంగా ఖర్చు చేసిన వివరాలతో కూడిన అంకెలు చూపించుతున్నారు కాని అక్రమాలు, లోపాలు అందులో నిర్వచించబడుట లేదు. పంచాయితీరాజ్‌లోగాని, మునిసిపాలిటీలలోగాని ప్రజలకు అత్యంత అవసరమైన రోడ్లు, స్కూల్సు, ఆస్పత్రులు మరితర సౌకర్యములు కలుగజేయడం విద్యుక్తధర్మమైవుంది తన వృత్తికి సంబంధించినటువంటి విషయాలలో ఎరువులు ఇవ్వడం మొదలైనటువంటివన్ని చేయవలసియున్నది గుండె మీద చెయ్యి వేసుకొని ఈ పాలక విధానం ఈనాడు ప్రజానీకానికి ఏ సౌకర్యాలు కలుగజేస్తున్నాయో ఆలోచించుకొమ్మనండి. ఎందుచేత కలుగజేయటం లేదు అధికారము పొందినటువంటి వారు కృషణుడు వలె ప్రవర్తిస్తున్నారన్నమాట కత్తి ధరించిన మీదట ఈ కత్తిని ఏ విధంగా ఉపయోగించాలి అనేది లేకుండా బంధువులకు, మిత్రులకు, చెడ్డ సలహా దార్లకు వాళ్ళ దాసులైన పద్ధతి మూలంగా నిరాశ, నిస్పృహ కలుగుతున్నది కనుకదీనిని సక్రమమైనటువంటి మార్గములో పెట్టాలి M T Raju సూచనలు ఎందుకు వచ్చాయి, ఇది democratic సిస్టమా లేకపోతే bureaucratic సలహాలకు దాసులు కావలసినటువంటి సిస్టమా అని నేను హెచ్చరిస్తున్నాను ఇది democratic system Democratic systems లో, పంచాయితీరాజ్ విధానము, జిల్లాపరిషత్ విధానము సక్రమంగా లేదు అన్నట్లయితే, శాసన సభ్యుల ముందుగాని, పరిషత్తుల ముందుగాని చర్చించవలెను గాని ఒక bureaucraticను దానిని నిర్ణయించమని అడగడంలో అర్థం ఏమున్నది? ఒక పోరాటము, ఒక విధమైనటువంటి సంఘర్షణ జరుగుతున్నటువంటి విషయాన్ని మన పాలకులు మరచిపోడానికి వీలులేదు Bureaucracy మధ్యన, అధికారుల మధ్యన, మంత్రుల మధ్యన ఒక సంఘర్షణ ఉన్నది ఆ సంఘర్షణలో ప్రజలు శాసన సభ్యులు నలగిపోతున్నారు అని చెప్పవలసియున్నది. ఆ సంఘర్షణకు విముక్తి కావాలి అన్నట్లయితే, చెవి ఒగ్గి ప్రజల యొక్క మాటలు శాసన సభ్యుల యొక్క మాటలు వినేటట్లయితే సరియైనటువంటి సంపూర్ణమైన ఆధారములో ఉంటుందని నేను హెచ్చరిస్తున్నాను. అది ఎప్పుడు వస్తుందా అనేటటువంటిది సమస్య. ఈనాడు ఈ పద్దులపైన 15 వేల పంచాయితీల యొక్క పరిపాలన చర్చిస్తున్నాము. 81 మునిసిపాలిటీల యొక్క విధానాన్ని చర్చిస్తున్నాము. ఇవి అవినీతికి ఆలవాలం అయిన మూలానే పనులు సక్రమంగా అక్కడ జరగడం లేదు అని నేను హెచ్చరిస్తున్నామ నా మునిసిపాలిటీ విషయం మీకు చెప్పాను. కాకినాడ మునిసిపాలిటీ విషయము మీకెందుకు చెప్పాను అన్నట్లయితే ఏదో ఉద్యోగిపైన ఏదో నెపము మోపాలని గాని, లేకపోతె ఉద్యోగులు అంటె ద్వేషముతో గాని ప్రభుత్వముపైన నింద మోపాలని కాని కాదు. మా మంత్రిగారికి తెలుసు ఒక సంవత్సరం క్రితం మంత్రిగారికి చెప్పామ Special Officers regime ఏ విధంగా ఉన్నాయో మీకు తెలియనివి కావు మనసు విప్పి చెప్పాలి అన్నట్లయితే, Special Officers regime రెండు విధాలుగా నడుస్తున్నాయి. కనుక వీటిలో అవినీతి ఎక్కువ అయిపోవడం ఎందుచేత నంటె

స్వార్థం పెంపొందించుకోవడం వలన, వాటిపైన అజ్మాయిషీ సక్రమంగా లేకపోవడం వలన ముఖ్యంగా అధికార తరగతి, అధికారంలో ఉన్నటువంటి పెద్ద మనుష్యుల ప్రాపకం సంపాదించుకొనే విధానం క్రింద పోవడం వలన, అక్కడ పన్ను వసూలు చేసే చోట్ల లంచాలు, పన్నులు నియమించే చోట్ల లంచాలు, తరువాత services ఏర్పాటు చేసే చోట్ల లంచాలు ఉన్నాయంటె అతిశయోక్తి కానే కాదు. అందుచేత నేను చాలా బాహ్యంగా general విషయాలు చర్చించాను. అధ్యక్షా, అయితే నాకు ఒక Municipality Chairman గా ఉండే అవకాశము కూడా కలిగింది. Municipal Chairman గా ఉన్నప్పుడు పరిపాలనా యంత్రాంగం అంతా ఒక nut shell లో అనుభవించే అవకాశం ఉన్నది. అది ప్రసిద్ధి కెక్కినటువంటి మునిసిపాలిటీ, అటువంటి దాంట్లో నేను పొందిన గుణపాఠాలు, నేను నేర్చుకొన్నటు వంటి పాఠాలు, ఈ పాఠాల నుండి నేను ఇక్కడ చెప్పవలసినటువంటివి నిజంగా మన పాలక విధానంలో ఈ లంచగొండి తనం, ఈ అశ్రద్ధ, ఈ నిర్లక్ష్యం, ఈ తుగ్లక్ విధానాన్ని, మనము అమలు పరచే విధానంలో దానిని అరికట్టక పోయినట్లయితే, సామాన్య పౌరుల యొక్క ఆరోగ్యం, చదువు సంధ్యలు, రోడ్లు, తమ తమ వృత్తులలో పనిపాట్లలో కావలసినటువంటి సరుకుల supply కి చాలా ద్రోహం చేసిన వాళ్లము అవుతాము. కనుక ఈ statement గాని, notes గాని చాలా లోప భూయిష్టంగా ఉన్నాయి ఆత్మ విచారణ అందులో లేనే లేదు. Self-criticism అందులో లేనే లేదు. అందువల్ల, అటువంటి self-criticism కు మేము దోహదం ఇచ్చామని మంత్రివరేణ్యులు గమనించాలని కోరుతూ అందుకు తగిన సవరణలు చేసుకొంటుందని ఆశిస్తూ ఈ పంచాయితీ రాజ్ లో, మునిసిపాలిటీలలో సక్రమమైనటు వంటి పద్ధతులు పెట్టడానికి కృషి చేస్తుందని నమ్ముతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. గోపాలరెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, రైతు బలమైన రోజు ప్రభుత్వము బలం కావడానికి అవకాశాలు ఉన్నాయి. రైతుకు ముఖ్యమైనటువంటివి మూడు. (1) Irrigation, (2) Electricity (3) వైద్యము. Irrigation కు ఎంత ప్రాముఖ్యం ఇవ్వాలో అంత ప్రాముఖ్యం ప్రభుత్వము ఇవ్వడం లేదు అని నేను మనవిచేస్తున్నాను Electricity విషయంలో ఎంత ప్రాముఖ్యత అవసరమో అంత ప్రాముఖ్యత రైతుకు ఇవ్వడం సమంజసం, ఇవ్వవలెనని నేను కోరుతున్నాను. గద్వాల తాలూకా కాటక పరిస్థితులలో ఉన్నదని రివిన్యూ మంత్రిగారికి తెలుసు. కలెక్టరు చేత కూడా సూచింపబడింది. అట్టి సందర్భంలో ప్రస్తుతము Electricity ఇచ్చి, irrigation, major and minor irrigation సదుపాయములు కలుగజేయ వలెనని నేను మనవిచేస్తున్నాను 1956 సంవత్సరములో Re-organization of States సందర్భములో రాయచూర్ నుంచి గద్వాల్ అలంపూర్ తాలూకా మహబూబ్ నగర్ district లో చేర్చబడినది. అట్టి re-organisation కాకముందు రాయిచూరు నుండి వచ్చే కాల్వ గద్వాల్ అలంపూర్ తాలూకాలలో కొన్ని లక్షల ఎకరాలకు పారడానికి అవకాశము ఉండెను అట్టి కాల్వకు ఇంతవరకు ఇప్పుడు మైసూరు రాష్ట్రము మైసూరు సరిహద్దులలోని గద్వాల్ తాలూకాకు చెందిన కొన్ని గ్రామాలు మైసూరులో పోయినందువలన, ఆ గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు మైసూరు

ప్రభుత్వము మైసూరు సరిహద్దులలో waste water విడుస్తున్నది కాబట్టి ఆంధ్ర మంత్రులకు విన్నవించేది ఏమిటంటె, మన గద్వాల్ అలంపూర్ తాలూకాకు చెంద బడిన కాల్వనీరు తప్పనిసరిగా ముందు ఇవ్వడానికి, ఇప్పించడానికి చర్యలు తీసు కోవాలని నేను మనవిచేస్తున్నాను గద్వాల్ తాలూకా మునిసిపాలిటీ చాలా ఘోరమైన పరిస్థితిలో ఉన్నది నీటి వనరులు లేని వర్షాలు లేనందువలన, బావులలో నీళ్లు లేక గద్వాల్ మునిసిపాలిటీలో త్రాగడానికి రెండు బావులు తప్ప మిగతా ఏమీ లేవు. కాబట్టి protected water schemes క్రింద 1966-67లో sanctions అయిన బడ్జెట్ నుంచి ఇంతవరకు అక్కడ ఏమీ నీటి సదుపాయము కలుగజేయనందుకు విచారిస్తున్నాను కనుక అక్కడ వెంటనే నీటి సౌకర్యము కలుగజేయుటకు తగు చర్యలు తీసుకోవలెనని మంత్రి వర్యులకు మనవిచేస్తున్నాను. ఇప్పుడు మూడవ plan లో అయినా పెట్టి ఆ పనులకు మంజూరు ఇచ్చి గద్వాల్ ప్రజలకు తగువైన నీటి సరఫరా చేయించవలెనని నేను కోరుతున్నాను

Smt J Iswari Bai (Yellareddy)—Mr Speaker Sir, The Minister for Municipal Administration in moving the demand on municipal administration for the year 1967-68, instead of making a detailed statement on the activities, has circulated some notes unlike the usual practice These notes are nothing but a review on the municipal administration No-where has the Minister made any policy statement or any announcement on a memorandum submitted to him by the Municipal Corporation of Hyderabad and upgrading the Vijayawada Municipality into that of a Corporation. However, it is a happy augury that action is being taken to hold municipal elections to about 69 Municipal Councils so as to enable the newly elected councils to go into office by Ist October 1967. While it is not clear whether all the Municipalities including those now administered by Special Commissioners are also to have elections including the superseded municipalities in Nizamabad District and Vijayawada Municipality in Krishna District. In the notes of the Minister Mr. Chenchurama Naidu, there is no mention about the contemplated action to revive Hyderabad Municipal Corporation Act and extension of the tenure of the office of the present elected body by one more year It was late Mr. Alapati Venkatramaiah, if I remember correctly who while piloting the A. P. District Municipalities Act mentioned that the term of the Municipal Corporations of Hyderabad should be for five years and synchronise the civic elections with the Panchayathi Raj elections, that he wanted that there should be two general elections within a gap of 2 1/2 years in this State Number of proposals to raise the level of the standard of the Municipal Corporation of Hyderabad have been pending before the Government since long But no action seems to have been taken so far, and the Minister is silent on an important issue.

The Telengana Regional Committee is stated to have been assured that the Corporation Act would be amended before '64 elections and yet the Government is silent Election- to the Corporation will have to be held somewhere next year if the present tenure of office is not to be extended. The delimitation of the constituencies has to

take place since the Constituencies of Hydarabad division are larger, the total number of electors than in Secunderabad division This anamoly has to be removed without any delay or raise the total number of corporators to 100 for equi-distribution of the constituencies.

There are other important changes in the administration of the Corporation which have to be avoided so that the civic needs of the people may be met. Instead of having a separate division for Secunderabad, I suggest the adoption of the system existing in Madras, to have a Committee on elected members of that particular area attached to each circle for quick disposal of civic matters.

Octroi was also abolished but the Coporation was not paid necessary compensation in lieu thereof The Corporation was reabising Rs 50 lakhs by way of octroi. By thistime it would have crossed Rs. 2 crores but the Government does not seem to realise this aspect in announcing the compensation. Let me also state that the Housing Board activities within the Municipal jurisdiction should be carried out in consultation with the Corporation Slums, quarters and construction of low-income group housing within the municipal limits should be co-ordinated so that the city might be developed in the orderly manner; Town planning should also be undertaken and implemented.

In recent times there have been complaints from the employees of the industries working in Sanatnagar industrial area that they have not been allotted C I. B, quarters or blocks. The Housing Board administration needs a shake up and reports go to show that things are not happy there There are re-constituted advisory boards This Institution is loaded with members belonging to the Ruling Party This should not be so.

In view of the integration of various laws prevailing in Andhra and Telengana, may I suggest to the Government to evolve a single pattern for the civic administration throughout the State including th capital city Power similar to this enjoyed by the Panchayat Samithis be given to the District Municipalities and that all the Zilla Parishads and the Municipal Corporation of Hyderabad. Let me also state that most of the municipalities in Telengana are not upgraded and almost neglected Most of the drainage and water supply schemes in this region are not attended to As a matter of fact, not even a single district municipality in Telengana is having underground drainage system nor such a scheme is proposed. The Municipal Corporation is badly administered corporation in the country. It is the only Corporation which raises taxes every year on some pretext or the other The administration is very top-heavy. There are representatives of Corporation particularly in the Engineering Section of the Corporation and for every building and drainage plans the concerned officers charge primary fees of Rs. 500 to Rs. 100.

इस बारे में मुझे यह कहना है कि हैदराबाद और सिकन्दराबाद का जो कार्पोरेशन है वह इतना करप्टेड है कि हम इसको बरदाश्त नहीं करसकते। यह कारपोरेशन टाप टु बाटम करप्टेड है। जो बाहर के लोग आते है वे भी यही कहते हैं कि यह करप्टेड है। हम इसको टालरेट नही करसकते। इस चीज पर हम जब सरकार की दृष्टि लाते है तो सरकार का फर्ज होजाता है कि वह इसपर एक्शन ले क्योंकि हम जो बाते लाते है वह सच्ची और फ्रेश लाते है। कारपोरेशन मे यह चल रहा है कि जब कोई बडा प्लान पेश होता है तो उसके लिये ५०० रूपये से हजार रूपये तक लिये जाते है। और जो छोटा प्लान होता है उसके लिये १००, २०० रुपये देना पडता है। मै हुकूमत से यह प्रार्थना करती हैं कि अैसी चीजो को जितना हो सके रोकना चाहिये। कारपोरेशन मे यह होरहा है।
మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో ప్లాన్సు శాంక్షనుకు తీసుకు వెళ్లినప్పుడు రు 100, రు 200 లు యిచ్చేదాకా శాంక్షన్ అయిరావు. ప్లాను యిచ్చినప్పుడు డబ్బు కూడ కొట్టివేయాలి, లేనిచో ప్లాన్సు బయటికి రావు ఇది మేము ప్రభుత్వం ఎదుట పెట్టుతున్నప్పుడు యికముందు యిటువంటివి జరగకుండ చూడాలి రోడ్ల గురించి మెటల్ వేస్తారు—నెలలకొలదీ పడి ఉంటుంది మెజర్ మెంట్ తీసుకొన్న తరువాత అక్కడ మళ్లీ అక్కడ పనికిరాదని వేరేచోట పోయిస్తారు తిరిగి మెజర్ మెంట్ అవుతుంది. ఈ విధంగా డబుల్, త్రిబుల్ అకౌంట్ ఖర్చు అవుతుంది పని మాత్రం జరగదు. ఇక రోడ్ల ప్రక్కన డ్రైనేజికనో దేనికనో త్రవ్వతారు, నెలలకొలదీ అలాగే ఉంచుతారు స్కూల్సుకు వెళ్లే పిల్లలూ బళ్లూ ఆ బొందలలో పడుతూంటారు అది ప్రమాదంగా ఉన్నవి.

There is a Supervisor of the Hyderabad Municipal Corporation who is said to have constructed a building worth Rs 5 lakhs at Kachiguda and other buildings in Hyderabad and gets a monthly rent of more than Rs 2,000/-

ఈ విధంగా సూపర్ వైజర్స్ 5 లక్షల రూపాయాలు పెట్టి ఇండ్లు కడుతున్నారంటే—కరప్షన్ ఎంత ఉన్నదో గమనించండి. ఈ విషయాలన్నీ కనుక్కొని మంత్రిగారు చెప్పాలి

See the conditions of the Corporation Inspite of all public protests and opposition the Corporation has announced the water rates at Rs. 1-50 per thousand gallons which is scandalous The rates of water taxes should be the same with that of Hyderabad and Secunderabad and the people of Secunderabad should not be penalised for their having joined Hyderabad Corporation

Sri P Subbiah :—What is the name of the Supervisor?

Smt J Iswari Bai — In the reply, the Member will get. These rates are more than the water rates of Bombay, Madras and Calcutta The Andhra Pradesh Housing Board with all its Members as shown by the Minister is a financial waste The City Improvement Board of the erstwhile Hyderabad State was doing better. Even the land acquisition of the Housing Board and also the allotment of the Houses is a scandal.

ఈ బి. డి. ఒ. విషయం నేను చెప్పాలని అనుకొంటున్నాను. ఈ బి. డి. ఒ. అంటే తాలూకాకు ఒక చిన్న రాజులాగా ఉంటాడు. బి డి ఒ సమితి ప్రెసిడెంట్ వీరిద్దరి మాట ఒకటే అక్కడ. అక్కడ ఉన్న టీచర్సును వీరిద్దరు తీసివేయాలంటే. తీసి వేయవలసిందే. తప్పులేకపోయినా ఏదో నేరంపెట్టి తీసివేయాలి అంటే, తీసివేయ వలసిందే. ఎవరికి మందుసంచులు, తక్కావిలోన్స్, ఇతర సహాయం—ఇస్తున్నా రంటే—ఎవరైతే బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారో వారికి, బి డి. ఒ. లకు ఎవరైతే డబ్బు అందజేస్తున్నారో అటువంటివారికే సహాయం చేస్తున్నారు. ముఖ్యంగా బీదవారికి మందుసంచులు ఇవ్వటంలేదు. ఉగాది టైములో నేను ఎల్లారెడ్డి తాలూకాలో ఉన్నప్పుడు నా దగ్గరకు వందమంది పేదప్రజలు రైతులువచ్చి. తమకు మందుసంచులు ఇవ్వలేదని చెప్పారు. అటువంటప్పుడు నేను బి. డి. ఒ ను పిలిపిస్తే ఉండి కూడ రాలేదు. దానికి కారణం చెబుతాను. అక్కడ నేను అపోజిషన్ మెంబర్‌గా ఎన్నుకో బడ్డాను, అక్కడఉన్న సమితి ప్రెసిడెంట్ కాంగ్రెస్‌కేండిడేట్ గురించి పనిచేశారు. అక్కడి రైతులు ఈమెకు వోటుచేశారని—వారిని బాధపెడుతున్నారు. దాని విషయంలో మంత్రిగారు చర్య తీసుకోవాలి. అతని బిహేవియర్ గురించి చర్య తీసుకోవాలి. వీరికి ఇచ్చే మందుసంచులు చక్కెర ఇచ్చినట్లుగా 4 కె జి.లు 5 కె జి.లు చొప్పున ఇస్తున్నారు, ఈ 4, 5 కె.జి ల మందు తీసుకువెళ్ళి అతడు ఏ విధంగా పంట పండించాలి అన్నది మీరు ఆలోచించాలి. జిల్లాలో కొన్ని సంగతులు జరుగుతూ ఉంటాయి. అవి మీ దృష్టికిరావు. నేను యీ విషయాలు మీ దృష్టికి తెచ్చినపుడు మీరు యీ విషయాల్లో తగిన చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను. నాకు ఇంత టైము ఇచ్చినందుకు డిప్యూటీ స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :—అధ్యక్షా. మన పంచాయితీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్ నేను సపోర్టు చేస్తున్నాను. మహాత్మాగాంధి కలలుకన్న పరిపాలన వికేంద్రీకరణ పద్ధతిని అమలుజరుపుటకు యీ గ్రామపంచా యితీలు, పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్‌లు ఏర్పాటుచేయబడినవి. వీటి ద్వారా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సాగిస్తున్నాము. గ్రామీణులకు కావలసిన అవసరాలు పూర్తిఅవుతున్నవి. దీనితోపాటు వీటిపై కొన్ని విమర్శలుకూడ ఉన్నవి. గ్రామ సర్‌పంచ్‌లు ఉన్నటువంటి డబ్బును సరిగా వినియోగించటంలేదనే విమర్శ ఉన్నది. దీని విషయం ప్రభుత్వం పరిశీలించి నెలకు ఒకసారి ఆఫీసర్స్ చేత ఎకౌంట్స్ చక్‌చేయించి సక్రమపద్ధతులలో నడిచే పద్ధతిచూడాలని మనవిచేస్తున్నాను. బ్లాక్‌లెవెల్‌లో పని సక్రమంగా జరగాలనే ఉద్దేశ్యంతో విలేజ్‌లెవెల్ వర్కర్స్‌ను వేశారు. ఇంతవరకు గ్రామాలలో రైతులకు కావలసిన సాయిల్‌టెస్టింగ్ జరగలేదు. ఏవో ఎరువులు వేస్తున్నాము. ఏ భూమికి ఎలాంటి ఎరువు వేయాలి అన్నది — మన దేశంలో సాయిల్‌టెస్టింగ్ ఇంతవరకు జరగలేదు ఈ సాయిల్‌టెస్టింగ్ కార్యక్రమం యీ విలేజ్‌లెవల్ వర్కర్స్‌కు అప్పగిస్తే వారు తమ కాలాన్ని సద్వినియోగం చేయగలుగుతారు. వారికి యీనాడు చేయటానికి చేతినిండా పనిలేకుండా ఉంది. ఈ సాయిల్‌టెస్టింగ్ పనివారికి అప్పజెప్పాలని కోరుతున్నాను. బ్లాక్‌లెవెల్‌లో, జిల్లాపరిషత్ లెవెల్‌లో నిర్మించబడుతున్న రోడ్స్ సక్రమంగా లేవని. కంట్రాక్టర్స్

ఇంజనీర్స్ కొల్యూజన్‌తో రోడ్స్ చాలా అధ్వాన్నపరిస్థితిలో ఉన్నవని ప్రజానీకం డబ్బు సద్వినియోగం చేయటంలేదని విమర్శఉంది. రోడ్స్‌కొరకు ఇస్తున్న డబ్బు సక్రమంగా ఖర్చుపెట్టబడి. సిమెంట్ సక్రమమైన పద్ధతిలోవేసి, రోడ్స్ సక్రమంగా నిర్మించేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. సమితులలో కొత్తగా వచ్చిన టీచర్స్‌ను – ఎస్ ఎస్ ఎల్ సి పాసై వచ్చిన టీచర్స్‌ను–ఎస్.ఎస్.ఎల్.సి క్లాసులకు వేస్తున్నారనే విమర్శ ఉంది ఏమీ అనుభవంలేని టీచర్స్‌ను తీసుకువచ్చి ఎస్ ఎస్ ఎల్ సి చదివే కుర్రవాళ్ళను వేస్తే, వారు నిజంగా ఏమీ టీచ్‌చేయలేరు. అటువంటి కంప్లెయింట్స్‌కు అవకాశం ఇవ్వకుండా తగిన టీచర్స్‌ను వేయాలని కోరుతున్నాను. ట్రాన్స్‌ఫర్స్ చేసే విషయంలోకూడ – ఎలాంటి రాజకీయాలకు ప్రవేశంలేకుండా సక్రమమైన పద్ధతిలో జరిగేటట్లు చూడవలసిన అవసరం ఉంది ఈనాడు గ్రామాలలో డ్రింకింగ్ వాటర్‌లేదు మంచినీటి వసతిలేదు కాని అక్కడ వేరే మార్గంలేదు బావులు త్రవ్వకొంటామంటే నీరురాదు మా నియోజకవర్గంలో కృష్ణాపురం అనే గ్రామంలో యీ కంప్లెయింట్ ఉంది జిల్లాపరిషత్ వారికి – మంచి నీటి వసతి కల్పించమని పిటీషన్స్ ఎన్నో పెట్టుకొన్నారు ఇంతవరకు దానికి ఏమీ స్కీములేదు పంపింగ్ స్కీముపద్ధతి అక్కడ రానంతవరకు మనం కోరుకొంటున్న అభివృద్ధి అక్కడ జరగదు అని చెబుతున్నాను జె పి అథారిటీస్, ప్రభుత్వం వారు నీటి సరఫరా విషయంలో తగు శ్రద్ధతీసుకొని గ్రామీణ ప్రజలలో ఇటువంటి కంప్లెయింట్ లేకుండా చేయాలి బ్లాక్‌లెవెల్‌లో ప్రయిమరీ హెల్త్‌సెంటర్ ఒకటే ఉంది ముఖ్యమైన కేంద్రంలో–బ్లాక్‌లెవెల్‌లో రెండు సెంటర్స్ అయినా పెట్టక పోతే ఆరోగ్యానికి సంబంధించి గ్రామీణులయొక్క అవసరాలు పూర్తికావు. బ్లాక్ లెవెల్‌లో కనీసం రెండైనా ప్రాథమిక హెల్త్‌సెంటర్స్ పెట్టాలని కోరుతున్నాను మంత్రిగారు, కలెక్టర్, ఆ పరిషత్ చైర్‌మన్, అక్కడి లోకల్ ఎం ఎల్.ఏ లతో కూడిన రెవ్యూకమిటీ ఒకటి ఏర్పాటుచేయాలి. అది నెలకు ఒకసారి సమావేశమై ప్రజలనుండి వచ్చిన కంప్లెయింట్స్ పరిశీలించి తగుచర్యలు తీసుకొంటే బాగుంటుంది. ప్రజలనుండి వచ్చిన కంప్లెయింట్స్ విషయంలో ఎం ఎల్ ఎ రిప్రజెంట్ చేయటానికి అవకాశం ఉంటుంది ఈ రోజు ఆ అవకాశం లేకుండా ఉన్నది నిజానికి ఎం.ఎల్.ఎ డైరక్ట్ ఎలక్షన్‌ద్వారా వస్తున్నారు బ్లాక్ ప్రెసిడెంట్ ఇండైరక్ట్ ఎలక్షన్ ద్వారా వస్తున్నారు. ఎం ఎల్ ఎ లు ప్రధానపాత్ర వహించి ప్రజలకు కావలసిన అవసరాలు పూర్తిచేయటానికి ఈ నాడు అవకాశం లేకపోవటంచేత చేయలేకపోతున్నారు. అటువంటి విమర్శకు అవకాశం లేకుండా ప్రతిజిల్లా సెంటర్‌లో నెలవారి సమావేశ మయ్యే రెవ్యూ కమిటీలో ఎం.ఎల్.ఏ కు ప్రాధాన్యత ఇస్తే – మనం కోరుతున్న అధికార వికేంద్రీకరణలో గ్రామీణ అవసరాలు తీర్చటానికి ప్రజల తాలూకు కంప్లె యింట్స్ పరిష్కరించటానికి అవకాశం ఉంటుంది నేను బాల్యంలో చదువుకొనే టపుడు–ఖమ్మంలో ముఖ్యమైన సెంటర్స్‌లో ఫస్ట్‌క్లాస్ పార్కులు ఉండేవి ఇవాళ ఆ హాస్టల్‌వెనుక గాంధిగారి విగ్రహం ఉండి – అక్కడ బర్రెలు, గేదెలు, పశువులు ఉంటున్నవి. దానిచుట్టూ ఉన్న ఫెన్సింగ్‌కూడ పోయింది. నిజంగా మునిసిపాలిటీలు ఇవాళ పురోగమిస్తున్నవా, తిరోగమిస్తున్నవా అని భావించుకోవలసివస్తున్నది. మునిసిపాలిటీలలో మంచి పార్కులు లేకపోతే సాయంత్రం పూట ప్రజలువెళ్ళి

కాలక్షేపం చేయటానికిగాని, ఏవైనా రాజకీయాలు మాట్లాడుకోటానికి గాని అవకాశం లేకుండా ఉంటుంది. చెడిపోయిన పార్కులను వెంటనే ఆ మునిసిపల్ చైర్మన్, కమీషనర్ పునరుద్ధరించటానికి ప్రయత్నించాలి. ఖమ్మంలో మంచినీటి వసతి విషయంలో ప్రతి ఇంటికి పంప్స్ లేవు. అయినప్పటికి వాటర్ టాక్స్ వేస్తున్నారు. దీని విషయంలో మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్స్ కూడ పడ్డాయి. నిజంగా వాటర్ సౌకర్యం కలిగించకుండా, వాటర్ టాక్స్ వేస్తే విమర్శకు అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ప్రతి ఇంటికి వాటర్ వచ్చే మార్గం చూడాలి. నా కాన్‌స్టిట్యుయన్సీ చాలా వెనుకబడిన ప్రాంతము. అక్కడ ఉన్న ఇల్లెందు టౌన్‌కు గత సంవత్సరం గవర్న మెంట్ లోన్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆ మునిసిపల్ చైర్మన్‌గారు నాకు ఒక కంప్లెయింట్ చేశారు తక్షణమే డబ్బు కట్టవలసినదిగా ప్రభుత్వంవారు నోటీసు ఇచ్చినట్లు చెబుతున్నారు. Backward గా ఉన్నటువంటి constituency లో యిల్లెందు చాల industries కు centre అయినప్పటికి మునిసిపాలిటి ప్రజానీకానికి ఏవైతే provisions చేయవలసి యున్నదో అవి చేయకుండా backward గా ఉంది Loans తీసుకొని చేయవలసి ఉన్నప్పటికి ఆ loan తీర్చే పరిస్థితిలో మునిసిపాలిటి లేదు కాబట్టి యిల్లెందు మునిసిపాలిటికి ఏవైతే loans ఉన్నవో వాటిని right off చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను Municipal jurisdiction లోనే సర్వే నంబరు 421 అని ఉన్నది. Forest Departmentవారు దానిమీద claim కోరుతున్నారు. ఈ రోజువరకు ఆ సర్వేనంబరు మీద houses construction కు permission యివ్వడానికి మునిసిపాలిటికి scope లేకుండా పోతున్నది. ఆ సర్వే నంబరు 421 యిల్లెందు మునిసిపల్ jurisdiction లో ఉంచేదానికి, houses construction కొరకు ప్రభుత్వాన్ని order యివ్వవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి):— అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రతిపాదించిన పద్దులను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. మంత్రిగారు ప్రతిపాదించిన demand లో 81 మునిసిపాలిటీలు ఉన్నట్లు తెలియజేశారు. అందులో 69 మునిసిపాలిటీలకు elections రాబోతున్నవని అంచనా వేసి ఉన్నది. మిగిలిన 12 మునిసిపాలిటీల విషయం తెలపలేదు, వాటి పేర్లు కూడ తెలపకుండా ఉండుట చాల శోచనీయంగా ఉన్నది 1965 elections వాయిదా వేసినప్పుడు కొన్ని nominations తీసుకున్నారు వాటి విషయం కూడ తెలపలేదు అసలు ఎన్నికలే జరుగుతాయాలేదా అని ప్రతిచోట పలువురు ప్రశ్నించుటకూడ తటస్థిస్తున్నది. ఇలా clear cut policy decision గవర్నమెంటు తీసుకోకపోతే ఏమి చేస్తుంది అని ప్రజాస్వామ్యంలో ఒక తీవ్రమైన ఆందోళన రేకెత్తుతుందని మంత్రివర్యులకు నేను వినయపూర్వకంగా తెలియజేస్తున్నాను. Wards విభజన గురించి కొన్నిమాటలు చెప్పదలచినాను. ఇది సక్రమంగా జరగకనే మునిసిపల్ elections నడిపించాలని ప్రయత్నం చేస్తున్నారు. తిరుపతి మునిసిపాలిటీలో భావనగర్ అని ఒక area ఉన్నది. దానిలో వేలకు వేలు voters ఉన్నారు. అది ఒక ward గా విభజించి దానిని ఒక area గా నియమించి అక్కడ ఒక Councillor ను ఎన్నుకొనే దానికి ఏమి అనుకోవడం లేదు. వారు పదే

పదే తెలుపుకొన్నాగాని దానిమీద చర్య తీసుకోలేదు. Hyderabad Municipal Corporation గురించి కొన్ని మాటలు చెప్పదలచుకొన్నాను హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ grants, demand లో పెద్ద heading లో వేశారుకాని గవర్నమెంటు వారు అవసరాలను బట్టి grants యివ్వడం లేదు ఇంత డబ్బు ఖర్చు చేస్తున్నారు గాని new M L A hostel కు పోయే దారి చాల అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది. మంత్రిగారు ఒకసారి ఆ గుల్లమీద నడచివెడితే వారికి తెలుస్తుంది. కారులో పోయే వారికి tyres పోతాయని వేరే route లో వస్తూ ఉండడం మేము చూస్తూ ఉంటాము. ఇంత దగ్గరలో ఉన్న వీరు road నే మరమ్మతు చేయించకపోతే ఏదో మూల ఉండే రోడ్డును మరమ్మతు చేస్తారని అనుకోవడానికి ఆ ప్రజలకు ఏ మాత్రం వారిమీద నమ్మకం లేదు. అది చేయిస్తారో లేదో అనే సందేహం అప్పుడే ఉత్పన్నం అయిపోయింది ప్రభుత్వం వారికి, మంత్రి వర్యులకు ఎవరైన దగ్గరగా ఉంటే సన్నిహితులుగా ఉంటే ఆ మునిసిపాలిటివారికి loans యివ్వడం జరుగుతోందని మాకు వచ్చిన వార్తలు తెలుస్తున్నది. కొన్ని మునిసిపాలిటీలకు loan యివ్వనందువల్ల వారు కొన్ని కార్యక్రమాలు అల్లే నిలుపుదల చేసుకొన్నారు మంచినీటి వసతి విషయం చాలమంది సభ్యులు చెప్పారు Protected Water Supply Scheme తలపెట్టినారు Chief Engineer ను నియమించినా, కావలసిన డబ్బు ప్రోగుచేసి యిస్తే ఏవో సురక్షిత నీటి పథకాలు అందజేసేదానికి ప్రయత్నం చేస్తారుకాని డబ్బు లేనిదే వారు ఏమిచేయగలుగుతారు? ఆఫీసు మాత్రం ఉండవలసిందే గాని ఏ పనిని వారు తలపెట్టేదానికి లేదు ఇక undergronnd water survey విషయము చెప్పవలసిన పనిలేదు. ఏవో కొన్ని ప్రదేశాలలోజరిగిందిగాని అదికూడ నామరూపంగానే జరిగిందే Drainage system విజయవాడ, గుంటూరు, తెనాలి, చిత్తూరు మొదలగు పెద్ద పట్టణాలలో చాల అధ్వాన్న స్థితిలో ఉన్నది. మురుగునీరు పారి అంతయు ఒకచోట కూడలి అగుచుండుట అది తిరుపతి ముఖద్వారంలోనే ఉన్నది ఆ sewage farm లో చైర్మన్‌గారికి బంధువులో లేక సన్నిహితులో కూరగాయలు పండించడము జరుగుతోంది ఆ కూరగాయలను local market లో అమ్మడం జరుగుతోంది దానివల్ల బోదకాలు, elephentiasis, filaria జబ్బులు చాలమందికి వచ్చినట్లు డాక్టరు చెప్పారు Sewage farm ను వేలంవేసి మంచి bid కు పోయేటట్లు చేస్తే మునిసిలిపాటీకి చాల డబ్బు రావచ్చు. అక్కడ రాజకీయాలు ఫుట్లలై పెద్ద స్థాయిని అందుకున్నాయి. కాబట్టి sewage farm [illegible] నేను మునిసిపాలిటిలో ex-officio member గా ఉన్నాను అందుచేత అక్కడచూచి పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉండబట్టి మీకు అందరికి తెలియజేస్తున్నాను మంత్రిగారిని దీనిమీద చర్య తీసుకొవలసిందిగా మీ ద్వారా తెలుపుకుంటున్నాను ఇక Service conditions విషయం. There is no integrated service in the State for the municipal employees evenafter introduction of the integrated Municipalities Act. తిరుపతి మునిసిపాలిటిలో బదిలీలు చాల త్వరగా జరుగుతున్నాయి. తిరుపతిలో పనిచేసే గుమాస్తానువిశాఖపట్టణం మునిసిపాలిటీకి మార్చుచేస్తే అక్కడ జీవనభృతి ఎంత, అతనికి వచ్చే జీతంలో ఇంటి అద్దె ఇవ్వి ఇచ్చుకోవాలంటే కష్టం. ఆయన అసలు జీవించేదానికి కష్టం అయ్యేటప్పుడు అద్దెకు ఎక్కడకు పోయేది. పిల్లల చదువుకు ఎక్కడ పోయేది, వారికి యిష్టం

వచ్చినట్లు State-wide న మారిస్తే చాల పొరపాటు అని తెలియజేస్తున్నాను. తెలంగాణాలో ఉండే మునిసిపాలిటి ఉద్యోగులను పింఛన్ సదుపాయాలు కలిగించారు. అలాగే ఆంధ్ర ప్రాంతంవారికి కూడ ఈ సౌకర్యాలు కల్పించకపోతే బాగుండదు. కల్పిస్తాము అని చెప్పాను దానికి common good fund తయారుచేసి వారికి వెనువెంటనే దానిని యిప్పించవలసిందిగా కోరుకుంటున్నాను. Town planning విషయం చెప్పనవసరంలేదు Town Planning ప్రజలకు ఎంతో యిబ్బంది కలిగిస్తున్నది. వారి యిష్టం వచ్చినట్లు అప్పుడప్పుడు మార్పులు చేయడంవల్ల ఇండ్లు కట్టుకునే పేదవారు యమయాతనకు గురిఅవుతున్నారు. కాబట్టి Town planning లో అప్పుడప్పుడు మార్పు చేయవలసిన అవసరాలు ఉన్నా ఒక పధకంమీద పోవలసినదిగా కోరుతున్నాను.

## HALF-AN-HOUR DISCUSSION ON (L.A.Q.No. 41)

### *re* ABOLITION OF CONTROLS AND RATIONING

శ్రీ టి సి. రాజన్ (పలమనేరు) —అధ్యక్షా, కాంగ్రెసువిధానంలో కంట్రోల్సు అనేవి ఎందుకు ఉండాలంటున్నారంటే దేశంలోవుండే ప్రజల జీవితావసర వస్తువులన్నీ తమ ద్వారానే తీసుకోవాలనీ ఆ అధికారం తమ చేతిలోనే వుంచుకోవాలనీ వారి ఉద్దేశం. దీనిని మొదటగా మేము సూత్రప్రాయంగా వ్యతిరేకిస్తున్నాము. దేశంలో ఒకచోట స్టాట్యుటరీ రేషనింగ్ అంటున్నారు. గ్రామాలలో ఇన్‌ఫార్మల్ రేషనింగు అంటున్నారు. ఇన్‌ఫార్మల్ రేషనింగు అంటే ఇష్టం వుంటె బియ్యం సరఫరా చేయవచ్చును, ఇష్టం లేకపోతే సరుకు రాలేదని చెప్పవచ్చును. ఇది రేషనింగు కాదు అంటారు ఇంకొకచోటనుంచి తెచ్చుకోనివ్వరు. వీరు పూర్తిగా సరఫరా చేస్తామనే హామీకూడ యివ్వరు. దీనివల్ల ప్రజలు బియ్యం దొరకక నానావస్థల పాలవుతున్నారు. వారాలతరబడి రేషనుషాపులలో బియ్యంలేని సంఘటనలు ఎన్నోవున్నాయి. ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క కె. జి. బియ్యం యిచ్చారు కొన్ని రోజులకు 5-10 మంది వున్నప్పటికీ ఒక కె. జి. బియ్యమే. ఆ బియ్యముతో వారి కుటుంబాలను ఎట్లా పోషించుకోవాలో ప్రభుత్వం ఆలోచించిందా? ముందు కాలంలో యీ బియ్యాన్ని అమృతంలో ముంచి ఒక్క గింజ తిన్నాకూడ ఆకలి కాకుండా ఏమైనా చేయగలుగుతారేమో కాని యీనాడు వారాలతరబడి రైతుకుటుంబాలకు బియ్యం సప్లయి చేయలేనప్పుడు, చేతకానప్పుడు యీ కంట్రోలు, రేషనింగు విధానం అసమర్థవంతముగా పనిచేస్తున్నప్పుడు ప్రభుత్వం ఎందుకు తీసుకోవాలని ప్రశ్నిస్తున్నాను. ఈ కంట్రోల్సు వల్ల కాంగ్రెసువారికి, వారి బంధుమిత్రులకు లాభం కలగడం తప్ప ఇవి ప్రజల క్షేమం కోసం కాదనేది అందరికీకూడ తెలుసు. రేషను షాపులు అన్నిచోట్ల—బియ్యం హోల్‌సేల్ చేయడం, లైసెన్సులు—అన్నీకూడ కాంగ్రెసువారికి, వారు చెప్పినవారికి మాత్రమే వస్తాయి. ప్రజల జీవితం నడిబజారులో అమ్ముకొని డబ్బు గడించుకున్నారు కాని ప్రజలకు బియ్యం దొరుకుతున్నాయా లేదా అని చూచిన పాపాన ఎవరూ పోలేదు ముఖ్యమంత్రిగారు పుంగనూరు వచ్చినప్పుడు మేము అక్కడ బియ్యం చూపించాము. ఆ బియ్యం నూకలు కాదు, తవుడు కాదు. మట్టి మట్టిమాత్రం అమ్ముతున్నారు కాంగ్రెసువారి ఆధిపత్యములో మా జిల్లాలో సిండికేట్లు ఏర్పరిచారు,

అందులో కాంగ్రెసువారే మొత్తం సభ్యులు. వారికి హోల్ సేల్ లైసెన్సులు ఇచ్చారు వారు ప్రభుత్వం 49 రూ.లకు అమ్మమంటే 89 రూ లకు కూడ బ్లాకు మార్కెటులో అమ్ముతున్నారు. డబ్బు గడించుకోడానికి, ఆ అధికారం చేతిలో వుండడానికి యీ కంట్రోల్సు వుండాలనుకోవడంతప్ప ప్రజలసౌకర్యంకోసం పెట్టుతున్నామనే అభిప్రాయం ప్రభుత్వానికి కూడ లేదు. సరుకు దగ్గరవుంటే సప్లయి చేస్తాము, లేకపోతే మావల్ల కాదని నిస్సహాయత కనబరచే ప్రభుత్వం అసలు ఇటువంటి బాధ్యత తీసుకోకూడదు. రోజుకు 12 ఔన్సుల బియ్యం సప్లయి చేస్తామనే హామీతీసుకున్నప్పుడు అంతమట్టుకైనా సరఫరా చేయవలసివుంటుంది. రేషనింగు, కంట్రోల్సు పెడుతున్నాము అని చెబుతూ ప్రజల అవసరాలను గుర్తించకుండా చేస్తున్నారు బియ్యం లేవని టెలిగ్రాములు ఇస్తే కూడ వారాలతరబడి, మాసాలతరబడికూడ బియ్యం సరఫరా చేయని పరిస్థితులు చిత్తూరుజిల్లాలో వున్నాయి. చిత్తూరుజిల్లాను ఒక జోనుగా చేశారు. నెల్లూరు జిల్లా నుంచి వచ్చే బియ్యం రావడంలేదు ప్రభుత్వం సమయానికి పంపడంలేదు. ఎవ్వరినీ ఎక్కడనుంచీ తెచ్చుకోనివ్వరు. చిత్తూరుజిల్లాలో మైసూరు బార్డరులోవున్న 5 మైళ్ళ వరకు—పుంగనూరు, మదనపల్లి, కుప్పం—వీటిని ఒక బెల్ట్‌గా చేశారు. ఒక గ్రామంనుంచి ఒక గ్రామానికే కాదు, ఒక యింటినుంచి యింకొక యింటికి కూడ బియ్యం తీసుకుపోవడానికిలేదు. పొలంలో పండించిన ధాన్యంకూడ ప్రభుత్వ పర్మిషను లేకుండా యింటికి తీసుకుపోవడానికికూడలేదు రేషనింగుపెట్టామని బెల్ట్ ఏరియాస్‌లో చెక్‌పోస్టులు పెట్టి ప్రజల జీవితాలను స్థంభింపజేయడకంటె ప్రభుత్వం స్వేఛ్ఛావ్యాపారానికి వదలితే ఇంతకంటె శ్రేయస్కరంగా వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి సి వెంకన్న —అధ్యక్షా, ప్రస్తుత విధానం బాగావుంది కాని ఆ విధానం అమలుచేయడంలో కొంతవరకు లోపం వుంది చెక్‌పోస్టులదగ్గర పనిచేసేవారిపైన అజమాయిషీ, తణికీపెట్టి లారీలు పోవడాన్ని అరికట్టడానికి ప్రయత్నం చేయాలి. డెఫిసిట్ డిస్ట్రిక్ట్సు వుంటాయనుకోండి. అనంతపురం జిల్లాలో పాడీ కొద్దిగా మాత్రమే పండుతుంది. అక్కడ తినడానికి బియ్యం దొరకడంలేదు. బ్లాకు మార్కెటులో కొనుక్కోవలసిన అవసరం ఏర్పడింది పాడీ పండని గ్రామాలకు బియ్యం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది ఇప్పుడు మునిసిపాలిటీలో, మేజర్ పంచాయత్స్‌లో షాపులు వున్నచోట యిస్తున్నారు. మునిసిపాలిటీలలో వుండే వారికి ఐడెంటిఫికేషన్ కార్డులు యిస్తున్నారు మేజర్ పంచాయితీలలో షాపులు వుండే గ్రామాలలో ఐడెంటిఫికేషను కార్డులు ఇవ్వడంలేదు. ఎంత సప్లయిచేస్తున్నారో గ్రామ ప్రజలకు తెలియదు, ఎవరికీ తెలియదు. ఐడెంటిఫికేషను కార్డులు లేకపోయినందువల్ల బ్లాకుమార్కెటులో వచ్చే అవకాశం వుంది కాబట్టి యీ షాపులు వున్నచోట ఐడెంటిఫికేషను కార్డులు ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇరెగ్యులర్ సప్లయి జరుగుతోంది It must be supplied regularly and according to the population basis. According to the whims and fancies of the Collector these supplies are allotted to villagers. I request the hon. Minister to start in every village fair price depots and allot the rice according to the population basis Instructions may be issued to supply according to the issue of the identification cards. అనంతపురం

జిల్లాలో పాడీ లేకపోయినప్పటికినీ కనీసం రాయలసీమనంతనూ ఒక జోన్‌గా చేస్తే కర్నూలు, చిత్తూరు మున్నగు జిల్లాలలో పంట పండితే అక్కడనుంచి తెచ్చుకోడానికి అట్ స్ట్రిక్షను లేకుండా చేస్తే, ప్రభుత్వం సప్లయి చేయకపోయినా రైతాంగం తెచ్చుకొని ఉపయోగించుకుంటారు. ఆ విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా, నిన్న ప్రభుత్వం తరఫున మంత్రిగారు యీ సమస్యనుగురించి ఒక పథకం తయారుచేస్తున్నామని, అది తరువాత సభముందు ప్రవేశపెడతామని చెప్పారు. కాని, మనకున్న అనుభవంలో ఇంతవరకు ఒక నిలకడ అయిన పాలసీ అమలు చేసినట్లు కనుపించదు. అమలు జరుపుతామని ప్రకటించి నప్పటికీకూడ వారు జారీచేస్తున్న ఆర్డరులకు అక్కడ జరిగే అమలుకు ఏమీ సంబంధం లేకుండా వుంటోంది. విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలను ఒక జోనుగా చేశారు. వాటిలో ఫ్రీ మూమెంటు వుందన్నారు. అంతకుపూర్వం ప్రతి నెలా అలాటెడ్ క్వాంటిటీ వుండేది. గత సంవత్సరం యిచ్చారు. ఇప్పుడు ఆ రెస్పాన్సిబిలిటీ లేదు, అక్కడనుంచి తెచ్చుకోండి అన్నారు, లేకపోతే ఏదో ఒకటి చేసుకోండి అన్నారు. ఫ్రీ మూమెంట్ కొంత వచ్చిందని కొంత మంది మంత్రులు చెప్పారు కాని నాకు తెలిసినంతవరకు కొందరు ముఖ్యులు — రెవెన్యూ బోర్డు మెంబరుగారు-వారి ధాన్యం అమ్మకం అయ్యేవరకుమాత్రం సాగింది. తరువాత ఏరోజుకారోజు బ్రేక్స్ వచ్చాయి, ఫ్రీఫ్లో రాలేదు. ఇంతకు ముందు అక్కడ 105 రూపాయలు అయితే గత వారం పది రోజులుగా 118–120 రూపాయలు అయిందని, విజయనగరంలో 125 రూపాయలు అయిందని నాకు వార్తలు టెలిగ్రాములద్వారా వస్తున్నాయి. ఏ వైపునుంచికూడ ధాన్యం రావడం లేదు. ప్రమాదకరమైన పరిస్థితి వుందని నాకు వార్తలు వస్తున్నాయి. ఇక్కడ బసవరాజుగారు మాత్రం బిల్లగుద్ది ఏవిధమైన రెస్ట్రిక్షన్సుకూడ లేవని చెబుతున్నారు. ఆచరణలో, అక్కడకు తీసుకువెళ్ళడానికి అవకాశం లేకపోతోందని రిపోర్టులు వస్తున్నాయి. ప్రభుత్వం సరైనవిధంగా చేయవలసి వుంటుంది. ధరల సమస్య అన్నింటికంటె ప్రధానమైనది. 40 లక్షల టన్నుల బియ్యం తయారయే ఆంధ్రప్రదేశ్‌లో సప్లైకంటె కూడా ధరల సమస్య ప్రధానమైనది, ధరలను అరికట్టాలంటే స్వేచ్ఛా వ్యాపారానికి వదలిపెడితే అంతా పరిష్కారం అవుతుంది అని మేము అనుకోడం లేదు. స్వేచ్ఛా వ్యాపారం ఏరకమైనది నిషేధాలు లేకుండా జరిగే సందర్భంలో అప్పుడు కూడా ధరలు పెరుగుతాయి కాబట్టి అది పరిష్కార మార్గం కాదు. ప్రభుత్వం మార్కెటులోనికి enter కావాలి, Enter కావలసిన స్థితి వచ్చింది. ఏవో సూత్రాలు చెప్పి అంతటితో ఊరుకుంటే లాభం లేదు. వారు చెప్పింది తు, చ తప్పకుండా అమలుచేయాలి, అన్నివిధాల మేము సహకారం చేస్తాము. గ్రెయిన్ మార్కెటులోనికి వెళ్ళి forward trade జరగకుండా బ్యాంకుల నుండి డబ్బు తీసుకుని రైతులకు అవసరమైనది ఇచ్చి buffer stocks build up చేస్తే free trade వ్యాపారస్థులవల్ల ధరలు పెరిగిపోతే దానిని మార్కెటులో పెట్టి అదుపు చేయడానికి అవకాశం ఉంది, మాటలలో

కాక ఆచరణలో జరిపితే ఆహారసమస్య పరిష్కారం అవుతుంది తప్పలేకపోతే మార్గాంతరం లేదు

శ్రీ బి. హెచ్. విజయకుమారరాజు :—అధ్యక్షా ! ప్రశ్నోత్తరాల సమయంలో ప్రొక్యూర్‌మెంటు గురించి చెబుతూ మంత్రిగారు నేను చెప్పిన విషయం సరిగ్గా అర్థం చేసుకోలేదు. వెస్టు గోదావరిలో భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం తాలూకాలు, అవి ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువ ధాన్యం ఇచ్చే తాలూకాలు, అక్కడ నిత్యం జరిగే విషయం ఏమిటంటే landless poor కష్టపడి పంటను పండిస్తారు అక్కళ్ల బియ్యం quantity లో ఎక్కువ అవుతుంది అక్కడవారికి అక్కళ్ల ఎక్కువగా తినడం అలవాటు అదిపరిపాటి అయిపోయింది, చాలాకాలంగా అక్కడ అక్కళ్ల గ్రామాలనుంచి procure చేస్తున్నారు, వారు పండించే గింజలను తినడానికి నోచుకోని పరిస్థితి, ఈనాందారులు ధాన్యం దగ్గర ఉంచుకొని పనిచేసిన labour కు వర్షాకాలం ఇవ్వడం అలవాటు అప్పుడు పనులు ఉండవు. తినడానికి గింజలుండవు, రిజర్వ్ నుంచి ఇవ్వడం దానిని డబ్బు రూపంలోనికి మార్చుకోడం జరుగుతూంటుంది, అక్కళ్ల పట్టుకుపోయారు, మంత్రిగారు వంకసన్నాలు తినవచ్చుకదా, దాళవా పంట ఉంది కదా అంటారు ఆ తాలూకాలలో దాళవా పంట తినరు , తినబోరు, తినేఅలవాటు లేదు వంకసన్నాలవంటి సన్న rice తినలేరు, పైగా అవి cost ఎక్కువ. పండితే తక్కువ అవుతుంది, అది కుదరదు. రైతుల వద్ద కొంత ఉంచారు. ప్రొక్యూర్‌మెంటు పేరుతో పెద్ద రైతులు ధాన్యం దాగాదాచు కుంటున్నారు, వారే బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారు, వారిని పట్టుకోడానికి ఆఫీసర్లువస్తే వారి ఇంటివద్దనే ఉండి తృణమోపణమో డబ్బు తీసుకొని వెళ్లడమేతప్ప ప్రొక్యూర్ చేయడం లేదు Average రైతులవద్దనే ప్రొక్యూర్‌మెంటు జరుగుతోంది ఇది చాలా అన్యాయంగా ఉంది. అక్కడ పనిచేసే landless poor కు బియ్యం దొరకడం లేదు, అక్కడ పనిచేసేవారికి అక్కళ్ల దుకాణాలలోనైనా ఇప్పించే పరిస్థితి కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఆర్ సత్యనారాయణ రాజు :—అధ్యక్షా, కంట్రోలు విధానం సక్రమంగా అమలు జరపడం ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చాలా అవసరం సందేహం లేదు. ఈ వేళ rice, sugar, మైదావంటి వస్తువుల మీద కంట్రోలు పెట్టడం, ఆచరణలో మార్కెటులో జనరల్ కంట్రోలు రేటుకు దొరకు వస్తువు కనబడడం లేదు. వెస్టు గోదావరి జిల్లాలో నరసాపురం, భీమవరం తాలూకాలలో rice ప్రధానమైన పంట అని అందరికి తెలుసు. కంట్రోలు రేటు కిలో. 72 పైసలయితే బహిరంగంగా రూ 1-10, 1-20 లు అమ్ముతున్నారు. కంట్రోలు అనేది సక్రమంగా చేయాలంటే క్రింది ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా వారిని check up చేస్తూ higher authorities special interest తీసుకుని చేస్తే కొంతఅయినా అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. ఈ విషయం నేను నరసాపురం సబ్ కలెక్టరుగారి దృష్టికి తెస్తే మేము నిస్సహాయులము, ఏమీచేయలేము అనే ధోరణిలో సమాధానం చెప్పారు. కాని మిల్లర్లపై యాక్షన్ తీసుకోడానికి ఆయనకాని సివిల్ సప్లయిస్ అధికారులు కాని ముందుకు రావడం లేదు. పట్టిఇస్తామన్నా వారు తిరిగి మంత్రులవద్దకు పోతారు,

చివరికి ఏమీచేయడానికి ఉండదు అని చెబుతున్నారు. గ్రామాలలో ప్రొక్యూర్‌మెంటు అవసరమే. ఇతర రాష్ట్రాలకు పంపాలన్నా మన రాష్ట్రంలోనే తరుగు జిల్లాలకు పంపాలన్నా అన్ని మిగులు జిల్లాలలోను ప్రొక్యూర్‌మెంటు అవసరమే. 40 క్వింటాళ్ళు లిమిట్ ఉంది అనుకుంటాను. 20, 25 పెంచి అయినా భూస్వాముల నుంచి మిల్లర్ల నుంచి యావత్తు ధాన్యాన్ని తీసుకుని స్వేచ్ఛావ్యాపారానికి వదలిపెట్టకుండా ప్రభుత్వమే తానుగా ధాన్యంకొనడానికి మార్కెటులోనికి వస్తే కొంతవరకైనా అదుపులోనికి తీసుకురావచ్చును. ఈ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలని అందుకు ఉత్తర్వులు పంపాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లోని కంట్రోలు విధానం రెండు విధాలుగా ఉంది, కంట్రోలు పల్లెటూరి వారికి ఒక రకంగాఉంది, పట్టణం వారికి ఒక రకంగా ఉంది, హైదరాబాదు పట్టణంలోని రేషనింగ్ ప్రకారం కొన్ని యూనిట్లు లెక్కవేసి ఇస్తారు, ఈ మధ్య రేషనింగ్‌షాపుకు వెళ్లాము, ఇక్కడ నెలకు అయిదు కిలోల పంచదార ఇస్తే పల్లెటూళ్లలో సామాన్య జనానికి అందుబాటులో ఉండకుండా రెండు మూడు బస్తాలు ఇస్తే అక్కడ అవసరం ఉన్నవారికి అందకూడా ఎవరికో అవసరంలేని వారికి అంటే రెండు రకాల ఇబ్బంది ఏర్పడుతోంది, కంట్రోలు పెట్టడం వల్ల అవసరంలేని ప్రజానీకం తహసిల్ ఆఫీసుకువచ్చి కోటా వచ్చినది అని తెలియగానే వందలువచ్చి కూపన్లు వ్రాయించుకుని పోయి. అర్థరూపాయికో రూపాయికో అమ్ముకునే పద్ధతి ఉన్నది, కంట్రోలు తీసివేస్తే అవసరం ఉన్నవారే వెళ్లి తీసుకుంటారు, అవసరంలేనివారువెళ్లి తీసుకోడంవల్లనే ఇబ్బంది వస్తోంది, బియ్యం విషయంలో కంట్రోలు విధానంవల్ల కొంత లాభం ఉంది అంటున్నారు. గవర్నమెంటు వ్యాపారంలో ప్రవేశించాలి అంటున్నారు, గత సంవత్సరం మిల్లర్లనుంచి తీసుకున్న బియ్యం కిలో 82 పైసలకు అమ్మితే మిల్లరులవద్ద బియ్యం అయిపోగానే కలెక్టరు వారికి Food Corporationనుంచి బియ్యం పంపాలంటే 92 పైసల చొప్పున అమ్మారు. 82 పైసలనుంచి 92కు ఒక్కసారి మారినది, గవర్నమెంటు వ్యాపారంవల్ల తవుడు ఒకదిక్కుకు పోతుంది, నూక మరొక దిక్కుకు పోతుంది, దానితో loss రావడం వల్ల 92 పైసలకు అమ్మారు, ప్రవేటువ్యాపారస్థుడు తవుడు నూకలు దేనికవే లాభసాటిగా అమ్ముతాడు, ప్రవేటు రంగం, ప్రభుత్వరంగం తీసుకున్నపుడు—ప్రభుత్వ రంగంలోని దుబారావల్ల సామాన్య జనంపై కష్టనష్టాలు పడుతూంటాయి, అందువల్ల కంట్రోలు విధానం చాలా కష్టంగా ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మూడురోజులనుంచి యిదే చర్చ చేస్తున్నాము. కాని దీనిలో ఒకటి చెప్పవలసి ఉన్నది. చిన్న రివిన్యూ మినిస్టరుగారు మమ్ములను పాజిటివుగా చెప్పలేదని అన్నారు. వారు నెగటివుగానూ చెప్పలేదు, పాజిటివుగానూ చెప్పలేదు. ఫిలాసఫీ చెప్పారు. ఫిలాసఫీతో కడుపు నిండదు కడుపు ఉంటే కాగుంతును అన్నారు. ఆరిపోతున్న వత్తికి హీటు దాకపోతే లైటు యెట్లావస్తుంది? జనం దగ్గరకు పోతే ఉన్న పరిస్థితి అర్థమవుతుంది. మంత్రికాకపూర్వం వారికి ప్రజల స్థితిగతులు అర్థమయినట్లు యిప్పుడు అర్థం కావనుకుంటాను. రాష్ట్రంలో కంట్రోల్సు అమలు జరుపవద్దనే స్థితిలో మేము లేము. షుగరు రేషను

కార్డు బేసిసుపైన మేజరు పంచాయతి టవున్సులోనైనా బియ్యం యిచ్చే యేర్పాటు చేస్తారా? అది కొంతవరకైనా వస్తుంది గ్రామాలలోపోతే అక్కడ యిచ్చేవారే లేరు. యెక్కడనుంచైనా సరే గుంటూరు జిల్లాకు కృష్ణా జిల్లానుంచి నదిలోంచి రహశ్యంగా తెచ్చుకుని బ్రతకాలిగాని మరొకటి లేదు కంట్రోలు సక్రమంగా లేక జనం చాలా బాధపడుతున్నారు లైటు యిచ్చే స్థితి లేదు. పెద్దలైటు ఒకేసారి వస్తుందేమోనని భయంగా ఉంది ప్రొక్యూరుమెంటు గురించి యిందాక విజయ కుమారరాజుగారు చెప్పినట్లు చిన్నవారిని బాధపెడుతున్నారు గాని పెద్దభూస్వాములవద్ద నుంచి వసూలు చేయడం లేదు కంట్రోలుచేసే పద్ధతి సరిగా లేకపోతే మొత్తం యెకానమీ తలక్రిందులు అవుతుంది. కంట్రోలు యెత్తివేయాలని చెప్పముకాని అమలు జరుపుతున్నామని మిస్‌మానేజ్‌చేసి మమ్మలను అప్రతిష్టపాలుచేసి గ్రామాలలో తలయెత్తుకొనడానికి వీలులేకుండా చేయవద్దని చెబుతున్నాను

డాక్టర్ టి యస్. మూర్తి.—మన అసెంబ్లీ చాంబరులోకు వస్తూండగా యెవరో ఒకరు ఒక రిప్రజెంటేషను నాచేతికో పెట్టారు హైదరాబాదు సిటీలో 72 పైసలకు కిలో బియ్యం యివ్వవలసినదానికి 92 పైసలు పుచ్చుకుంటున్నారనే ఫస్టు క్వాలిటీ బియ్యం ధర వసూలు చేస్తున్నారనే దానినిండా రాళ్లు, నూకలు యెక్కువగా ఉన్నాయనే ఆ విజ్ఞప్తిలో ఉన్నది

శ్రీ వి. బి రాజు —దుకాణం యొక్క నంబరు యెంత?

డాక్టర్ టి యస్ మూర్తి :—అన్ని దుకాణాలలోనూ అట్లానే జరుగుతున్నది. This is happening under the very nose of the Government in the Capital itself యేమిటి మీరు చెస్తున్నారని మొత్తం లెజిస్లేటర్సును నిందిస్తూన్నారా అని వ్రాశారు. మా ఊరు వెళ్లితే చింతపండు ధర 7 రూపాయలకు పెరిగిపోతే మీరు చూస్తూ ఊరుకున్నారు యేమి చేస్తున్నారని అడుగుతూ ఉంటే తల యెత్తుకునే పరిస్థితి లేకుండాపోయింది. ఇక్కడ మేము అడిగిన వాటికి సెరిమోనియలు జవాబులు యిస్తున్నారు గాని సమస్యలు పరిష్కారం కావడంలేదు ప్రొక్యూరుమెంటులో చిన్న వారి దగ్గర వసూలు చేస్తున్నారు గాని పెద్దవారి దగ్గరకు పోవడం లేదు. మిడిలుమ్యాను ఉండకూడదని థియరీను చెప్పి తిజల్యూషన్సు ప్రతి సంవత్సరం పాసుచేసినందువల్ల ప్రయోజనం లేదు. కన్‌స్యూమరు కోఆపరేటివ్ సొసైటీలు, ఫెయిర్ ప్రైసు దుకాణాలూ దే అర్ ఫాల్టి అంతులో యెంతో మాత్రం సందేహం లేదు ఒక రోజు యిస్తాడు రెండోరోజున లేదు, లేదు అంటాడు యెవరితో చెప్పినా యే యినస్పెక్టరుతో చెప్పినా కమక్కునే వాడు లేడు. కంట్రోలు సకమంగా అమలు పరచడంలో గట్టిశ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. పి. శ్రీరంగయ్య (శింగనమల):—అధ్యక్షా, సివిలు సప్లయి మినిష్టరు గారు అనంతపురం జిల్లాలో 7 సంవత్సరములుగా కరువు పరిస్థితి ఉందని చెప్పారు, మా జిల్లాకు 2 వేల టన్నులను 3 వేల టన్నులు చేశారు అవిచాలదు. మా జిల్లాకు సప్లయిలు యెక్కువగా యివ్వాలని చెబుతున్నాను పామిడి గ్రామానికి వారానికి 15 క్వింటాళ్ళు యిస్తే పంపకం యెట్లా చేయగలుగుతాడు 10 వేల జనాభాగలిగిన

పామిడి గ్రామానికి మూడు క్వింటాల్సు చక్కెర యిస్తే యెట్లా సరిపోతుందో ఆలోచించండి శాసన సభ్యులమైన మేమే కిలో పంచదార 4 రూపాయలకు కొంటే పేద ప్రజానీకం యే విధముగా కొనగలుగుతారో అర్థం కావడం లేదు. సివిలు సప్లయిల మంత్రిగారు మా జిల్లాగురించి ప్రత్యేకశ్రద్ధవహించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, ఈ ఆహార సమస్య అంటే అందరికి సంబంధించినటువంటిది. చిన్న పిల్లలదగ్గరనుంచి ముసలివాళ్లవరకు ప్రతి ఒక్కరికి కంప్లయింటు ఉంది. లేదనికాదు. ప్రభుత్వానికి యిబ్బందులున్నాయని తెలియదనుకుంటే అది నేను తప్పకుండా చెబుతున్నాను. సభ్యులు చెప్పినదానికంటె యెక్కువ తెలుసును ప్రభుత్వానికి, యేమేమి జరుగుతున్నదో, యెన్నో యిబ్బందులు మీ కానిస్టిట్యూయన్సీలలో, మీ జిల్లాలలో చూసి ఉంటారు. రోజూ, నిత్యమూ నా దగ్గరకు వచ్చి చెప్పేవారు గాని, పత్రికలలో వ్రాసిన వ్రాతలుగాని యివన్నీ క్రోడీకరించి చూసుకుంటే యీ బాధ్యత యెందుకు నెత్తిన పెట్టుకోవాలనిపిస్తున్నది. కాని యేదయినా మరి, ఒక జిల్లా ఒక జోనుగా చేసి ధాన్యం బయటకు పోనీయకుండా ఉంటేనే ధరలు యెక్కువగా ఉన్నాయని అంటున్నారు. అటువంటిది స్టేటు అంతా సదరను జోను చేసి స్టేటు అంతటిలోనూ ఫ్రీ మూవుమెంటుకు అవకాశం యిస్తే యెంత ధర పెరిగిపోతుందో ఆలోచించండి. కంట్రోల్సు తప్పవు. ఈ విషయంలో గోవిందరావుగారు శలవిచ్చినట్లు విధానంలో పాలసీలో అప్రోచిలో లోపం యేమీ లేదు. అమలు జరపడంలేదనే విషయం మీద యెక్కువ విమర్శ ఉన్నది. అమలు పరచడం లేదంటె నిన్నకూడా మనవిచేశాను. దీనిలో వోపిక కావలసి ఉన్నది. Full mopping up, full mobilization కావాలి. It is not a cereal problem. Food problem is a big problem. There are many items which go into the food budget పంచదార విషయం తీసుకుందాము మన స్టేటులో పండే పంచదార సప్లయి తీసుకుంటే సరిపోతుంది. కోటా తగ్గించారు 42% తగ్గించారు. ఈ స్టేటుమెంటు బయటకుపోతున్నది. Food is a problem of the country as a whole. కేరళకు బియ్యం పంపించవద్దంటారా? రెండు లక్షల యాభై వేల టన్నులు పైగా పంపించినాము. బెంగాలుకు బియ్యం పంపించవద్దంటారా? బీహారుకు సీడు యివ్వవద్దంటారా? కొంత శాక్రిఫైసు కావాలి సిద్ధాంతం, వేదాంతం మాట్లాడడంలేదు. నాకంటె గోపాలకృష్ణయ్యగారు బ్రహ్మచారులు, భీష్మాచార్యులు, వారికి వేదాంతం తెలుసును, మెచ్యూరియటు లైఫునుంచి వారు అతీతంగా ఉండాలి. నేను వానప్రస్థాశ్రమానికి యింకా రాలేదు. అధ్యక్షా, ఇది ఒక సైకాలజీ మీద ఆధారపడి ఉన్నది. I am not objecting for any discussion; I am not asking for any sense of complacency. The more we discuss about scarcity, the more scare it may create. నేను మనవిచేసేది యేమిటంటే కన్‌స్యూమరులో క్రియేటు చేయవద్దు. పత్రికలో రోజూ వ్రాయడంవల్ల, రోజూ ఉపన్యాసములతో లేదా, లేదు అని అన్నప్పుడు ఒక స్కేరు లేక భయం వచ్చి కన్‌స్యూమరు హోర్డింగు వస్తుందని నా భయం. My fear is there may be producer hoarding and middleman hoarding. Whatever be the criticism, I can assure you that for any influeuce coming from any quarter, either from our people or from anybody, we are not interfering in the discretion of the Collector in mopping up rice and paddy in the

district either from the producer or from the miller In that, I am giving the perfect assurance అసలు కలెక్టర్సుకి చెప్పేసినాము, మేము పైనుంచి యింటర్ఫియరు కాముఅని యేదో కాంగ్రెసు పార్టీ యెం యల్ యేలు, పెద్ద భూస్వాములు వచ్చిచెబుతూంటే రెవిన్యూ మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే యింటర్ఫియరు అవుతారనుకోకండి నెవ్వర్ అదీ కాకుండా కరప్షను విషయంలో సహకారం కోరుతున్నాము.

శ్రీ బి నరసింహారెడ్డి — ప్రొక్యూరు చేస్తున్నప్పుడు యింటర్ఫియరు అవుతారని కాదు ప్రొక్యూర్మెంటు చేయడానికి ఖచ్చితమైన యినస్ట్రక్షన్సు ఉన్నాయా?

శ్రీ వి బి. రాజు·— ఆ విమర్శ వచ్చింది ఇనస్ట్రక్షన్సు ప్రొక్యూరు చేయమని యిచ్చినామని చెప్పినాను సర్క్యులర్సున్నాయి. అసలు యీవెన్ యిన్ శ్రీకాకుళం మన మిత్రులు మనవిచేశారు, శ్రీకాకుళంలో తీసుకొంటున్నారు అని The instruction to the Collector is 'wherever rice or paddy is available in surplus, take it and let it not be hoarded'

శ్రీ బి నరసింహారెడ్డి·—ప్రొక్యూరుమెంటులో సహకారం యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము

శ్రీ వి. బి. రాజు.—మంచిది వారి సహకారానికి నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. ఆ విషయంలో పొరపాటు లేదని అనుకుంటాను. కాని మానవ పీపులు స్మాలు ఆఫీసర్సు Small officers are apt to commit mistakes అదే చెక్కుపోస్టులవద్ద జరుగుతున్నది. అదే ప్రొక్యూరుమెంటు లెవెలులో జరుగుతున్నది కొంతమంది గౌరవసభ్యులు శలవిచ్చారు. యేదో ప్రొడ్యూసరు దగ్గరకు పోతారు, డబ్బు యిస్తే వదలిపెడతారు, ప్రొక్యూరు చేయడం లేదని విమర్శ వచ్చిందనుకోండి They are all small people దీనికి పెద్ద ఆఫీసర్లను పెడతామా? కష్టం, కాని యీ excuses చెప్పి మానుకోవడం లేము. ప్రోగ్రాము తయారవుతున్నది. ఊరికే యేదో కాగితాలమీద పెట్టడం కాదు. కొంత mopping up అవుతుంది. నిన్నకూడ మనవిచేశాను క్రిందటి సంవత్సరము మన దగ్గర buffer stocks ను వుంచుకొన్నాము. బయటకు export తగ్గించాము. ఈ సంవత్సరము కొద్దిగా export pressure వచ్చినది. దానివల్ల buffer stocks తగ్గినవి. తగ్గడము వల్ల కొంత difficulty వచ్చినది. అందులో ఈ నెలలో బయటనుంచి మనకువచ్చే గోధుమలు మైలో కోటాతగ్గినది. Sugar quota దేశము అంతా తగ్గిపోయినది. మన దగ్గరేకాదు చాలమంది విమర్శిస్తారు హైదరాబాదుసిటీని. Let those friends go to other cities like Calcutta, Madras and Bangalore and find out at what level Hyderabad is and what difficulties they are experiencing.

శ్రీ బి హెచ్. నరసింహారెడ్డి ·— అధ్యక్షా, Sugar supply కి రేషనింగ్ అనేదిలేదు కదా?

Sri V B Raju — There is rationing of Sugar in city City, rural area urban area అని చెప్పి I do not want to bring the ideological controversy రేషను ఉద్దేశ్యము చెప్పాను ఇక్కడ ఎక్కువ consumption

వుండకూడదు. బయటనుంచి బియ్యము తీసుకురాకూడదు ఇక్కడ ఎక్కువ డబ్బు వుంది. కొనేశక్తి వుంది. జిల్లాలకుపోయి తీసుకునిపస్తారు అది అంతా ఆపాలి. జిల్లాలనుంచి ధాన్యమును ఇక్కడకు రానివ్వకుండా వుండాలి ఇక్కడ గారంటీడ్‌గా minimum quantity ఇవ్వడమే గాకుండా దానిలో negative approach కూడ వుంది. Negative approach ఏమి అంటే పట్టణాలలో ఎక్కువడబ్బు వుంది కనుక ధాన్యమును కొని తెచ్చి rural areas ను నాశనము చేస్తారు బయటనుంచి రావడానికి కట్టుదిట్టము చేశాము. Rural areas లో procurement చేసి 14,700 టన్నులు బియ్యమును గత 6 నెలలుగా ప్రతినెల ఇస్తున్నాము. ఇదివరకు scarcity యొక్క apprehension కనుక లేకపోతే నేను అనుకొంటాను ఈ consumer hoarding వుండదు. Mills దగ్గరకు paddy రావడము తగ్గినది. అక్కడ్ల బయటకు రావడములేదు. Underground కు పోయినది. Second crop rice export కు పనికి వస్తుందని, ఎక్కువ consume చేయరు అని రు. 4 లు ధర ఎక్కువచేశాము నా అంచనావుంది. కోఆపరేటివ్స్ సహకారము తీసుకొంటున్నాము. కోఆపరేటివ్సని procure చేయాలని అన్నాము. Paddy ని procure చేయాలని అన్నాము. Rice కోసము ఆగవద్దని చెప్పాము. ప్రతి జిల్లాకు advisory committies పెట్టాలని నిన్న చెప్పారు. ప్రతి జిల్లాలోకూడ వచ్చినదానితో వున్న అవసరాలను సరిపెట్టుకొనేందుకు-రానప్పుడు నేనేమి ప్రభుత్వ బొక్కసములో నుంచి డబ్బు తీసినట్లుగా బ్యాంకునుంచి తీసిఇచ్చేది కాదు. ఉన్నదానిని సరిపెట్టుకోకతప్పదు. ఈ విషయములన్నీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని రేషనులో పొరపాట్లు తీసివేస్తూ informal rationing గాని, non-statutory rationing గాని, ఏదైనకాని చిన్న టౌన్సుకు కూడ దీనిని extend చేయవలసిన అవసరము వుంటుంది. ఇదికూడ ఒక పాలసీ విధానము. దీనిమీద చర్చచేయవలసిన అవసరం వుంటుంది. Production and retail distribution. అటు production on the farm and its retail distribution, (2) private enterprises కి ఇస్తున్నాము. We don't actually go into production We do not take up retail distribution; we give to private enterprise and also co-operatives. Then, as regards the wholesale, viz procurement, transport, storage and wholesale distribution, this will be by the State. Wholesale trade ఏదయితే వున్నదో (i. e ) procurement. Transport, Storage, Wholesale distribution within the State. Gradual గా ఆ level కు వస్తున్నాము. ఇంతవరకు ఈ విధానములోకి పోలేదు. Appropriation or delimitation of the various roles or various sectors. కనుక wholesale trade లో ముఖ్యముగా food లో అందులో food grains లో procurement గాని, Transport గాని Storage గాని, wholesale distribution గాని ఇదంతా it will be with the State completely. Food అనగానే బియ్యము, జొన్నలేకాదు. There is a processing industry. There is baby food. There is edible oil. This has got to be developed ఈ processing industry కూడ we would see that the co-operative and the private enterprise manage it Various sectors కి అప్పచెప్పి అందరిశక్తిని సమీకరణచేసి ఇది non-political గా non-party గా

non-ideological basis మీద ఈ food problem ని solve చేయాలనేపథకమును వేస్తున్నాము Food Corporation ను విచారిస్తున్నాము

శ్రీ సి. వి. కె రావు -- అధ్యక్షా, 2 గంటలు దాటిపోయినది

శ్రీ వి. బి రాజు — చెప్పకపోతే చెప్పలేదని అంటారు ఈ అర్ధగంట డిబేటును నేను కోరలేదు. This is a contradiction in approach Let us be serious about it, if we are serious, let us talk about it seriously, otherwise not. It is not a party affair, I can assure you that this is a Nation's affair, a people's affair; food production and prices are going to determine our future Let us be serious about it I am not taking it lightly and I request other Members not to take it lightly

( Mr C. V K Rao was on his legs )

I do not like to be disturbed. Food Corporation వారిని అడిగాము. మాకు ఇవన్నీ చేసిపెట్టగలరా లేదా. Essential commodities రాష్ట్రము మొత్తము మీద harvest time లో, మధ్య middle man లేకుండా manufacturing points లో కొనుగోలు urban areas లో ఏర్పాటు చేయగలరా చేస్తామంటే చెప్పండి. చేయకపోతే we will have a subsidiary organisation in the State. let us participate; ఈ రకముగా ఆలోచిస్తున్నాము. State ఒక్కటే అన్నట్లయితే 25, 30 కోట్లు కేపిటల్ కావాలి. ఈ డబ్బుకావాలి అంటే రిజర్వు బ్యాంకు ఒప్పుకోవాలి. అదంతా consolidated fund లోకి రావాలి ఈ ఇబ్బందులన్నీ వున్నవి Capital is necessary Personnel is necessary. ఈ ఉద్యోగులు పనికిరారు, ఆ పని నేను చేయలేను. వారు చేయలేరు తెలిసినవారు ఆ పనిచేయాలి. ఆర్గనైజేషన్ కావాలి 75 లక్షలమంది urban areas లో వుంటారు వారందరికి ఈ 10, 12 రకాల వస్తువులు ఇవ్వాలి అంటే 100 కోట్లు turn over అయ్యేటట్లుగా వుంది. అంత turn over అన్నట్లయితే 25, 30 కోట్లు capital కావాలి కేవలము procurement మీదనే పోతేకాదు మనము producer కి సహాయకారిగా వుండాలి. అదే organisation producer యొక్క needs ని fulfil చేయాలి. అదే fertilizers ని store చేయాలి. అదే pesticides ని store చేయాలి Seeds ని కూడ అదే ఇవ్వాలి. ఈ integrated activity ఒక roof క్రిందికి రావాలి. ఇది కలలోని భ్రమకాదు నేను గోవిందరావుగారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. This is a thing that needs to be done whichever type of Govt. it is దానికి మన దగ్గర శక్తి రావాలి కొత్త విధానమును అనుసరించడం కోసము గౌరవసభ్యుల సహాయాన్ని అపేక్షిస్తున్నాను. మనము ప్రతివారికి assurance ఇద్దాము. We shall give the minimum requirement ఇవ్వము అనే question కానేకాదు ఏదైన కాని భిక్షమైతో, ఏదోచేసి ఇద్దాము అనే విశ్వాసము యిచ్చిన తరువాత—then there will be tremendous co-operation

The House then adjourned for lunch till Four of the clock.

The House re-assembled after lunch at Four of the clock.

( Dr. T. S. Murthy in the Chair )

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) 1967-68.

### VOTING OF DEMANDS FOR GRANTS.

### DEMAND No XXV COMMUNITY DEVELOPMENT PROJECTS, NATURAL EXTENSION SERVICE AND LOCAL DEVELOPMENT WORKS-Rs. 4,68,78,000

### DEMAND No XI-MUNICIPAL ADMINISTRATION Rs 54,17,000

శ్రీ ఎ. ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షా, ప్లానింగ్‌లో ఈ బ్లాకులు ముఖ్యభాగమని, పంచాయితిసమితుల పీరికలో గ్రామావసరాలనుగూర్చి చెప్పారు. దానిలో సెప్టిక్ లెట్రిన్స్, రీడింగురూమ్, రోడ్, స్కూలు, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస గురించి చెప్పారు. ఇవి ఏవీచేయకపోయినా, వీటికిముందుగా ప్రజావసరాలైన తిండికి, గుడ్డకు ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మూడు ప్రణాళికలు పూర్తిచేసి షుమారు 19 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినాకూడా గ్రామాల్లో కరువుకాటకాలు అట్లాగేవున్నాయి. ఇక కేంద్రప్రభుత్వంకూడా 23 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాలని నిర్ణయించుకొన్నది. ఇన్నికోట్లు ఖర్చుపెట్టామని చెప్పటమేతప్ప సంతృప్తిలేదని మనవిచేస్తున్నాను ఈ డబ్బుఅంతా మైనర్ ఇర్రిగేషన్‌మీద ఖర్చుపెడితే మూడుఎకరాలకు ఒక బావివంతున త్రవ్వించి ఆహారోత్పత్తిని అధిగమింపచేస్తే సశ్యశ్యామలంగా వుండేది. కాని అదేమీచేయలేదు. ముందుగా దేశం సశ్యశ్యామలం చేసినతరువాత సెప్టిక్ లెట్రిన్స్, రీడింగ్‌రూమ్స్ పెట్టుకోవచ్చు. అధికారవికేంద్రీకరణ అంటూ మీఅధికారాన్ని పదిలం చేసుకొన్నారు. చేనుకు ఎరువు కావాలంటే మీ పర్మిషన్ కావాలి. తిండితినాలంటే మీపర్మిషన్ కావాలి. రేపు త్రాగేనీటికికూడా మీపర్మిషన్ అవసరమయ్యేట్లు వుంది. పంచాయితిసమితులవల్ల టీచర్స్‌లో భార్యాభర్తలను విడదీయటంతప్ప సాధించింది ఏమీలేదు. Teachers transfers విషయంలో దేశంలో చాలా అలజడి కల్గింది. దానికి నేనోసూచన చేస్తున్నాను R.D.O చైర్‌మన్‌తో ఒక ఎడ్‌హాక్ కమిటీవేసి లోకల్ M.L.A. ను, డెప్యూటి ఇన్సుపెక్టర్ ఆఫ్ స్కూల్స్‌ను, పంచాయితి ప్రెసిడెంటును, B.D.O. ను మెంబర్స్‌గాచేసి సంవత్సరానికి ఒకసారి ఏ మేనెలలోనో కూర్చుని ఈ transfers విషయం చర్చించుకొని ఒక్కసారిచేస్తే బాగుంటుంది. ఈ ప్రగతిని చాలా states లో అమలులోనికి తీసుకువచ్చినట్లు papers లో చూశాము. ఆ విధంగా R.D.O. Chairman గా ఒక ఎడ్‌హాక్ కమిటి మనరాష్ట్రంలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. బ్రతకలేక బడిపంతులు బ్రతుకును కాపాడటానికి వారి transfers విషయంలో M.L.A. లకు జోక్యంలేకుండా చేశారు. వారిని transfer చేయమని చెప్పినా చేయడంలేదు. గ్రామాలలో ప్రతిచోటా teachers బదిలీలవిషయంలో ఎంతో అలజడి బయలుదేరింది. అందువల్ల గ్రామాలలో కక్షలుపెరిగి ఈ సమితులు ప్రజల పాలిటి సమాధులుగా తయారవుతున్నాయి. 321 బ్లాకులున్నట్లు ఇద్దరే స్త్రీలు బి డి వోలుగా వున్నట్లు మంత్రిగారు చెప్పారు. స్త్రీలసంఖ్య పెంచితే బాగుంటుంది. ఎక్స్‌టెన్‌షను ఆఫీసర్లను మేనేజర్లుగా వేసి వారుకూడ B.D.O. లు అయ్యేఅవకాశం

కలిగించారు BDO లు టెక్నికల్ పీపుల్ అయిన వెటర్నరి అసిస్టెంట్ సర్జన్స్‌పై అజ్మాయిషిచేయటం పొరబాటుగా కన్పిస్తున్నది కనుక వాటినన్నిటిని సక్రమంగా సరిచేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతులపాడు).—అధ్యక్షా, పంచాయితీరాజ్ డిమాండుమీద 1, 2 విషయాలు చెప్పాలనుకొంటున్నాను ఈ పంచాయితిరాజ్‌కు ఎలాట్ చేసిన డబ్బులో 15% వీకర్ సెక్షను ఆఫ్ ది సొసైటికి ఖర్చుపెట్టవలసిఉంది. కాని ఏపంచాయితికాని ఏజిల్లాపరిషత్తువాడుకాని ఒక్క పర్సంట్‌కూడా ఖర్చుపెట్టటం లేదు గ్రామాలలో రోడ్డువేస్తున్నారు. స్కూల్సు వుంటున్నాయి కాని ఒక్కసారి హరిజనవాడలు పోయిచూస్తే అక్కడ వారికేమిసౌకర్యాలు కలుగచేస్తున్నారో తెలుస్తుంది హరిజనవాడలలో రోడ్లువుండవు, లైట్లువుండవు. మాజిల్లాపరిషత్తులో అనేకసార్లు అడిగితే సమితులనుండి రిపోర్టురాలేదు అంటున్నారు గ్రామరాజ్యం రామరాజ్యం అని ఒకప్పుడు మనం ప్రతిచోటా చెప్పాము. కాని గ్రామరాజ్యంలో కొందరి అభివృద్ధి చూడకుండా తారతమ్యం చూపటం మంచిదికాదు. అలాటి తారతమ్యం లేకుండా అన్నిప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా గ్రామాలకు పోవటానికి మంచిత్రోవలు వుండాలి. రోడ్లువేయటానికి tenders పిలువకుండా సమితి మెంబర్స్‌కో, పంచాయితి మెంబర్స్‌కో డబ్బుయిచ్చి రోడ్లు వేయించమంటున్నారు. అయినా ప్రజలు నాలుగోవంతు డబ్బు ఇవ్వాలని అంటున్నారు బీదప్రజలు డబ్బు ఇచ్చేస్థితిలో వుండరు ప్రభుత్వం ఇచ్చేడబ్బుతో ఒకరికీ ఇవ్వకుండా tenders పిలచి ఆపనులు చేయించాలి. మొన్న ఎన్నికల సమయంలో కొన్నిగ్రామాలకు వెళ్ళి చూశాము జీప్స్‌కూడా పోలేని గ్రామాలు వున్నాయి. గ్రామాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి చాటుతుంది కనుక గ్రామాల్లో అన్నిసౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను పంచాయితిసమితుల్లో జిల్లాపరిషత్తుల్లో చాలా వేస్ట్ జరుగుతున్నది సమితులసంఖ్య తగ్గిస్తేకాని కొంతఖర్చు తగ్గదని అనుకొంటున్నాను. ఒకప్రక్క డబ్బులేదని చెబుతూ మరోప్రక్క ఎక్స్‌టెన్‌షను ఆఫీసర్స్‌కుకాని, విలేజ్‌లేవెల్ వర్కర్స్‌కుకాని ట్రయినింగుఇస్తూ వృధాగా డబ్బు ఖర్చుచేస్తున్నాము. ఇప్పటికైనా సమితుల్లో జరిగే వేస్టును అరికట్టి గ్రామాభివృద్ధికి ఉపయోగించాలని కోరుతున్నాను.

ఇక housing విషయంవుంది. Rural housing కాని, urban housing విషయంకాని చూస్తే చాలాఅధ్వాన్నంగా ఉంది పంచాయితీసమితులు వచ్చినతరువాత కూడ హరిజనులకు ఇచ్చే ఇండ్ల స్థలాల విషయంలో న్యాయం జరగటంలేదు. హరిజనులు ఇండ్లస్థలాలకు అప్లికేషనులు పెట్టుకొంటే ప్రెసిడెంటు దగ్గరకు ఇన్‌ఫ్లుయన్సు తీసుకువెడితేగాని దక్కటంలేదు కనుక దీనిని తిరిగి జిల్లాకలెక్టరు గారికి అప్పగించాలని తీర్మానించినందుకు చాలాసంతోషం Housing విషయంలో హరిజనులకు న్యాయంచేకూర్చటానికి కలెక్టరుకు దానిని అప్పగించినందుకు నాధన్యవాదాలు. Urban housing విషయంచూస్తే హైదరాబాదులో Housing Board వుంది. లక్షలకొలది డబ్బు ఖర్చుపెట్టి ఇండ్లుకడుతూనే వున్నారుకాని అవి బీదవారికి ఇచ్చినట్లు మాత్రం లేదు.

ఇండ్లు వున్నవారికే, బాగా డబ్బు వున్నవారికే దొరుకుతున్నాయి కాని low income, middle income group వారికి దొరకటం లేదు. కనీసం Co-operative Societies ద్వారా అయినా తక్కువ ఉద్యోగులకు ఇండ్ల సౌకర్యం కలుగచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :— అధ్యక్షా, పంచాయితి రాజ్ శాఖకు సంబంధించిన ఈ డిమాండును ఆమోదిస్తూ ఆ శాఖకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. రాష్ట్రం నుండి మారుమూల గ్రామంపైకు ప్రజల బాధ్యతను ప్రభుత్వం గుర్తించి వారికి సహాయం చేయగల్గింది ఒక్క పంచాయితీ రాజ్ వ్యవస్థేనని మీ ద్వారా మనవిచేస్తున్నాను. పంచాయితీలను, సమితులను, పరిషత్తులను ప్రారంభించినప్పుడు తగినంత నిధులతోనే ప్రజల ముందుకు వెళ్ళాము. గ్రామంలోని పనులకు సంబంధించి ఆ గ్రామం వారికే స్వయం నిర్ణయాధికారం ఇచ్చి ప్రాథమిక అవసరాలు సమితులకిచ్చి-60 వేల జనాభాకు సంబంధించి, జిల్లాను ఒక యూనిట్‌గా 10 నుండి 30 లక్షల జనాభా సమస్యలను వారి నిర్ణయానికి వదిలేసిన కీర్తి మన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మనవిచేస్తున్నాను. నేను ముఖ్యంగా ఒకటి మాటకు చెప్పదలచుకొన్నాను. మనం ప్రప్రథమంగా పంచాయితీ రాజ్యాన్ని చేత పట్టి voters దగ్గరకు పోయి, మీ ప్రభుత్వాన్ని, మీ నిర్ణయాలకు కలిసి కట్టుగా చేసుకుని, మీయొక్క అవసరాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుకుంటూ సక్రమంగా నిర్వర్తించుకోవాలనే ఉద్దేశంతో ఈ పంచాయితీ రాజ్‌ను యేర్పాటు చేసుకున్నాం. ప్రథమ దశలో కొన్ని, కొన్ని చిక్కులకు కూడా లోనైనాను. నాకు కొన్నాళ్ళు సమితి president గా వుండే భాగ్యం కలిగింది. అప్పుడు పంచాయితీ సమితులకు ధనం విరివిగా రావడం జరిగింది. వచ్చిన తరువాత ఆ పంచాయితీ పనులు, సమితుల పనులు, పరిషత్తుల పనులు ప్రారంభించి, 4వ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఆదుగు పెట్టే వరకు, ఆ పనులు అసంపూర్తిగా వదలిపెట్టవలసి వచ్చిందనే బాధ కూడా కలుగుతున్నది. ఖమ్మంలో జిల్లా పరిషత్తు యేర్పడిన తరువాత తెలంగాణా funds తో అయితేనేమి, వెనుకటి జిల్లా బోర్డు పనులతో అయితేనేమి, యింకా యితరత్రా ప్లాను, నాన్‌ప్లాను డబ్బుతో అయితేనేమి ఎంతనిధి జిల్లాకు వచ్చిందో అందులో ఒక్క కానీకూడా దుర్వినియోగం కాకుండా అక్కడ పనులు చేసుకోగలిగాము అప్పుడు మా జిల్లాకు ఒక high school వుండేది. College కూడా లేదు. అటువంటిది యిప్పుడు 130 high schools తెచ్చుకోగలిగాం. మా ఖమ్మం జిల్లా యిదివరకు వరంగల్, ఖమ్మం కలిసి వుండేవి. 1954వ సంవత్సరంలో వరంగల్ నుంచి చీలిన తరువాత చిన్న జిల్లాగా యేర్పడింది వరంగల్ పెద్దపట్టణం కావడంవల్ల ఎక్కువగా వరంగల్ అభివృద్ధి చెందింది. వేరే చిన్న జిల్లాగా యేర్పడిన తరువాత ఈపంచాయితీ రాజ్ వచ్చిన తరువాత మొదట్లో వచ్చిన నిధులను సద్వినియోగం పరచుకోగలిగాం. ఇప్పుడు Education Department లో వున్న ద్వంద పరిపాలన చాలా బాధకరంగా వున్నది. మొదట్లో Deputy Inspector, (Education) ఒకడు వుండే వారు. కాని యిప్పుడు administration కోసం ఒక Deputy Inspector అని, సమితికి పోయి మాట్లాడానికి యింకో

Inspector ని పెట్టారు. ఇది పెట్టినతరువాత సమితుల president కు, సమితిలో వున్న పంచాయితీ president కు ఒక బాధ కలిగింది మేము general body సమావేశాలు, staff meeting లు పెట్టుకున్నప్పుడు ఎవరు సరియైన సమాధానం చెప్ప లేకపోతున్నారు. Deputy Inspector కు సంబంధం లేదు వస్తేవస్తాడు లేక పోతే లేదు ఆ సమయంలో పిలిస్తే town లో వుంటే. లేకపోతే meeting కు రాడు. వున్న Inspector జీతాలు యివ్వడంలో, శెలవులు మంజూరు చేయడం విషయముల్లోనే మునిగేవుంటారు అది బాధాకరం అయిన విషయం, అందుచేత దానిని తొలగిస్తే మంచిదని మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను ఈ సంవత్సరం Supreme Court ruling ప్రకారంగా శిస్తులు వసూలు చేయలేదు. ఈ land cess యేదైతే వున్నదో ఒక్క registration మీద వచ్చే 5 percent మాత్రమే land cess పంచాయితీలకు పోతుంది గాని, అది యిప్పుడు శిస్తు వసూలు చేయకపోతే పంచా యితీలకు ఆ land cess ను యివ్వడానికి అవకాశం లేదు. అందువల్ల తెలంగాణా సమితిల్లో యిప్పుడు వున్న బిల్సు అన్నీ ఆగిపోయి వున్నాయి. బిల్సుతోపాటు అసంపూర్తిగా వున్న పనులు కూడా ఆగిపోయినాయి. తెలంగాణా regional funds నుంచి, 16 కోట్ల పైచిలుకుతో తెలంగాణా ప్రాంతంలో ఏ works క్రింద ఖర్చు పెట్టామో అవి అన్నీ కూడా అసంపూర్తిగా నిలిచిపోయినాయి. ఒక వర్షాకాలం గడచిపోయింది, రెండవ వర్షాకాలం వచ్చినా ఆ పనులు పూర్తి కాలేదు. Funds release కాకపోతే ఈ అసంపూర్తిగా వున్న roads పనులు ఏమి అయిపోతాయో అనే బాధ కూడా వుంది ఈ తెలంగాణాలోను మధిర నియోకవర్గం చివర, మాకు మారుమూలన వున్న ప్రాంతం. నవాబుగారు మమ్మల్నిచివర వదలివేశారు. పంచాయితీ రాజ్ యేర్పడిన తరువాత అన్ని ఊళ్ళకు roads వేస్తున్నారు గాని, ఆ roads కు bridges ఎక్కడా లేవు వాగులకు వంతెనలు లేవు రైతు ధాన్యం తీసుకుని పోయి అమ్ముకోవాలంటే వీలు లేకుండా వుంది మా ప్రక్కన వున్న కృష్ణా జిల్లాలో రైతు బస్తా ధాన్యం రు. 10 లకు అమ్ముకుంటూ వుంటే తెలంగాణాలో మధిర తాలూకాలో రు 30 ల నుంచి ఎక్కువ ఎప్పుడు అమ్ముకున్న పాపాన పోలేదు ఈ విషయంలో మంత్రిగారిని నేను ఒక మనవిచేస్తున్నాను. యేదైతే spill over works తెలంగాణా నిధులతో చేయబడ్డాయో, ఏ పనులైతే plan, non-plan ధనంతో చేయబడ్డాయో, యేవైతే అసంపూర్తిగా వున్నాయో, ఆ అసం పూర్తిగా వున్న బిల్లులను ఈ సంవత్సరం పూర్తిగా యిచ్చినా చాలును. కొత్త పనులకు లేకపోతేమానె. ఈ roads నిలుస్తాయని నమ్మకం లేదు. అందుచేత తెలంగాణాలో pending లో వున్న bills కు, అసంపూర్తిగా వున్న పనులకు పర్మిటులు వాటికి ధనం కేటాయించాలని పంచాయితీ రాజ్ మంత్రిగారిని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి. వి రమణయ్య (అల్లవరం) .—గౌరవ అధ్యక్షా : ఆంధ్ర దేశానికి సంబంధించినటువంటి స్థానిక స్వపరిపాలన, పంచాయితీ రాజ్, మునిసిపాలిటీల demands మీద చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. అధికార వికేంద్రీకరణ జరగాలని, ప్రజలకే అధికారాన్ని

యిచ్చి వారి బాధ్యతలను గుర్తింపుచేసుకుని, వాళ్ళకు కావలసిన సౌభాగ్యాన్ని గ్రామ సీమల్లో తీసుకురావలనేటటువంటి ప్రధాన వుద్దేశంతో ఈ పంచాయితీ రాజ్‌ను యేర్పాటు చేసుకున్నాం. దానికోసం ప్రతి సంవత్సరం కొన్ని వందల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరుగుతున్నది. అయితే ఏ ప్రధాన ఉద్దేశంతో decentralisation యేర్పాటు చేసారో దానికి విరుద్ధంగా Centralisation of Power in the vested interests అనే పద్ధతిగా తయారైనందుకు చాల విచారించ వలసిన విషయం. అధికారాన్ని కేంద్రీ కృతం చేసుకుని కొంత వ్యక్తులు మాత్రం తమయొక్క స్వార్థానికి, స్వప్రయోజనానికి ఉపయోగించుకోవడం అనే పద్ధతి జరగడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. Original లో plan లో అనుసరించ వలసినటువంటి విధానానికి భిన్నంగా ఈనాడు జరుగుతున్నది. అందుచేత దీనికోసం కేంద్రంలో అనేక రకాలైన Committees ను, Commissions ను వేసారు. Monopoly Committee చెప్పినదేమంటే—మనం ఎన్నివేల కోట్లు రూపాయలు ఖర్చు పెట్టినా, అది ఏ కొద్ది మంది గుత్తపెట్టుబడిదారుల చేతుల్లోనో, పెద్ద భూస్వాముల చేతుల్లోనో ఈ గుత్తాధికారం అంతా కేంద్రీ కృతం అవుతున్నది. అందుచేత మొత్తం సంపద అంతా కూడా కొద్దిమంది కుటుంబాల చేతుల్లో హస్తగతం అవుతున్నది అన్న విషయాన్ని అనేకసార్లు, పదే పదే చెప్పడం జరిగింది. అందు చేత ఈ పరిపాలనా విధానం గ్రామస్థాయిలోకి పోవడం, సామన్య ప్రజలకు పోవడం, plan లో ఉద్దేశించిన లక్ష్యాలు నెరవేరాలంటే యింకా కట్టుదిట్టమైన పద్ధతిలో కృషి జరగవలసివుందని మనవిచేస్తున్నాను. శ్రీ కేశవరావుగారు చెప్పినట్లుగా విమ్న జాతులకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, బలహీనమైన వర్గాలకు న్యాయం చేస్తున్నామని చెబుతున్న దానికి విరుద్ధంగా చేయడం జరుగుతున్నది. పంచాయితీ సమితిల్లో గాని, assignment of land లో గాని, acquisition of land విషయంలో గాని యింతవరకు కూడా అవలంభిస్తున్న స్తబ్దత ఎందువల్ల కలుగుతోంది ? Compulsory Land Acquisition Act క్రింద 100, 200 ఎకరాలు వున్న పెద్ద వారినుంచి, మార్కెటు ధర యిచ్చి, ఏ 5, 6 ఎకరాలో ప్రభుత్వం తీసుకుని, మార్కెటు ధర యిస్తున్నప్పటికినీ ఎన్నో అవంతరాలు కలుగజేయడం, అందుచేత ఈ proposals అన్నీ కూడా దాదాపు 25 సంవత్సరాలు pending లో వుండడం జరుగుతున్నది. అందుచేత దానిని కూడా ఆలోచించి ఇది ఒక national necessity అనే భావంతో stern action తీసుకుంటేనే తప్ప దీనికి మరొకమార్గం లేదని మనవి చేస్తున్నాను. అదే రకంగా housing విషయంలో, municipal administration కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి Hyderabad లో యేర్పాటు చేస్తున్న houses లో కొంత percent ఈ అసహాయులుగా వున్న, ఎక్కడెక్కడి నుంచో వచ్చిన విమ్న జాతుల ఉద్యోగస్థులకు reservation చేయడం ధర్మం అని మనవిచేస్తున్నాను. Constitution యిచ్చిన guarantee, safe guards క్రింద ఈ scheduled castes కు $12\frac{1}{2}$ percent గాని, లేక 14 percent గాని, లేక 15 percent గాని reservation ఇస్తున్నప్పుడు పంచాయితీ రాజ్ లో ఎక్కడా ఈ సమితుల్లోగాని, జిల్లాపరిషత్తులోగాని ఈ Reservation అమలు

జరపడం లేదు. అందుచేత ప్రభుత్వం ఒక విధమైన పద్ధతి తీసుకుని ఈ Reservation పద్ధతిని పంచాయతీరాజ్‌లో అవలంభించడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను Municipal Administration గురించి తీసుకున్నప్పుడు అమలాపురంలో L. I C వారు 10 లక్షల రూపాయలు తీసుకున్నారు గాని protected water supply చేసే అవకాశం మాత్రం కల్పించ లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని, కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ Muncipal services లో Scavengers అనే ఒక వర్గం వున్నది వారికోసం ప్రభుత్వం యిదమిద్ధంగా ఒక కార్యక్రమాన్ని చేపట్టాలి. ఎందుచేతనంటే మనం చేసే సేవ ఒక ఎత్తు, ఈ Scavengers చేసే సేవ ఒక ఎత్తు కాబట్టి వారి విషయంలో ప్రత్యేకమైన కృషి చేయాలి. అవసరమైతే ఈ might soil carry చేసే పద్ధతిని చట్టబద్ధంగా నిషేధం చేసి, వారికి plastic gloves గాని, carry చేయడానికి Machine tools గాని యేర్పాటు చేయాలి. వాళ్ళ service ను కూడా regularise చేయాలి. వారికి కావాలసినటువంటి social economic conditions కు safe guards యివ్వడం, వారి పిల్లలను అదే వృత్తిలో పెట్టకుండా చట్టబద్ధం చేసి, రాజ్యాంగరీత్యా ఈ minorities కు, 14 సంవత్సరాలలోపు వారిని, ఈ వృత్తిలో ఉపయోగించ కూడదు అనే పద్ధతిని గుర్తించి, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలను కల్పించి, సాంఘిక న్యాయాన్ని, భద్రతను కల్పించే విధంగా కృషి చేయవలసి వుంటుందని అది చాలా అవసరమని మనవి చేస్తున్నాను. గురుతరమైన కార్యభారంలో బలహీన వర్గాలకు సేవ చేయడానికిగల అవకాశాలకు స్థానిక స్వపరిపాలనలో యిచ్చినప్పుడే వారికి ఈ ప్రజా విశ్వాసం, ప్రజా పరిపాలనమీద విశ్వాసం, వారుకూడా యిందులో భాగస్వాములే అనేసంతృప్తి కలిగినప్పుడే దేశంయొక్క అభివృద్ధికి హితోధికంగా కృషి చేయగలరని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె సోమేశ్వరరావు (నిడుమోలు) —అధ్యక్షా, పరిపాలనా వికేంద్రీకరణ పంచాయతీరాజ్యం వచ్చినతరువాత, రాకముందు చూచినట్లయితే వెనుకబడిన కులాలైన హరిజన, గిరిజన కులాలవారికి మాత్రం ఈ పంచాయతీరాజ్ ఏ మాత్రం ఉపయోగ పడడంలేదు. 15 percent ఖర్చు పెట్టవచ్చును అని వున్న సమితుల్లో జిల్లా పరిషత్తుల్లో వున్న హరిజనవాడలకు Road, radio యేర్పాటు చేయడం లేదు. contribution కట్టాలి అంటున్నారు వారికి రేడియో కొనుక్కునే స్తోమత వుంటే పంచాయతీ board ను అడగరు. సమతివారు కూడా 1/4 contribution కడితే మీ గ్రామంలో పనిచేయడానికి వీలవుతుందని చెబుతున్నారు ఈ హరిజన, గిరిజన ప్రాంతాల్లో చేసే పనులకు ఈ పద్ధతిని రద్దు చేయమని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ పంచాయతీ సమితుల్లో, జిల్లా పరిషత్తుల్లో ప్రజల contribution మీద పనిచేసే పద్ధతి చాలా అవినీతికి దారితీస్తున్నదని మనవి చేస్తున్నాను. ఒక గ్రామంలో ఒక Road వేయాలనుకున్నప్పుడు estimate ను బట్టి 1/4 లేక 1/3 contribution కడితే sanction చేస్తామని చెప్పినప్పుడు, ఆ గ్రామంలోవుండే పెద్దలకు ఐక్యతలేకనో, పంచాయతీ అధ్యక్షులమీద అభిప్రాయభేదాలు వుండో వాళ్ళు ముందుకు రాలేకపోయినప్పుడు, Contractor ద్వారా ఆ contributionను

ఆయన పనిచేసిన Bill లో నినహాయించడం జరుగుతున్నది. అందుచేత ఈ contribution పద్ధతిని రద్దు చేస్తే అవినీతి జరిగదని నేను అనుకుంటున్నాను. అంతేకాకుండా ఈ పంచాయతీరాజ్‌లో పనిలేని ఉద్యోగస్థులు చాలామంది ఉన్నారు. Progressive Assistant కు ఏమాత్రం పనిలేదు. ఆయనకు రూ. 250 పైన జీతం వుంటుంది. ఆయనచేసే పని నామమాత్రం. ఆయా శాఖలవారు ఏమి చేస్తారో, ఏమి development చేసారో అని వారి activity గురించి లెక్కలను సేకరించి Information Department కు అందజేయడం. ఆ లెక్కలను B. D. O. గాని Manager గాని సేకరించి పంపవచ్చు. ఆయన ఉద్యోగం అనవసరం అని నేను భావిస్తున్నాను. ఈ M. A. లు B. A. లు గ్రామాల్లో వారు చేసే పని వుండదు. V. L. W. పనికూడా నామ మాత్రమే. Agriculture field man కు V. L. W. కు తేడా ఏమీ లేదు. అందుచేత ఈ post రద్దు చేయమని చెప్పి, ఈ హరిజన, గిరిజన వాడల్లో ఈ contribution పద్ధతి రద్దు చేయమని చెప్పి నేను మనవి చేస్తున్నాను. గ్రామాల్లో రేడియోలను పంచాయతీ board వారు పెట్టేట్టు చేయాలని నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ education లో supervising and management, దానికి యిచ్చే డబ్బు విద్యాశాఖవారైతే, transfers పెత్తనం సమితుల అధ్యక్షులకు, జిల్లాపరిషత్తు Chairman కు యిచ్చారు. వారికి అనుకూలంగా వుంటేను, నమస్కారాలు పెడితేను వుండనిస్తారు లేకపోతే భార్యా భర్తలను యిరువురిని middle of the year లో, children education విషయంలో యిబ్బందికలుగుతున్నప్పటికీ transfer చేసిన సంఘటనలు చాలా వున్నాయి. యిటువంటి సంఘటనలు చాలా వున్నాయి. కనుక ఈ transfer జిల్లా విద్యాశాఖాధికారికి వదలిపెట్టమని నేను మనవి చేస్తున్నాను. లేకపోయినట్లయితే వారు party ని develop చేసుకొనడానికో, commercial తత్వంతోనో, అభిప్రాయభేదాలతోనో ఉపాధ్యాయులను transfer చేయడం, వారి గౌరవమర్యాదలు మంటగలసి పోవడం జరుగుతుంది. అందుచేత జిల్లా విద్యాశాఖాధికారులకు ఈ transfer చేసే అధికారం యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక మునిసిపాలిటీల విషయంలో మిత్రులు రమణారావుగారు చెప్పారు. Socialist దేశంలో, ప్రజాస్వామ్యంలో అసలు పాకీ వృత్తిని తీసివేయమని మనవి చేస్తున్నాను. ఒక ప్రక్కన ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటూ మనలాగ మానవులుగా పుట్టి పెరిగి ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన వర్గంగా వున్నవారు ఆ వృత్తిలో వుండడం చాలా అవమానకరం కనుక Muncipality ల్లో Corporation ల్లో ఈ వృత్తిని రద్దు చేయమని నేను మనవి చేస్తాను. ఇప్పుడు వున్నటువంటి వారికి ఆర్థిక, సాంఘిక న్యాయాలకోసం సమగ్రమైన, సమన్వయ చట్టంచేసి వారికి కొంత provision కల్పించవలసిందని మనవిచేస్తున్నాను.

ఇక మునిసిపాలిటీల్లో జరిగే అభివృద్ధి కనుక చూస్తే, అసలు బోదకాలు, మలేరియా రోగాలు, యితర జబ్బులు ఎక్కువ మునిసిపాలిటీ area ల్లోనే వస్తున్నాయి. మురుగు ఎక్కువఅయి. Drainage పథకాలు అమలు జరపడం లేదు. కనుక వీటిని దృష్టిలో పెట్టుకొని ఒక ప్రకటన చేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జిన్న మల్లారెడ్డి (పెద్దపల్లి) :— అధ్యక్షా ! మనం గ్రామసీమలను పంచాయతీరాజ్ వ్యవస్థతో బాగుచేయాలనుకున్నాం. స్వాతంత్రం వచ్చినతరువాత అంతకుముందు కేంద్రీకరణం అయిన ప్రభుత్వంలో గ్రామ ప్రజలు కచేరీలకుపోలేక జిల్లాలకు పోలేక పట్టణాలకురాలేక నానా యిబ్బందులు పడ్డారు. ఈ పంచాయతీరాజ్ వ్యవస్థతో బాగుపడాలనుకున్నాం. కాని మన అనుభవంలో చూస్తే కాస్తో కూస్తో లాభం కలిగినా, అనుకున్నంత ఫలితాలు రాలేదు దీనికి కారణాలు అనేకం వున్నాయి. దానిగురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి మనం Act బాగానే వ్రాశాం కాని Act ప్రకారంగా పనులు జరగడం లేదు. గ్రామపంచాయితీలు సరియైన పద్ధతిలో పనిచేయడం లేదు. నాకు తోచినంతవరకు దానికి కారణమేమంటే ఆ గ్రామ పంచాయతీ శాసనం గురించి, నిర్వహణ గురించి, పనులగురించి, సరియైన ప్రచారం జరగడం లేదు ఎందుచేతనంటే గ్రామ ప్రజలు విద్యలేనివారు. Act గురించి తెలియనివారు అక్కడకు వచ్చి కూర్చుంటారు. ప్రజల్లో జ్ఞానం పెంచే విషయంలో కానీయండి, ప్రపంచ విషయంలో కానీయండి, పారిశుధ్యం విషయంలో కానీయండి, మంచిచెడ్డ విషయంలో కానీయండి ఒకవిధమైన literature రాలేదని మనవి చేస్తున్నాను. దీనికి కారణమేమంటే ఈ పంచాయతీరాజ్‌ను నిర్వహణచేసే క్రింది అధికారులు Divisional Officers కానీయండి, education officers కానీయండి, వాళ్ళు వట్టిగా కూర్చున్నారు గాని, ఈ Act ను మంచిగా అమలులో పెట్టించి, గ్రామపంచాయితీలు మంచిపద్ధతుల్లో నడిచేప్రయత్నం చేయలేదని మనవిచేస్తున్నాను. కాబట్టియిది విఫలం అయిపోయింది. మనం పన్నులు వసూలు చేసి, గ్రామాల్లో మంచిపనులు చేయాలనుకున్నాం కాని నూటికి 75 వంతులు పన్నులు వసూలు కావడం లేదు వసూలైన పన్నులు సర్పంచి తినివేయడం జరుగుతున్నది Treasury లో మాత్రం వుండవు అనేక Cases Government ముందు వున్నాయి. మంత్రిగారు కానీయండి, Secretary గారు కానీయండి, Joint Secretary గారు కానీయండి వారివద్దకు పోయిన cases అన్ని చాలా జాగ్రత్తగా చూస్తున్నారు. orders వేస్తున్నారు పైన అన్యాయం జరుగుతున్నదని చెప్పడం లేదు. ఈ pass books, cheque books సర్పంచి చేతుల్లో వున్నంతకాలం యిట్లాగే జరుగుతాయి. మనం మార్చాలి. వేరేపద్ధతిని మనం ఆలోచించాలి, సర్పంచ్ గౌరవమైన మనిషే, పనికిరానివాడని నేను అనడం లేదు. కాని డబ్బు [illegible] అవినీతి, దుర్వినియోగం జరుగుతున్నది. దానికోరకు మనం సరియైన ఆలోచన చేయాలి. అసలు meeting పెట్టడం లేదు నాకు జ్ఞాపకం వున్నంతవరకు Secretary గారితో మనం చెప్పినట్లు నాకు గుర్తు. మూడు meetings సర్పంచ్ పెట్టకపోతే అతను Cease అవుతాడనిపిస్తుంది Cease అయినట్లు Collector Notice పంపుతాడు కాని High Court లో Surpunch challenge చేసినా దానికి గవర్నమెంటునుంచి జవాబు లేదు. నేను Act చదివాను, Rules చదివాను యిప్పుడు High Court లో 3, 4 cases pending లో వున్నాయి. అందుచేత ఒక clause ను స్పష్టంగా Collector కు అటువంటి అధికారాలు వున్నాయని వ్రాసి పెట్టాలి. ఈ subsidy system ను మానివేయాలి. బీదవానికి subsidy బదులు interest లేకుండా loan యివ్వండి. అసలు ఈ subsidy ఎవరికి

దొరకుతున్నాయి. యే M. L. A.s బంధువుకో, సర్పంచ్ బంధువులకో, పంచాయతీ సమితుల అధ్యక్షుల బంధువులకో, జిల్లా పరిషత్తు అధ్యక్షుల బంధువులకో దొరుకుతున్నాయి గాని, బీదవానికి దొరకడం లేదు. దానివల్ల groupisam పెరిగింది. బీదవాడు వీరిమీద Curse చేస్తున్నారు. అందుచేత ఈ subsidy system పోవాలి బీదవానికి బావి త్రవ్వుకునే దానికి రూ. 750 లో లేక రూ 800 లో interest లేకుండా loan యివ్వండి.

ఇక తెలంగాణాలో 58 పట్టాలను protected water schemes క్రింద తీసుకున్నారు. కాని మా పెద్దపల్లిలో 20, 30 వేల జనాభా వున్నది, యిదివరకు శ్రద్ధచేసి survey చేయించి, estimate చేయించబడిన scheme తయారుచేశారు కాని యింతవరకు ఆ scheme అమలులోనికి రాలేదు అక్కడ రంచుబావి అనేది వున్నది అది లేకపోతే ఈ 30 వేల జనాభాకు మంచి నీళ్ళు లేవు. దానివల్ల ఎంత బాధ కలుగుతుందో ప్రభుత్వం ఆలోచించాలి, దానినికూడా note చేసుకొని ఈ సంవత్సరం దానిని అమలులో పెట్టి అక్కడ కుళాయిలు యిప్పించాలని కోరుతున్నాను. ఇకపోతే న్యాయ పంచాయితీల విషయం వుంది. ఇప్పుడు Act లో ప్రవేశపెట్టారు గాని, వాతావరణం సరిగాలేదని చెబుతున్నారు. కాని బీదప్రజలకు weaker sections అక్కడ న్యాయ పంచాయతీలు లేక ఎంత అన్యాయం జరుగుతున్నదో చూడాలి ఒకవ్యక్తి తనభార్యకు అన్నం పెట్టకపోతే చెప్పుకొనడానికి District Magistrate దగ్గరకు కాని, మునిసిఫ్ మేజిస్ట్రేటు వద్దకు గాని పోవాలంటే ఆమెకు ఎంత బాధ అవుతుందో మనం చూడాలి. చిన్నచిన్న కొట్లాటలు, జగడాలు, యే 500 లో, 1,000 బాకీ పెట్టడం, యిటువంటివి న్యాయ పంచాయతీల ద్వారా Boards యేర్పాటు చేసుకుని సాధించాలని అనుకుంటే అది విఫలం అయిపోయింది. పెట్టాలనుకుంటే న్యాయపంచాయితీలకు వాతావరణం సరిగా యున్నదని మనవి చేస్తున్నాను.

ఇక V L. W s గా మెట్రిక్యులేషను, పనికిరాని వారిని, వీధుల్లో తిరిగే వారిని, తీసివేసి graduates ను పెట్టి యింకా ఎక్కువ బాధ్యతలను అప్పగిస్తే యింకా ఎక్కువ అభివృద్ధి అవుతుంది, యిప్పుడు వున్నటువంటి unemployment కూడా పోతుంది ప్రచారం బాగా జరుగుతుంది కాని యిప్పటి పద్ధతిలో గ్రామస్వరాజ్యంరాదని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :-అధ్యక్షా ! పంచాయితీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ budget ను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ముఖ్యంగా ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ యేర్పడిన తరువాత గ్రామాదుల్లో ముందు మంచి నీటి సదుపాయం యేర్పాటు చేయాలనే ఉద్దేశంతో equalisation grants అని, యింకా రకరకాల funds నుంచి, ప్రభుత్వం సంకల్పించడం, మొదలు పెట్టడం జరిగింది. అయితే పంచాయితీ పరిపాలనలో గాని, అన్నివున్నటువంటి అధికారుల వల్లగాని, కొన్ని గ్రామాదుల్లో బావులు త్రవ్వినా సక్రమ పద్ధతిలో water certificate లేకపోయినా Contractors కోసం కొన్ని బావులు సృష్టించడం జరిగింది అట్లా కొంత డబ్బు దుర్వినియోగంకావడం జరిగింది. అయితే ఈ రోజునకూడా నీళ్ళు లేక

బాధపడుతున్న ప్రాంతాలు వున్నాయి నీళ్ళు వుండి కూడా త్రాగడానికి వీలులేని నీళ్ళవల్ల ప్రమాదమైన జబ్బులకు లోనుకావడం కూడా వున్నది. కొన్ని ప్రాంతాల్లో వాటిని ప్రభుత్వం యిప్పటికైనా గుర్తించి వుంటుంది, కాని ఆ ప్రాంతాల్లో ఆ నీళ్ళను తప్పించి వేరే నీళ్ళను ప్రజలకు supply చేయడం కోసం యింతవరకు ఎక్కడా కృషి చేసినట్లు కనిపించడం లేదు. అయితే పనికివచ్చినా రాకపోయినా, ఉన్న grants తోటి బావులు త్రవ్వడం, ఆ బావులలో నీళ్ళు పనికివచ్చినా రాకపోయినా, కొన్ని ప్రాంతాలలో ఊరికి 2, 3 బావులు త్రవ్వమని చెప్పడంతప్ప ఆ బావులవల్ల ఉపయోగం ఏమైనా జరుగుతుందా లేదా అనే సంగతి యిదివరకు గుర్తించలేదు. ముఖ్యంగా నెల్లూరుజిల్లాలో మెట్ట తాలూకాలైన పొదిలి, దర్శి తాలూకాలలో అక్కడ నీళ్ళలో Florin అనేది ఉన్నది. ఆ Florine content ఆ నీళ్ళలో ఎక్కువగా ఉన్నందువలన ప్రజలకు అది చాలా హానికరంగా ఉంటున్నది దానివలన వెన్నెముక joints బిగుసుకొనిపోవడం జరుగుతుంది . పశువులకే కాకుండా మనుష్యులకుకూడా వ్యాధి రావడం జరుగుతున్నది. ఇది ఇప్పటికి 35 సంవత్సరములనాడు మొట్టమొదటగా పొదిలిగ్రామంలో ఆ నీళ్ళవల్ల వచ్చే జబ్బు అని తెలుసుకోవడం జరిగింది దానికోసం అప్పుడు ఉండే Health Officer గారిని అప్పుడు British Government దాని investigation కొరకు అమెరికాకు పంపించడం జరిగింది కానీ దానికేమీ solution దొరకడంలేదు. ఆయన ఆఖరున అమెరికానుండి తిరిగివస్తూ కొన్ని మొద్దులు తీసుకొనివచ్చారు. ఆ మొద్దులను నీళ్ళలో వేస్తే అవి Florin ను ఎక్కువగా absorve చేస్తాయని, అందువల్ల ఆ నీళ్ళలో ఉండే జబ్బు తగ్గుతుందనే ఉద్దేశంతో అయితే అదికూడా successful కాలేదు. తరువాత అదే పొదిలిలో 270 అడుగుల లోతు bore వేయడం జరిగింది లోతు పోతే నీళ్ళు మంచివి దొరుకుతాయనే ఉద్దేశంతో లోతుకుపోయినప్పటికి కూడా Florine content ఎక్కువగానే ఉన్నది. ఇప్పుడు Florine content 4, 5 points ఉన్నది. మన Health Department ప్రకారం point కు మించి ఉంటే ప్రమాదమని చెప్పుతున్నారు. మరి ఇప్పుడు 4, 5 points ఉంటున్నది. ఈ రకంగా అక్కడ ఉన్న బావులే పనికిరానప్పుడు, ఇంకా అక్కడ బావులు త్రవ్వడం అనవసరం. అనవసరంగా బావులు త్రవ్వడం జరిగింది. నీళ్ళు లేక ఇబ్బందులు [illegible] ఉన్నాయి. [illegible] నీళ్ళు ఉంటేకూడా మంచినీళ్ళు లేకుండా యిబ్బంది పడే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. దీనికైనా solution [illegible]. ఆ నీళ్ళను తప్పించి వేరే మంచినీళ్ళను తీసుకువచ్చి ఆ ప్రజలకు supply చేయవలసిన అవసరం చాలా ఉన్నది. దీనికి త్వరగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఎన్ని లక్షలో ప్రతి సంవత్సరము water schemes కొరకు ఖర్చుపెడుతున్నామని చెప్పుతూ ఎక్కడో నీళ్ళు ఉన్నచోట మంచినీళ్ళు ఉన్నాకూడా, వాళ్ళు చేసుకోలేనందువలన గొట్టాలద్వారా supply చేస్తామని చెప్పేపద్ధతిలో జరుగుతున్నది. కాని ఇటువంటి ప్రమాదపరిస్థితి ఉన్నచోట, ఈ నీళ్ళను తప్పించి వేరే నీళ్ళను ప్రజలకు అందించడం ఎంతో అవసరం. ఇట్లాంటివి పొదిలిచుట్టూ కొన్ని గ్రామాలున్నూ, దర్శి తాలూకాలో కొన్ని గ్రామాలున్నూ చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. అక్కడ మనుష్యులకేగాక పశువులకుకూడా ఈ జబ్బు వస్తున్నది. ప్రతి సంవత్సరం ఆ

గ్రామాలలోవాళ్ళు పశువులను కొనడం వాటివల్ల వ్యవసాయపు పనులు కాకపోవడంచేత కావున 2, 3 మాసాలకే ఆ పశువులను అమ్ముకోవడం జరుగుతుంది. అవే పశువులు 2, 3 సంవత్సరాలుగనుక అక్కడ నిలవడం జరిగితే వాటికి కాళ్ళు పడిపోవడం వెన్నెముక ఎండిపోవడం దానివలన ఉపయోగం లేనటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది. ఇక్కడ ఈ జబ్బు అంటుకొనిన పశువులను ప్రక్కన 3, 4 మైళ్ళ దూరంవుంటే వేరే గ్రామాలవాళ్ళు కొనుక్కొని తీసుకొనిపోయి అక్కడ వాటిని కొన్నాళ్లు మేపు కొన్నతరువాత ఇక్కడ పనికిరాని ఆ పశువులు అక్కడ 10సంవత్సరాలు వ్యవసాయం చేయగలుగుతున్నాయి. అంటే ఇది నీళ్ళలో ఉండే జబ్బువల్ల అనే సంగతి ప్రభుత్వము ఇదివరకే గుర్తించింది. అయితే గుర్తించిన ప్రభుత్వము పోయినతరువాత, ఇప్పుడు ఈ ప్రభుత్వము వచ్చినతరువాత దానిగురించి అసలు ఆలోచనే లేకుండా పోయింది. దీన్నిగురించి పదేపదే ఎన్నోసార్లు విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈమధ్య Investigation Department ఒకటి పెట్టారు. ఈ Rural water supply, protected water supply క్రింద. వాళ్ళుకూడా estimate చేయడం జరిగింది. మా పంచాయితీకి సంబంధించి ఈ water supply చేయడంకోసం 10 లక్షలకు ఒక estimate తయారు చేసినట్లు తెలుస్తుంది. ఆ estimate ఏమైందో, ఇంతవరకు దానికోసం ఏమీ ఖర్చుపెట్టడం జరగలేదు. అందువలన ఈ సంవత్సరమైనా ఒకవేళ డబ్బు తక్కువ ఉన్నప్పటికినీ, ఖర్చుపెట్టగలిగినంతవరకైనా, ముఖ్యంగా దేనికి ఖర్చు పెట్టాలి అని ఆలోచించి ఖర్చుపెట్టడం అవసరము. అందుకోసం ఈ సంవత్సరమైనా ఆ స్కీమును తప్పకుండా అమలుపరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:— అధ్యక్షా, on a point of information. మీరు అధ్యక్షత వహించిన తరువాత press gallery పూర్తిగా ఖాళీ అయిపోయింది. వారు ఏమైనా protest చేశారా?

మిస్టర్ చైర్మన్:— రేపు స్పీకరుగారు వచ్చినపుడు వారిదగ్గర move చేయండి ఇది.

శ్రీ సి. వి. కె. రావు:— ప్రస్తుతం మీకే అధికారాలు ఉన్నాయండి.

మిస్టర్ చైర్మన్:— నాకు ఉన్న అధికారం ప్రకారమే నేను direct చేస్తున్నాను. రేపు స్పీకరుగారిదగ్గర move చేయమని చెప్పుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాయుడు(కొవ్వూరు):- అధ్యక్షా, ఈనాడు చాలా ముఖ్యమైనటువంటి Demand మీద అనగా పంచాయితీరాజ్ మునిసిపాలిటీస్‌కు సంబంధించిన Demand మీద చర్చ జరుగుతున్నది; ఇది చాలా ముఖ్యమైనది. ఎందుచేతనంటే, మనయొక్క దేశపరిపాలనలో పంచాయితీరాజ్ పరిపాలన అనేది ప్రజల నిత్యజీవితములో ఎక్కువసంబంధం ఉన్నటువంటిది. దీనియొక్క మంచిచెడ్డలమీద రాష్ట్రముయొక్క పురోభివృద్ధి ఆధారపడి ఉన్నది. కాబట్టి ఈ పంచాయితీరాజ్ Demand చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ కాంగ్రెసు పరిపాలనలో చేసిన ముఖ్య అంశాలు ఏమిటంటే మొదటిది prohibition, రెండవది ఈ పంచాయితీరాజ్, ఈ రెండు creations చాలా గొప్ప creations అని నా ఉద్దేశము.

వీటివలన ఈనాడు మన society అనేక విధాలుగా corrupt కావడమేకాకుండా మనము నిత్యజీవితములో చాలా కష్టాలకు లోనుకావలసినటువంటి పరిస్థితి ఈ prohibition వల్ల, ఈ పంచాయితీరాజ్ Department వల్ల ఈనాడు మనకు కలుగుతున్నవని నేను మనవిచేస్తున్నాను ఎందుచేతనంటే ఈ పంచాయితీరాజ్ Department ఇది ప్రజలయొక్క Department గా తయారుకాలేదుగాని, ఇది కాంగ్రెసుపార్టీరాజ్ క్రింద తయారైందని చెప్పడానికి ఏమాత్రం అనుమానం లేదు. ఈ పంచాయితీలుగాని జిల్లాపరిషత్తులుగాని, అధికారపార్టీయొక్క బాగోగులకోసం, వాళ్ళయొక్క election-purpose కోసం వాళ్ళయొక్క self help కోసం పనిచేస్తున్నదేగాని ప్రజలయొక్క నిత్యజీవితాలకు ఉపయోగపడేందుకుగాని పంచాయితీరాజ్‌లో ఉన్నటువంటి principles ను adopt చేయడానికిగాని ఏమాత్రము పనికిరావడములేదనే సంగతి నిర్వివాదాంశము. ఆ విషయంలో ఎటువంటి అనుమానం లేదని మనవిచేస్తున్నాను. ఎందువల్ల నంటే పూర్వం మన చరిత్రలో చోళులుగాని, మరొకరుగాని గ్రామ పరిపాలనకు చాలా ప్రాముఖ్యత ఇచ్చి, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే, అవి గ్రామ level లోనే, తీసుకొని గ్రామ ప్రజల ద్వారానే ఆ సమస్యలు తీర్చుకొనేటటు వంటి పద్ధతిని చేశారు. అదే విధంగా ఈనాడు గ్రామ పంచాయితీ రాజ్ అంటే ప్రజలయొక్క సమస్యలు ప్రజలకు బాగా తెలుసు కాబట్టి, ప్రజలకే అధికారము ఇచ్చి, ప్రజలద్వారా అవి పరిష్కారం చేసుకుంటె బాగుంటుందనే ఉద్దేశము అందులో ఉండి ఉంటుంది. కాని ఈనాడు ఆ విధంగా మాత్రం జరగడంలేదు. గ్రామాలలో అనేక పార్టీలు, అనేకమైన స్వలాభాలు ఈనాడు పెరిగిపోయి, ఈ పంచాయితీ రాజ్ వల్ల గ్రామాలు చిన్నాభిన్నం అయిపోయి ఈ పల్లెటూళ్లు మాత్రం చాలా నాశనం అయి పోయినాయని నేను మనవి చేస్తున్నాను ఎందుచేతనంటే, ఈనాడు మీరు చూచినట్ల యితే ప్రతి గ్రామంకూడా రెండు పార్టీలుగా అనేక కక్షలుగా ఏర్పడింది. ఈ పంచా యితీ రాజ్ జిల్లా పరిషత్తులు వచ్చిన తరువాత, ఈ సమితులలోను జిల్లా పరిషత్తుల లోను ఈ అధికారాలకోసం ఆశపడి ఈనాడు పల్లెటూళ్లలో పంచాయితీ బోర్డు elections-కు కొన్ని వేలు, లక్షలు ఖర్చుపెట్టేటటువంటి పంచాయితీ బోర్డులు ఉన్నాయి. అదే విధముగా పంచాయితీ సమితులలో కూడా లక్షలకొలది డబ్బును వినియోగించి ఆ ప్రెసిడెంటు పదవికి [illegible] పరిస్థితి మన రాష్ట్రములో ఉన్నది. ఎందు [illegible] అందులో [illegible] లాయుద [illegible] యితీ సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని [illegible] దానియొక్క ముఖ్యోద్దేశం దానిని స్వార్థానికై [illegible] గాని అందులో ప్రజలయొక్క సేవ చేయడానికి మాత్రం కాదు అని మనవి చేస్తున్నాను. మరొక చిన్న విషయము, ఈ పంచాయితీ రాజ్, ఈ మునిసిపాలిటీల చట్టములో ఉంచేటటు వంటి పొరబాట్లవల్ల, ఈ నాడు జరిగేటటువంటి అన్యాయం ఏమిటంటె, ఈ పంచా యితీలలోను, ఈ జిల్లా పరిషత్తులలోను ఒక co-option అనేది పెట్టారు, నిజంగా [illegible] గ్రామ level లో ప్రజాస్వామ్యం కావాలంటె, direct election కావాలంటె, cooption అనేది చాలా తప్పు అని నా ఉద్దేశము—నిజంగా ప్రజలచేత ఎన్నుకోబడిన,

వారు, ప్రజల మన్ననలను పొందినవారు పరిపాలించవలెనని ప్రజల కోరిక. అటువంటి వాళ్లను మానివేసి ప్రజల పేరు తోటి వ్యతిరేకులైనటువంటివారు, ఈ పంచాయితీ రాజ్‌లో గాని, సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని పదవులు అలంకరించడం జరుగుతుంది దానికి ఉదాహరణలు అనేకము ఉన్నాయి. ఈనాడు 1962 General Elections లో M L A గా ఓడిపోయిన అనేకమంది వ్యక్తులు పంచాయితీ సమితి ప్రెసిడెంట్లుగా, జిల్లా పరిషత్తు Chairmen గా అయ్యారు. co-option ద్వారావచ్చి, అందువల్ల ఇది సరియైన పద్ధతికాదు. ఈ పంచాయితీ రాజ్ యొక్క మూల సిద్ధాంతము ఏమిటంటె మన ప్రజలకు ఎవరైతే కావాలో, ఎవరైతే ప్రజలచే ఎన్నుకోబడుతారో, అటువంటివారు వచ్చి. వారిద్వారా పనులు జరగాలిగాని ఈ విధంగా co-option వల్ల కాదు,కాని ఈనాడు దురదృష్టవశాత్తు, ఈ పంచాయితీ సమితులను ఈ జిల్లా పరిషత్తులను రాజకీయతంత్రాలకోసం, పార్టీ పలుకుబడికోసం ఉపయోగించుకొంటున్నారు అనే దాంట్లో అనుమానంలేదని మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వంవారు ముఖ్యంగా co-option అనేదానిని తీసివేసి direct elections ద్వారా ప్రజలనుంచి ఈ పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు Chairman గా వచ్చేటటువంటి అవకాశం ఉండేటట్లు Act మార్చవలసిందని కోరుతున్నాను. ఈ పంచాయితీ సమితులు వచ్చిన తరువాత కోట్ల రూపాయలు గ్రామాలకు అభివృద్ధి పథకాలక్రింద ఖర్చు పెట్టామంటున్నారు. కాని గ్రామాలలో మంచినీటి సౌకర్యంగాని, మురుగుదొడ్ల సౌకర్యంగాని ఏమీలేదు. పూర్వం ఎలా ఉన్నవో అట్లాగే ఉన్నవి ఎక్కడైనా అభివృద్ధి జరిగినదంటే అది ప్రజల సహకారంతో, స్వయం కృషితో జరిగినటువంటిదిగాని పంచాయితీ రాజ్ సహాయంతో జరగలేదు మా గ్రామం నాలుగువేల జనాభా గలిగినటువంటిది. అక్కడ నాకుముందు పంచాయితీ ఎలక్షన్ జరగలేదు. మొన్న ఒకసారి జరిగింది- దానికి కారణం-పంచాయితీ సమితిలో అధికార వ్యామోహంవల్ల జరిగింది. హైస్కూలుకు రెండు లక్షలతో పక్కా బిల్డింగు కట్టారు ప్రైమరీ హెల్త్ సెంటర్ 1½ లక్షలు పెట్టి కట్టారు. అదే విధంగా రూరల్ బ్యాంకు 50, 60 వేలు పెట్టి కట్టారు. ఇవి-జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితిలేని రోజుల్లో కట్టారు. ఈనాడు పంచాయితీలో ఎలిమెంటరీ స్కూలుకు బిల్డింగు లేదు అద్దె బిల్డింగులో ఉన్నది. అది పడిపోవడానికి సిద్ధముగా ఉన్నది. పంచాయితీ బోర్డు కట్టించలేకపోయింది. ఈ పంచాయితీ రాజ్ పరిపాలన వచ్చిన తరువాత ఉపయోగం-అధికారదాహానికి ఎట్లా గురిఅవుతోందో చెబుతున్నాను. నేను D.P.O, అయిన తరువాత మా ఊరి సర్‌పంచ్‌కి రాజీనామా యిచ్చాను. నాల్గు నెలలయినది మొన్నటివరకు ఎన్నికలు జరగలేదు. D P.O. ను కనుక్కుంటే మే నెలలో ఏడెనిమిది సార్లు ట్రాన్స్‌ఫర్ అయినాము. ఆ హడావిడిలో ఉండి పంచాయితీ ఎలక్షన్సు జరపలేకపోయాము అన్నారు మా ప్రెసిడెంటు ఎలక్షన్ జరగకుండానే పంచాయితీ సమితిలో ప్రెసిడెంటు ఎలెక్షన్ జరిగింది. విడదవోలు సమితిలో జరిగిన విషయం ఉదాహరణకు చెబుతాను. జిల్లా రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు నాకు ఎన్నికలలో పనిచేసి తోడ్పడ్డారు. ఆయన భార్యను-సమితిస్కూలులో పనిచేస్తున్న వారిని మారుమూల గ్రామానికి, రోడ్డులేని గ్రామానికి ఆ, B. D. O. సమితిప్రెసిడెంటు సలహాతో transfer చేశారు అది మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను, వారు special గా ఆ issue ను take up చేయాలని కోరుతున్నాను. కొవ్వూరు మునిసిపాలిటీ ఎన్ని

కలు మొదట గజెట్ పబ్లికేషన్ చేశారు. పల్లెటూళ్లు నాలుగయిదు మైళ్ల దూరాన ఉన్నవి-వేములూరు, నందమూరు, ఆ మునిసిపాలిటీ నుంచి తీసివేస్తామని, అభ్యంతరాలు ఉంటే చెప్పమని గజెట్ నోటిఫికేషన్ చేశారు-ఎన్నిక అయిన తరువాత నేను మంత్రి గారిని కలుసుకున్నాను-అభ్యంతరాలు వచ్చాయని, చేయడానికి వీలుండదని చెప్పారు ఎన్నికలముందు ప్రామిస్ చేశారు కొబట్టి అది నిలబెట్టమని కోరుతున్నాను-నిడదవోలు మునిసిపాలిటీలో water-scheme sanction చేస్తామన్నారు అది తప్పక sanction చేయమని కోరుతూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్య వాదములు చెబుతూ విరమిస్తున్నాను

శ్రీ జి రామస్వామి రెడ్డి(పెదకూరపాడు).—అధ్యక్షా, ఈ పంచాయితీ రాజ్ డిమాండును బలపరుస్తూ రెండుమూడు విషయాలు చెప్పదలచుకొన్నాను-అసలు ప్రథమంలో ఎంతో వేగంగా, హడావిడిగా పంచాయితీరాజ్ ప్రారంభం అయినది శ్రీ యస్. కే డే గారు మొదట యెక్కువగా ప్రచారం చేశారు ఆశించినంతగా కాకపోయినా కొద్దో గొప్పో, రెండుమూడు ప్రణాళికలలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాధించు కున్న విషయం మనకందరకూ తెలుసు అనేక పరిస్థితులవల్ల-పాకిస్థాన్, చైనాలతో యుద్ధం వల్లగాని, ఆర్థికమాంద్యంవల్లగాని పేరుకు పంచాయితీ రాజ్‌గా ఉండి ఉద్యోగస్థులకు జీతాలు యివ్వడానికి మిగిలింది ఆశించినంతగా అభివృద్ధి సాధించలేని స్థితిలో ఉన్నాము మంచినీటి పథకాలు అత్యవసరంగా తీసుకొని కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నవి మిత్రుడు కేశవరావుగారు పంచాయితీరాజ్‌లో హరిజనులకు అన్యాయం జరిగిందన్నారు. పంచాయితీరాజ్‌లో కొద్దోగొప్పో మేలు జరిగిందంటే హరిజనులకే జరిగింది. ఇందులో ఇళ్ల స్థలాల సమస్య తెంచుకున్నాము మిగతా జాతులకు ఇళ్ళ స్థలాలు యిచ్చే అవకాశమే లేదు నాకు తెలిసినంతవరకు కొన్నిచోట్ల allotments ఉపయోగించుకోలేని పరిస్థితులున్నాయి Standing Committee సిఫారసు చేయడం, సమితిద్వారా రాజ్యంలో జాప్యంఅయినది. Social Welfare, Tribal Welfare, సమితులనుంచి తీసివేయుట చాలఅవసరం న్యాయం. సమితి స్టాండింగ్ కమిటీలో ఆలస్యం కావివ్వండి, అనేక రాజకీయ కారణాలవల్ల కానివ్వండి సకాలంలో రాకపోవడం, కొన్నిచోట్ల ఎక్కువ మొత్తాలు పోగొట్టుకోవలసిన పరిస్థితికూడ ఏర్పడడం, ప్రభుత్వం [illegible] నిర్ణయం తీసుకున్నది. ఆర్డర్సు పంపారో లేదో, [illegible] ఇళ్ల స్థలాల గురించి జిల్లా పరిషత్తువారికిగాని, [illegible] డిపార్టుమెంటు ద్వారా పరిష్కారం చేయవలసినదని కోరుతున్నాను.

ఈ పంచాయితీ ఆక్టులో ఎక్కడచూసినా లోపాలు ఉన్నవి. రూల్సు మారుతున్నవి సెక్రెటరీస్‌గాని, లీగల్ డిపార్టుమెంటువారుగాని ఏమి చేస్తున్నారో తెలియదు. వీటిమీద హైకోర్టులో రిట్ వేస్తే యీ రూల్సు చాల అసందిగ్ధంగా అస్పష్టంగా ఉన్నవి. ఇవి లీగల్ డిపార్టుమెంటు చూసి జాగ్రత్తగా సవరించవలసినదని కోరుతున్నాను — ఒక పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు, సమితి అధ్యక్షుడుగా ఎన్నిక అయితే ఆ పంచాయితీకి యింకొక అధ్యక్షుని ఎన్నుకోవాలి — అక్కడ ఖాళీ ఏర్పడుతుంది కొబట్టి. అయితే సమితి అధ్యక్షునిమీద విశ్వాసరాహిత్య తీర్మానంపెట్టి దించిన తరువాతకూడ సమితి

మెంబరుగా ఉంటున్నారు అది ఎట్లా ఉంటున్నాడో ? అర్థం కావడంలేదు. అక్కడ వేరే పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు ఉంటాడు ఇక్కడ సమితిలో యీయనను దించిన తరువాతకూడ ఏ కెపాసిటీలో సమితి మెంబరుగా ఉంటున్నాడు తెలియుట లేదు ఇది పరిశీలించాలి ప్రతి సంవత్సరం ఒక పంచాయితీ అధ్యక్షున్ని దించే అవకాశం ఉన్నది. అట్లా అయిదు సంవత్సరాలలో అయిదుగురికి సమితి అధ్యక్షులుగా చేయవచ్చును. అయితే అధ్యక్ష పదవినుంచి దించబడిన తరువాత సమితి మెంబరుగా continue అవడం అన్యాయంగా ఉంటుంది, అది ప్రభుత్వం పరిశీలించాలి పోయిన సారి మంత్రిగా ఉన్న లక్ష్మినరసయ్యగారు గుంటూరు జిల్లాలో రెండు మూడు గ్రామాలు నీటి ఎద్దడి ఉన్నదని గ్రహించి స్కీమ్సులో చెప్పారు. అవి యీ 193 స్కీమ్సులో ఉన్నవో లేదో తెలియదు Token grants కూడ యిచ్చారు—మందెపూడి, పాటిబళ్ల గ్రామాలవారు నీటి ఎద్దడికి గురిఅయి అవస్థపడుతున్నారు. ఈ రెండు స్కీమ్సుకూడ వెంటనే చేబట్టవలసివదని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూరు):—అధ్యక్షా, స్వాతంత్ర్యం రాకపూర్వం స్వాతంత్ర్య రంగంలో పాల్గొన్న వారందరు, భారత దేశంలో ఇంగ్లీషు ప్రభువులు అయితే—పరిపాలన యంత్రాంగాన్ని వారి ఉపయోగార్థం నిర్మించుకొన్నారు. దానిని మార్చి, ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేస్తేతప్ప స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాని ఫలితాన్ని ప్రజలకు అందించటం సాధ్యం కాదనే అభిప్రాయంతో ఉండినారు. కాని స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత అటువంటి పని చేపట్టటంఅంటూ జరగలేదు. 1958లో ఎట్లా జ్ఞాపకం వచ్చిందోగాని—అడ్‌హాక్ పంచాయితీ సమితులని ప్రారంభించారు ఒక సంవత్సరం తర్వాత వచ్చిన సత్ఫలితాలను చూసి, దానివల్ల ఉపయోగం ఉంటుందని, మనంచేసే కార్యక్రమాలు ప్రజలకు అందుబాటుతో ఉంటాయని ఆలోచించి—ఆ రకంగా ఒక చట్టం చేయటం జరిగింది. అయితే — జరిగిన కాలంకొద్ది, ఇపుడు ఇది విఫలమైంది, ఎక్కడో అన్యాయాలు, అక్రమాలు జరిగాయి, కాబట్టి దీనిని రద్దు చేయాలి; అట్లాగే ప్లానింగ్‌లోకూడ ఆశించిన ఫలితం రాలేదు కాబట్టి వెంటనే రద్దు చేయాలి—అనే పద్ధతిలో పోతే, నిజంగా ఈ ధోరణి ఎటువైపుకు దారి తీస్తుందో బాగా యోచించాలని కోరుతున్నాను. ఏదైనా మంచి కార్యక్రమాన్ని—ఒక పథకాన్ని తీసుకొన్నప్పుడు అది ప్రారంభంలో, శైశవదశలో తప్పటడుగులు వేస్తుంది. పొరపాట్లు జరుగుతాయి అటువంటి వాటిని రెక్టిఫై చేయటానికి మార్గాలు ఆలోచించి వాటినను సరించి బాగుచేయటానికి ప్రయత్నం చేయాలి. అంతేగాని—వాటిని రద్దు చేయాలి, మరొకటి పెట్టాలి—అనే పద్ధతి సరైనది కాదు. అడ్‌హాక్ పంచాయితీ సమితులు ఏర్పాటు చేసినపుడు—మా దగ్గర తురిగనాళ బ్లాక్ ప్రారంభం చేశారు. అపుడు మమ్మల్ని సామర్లకోట ట్రయినింగుకు పంపించారు. అక్కడకు పోయిన నాన్‌అఫీషియల్స్ అంతా—ఉద్యోగులవద్ద పరిపాలన ఎట్లా నేర్చుకోవాలి, ఎట్లా పని చేయాలి అనే పద్ధతిలో కాకుండా, ఉద్యోగస్తులపైన పెత్తనం ఎట్లా చేయాలి, అనేటటువంటిదే నేర్చుకోగలిగారని నేను అంత్యంలో చెబితే అక్కడకు వచ్చిన సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులుకూడ నాపైన విరుచుకుపడినారు. 64 లో రాజేంద్రనగర్ ఓరియంటేషన్ ట్రయినింగ్‌కోసం - మరల ఇన్‌చార్జ్ ప్రెసిడెంట్‌గా నేను రావడం జరిగింది. ఇక్కడ

ఇచ్చిన ట్రెయినింగ్‌బట్టి చూస్తే—నిజంగా ఆ పద్ధతులు సక్రమంగా అమలు జరిపితే తప్పనిసరిగా ప్రజలకు మంచిచేయడానికి అవకాశం ఉంది సత్‌ఫలితాలు సాధించటానికి అవకాశం ఉంది నాలుగు రాష్ట్రాలనుండి బి డి. ఓ లు వచ్చారు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ వచ్చారు నాన్‌అఫీషియల్స్‌కూడ వచ్చారు వారంతా అక్కడ ఉన్నంతవరకు దానిని అనుసరిస్తారుగాని తరువాత సమితులకుపోతే వాటన్నింటిని మరచిపోయే పరిస్థితి ఉంది వారు నేర్చుకొన్నది సక్రమంగా అమలు జరపడంలేదు డిమాన్‌స్ట్రేషన్‌ప్లాట్స్ అన్నవి చేసి, యీ కంపోస్ట్ పిట్స్ అన్నీ తయారు చేయాలి ఆ చేసిన దానిని ఆ ఎరువు–శాస్త్రీయ పద్ధతులలో తయారుచేసిన ప్లాట్స్- ఆ రకంగా కాకుండా తయారుచేసిన ప్లాట్స్‌వల్ల వచ్చే ఉపయోగం ఏమిటి—అన్నది ప్రజలకు చూపిస్తే తప్పనిసరిగా దానిని అనుసరించి ప్రయోగాత్మకంగా లాభం పొందే అవకాశం ఉంది. కాని అటువంటి వాటిని అనుసరించటం లేదు. కాని యీనాడు చూపిస్తున్న లెక్కలు వట్టి బోగస్ అని తెలుపుతున్నాను. దానివల్ల సత్‌ఫలితాలు రావటంలేదు ట్రీ ప్లాంటేషన్ స్కీములన్నీమున్నీగారు ప్రారంభంచేసి ప్రతి సంవత్సరం జరుపుతున్నారు. ఆ లెక్కలుచూస్తే, కొన్ని సమితులలో దున్నటానికి భూమి దొరకకుండా వొట్టి అరణ్యమయమైనటువంటిది కనబడుతున్నది. ఆ పద్ధతిలో పోతే మరల అడవులను తొలగించండి అని ప్రొపగాండ మొదలుపెట్టే పరిస్థితి ఉంది. కొన్ని బ్లాక్‌లలో యీ కంపోస్టుపిట్స్ ఎన్ని ఉన్నవి అని తయారు చేసిన లెక్కలు ఉన్నవి ఆ లెక్కలను బట్టిచూస్తే కొన్ని బ్లాక్ ఏరియాకంటె కంపోస్టుపిట్స్ ఏరియానే ఎక్కువగా ఉండే పరిస్థితి ఉంది ఉదాహరణకు—మా పంచాయితీ సమితిలో ఒక చెరువు 4 సం॥లు వరుసగా నిండకపోయినా అదే చెరువు ఆయకట్టుక్రింద 60 ఎకరాలు జపాన్ వరిసాగు పద్ధతిక్రింద సాగు చేసినట్లు లెక్కలు ఉన్నవి. ఈ విధంగా తప్పుడు లెక్కలు ఇవ్వటంవల్ల తప్పులు జరిగే అవకాశం ఉంది. ఆ లోపాలు రెక్టిఫై చేయటానికి రెండు సూచనలు చేస్తున్నాను. అవినీతితో ప్రారంభమైన అధ్యక్ష ఎన్నికలు – ఆ రకంగా జరగకుండా చూడాలి అవిద్యావంతుడైనవాడు అధ్యక్షుడైతే బి. డి. ఓ. డిక్టేటర్ కావటానికి అవకాశం వుంది. వారిద్దరూ లాలోచి పడినపుడు లంచగొండితనం పెరగటానికి, అక్రమాలు జరగటానికి అవకాశం ఉంటుంది కాబట్టి, అధ్యక్షులు, పంచాయితీ సర్పంచ్‌లు ఎన్నికయిన తక్షణం నాలుగు వారాలు వారికి యీ పంచాయితీ విధానం ఏమిటో, వారి హక్కులు ఏమిటో తెలుపుతూ సక్రమంగా ట్రయినింగు యివ్వాలి. ఆ విధంగా ట్రయినింగు పొందిన సర్టిఫికేట్ లేకపోతే తప్పనిసరిగా ఆ పర్సను తొలగించటానికి అవకాశం ఉండేటట్లు చట్టం తేవాలి. పంచాయతీసమితులలో ఎడ్మినిస్ట్రేషన్ సరిగా జరుగుతున్నదా లేదా అని చూడటానికి ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్‌క్రింద ప్రతిపక్షంనుండి కొందరు, అధికారులనుండి కొందరు,—వీరితో ఒక కమిటీ వేసి ఆరునెలలు ఆ పంచాయతీసమితి ఏమి పనులు చేసింది, ఏమి పొరపాట్లు చేసింది, వాటిని రెక్టిఫై చేయటానికి ఏమి అవకాశాలు ఉన్నవి–అన్నది పరిశీలించి ఆ కమిటీ ప్రభుత్వానికి రిపోర్టు పంపించేటట్లు ఎం ఎల్ ఎ లతో కూడిన ఆ రకమైన కమిటీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే— ఇపుడు అక్కడ ఉండే పొరపాట్లు లోపాలు సరిదిద్దటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, యీ మునిసిపాలిటీస్-పంచాయతీ రాజ్యం—యీ రెండూ పెద్ద సబ్జెక్ట్సు అంటే మన సివిక్ లైఫ్ అంతా దీనిలో ఉంది. దీనిలో ఎంత సివిక్ లైఫ్ ఉన్నదో, సివిక్ లైఫ్‌లో అంత మురికికాలువలు ఉన్నవి ఇవాళ మునిసిపాలిటీస్‌లో ప్రజాస్వామ్యం లేదు. అక్కడ నియంతృత్వరాజ్యం—స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నారు. వారు ఆ ఊరికి ఎంపైర్స్ క్రింద తయారైనారు వారిని ముట్టుకోటానికి ఎవరికీ సంబంధం లేదు ఇవాళ మునిసిపాలిటీలలో రోడ్స్ బజార్లు చాలా అధ్వాన్నంగా ఉన్నవి ఏ మునిసిపాలిటీకి వెళ్ళి చూసినా, శానిటేషన్ ఎక్కడా కనుపించదు ఈ అధికార కేంద్రీకరణ అన్నది—అధికార వికేంద్రీకరణ బయటకు అగుపడేటట్లు చేస్తున్నటువంటిదానియొక్క ప్రతిఫలం అని చెబుతున్నాను యాక్టు చేసింది వికేంద్రీకరణకు—దాని రూల్సు చేసింది కేంద్రీకరణకు. మునిసిపాలిటీస్‌కు చెందిన అధికారాలన్నీ ఇక్కడ డైరక్టర్ చేతిలో ఉంటాయి పంచాయతీ సంస్థల అధికారాలన్నీ ఇక్కడ పంచాయతీరాజ్ చేతిలో ఉంటాయి. ఆ మూల సౌధంబు దాపల. అన్నట్లు ఆ ప్రాణం అంతా ఇక్కడ ఉంది. మునిసిపాలిటీస్‌కు ఎలక్షన్స్ మనం రెండు సంవత్సరాలనుండి నడపలేదు ఇప్పుడు ఉన్న మునిసిపాలిటీస్‌కు డబ్బు ఇస్తున్నామా అంటే లేదు అతితొందరగా మునిసిపాలిటీలను ఎక్కువ చేశారు, మార్కాపూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు వాటర్‌స్కీము ఇచ్చారు అది మునిసిపాలిటీగా అయ్యేటప్పటికి—దానిని ఎవరూ ముట్టుకోనేవారు లేరు. హైదరాబాద్ సిటీ బజార్లలోని గోతులు గురించి ఎన్నిసార్లు చెప్పినా వినేవారు లేరు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన మంత్రిగారు చాలా సౌమ్యులు, మనం ఏమి చెప్పినా వారికి బాధలేదు, ఆయన వినవలసిన అవసరం లేదు మనం ఏమి చెప్పినా జవాబు రాదు. మునిసిపల్ ఎలక్షన్స్ ఆపారు. మునిసిపాలిటీలకు ఇప్పుడు ఉన్నటువంటి ఆఫీసర్స్ పేర్లు మార్చారు రెండు మూడు మునిసిపాలిటీలు ఎలక్షన్స్ జరగకుండా ఎందుకు నడుస్తున్నాయో తెలియదు. కోర్టుకు వెళ్ళారు కాలేదని అన్నారు. మునిసిపాలటీలను గురించి ఎంత తక్కువ చెబితే అంత దేశానికి మంచిది. హైదరాబాద్ గృహనిర్మాణ సంస్థ ఒకటి వుంది. క్రిందటితడవ దానినిగురించి ఇక్కడ చర్చకు వచ్చింది. 6 ఎకరాలకు ఇవ్వవలసిన డబ్బు 6 లక్షల రూ అయితే ఒక ఎకరానికి చెక్ ఇచ్చిన తరువాత, ఇది తప్పుఅయింది ఏమిటి అని అంటే—చెక్ ఇచ్చాముగనుక మనం ఏమి చేస్తాం అన్నారు. మెహిదీపురం అని అక్కడ కట్టిన ఇండ్లకు ఎంత డబ్బు ఇవ్వాలో చెప్పమంటే ఇంతవరకు అది తేలలేదు. అవికట్టి ఆరు సంవత్సరాలు అయింది. అవి 20 వేలకో, 30 వేలకో కట్టారు ఇపుడు 50 వేలు అయింది అన్నారు ఇపుడు అక్కడ ఒక బ్యురోక్రాటిక్, రిటైర్ అయినవారిని తీసుకువచ్చారు. ఇప్పుడు మొత్తము పొలం — 4,700 ఎకరాలు ఎక్వయిర్ చేశారు ఇండ్లకోసం. కూకట్‌పల్లిలో ఏమి చేశారంటే—ఆ పొలం ఎవరిదో అయితే ఇంకొకరికి 5 వేల రూ ల చొప్పున డబ్బు ఇచ్చారు. అది ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు కట్టటంలేదుకదా అంటే, అవతల హిందూస్థాన్‌వారో ఎవరో ఇచ్చుకుంటారు, నీకు ఎందుకు అంటు న్నారు. మళ్ళీ లెక్క తీయమనండి. అది ఎవరిది అంటే—హాకా అని ఇక్కడ ఉన్నది. ఈ హాకాకు సంబంధించిన పొలం అది. ఈ హాకాకు సంబంధించినపొలం అక్కడ ఉన్న పెద్ద రైతులు అంతా మాది అంటే—మీరు మానుకోమని—వీరు

హైకోర్టుకు పోతే పోవద్దని చెప్పి—వాళ్ళకు హెవీ ధరలు ఇచ్చారు. ఈ డబ్బు అంతా ఎవరి నెత్తిన పడుతుంది? రేపు ఇండ్లు కట్టుకొనేవారి నెత్తిన పడుతుంది అందరికి ఈ విధంగా సౌకర్యం కలుగజేస్తున్నామంటున్నారు. ఎంతమందికి సౌకర్యం కలుగజేస్తున్నారు. అది అప్పర్ మిడిల్ క్లాస్ కూడ భరించలేని స్థితిలో ఉంది లోయర్ మిడిల్ క్లాస్ ఎవరో తెలుసా? 500 రూ. జీతం కలిగినవారు, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్- అంతా లోయర్ మీడిల్ క్లాసే వెయ్యి రూ ల పైన జీతం కలిగినవారుకూడ మిడిల్ క్లాస్‌వారే అవుతారేమో తెలియదు. తర్వాత మన మంత్రివర్గం ఏమి చేస్తున్నది అంటే—రెండువేల ఎకరాలు ఒకరికి. ..

విద్యాశాఖా మంత్రి (శ్రీ టి. వి. రాఘవులు)·—హాకా అంటే, ఎగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీ అనుకొంటాను. అంటే-టైటిల్ తెలియక టైటిల్ లేనివారికి డబ్బు ఇచ్చి ఎవరన్నా కొన్నారనా సభ్యుల అభిప్రాయం? ఏమిటి అని అడుగుతున్నాను వారు చెప్పకపోతే మేము ఎట్లా ఫాలో అవ్వాలి?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇక్కడ హాకా అని ఒకసంఘం ఉన్నది. ఆ హాకా సంఘాన్ని liquidate చేయడమా లేదా అనే సమస్య వచ్చినది అంతకు ముందు దానిలో ఒక ఆయన elect అయినాడు ఆయన కాస్త పెద్దమనిషి అయి నాడు మన ఆస్థి, మనం తీసుకుందాము అంటే నువ్వు అడగడానికి వీలులేదు పొమ్మన్నాడు రిజిష్ట్రారు అది వీళ్ళది, ఆ స్థలం వాళ్ళది మీకే యిచ్చేశాము. మేము వాడుకోలేదు కనుక మీరు తీసుకోండి అన్నారు. వీళ్ళది స్థలం అయితే వాళ్ళకు డబ్బు యివ్వము అన్నారు కోర్టుకు వెళ్ళడానికి వీరికి permission యివ్వ లేదు. కోర్టుకు వెళ్ళడానికి వీళ్ళకు ఎప్పుడైతే పర్మిషన్ యివ్వలేదో అప్పుడు అది liquidation కాలేదు. ఉండిలేదు. త్రిశంకు స్వర్గంలా ఉన్నది. ఈలోగా కూకటపల్లి ప్రక్కన వచ్చిన పొలానికంతా, ఏదైతే industrial గా ఉన్నదో heavy ధరకు assessment క్రింద యిచ్చారు. అది కాదంటారా అని అడుగు తున్నాము. ఇప్పుడు buildings కట్టడానికి announcement యిచ్చారు ఇవి ఎప్పటికి తేలవు మూడు సంవత్సరాలనుంచి పడేసి పెట్టారు. అది ఎందువల్ల allotments జరగలేదో తెలియదు. అదీ House Boarding పరిస్థితి. ఇక పంచాయితీకి [illegible] ఎక్కడమంచి ప్రారంభం అయినాము. గీతాచార్యుం [illegible] చెప్పారు. "[illegible]" అని వ్రాశారు. అప్పు తెచ్చుకోరా, [illegible] మనం ఏమి చేశాము? అప్పు తీసుకువచ్చి community development ఒకటి ప్రారంభించాము. Community development డబ్బు వస్తున్నదేమో ఊరికే పోతుందేమో, దానికి పెత్తనం లేకపోతే ఎట్లా అని పెత్తనంకోసం పంచాయితీలు పెట్టాము పంచాయతీలు పెట్టి దానికి కావలసిన staff అంతా యిచ్చాము. వాళ్ళు ఎప్పుడైతే డబ్బు యివ్వలేదో మిగిలింది staff కు వచ్చేటప్పటికి డబ్బులేదు అందువల్ల community development పోయి పంచాయితి సమితికి వచ్చినది పంచాయితి సమితి జిల్లాపరిషత్ అయింది. దీనికి దానికి ఒకటే integrated చేసేటప్పటికి, politics అంతా పైవరకు కావలెననే టప్పటికి యిది power politics క్రింద అయిపోయింది. Decentralise అన్నారు.

ఏమి decentralise అంటే corruption decentralise అయింది. అది ఎవరు చేస్తారు, official చేస్తారా ? non official చేస్తారా ? officials చేస్తే ఒకప్పుడు అయినా అడగగలుగుతాము. కాని దీనియొక్క వ్యవహారం వారే చెప్పారు. సమితి పెట్టినప్పుడు Adhoc Committees పెట్టి పాఠాలు నేర్పారు అధికారం ఎంత వస్తుందని నేర్చుకున్నారు. సేవకాదు వాళ్ళకు కావలసింది ఎంతఅధికారం వస్తుందని ఈ అధికారంలో ఎవరికి ఎంత భాగం అని నాకు ఎంత అంటే నాకు ఎంత మిగలాలి తినడానికి ? ఏమి లాభం ఉన్నది. అందుచేత ఎవరు దొరుకుతారు ? వీళ్ళకు ఏమన్నా డబ్బులేదు. అధికారం అంటే రెండే ఉద్యోగం యివ్వాలి లేకపోతే డబ్బు యివ్వాలి. ఉద్యోగం యిచ్చేందుకు ఉద్యోగాలు లేవు డబ్బు యివ్వాలి డబ్బులేదు. కనుక టీచర్లందరిని పంచాయితికి ఒప్పజెప్పాము అంటున్నారు. ఒకడిని transfer చేసి యింకొకడిని transfer చేస్తే ఆరుగురు యింటి చుట్టూ తిరుగుతూ ఉంటారు. Power అగపడుతుంది మొత్తం set up అంతా తయారుచేసి యిది తీసుకువచ్చారు. ఇవ్వాళ ఏమి అయింది ? ఇవ్వాళ ఆ వైపునుంచి కూడ అనుకున్నంత జరగలేదు అంటున్నారు. అసలే జరగలేదు అంటే బాగా ఉండదు ఆ వైపునుంచి అసలే జరగలేదు అంటారా ? కనుక అనుకున్నంత జరగలేదు అని వాళ్ళు చెప్పడంతోటే యధార్థం బైటపడిపోయింది ఇవ్వాళ పంచాయితీలకు school administration యిచ్చారు. ఇప్పుడు సమితి ప్రెసిడెంట్ దగ్గరకువెడితే, వీళ్ళంతా మా చుట్టూ ఎందుకో మాకు అర్థంకావడంలేదు అంటున్నారు. ఇప్పుడు వాళ్ళను ప్రింగేటట్లు ఉన్నారు వాళ్ళకు జీతాలులేవు. దీనిలో యిచ్చిన funds ఏమైనాయి ? Old feudalism పోయింది. క్రొత్త feudalism ను create చేయడానికి పెద్దరైతాంగం ఎవరైతే ఉన్నారో వాళ్ళందరికి అన్నీ యిచ్చేశాము. క్రింద ఉన్నటువంటి బీదవాడికే ఏమి సౌకర్యం లేకుండాపోయింది పొరపాటున మధ్యలో ఎక్కడో వస్తూఉంటుంది. 1%, 2% వస్తూఉంటుంది. హరిజన సమస్య. ఇవ్వాల్టి రోజున పంచాయితీ రాజ్యంలో హరిజనులంతా అణగిపోయినారు వాడికి యిల్లు కావాలంటే వీళ్ళ permission కావాలి పెద్దరైతు పొలం పుట్టుకోడానికి ఊళ్ళో పర్మిషన్ యిస్తారా ? వాళ్ళు చివరకు ఒప్పుకొనేటప్పటికి ప్రభుత్వంకూడ ఆలోచిస్తోంది. అందువల్ల ప్రతి తడవ మారిస్తే బాగాఉండదు అని వారు చెప్పారు ఎన్నిరూపాలు దాల్చిందంటే దశావతారాలు అయింది. High Power Committee ఒకటి వేశారు. ఇది ఎట్లా ఉన్నది అంటే ఉద్యోగంలోకి రమ్మనమంటారు. మళ్ళీ మార్చాము అంటారు. ఒకసారి integration ఒకసారి disintegration దీనిలో వచ్చేటటువంటి ఉద్యోగస్థులంతా ఎక్కడికిపోయింది. ఈ మధ్యలో జిల్లాపరిషత్‌లు పై నుంచి కావలసినంత power ఉపయోగపరచుకొని యిప్పుడు అది లేలక క్రొత్త కమిటి వేశారు M. T. Raju Committee. మొట్టమొదట Block developments పెట్టడానికి కారణం రెవిన్యూ డిపార్టుమెంటుకు మొత్తం అప్పజెప్పడంతో ప్రారంభం అయింది. అయితే ఒకటి ఉన్నది. రెవెన్యూ డిపార్టుమెంటులో కాగితం అయినా ఉంటుంది తక్కిన Departments కు ఈ Department కు అదే తేడా. పాత అలవాటు ఉన్నది కనుక records అయినా maintain చేస్తారు. వారికి పనిపాటు లేకపోయినా records ఎట్లా ఉన్నాయి అని చూస్తారు. వాళ్ళు ఉండబట్టి ఈ మాత్రం

records ఉన్నాయి. లేకపోతే లేదు అసలు democracy లో ప్రధానమైనది audit ? Audit ఎప్పుడు జ్ఞాపకం వచ్చినది ; 4 సంవత్సరాలు అయిన తరువాత audit జ్ఞాపకం వచ్చినది 4 సంవత్సరములు అయిన తరువాత audit జ్ఞాపకం వచ్చేటప్పటికి క్రింద ఉన్నటువంటి సమితి ప్రెసిడెంటు జిల్లాపరిషత్ ప్రెసిడెంటు వాళ్ళంతా వెళ్ళిపోయినారు Political గా important ఉన్నటువంటి గుంటూరు జిల్లాపరిషత్ యొక్క building కు యింతవరకు administrative sanction లేదు. కట్టి 4½ సంవత్సరాలు అయింది ఏమి అయిందని అడిగితే Engineer మాట్లాడడు. Department మాట్లాడదు Sub-committee కూడ వేశారు. పైనుంచి record తేవాలి. వాళ్ళు ఎవరూ పంపించరు Teachers ను తీసుకువచ్చి పీటికి ఒప్పజెప్పారు నలుడికథ చదివినప్పుడు చెప్పారు. నలుడు దమయంతి ఎందువల్ల విడిపోయినారు అని అడిగితే వాళ్ళు పూర్వజన్మలో దంపతులను విడదీశారు అందువల్ల యిలా ఆయినారని చెప్పారు నేను అనుకుంటాను ఈ పంచాయితీ సమితులలో ఉన్నవాళ్ళంతా నలుడు దమయంతి ఆయిపుడతారు ఎందుకంటె భార్యభర్తలను దూరం చేయడమే వీళ్ళపని అంతకన్న యింకొకటి ఏమిలేదు. మేము transfer చేయలేదు అని నిన్న మంత్రిగారు చెపుతారు ఎవరిమాట నమ్మేటట్లు ? మమ్మల్ని కళ్ళు మూసుకోమంటారా ? తెలుగులో ఒక సామెత ఉన్నది ఎవడి భార్య పేరు వాడికి తెలుసు కాని చెప్పడు. సిగ్గుకదా, అట్లాగే వారికి తెలుసు కాని చెపితే ఎట్లా ? Administration గదా ; వారే చేస్తున్నారు ఎవరో చేయడం దేనికి ? కిర్లంపూడిలో కూర్చొని teachers నందరిని transfer చేసినది ఏవరు ? అని అడుగుతున్నాను ఎవరికివారు తప్పించుకోడానికి ప్రయత్నిస్తారు అంతా పెద్దమనుష్యులే. ఈ administration మొత్తం cobweb of politics గానున్నా, feudalism నకు గాస్రూట్సు ఈ రెండు ఎప్పుడైతే కలిపారో అప్పుడే మన democracy పైనుంచి దెబ్బతినే ప్రమాదం వస్తుంది. Education దెబ్బ తినిపోయింది Education ను రక్షించాలి అనేటట్లయితే దానిని యివ్వాలిపైనా separate చెయాల్సిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. అయితే మీకు ప్రజలమీద విశ్వాసంలేదా అని అనవచ్చు. ప్రజలమీద విశ్వాసం ఉండబట్టే యింతవరకు వచ్చాము ప్రయాణము చేసిచేసి విసుగు వచ్చినది. అచ్చంపేటకు సత్తెనపల్లికి ఒక రోడ్డుఉన్నది. అది జిల్లాబోర్డుది. జిల్లాబోర్డు రదు అవడంతోటే సమితులకు యిచ్చారు. ఆ సమితులు మూడుమార్లు అటుయిటు తిరిగినవి. ఈ రోడ్డు బాగుచేయడానికి ఎవరికి డబ్బులేదు. 10 సంవత్సరాల నుంచి ఆ రోడ్డు బాగుచేయలేదు. బస్సునడిచే routes అన్నీ జిల్లాపరిషత్ క్రింద యిస్తే నయం. ఒకదానికొకటి integrate చేసుకోవచ్చుననుకున్నాము. 17 మైళ్ళ సమితులు రోడ్డు 26 మైళ్ళు ముత్యాలకు వచ్చేరోడ్డు highways ఆ Highways కు పోవాలి అనేటట్లయితే దీనిమీదుగా పోవాలి. ఇది 15 సంవత్సరాల నుంచి 6 మారులు grant చేశారు క్రిందటి తడవ లక్ష్మీనరసయ్యగారు grant చేశాము అన్నారు ప్రతివారు grant చేస్తూనే ఉన్నారు అక్కడ మాత్రం రోడ్డున మనిషి పోవడానికి వీలులేదు R T C వాళ్ళను అడిగితే విరిగిపోతున్నదండి అంటారు వాడి సామాను విరగడంకాదు ఎక్కినవాడి నడుంకూడ విరిగిపోతున్నది. సత్తెనపల్లిలో water scheme ప్రారంభించారు. అది 10 వేలతో ప్రారంభించారు,

రెండు లక్షలతో ప్రారంభిస్తాము అన్నారు ఇది అక్కడికి పంపించరు. అది పూర్తి కాదు ఇది ప్రతివాళ్ళకు అనుభవం. ఈ administration లో reorganise చేసే పద్ధతి ఏదో ఆలోచిస్తున్నారు ఆ రిపోర్టు ఒకవిధంగా correct Co ordination లేదని ఎమ్. టి రాజు గారి రిపోర్టులో ఉన్నది. ఒకటే మంచిమాట ఉన్నది District level లో coordination కు, జిల్లా కలెక్టరుకు directorate కు ఉండే అధికారాలన్నీ యిచ్చేటట్లయితే వారికోసం రోజు కాగితాలు చూసుకొనే బదులు immediate గా యివ్వవచ్చునన్నారు. అది ఒక్కటే నేను appreciate చేస్తాను. అది బాగా ఉన్నదని చెపుతున్నాను Administration లో చాల చిక్కులు ఉన్నాయి. వీటి అన్నిటికి coordination ఎవరికి చెప్పినాలేదు. పంచాయితీరాజ్ అనేది దేశంలో anarchism create చేసినది. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్నట్లయితే integrated plan కాకుండా దేనికది ఉంచండి అప్పుడు బ్రతుకుతుంది. లేకపోతే లేదు Teachers ను వాళ్ళ భార్యలను ఒకచోటే ఉండేటట్లు, ఎవరింట్లో వారిని ఉంచడానికి ప్రయత్నించమని కోరుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్·—ఇంకా ఏడెనిమిది మంది స్పీకర్సు వున్నారు. 6 గంటలకు మనం క్లోజ్ చేయాలంటే వైండింగ్ అప్‌కు అర్ధగంట కావాలనుకుంటాను కాబట్టి మీరంతా ఒప్పుకుంటే ఇంకొక అరగంటగాని ముప్పావుగంటగాని ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుంది.

కొంతమంది గౌరవ సభ్యులు —ఎక్స్‌టెండ్ చేయండి.

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) —అధ్యక్షా, పంచాయతిరాజ్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన యీ పద్దును నేను సంపూర్ణంగా బలపరుస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి తెస్తున్నాను దేశంలో స్థానికాభివృద్ధి జరగాలన్నప్పుడు అట్టడుగున ప్రాథమిక దశలో వున్న గ్రామం బాగుపడవలసిన అవసరం వుంది గ్రామ పరిపాలనా నిర్వహణకు గ్రామ ప్రజలందరియొక్క సమ్మతితో యీ పంచాయతీలు వ్యవహారం చేస్తున్నాయి అందుచేత, మొట్టమొదటగా గ్రామాభివృద్ధి జరగాలి. అది గ్రామాలలో వయోజనులందరిచేత ఏర్పాటు చేసుకోబడిన పంచాయతి వుంటేనే తప్ప జరగదన్నది ఒక ప్రధాన సూత్రంగా అంగీకరించబడింది. ఇంకా కొన్ని గ్రామాలలో పంచాయతీలు ఏర్పాటు చేయడం జరగలేదు నెహ్రూ పండితుడు ఒకసారి ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ వ్యవస్థ వుండాలన్నారు, ఒక పాఠశాల వుండాలన్నారు ఒక సహకార సంఘం వుండాలన్నారు ఆ సూత్రాన్నిబట్టికూడ గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనుకున్నప్పుడు విధిగా ప్రతి గ్రామానికి ఒక పంచాయతి వుండాలనే దానిని అమలు జరపాలి. కంకిపాడు నియోజక వర్గములో తోట్లవల్లూరనే ఒక గ్రామం వుంది దానికి రెండు మైళ్ల దూరాన మూడువేల జనాభా కలిగిన గ్రామాలు — వల్లూరిపాలెం, భద్రిరాజుపాలెం వున్నాయి కొన్ని గ్రామాలకు శివార్లుగా వున్నాయి. కొన్ని పెద్దవాటికి కూడ పంచాయతి వ్యవస్థ యింకా ఏర్పడలేదు ఇదివరకు యీ ప్రపోజలు వచ్చి బైఫర్కేట్ చేయడం, మళ్లా ఎన్నికలు వచ్చినప్పుడు ఆపివేయడం జరిగింది ప్రతి గ్రామానికి ఒక పంచాయతి వుంటేనేతప్ప ఆ గ్రామ అభివృద్ధి

కార్యక్రమాలు జరగవన్న ప్రధానసూత్రం ప్రకారం ఇంతకుముందు ఆపబడిన బైఫర్కేషను మళ్లా పునరుద్ధరించి ఆయా గ్రామాలలో తప్పకుండా పంచాయతీలు ఏర్పాటు చేయాలని నేను సవినయంగా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను సమితులు వికేంద్రీకరణ సిద్ధాంతములో భాగములై, ఆ ప్రకారం వివిధ గ్రామాలకు లింక్ ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలు జరపాలన్న ఉద్దేశం ఎందువల్ల ఆచరణలో విఫలమైనట్లు కనుపిస్తున్నదో పునరాలోచించవలసి వుంది. గ్రామంలో ఏకగ్రీవంగా పంచాయతీలు ఏర్పాటు చేసుకోవాలన్న విధానానికి యీ పంచాయతి సమితుల అధ్యక్షుల ప్రభావంవల్లనో, యీ ఎన్నికల ప్రభావంవల్లనో పై తగాదా క్రిందికి, క్రింది తగాదా పైకి ఒకదానికొకటి పాస్ అవుతున్నాయి దీనిని గురించి పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న సమితుల నిర్వహణకు అవసరమైన వనర్లు, పెట్టుబడి చాలవనేది యీ పద్దు స్పష్టంగా నిరూపిస్తున్నది. గత సంవత్సరం—66—67 లో 7 కోట్ల 32 లక్షల 18 వేలు కేటాయిస్తే యీ 67—68 లో 4,68,79,000 రు లు మాత్రమే కేటాయించారు. రాష్ట్రం మొత్తంమీద 321 పంచాయతి సమితులు వున్నాయి. ఈ 321 సమితులలో అభివృద్ధి కార్యక్రమాలు మైనరు ఇరిగేషను, రక్షణనీటిసరఫరా పథకాలు, శిక్షణ కేంద్రాలు, ఇతర కార్యక్రమాలు అమలు జరుపుకోడానికి యీ నిధులు చాల పరిమితం ఈ పరిస్థితులలో ఇప్పుడున్న సమితి వ్యవస్త అట్లాగే వుండాలా లేక కొంచెం పెద్దదిగా చేసి వనర్లు ఏర్పాటు చేయడం మంచిదా అనేది పునరాలోచించడం మంచిది. రాష్ట్ర ఆదాయానికి భూమిశిస్తు విధానం ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తూనేవుంది అది ఆమోదించబడిన తరువాత గ్రామంలో నుంచి హెచ్చుగా వస్తున్న రెవిన్యూ ఆదాయములో పంచాయతీలకు 20% అయినా కేటాయించినట్లయితే గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు తగిన వనర్లు ఏర్పడతాయి ఇప్పటికే గ్రామాలలో ఇండ్ల పన్ను, బండ్ల పన్ను, సైకిలు పన్ను, వృత్తి పన్ను మినహాయించకుండా—25 పైసలు, అర్ధ రూపాయి శక్తికొద్దీ వసూలు చేయడం జరుగుతోంది గ్రామాలలో ఆదాయం సమకూర్చుకోడానికి తగిన వసతులు లేవు. అందువల్ల, రెవిన్యూకోసం తేబోతున్న చట్టములో కొంత వాటా మినహాయిస్తే తప్ప గ్రామాల ఆర్థికాభివృద్ధికి, సాంఘికాభివృద్ధికి సక్రమమైన నిధులు ఏర్పడవని మనవి చేస్తున్నాను. ఈ పద్దులో సిబ్బంది శిక్షణ కేంద్రాల క్రింద ఖర్చును [illegible] ఎక్కువగానే వుంది. అసలు దబ్బులేని పరిస్థితులలో యీ శిక్షణా [illegible] గ్రామస్థ వున్నప్పటికీ కూడ వాటిమీద ఖర్చు తప్పించడం మంచిది. ఈ రోజుల్లో పంచాయతి అధ్యక్షులుగాని, సభ్యులుగాని తెలుసుకొని విషయాలు అట్టే వుండటం లేదు. అందువల్ల శిక్షణకోసం పెట్టే ఖర్చు తగ్గించడం మంచి విషయమని మనవి చేస్తున్నాను. [illegible] ఇరిగేషను సమితులకు యివ్వడం మంచిదని మనవి చేస్తున్నాను. రోడ్ల నిర్వహణ విషయంలో సమితులు ఒక గ్రామానికి, మరొక గ్రామానికి వున్న ఒకటి, రెండు మైళ్ల రోడ్ను కూడ నిర్వహించడం కష్టంగా వుంది కొన్ని ప్రాంతములలో మట్టి రోడ్డులు అయితే ఏర్పాటు చేసుకోడానికి సాధ్యమవుతుంది కాని కంకర, రబిష్ వేయాలంటే సమితులకు శక్తి సామర్థ్యాలకు మించిన పని అవుతోంది. రోడ్లకోసం ఎక్కువ నిధులు కేటాయించడం అవసరం, చెరకు ఏరియాలలో వసూలవుతున్న సెస్సులు ఆయా

గ్రామాలలో రోడ్లకు, వాటి మరమ్మతులకు వినియోగించాలని మనవి చేస్తున్నాను. భూమిలోవున్న జలాన్ని పైకి తీసి ఇరిగేషను అభివృద్ధి చేయాలనే అభిప్రాయం వుంది. ప్రతి సమితిలో ఏమి చేసినా చేయకపోయినా, హాండ్ బోరింగు, పవర్ డ్రిల్స్, హాండ్ డ్రిల్స్ ఇలాంటి వసతులు కలుగజేస్తే బాగుంటుంది. ఒక హాండ్ డ్రిల్ సంవత్సరానికి 15-16 నూతులకు జవాబు ఇస్తున్నట్లు తెలుస్తోంది ఒక సమితికి యిచ్చినట్లయితే 5 సం॥ల కాలంలో వంద చోట్ల బావులు వేయడానికి ఏర్పాటు అవుతుంది గ్రామాలలోని హరిజనవాడలో వీధి దీపాలకోసం ఆదనంగా వంద రూపాయలలో పది రూపాయలు వ్యయ పరచవచ్చును. హరిజనవాడలలో విద్యుచ్ఛక్తి ప్రొవైడ్ చేసినట్లయితే, ఇది ఇప్పుడు ఆచరణలో లేదు ఎక్కడైనా ఆచరణలోకి వస్తే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు లైన్స్ ప్రొవైడ్ చేయడానికి యిబ్బంది చేస్తున్నారు దీనిని గురించికూడ ఆలోచించాలని మనవి చేస్తున్నాను బలవర్ధక ఆహార పథకం క్రింద ఒక్కొక్క సమితి 17 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం యిస్తున్నట్లు, ఇప్పుడు అమలులోవున్న 45 సమితులలో ప్రపంచ శిశు సంక్షేమ సంస్థవారు ఒకకోటి రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వుంది ఈ పద్దు క్రింద వారి సహాయం ఇతర సమితులకు కూడ లభించే అవకాశం వుంటే వాటికి కూడ విస్తరింప జేయాలని కోరుతున్నాను ఈ కొద్ది విషయాలు మీ ద్వారా ప్రభుత్వం ముందు పెట్టడానికి సావకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ, ముందుముందైనా మాకు కూడ కొంచెం ఎక్కువ సమయం కేటాయించే విషయం ఆలోచించాలని మనవి చేస్తున్నాను జైహింద్.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ (ఖమ్మమ్) :— అధ్యక్షా, మునిసిపల్ డిమాండ్ పైనా అభిప్రాయాలు కొన్ని చెప్పదలచుకున్నాను 1965లో కొన్ని మునిసిపాలిటీలకు వాయిదా వేయబడిన ఎన్నికలు ఈ సంవత్సరం అక్టోబరులో జరుపుతామని ప్రకటన చేసారు కాని అది కూడా జరుపుతారా అనే సందేహం కలుగుతోంది. మన దేశానికి ఎప్పుడూ ఎదో ఒక అత్యవసర పరిస్థితి ఉందని మాట్లాడుతూ ప్రభుత్వం దానిని సాకుగా తీసుకుని ఎన్నికలవంటి కార్యక్రమాలను కుంటుపరచడానికి వెనుకాడడం లేదు ఈ అక్టోబరులో జరుగుతాయన్న ఎన్నికలు జరుగుతాయని నేను అభిప్రాయపడడం లేదు మా ఖమ్మం పట్నంలో 50 వేల మంది నివశిస్తూంటారు. ఒక మూల నుంచి మరొక మూలకు వెళ్ళాలంటే నడిపట్నంలో రైల్వే లైన్ ఉంది. రైల్వే రోడు cross చేయడానికి గంటలతరబడి క్యూలో ఉండే గత 20 సంవత్సరాలుగా ఉన్నదే ఇబ్బందిని తొలగించడానికి పైన ఒక వంతెన ఏర్పాటు జరుగుతోంది దానిని ఒక పథకంగా తీసుకున్నారు. ఈ సంవత్సరం ముగియవలసి ఉన్నది. దానిని పూర్తి చేయడానికి కొన్ని కుంటిసాకులు చెబుతున్నారు రైల్వే వంతెనను crossing level వరకు తెచ్చి దానిని fill up చేయకుండా డబ్బులు లేవని దానిని అట్లాగే ఉంచార్లు [illegible] complete గా నిర్మాణం కాకపోతే ప్రజల రాకపోకల సౌకర్యాలకు అంతరాయం కలగడం జరుగుతుంది ఇప్పుడే చాలామంది భయాన్ని వ్యక్తపరచడం జరిగింది [illegible] ఈ రైల్వే లైన్ మీద నిర్మించే వంతెనను తక్షణం [illegible] ఈ [illegible] provide చేయవలసిన అవసరం ఉందని

నేను అభిప్రాయపడుతున్నాను పట్టణానికి నీటి కొంత హెచ్చుగా ఉన్నది, రైలు కట్ట ఇవతల కొంత నీరు లభిస్తున్నది. అవతలవైపు కలెక్టరేటు, హాస్పటల్ వగైరాలు ఉన్నచోట నీటి సౌకర్యం లేక చాలా కార్యక్రమాలు కంటుపడుతున్నాయి ఆ వైపు నీళ్లు త్వరగా పంపించవలసిన అగత్యం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఇటువంటి నీటి సౌకర్యాల పథకాలను డబ్బు లేదనకుండా ఎక్కువగా చేర్చాలని నా అభిప్రాయం. పంచాయితీ రాజ్ పరిపాలన విషయంలో చాలామంది సభ్యులు రకరకాల అభిప్రాయాలు చెప్పారు ఆ అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తూ పంచవర్ష ప్రణాళికల వ్యవస్థమనకు వచ్చిన తరువాత చాలావరకు పాలకవర్గమైన కాంగ్రెసు పార్టీకి సంబంధించిన పంచాయితీ అధ్యక్షులున్నచోట తమ ఏజెంట్లను సృష్టించుకోడానికి ఉపయోగపడింది కాని ప్రజానీకానికి ఉపయోగపడింది అనుకోడానికి లేదు, రైతులు అధికాహారాన్ని ఉత్పత్తి చేయడానికి కావలసిన ఎరువులు సద్వినియోగం కాకుండా చేసిన ఘటనలు అనేకం ప్రభుత్వ దృష్టికి తెచ్చాము గత సంవత్సరం తరిమెలపాలెం సమితిలో పంపక విధానం V L W. లెవెలులో గ్రూపు విలేజెస్ పద్ధతిపై పంపకం జరిగింది. ఖమ్మం నియోజకవర్గంలో మించుకొండ గ్రామంలో సహకార సంఘానికి ఇచ్చారు. తోపుడుపల్లికి ఇవ్వవలసిన 70 బస్తాలు ఒకేరోజు V.L.W. పై force చేసి blackmail చేయడం జరిగింది ఈ సంఘటన పరిశీలన చేసినప్పుడు సమితిలో కార్యకర్తలుగా ఉన్నవారు, వారికి ఏజెంట్లుగా ఉన్న పెద్దలు సర్టిఫికేట్లు వగైరాలు తీసుకుని ఇవ్వడం జరిగింది. ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది తక్షణం ప్రాసిక్యూట్ చేయడానికి కావలిసిన సమాచారం అందించినా అలక్ష్యం చూపించారు. కాంగ్రెసువారు ఈ పని చేశారు కాబట్టి వారిని ప్రాసిక్యూట్ చేయడానికి వీలు లేదనే అభిప్రాయం ఇంతవరకు అట్లాగే ఉంచారు. మంత్రుల దృష్టికి వచ్చినప్పుడు ఎలాంటి fraud జరుగకుండా రైతాంగం fertilisers ను సద్వినియోగం చేసి పంటలకు దోహదం కలిగించే పద్ధతి చూడాలని నా అభిప్రాయం. రోడ్లకు సంబంధించినంత వరకు సమితులలో జరుగుతున్న అనేక [illegible] మనం ఇక్కడ చూడాలంటే సమయం చాలదు. మారుమూల గ్రామాలలో [illegible] పట్టించుకున్న పాపాన పోలేదు. వాటి [illegible] తప్ప మారుమూల గ్రామాలకు, రాక [illegible] తల పెట్టలేదు. ఇక గ్రామాలు [illegible] 200 [illegible] అవస్థలు పడుతున్నారు. [illegible] 9-10 మైళ్ళు బాలెంతులతో ప్రయాణం చేస్తూ అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించాలని మనవిచేస్తున్నాను. ఇక మంచినీటి సౌకర్యాల విషయం-నా నియోజకవర్గంలోని 2,200 గ్రామాలలో ఈర్లపూడి గ్రామం 19 శివార్లతో పంగిడి అని ఒక శివారు గ్రామంలో హరిజనులను లంబాడీలు అంటుకోనివ్వరు. అక్కడ మంచినీళ్ళకు చాలా అవస్థ ఇంటింటికి మంచినీటికి తిరుగవలసొంది, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన బాధలు దండకంమాదిరి ఉంటాయి. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి గంగా సుబ్బరామిరెడ్డి (కాళహస్తి).—అధ్యక్షా, పంచాయితీ రాజ్‌పై రెండు రోజులుగా మన సభ్యులు చక్కని సూచనలు ఇచ్చారు నాకు తెలిసినవి కొన్ని మనవిచేస్తున్నాను. మనకు స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలైనా, పంచాయితీవికేంద్రీకరణ వచ్చి ఏడు, ఎనిమిది సంవత్సరాలైనా పల్లెలలో ఉండే జనానికి ఏమీ సౌకర్యం లేదని మనవిచేస్తున్నాను. పట్టణాలలో కొన్ని సౌకర్యాలున్నాయి. రోడ్లు, విద్యా సౌకర్యాలు, హాస్పటల్సు విషయంలో పట్టణాలలో చక్కగానే వున్నాయి. పల్లెలలో జనానికి మాత్రం ఏమీ లేదని చెప్పకతప్పదు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయమంతా పల్లెల ప్రాంతం నుంచే వస్తుంది కాని పట్టణాలనుంచి రాదని మనవిచేస్తున్నాను రివెన్యూనుంచి కాని స్టాంపు డ్యూటీ నుంచి కాని excise నుంచి కాని పల్లె ప్రాంతాలనుంచే ఎక్కువ ఆదాయం నుంచి వస్తున్నది సినీమా థియేటర్ల నుంచి వచ్చే entertainment tax పూర్తిగా పట్టణవాసులకే పోతుంది కాళహస్తిలో జనం కొద్దిమంది అయితే చుట్టుప్రక్కల రెండు లక్షల మంది ఉన్నారు. కాళహస్తిలోని 20 వేల మంది మాత్రమే అక్కడ సినీమాలు చూడడం లేదు. చుట్టుప్రక్కల ప్రజాసంఖ్యను బట్టి భాగించి పంచాయితీలకు ఆదాయం కల్పించ కూడదా అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి నాలుగు కోట్ల జనం నుంచి మొత్తం 200 కోట్లు వస్తోంది. నిజానికి అదుడును అంతా మూడు కోట్ల జనం మాత్రమే ఇస్తున్నారు. అంటే మనిషికి రు. 50 లు కంటె ఎక్కువగా ఇస్తున్నారన్నమాట మా పంచాయితీలో రెండు వేల జనాభా ఉంటే ఆదాయం వెయ్యి రూపాయిలు, మనిషికి అర్థరూపాయి అన్నమాట. దానితో ఏ సౌకర్యాలు చేయలేరు. వాటికి బావులు త్రవ్వగలుగుతారా, రోడ్లు వేయగలుగుతారా, విద్యా సౌకర్యాలు ఇవ్వగలుగుతారా? అట్లా కాకుండా 200 కోట్లను జనాభాను బట్టి పంచితే గ్రామాలు బాగుపడతాయి అందుకని పంచాయతీరాజ్ రామరాజ్యమని మాటలు చెప్పడం జరుగుతున్నది గాని చేతలలో ఆచరణపూర్వకంగా యేమీ లేదు. తినడానికి తిండిలేదు, కట్టుకొనడానికి గుడ్డలేదు కానిటేషను లేదు, లెట్రిన్సు లేవు. తలకు అర్థరూపాయ ఆదాయంతో యేమిచేయగలుగుతారు. అందుచేత పంచాయతీరాజ్ మంత్రిగారు కేబినెట్టు మీటింగులో సంఘర్షించి మాట్లాడి యెక్కువ ఆదాయము వచ్చేటట్లుగాచేస్తే గ్రామాలు బాగుపడతాయి గాని మాటలతో బాగుపడవు. వచ్చేదుడ్డు పోయిన సంవత్సరం 732 లక్షలు పంచాయతులకు యిచ్చారన్నారు. ఈ సంవత్సరం దానిని 468 లక్షలకు దించేశారు ముందు 732 లక్షలు యిచ్చినప్పుడే గ్రామాలకు సౌకర్యము లేకపోతే దుడ్డు తగ్గించిన తరువాత సిబ్బందికి. జీపులకు, పెట్రోలుకు, గాలికి పోతుందిగాని గ్రామాలకు సౌకర్యం జరగదు. 468 లక్షలతో గ్రామాలకు [illegible] పెడతారు? అందుచేత నేరుగా పంచాయతులకు చేరడానికి గ్రూపు [illegible] స్పెషలు ఆఫీసరును వేసి అక్కడవచ్చిన దుడ్డు డైరెక్టుగా అందచేస్తే [illegible]. పంచాయతీగా ఉండే టవున్సును మునిసిపాలిటీ చేస్తున్నారు. మూడవ క్లాసు ఉన్న మునిసిపాలిటీని రెండవక్లాసు మునిసిపాలిటీగాను, రెండవ క్లాసులో ఉన్న మునిసిపాలిటీలను ఏ క్లాసు మునిసిపాలిటీలుగాను చేస్తున్నారు. కాని పంచాయతులుగా ఉన్న గ్రామాలను [illegible] చేయడం లేదు. అవి అప్‌గ్రేడు కాకుండా లో గ్రేడులోనే ఉండిపోతున్నాయి. ప్రతి సంవత్సరం జనాభా పెరిగి

పోతున్నది వారికికూడా ఉత్సాహం ఉంటుంది. ఆశ ఉంటుంది గ్రామానికి కావలసిన సౌకర్యములు యెక్కడినుంచి చేసుకోగలుగుతారు ఉత్తచేతితో మూర వేయడమేగాని గట్టిచేతితో మూరవేయడానికి వీలులేదు పంచాయతులకు ఆదాయం కల్పించి గ్రామాలకు సౌకర్యం యేర్పాటుచేస్తే రామరాజ్యం యేర్పడుతుంది టవున్సులో అప్పులు కావాలంటే కో-ఆపరేటివు బ్యాంకులదగ్గర తెచ్చుకోవచ్చును కాని గ్రామాలలో కావాలంటే లేదు. రెండుమూడు రెట్ల వడ్డీకితెచ్చుకొనడమే కాక వారి దాక్షిణ్యం మీద ఆధారపడవలసివస్తున్నది మడక నాకే ముందు తోలాలి, వోటు నాకే వేయాలి మొదలైనషరతులను మన్నించవలసివుంటున్నది మధ్యవర్తి లేకుండా రైతులకు అప్పులు దొరకడం లేదు అందువల్ల మనీలెండింగు బిజినెసు లేకుండా చేయాలి యెప్పుడైతే బయట వడ్డీరాదో అప్పుడు 9 రూపాయల వడ్డీకి బ్యాంకులలో వేసుకుంటారుబ్యాంకువారు 12 రూపాయలకు రైతులకు అప్పు యిచ్చుకోవచ్చు అప్పులు యిచ్చేటప్పుడు సాల్వెన్సీ సర్టిఫికేటు, యెన్కంబరెన్సు లేదనే సర్టిఫికేటు తహసిల్దారు సర్టిఫికేటు మొదలైనవి తీసుకొని రమ్మంటారు. దానికిగాను వేయి రూపాయలు అప్పుతెచ్చుకొనడానికి 300 రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది అటువంటిదిలేకుండా పాసుబుక్కు ఉంటే అప్పు దొరికేటటువంటి యేర్పాటు చేయాలి. రైతులకు ప్రభుత్వం యిచ్చే సహాయం నేరుగా యివ్వాలి. మధ్య దళారులవల్ల చాలా కష్టాలున్నాయి గ్రామాలు బాగు పడాలంటే యీ విధముగా చేయండి. కాళహస్తి తాలూకాలో కాళహస్తినుండి తిరుపతికిపోయే రోడ్డు తప్ప వేరొక చెప్పతగిన రోడ్డులేదు. 400 గ్రామాలలో 40 గ్రామాలకు మాత్రమే రోడ్డుసౌకర్యమున్నదికాని తక్కిన గ్రామాలకు రోడ్డు సౌకర్యము లేదు కాళహస్తినుండి పాపానాయుడుపేట వెళ్లేదారిలో 150 గ్రామాలున్నాయి. వారు తిరుపతికి పోవాలంటే డోలీలలో పోవలసినదేకాని బండ్లమీద పోవడానికి లేదు. 2-3 యేర్లు 9 నెలలు అడ్డంగా ఉంటాయి బస్సురూటు యేర్పాటుచేస్తే ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది గ్రామాలలో యిటువంటి కష్టాలున్నాయి నా నియోజకవర్గం లోనేకాదు మిగత చోట్లకూడా ఉన్నాయి. నేను మిగత పార్టీలవారినికూడా హాస్టలులో కలిసినప్పుడు అందరూ విమర్శచేసినవారేగాని బాగుందని చెప్పినవారులేరు. తలసరి ఆదాయం [illegible] పనులు చేయడం కష్టం పంచాయతులకు ఆదాయం [illegible] స్పెషలు ఆఫీసరును యేర్పాటుచేసి [illegible] ఈ అవకాశం యిచ్చినందుకు తమకు [illegible] అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను [illegible]

శ్రీ పి. రామారావు (విజయనగరం) — [illegible] భారతదేశం యొక్క భాగ్యమో దౌర్భాగ్యమో గాని సోషలిజము అనేటటువంటి పద్ధతిని ప్రభుత్వం అంగీకరించింది ప్రజలను అంగీకరింపచేస్తున్నది మునిసిపాలిటీలకు సంబంధించినంత వరకు రెండుమూడు విషయాలు చెబుతాను మాది చాలా పురాతనమైన గ్రామం. ఇప్పటి వరకు యెంతమంది అధికారంలోకి వచ్చినా దాని అభివృద్ధి యింతవరకు కనపడలేదు. లక్ష పదిహేనువేల జనాభా గలిగిన ప్రదేశంలో యెప్పుడో 70 సంవత్సరాలక్రితం వేసినటువంటి నీటి కొళాయిలే నేటివరకు అభివృద్ధి లేకుండా అలాగే ఉన్నాయి. అప్పటి జనాభా ప్రకారం 35 వేలు 40 వేలు సంఖ్య ఉండేది. దానికి అనుగుణంగా యింకా

హెచ్చుచేసి అప్పుడు ప్లాన్సు వేశారు మా గ్రామం మధ్య పల్లం, యీ కొసను, ఆ కొసను యెత్తుగా ఉంది. ఈ మధ్య గౌరవనీయులైన మంత్రిగారు కొత్త అగ్రహారం అనేచోట కట్టిన టాంకుకు ఓపెనింగు సెరమనీ చేసి ఆ భాగంలో ఉన్నటువంటి ప్రజల కష్టసుఖాలను తీర్చినందుకు ఆ ప్రజల తరఫున ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అదే మాదిరిగా యింకొక ప్రక్కన దాసన్నపేట అనే భాగానికి నీటి సప్లయి యేమీ అందడం లేదు. బాధపడుతున్నారు. అక్కడ యెక్కువ జనాభా పేద ప్రజానీకం. దాని గురించి కూడా ప్రభుత్వం యేదో ప్లాను వేసినది, త్వరలో చేస్తామని అన్నారు. అది చేసినట్లయితే వారి ఉపకారము తరతరాలుగా చెప్పుకొనడానికి అవకాశం ఉంటుందని మంత్రివర్యులకు విన్నవిస్తున్నాను. నాలుగు మైళ్ల దూరంలో ఉన్న అయ్యన్నపేట గ్రామం అగ్నికి ఆహుతైనది. ఎలక్ట్రిసిటీ కోసము వేసిన కర్ర పోల్సు కూడా కాలిపోయాయి యింతవరకు దానిని రిప్లేసు చేయడంగాని యినుప పోల్సు వేయడంగాని జరగలేదు. అక్కడ లైటు లేనందువల్ల దొంగలభయంతో బాధపడుతున్నారని రిప్రజెంటేషను వచ్చింది. తొందరగా చూడాలని ప్రార్థిస్తున్నాను.

గ్రామాలలో మాకు రేషను లేదు రేషనింగ్ ఏరియాకాదు. కాని Fair Price Shops పెట్టారు ఆ shops అన్నీ ఒకేచోట వున్నవి. Ward wise గా ఆ shops పెడితే అక్కడున్న ఆడవాళ్లు బియ్యము తీసుకోడానికి వీలుగా వుంటుందని మనవి చేస్తున్నాను

విజయనగరము జిల్లా క్రింద చేయడానికి proposal వున్నది. చాల రోజుల నుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నాము చేయడానికి సంకల్పము వుందికాని ఏ కారణము చేతనో వెనుకకు పెట్టారు. అది కూడ ఆలోచించి తొందరగా చేయాలని కోరుతున్నాము. 70 వేల ఓటర్లులోను 30 వేల ఓటర్లు గ్రామాలలోను, 40 వేలమంది టౌన్లులోను వున్నారు. 30 వేల ఓటర్లువున్న గ్రామాలలోను కొన్ని ఒక బ్లాకులోను, ఇలాగా కొన్ని గ్రామాలు ఇంకొక బ్లాకుకు వున్నవి. ఆ గ్రామాల తాలూకు కష్టసుఖాలు ఏ సమితిలో చెప్పుకొన్నా వారు తీర్చే పరిస్థితులలో లేరు. ఈ రెండు blocks అక్కడున్న కొన్ని కారణాలవల్ల ఈ గ్రామాల representation సరిగా accept చేయడము లేదు, వీరైతే ఒకే బ్లాకు క్రిందకు తీసుకునిరావడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. ఈ గ్రామాలలోవున్న హరిజనుల గురించి పార్టీ తాలూకు కక్షలు ఇంతవరకు అగ్నిజ్వాలలులాగ మండుతున్నవి ఈ మధ్య హరిజనుడిని ఎవరినో హత్య చేసి రైలు పట్టాలమీద పడవేసినట్లు భోగట్టా. ఏ విధమైన ఎంక్వయిరీ చేశారో తెలియదు. సమాజములో హరిజనులకు సక్రమమైన స్థానము లేనందువల్ల క్రైస్తవమతములోకి, ఇతరమతాలలోకి చేరడము జరుగుతున్నది. దానితో హిందూమతము డీఁటోకు వచ్చే పరిస్థితి కల్గుతున్నది. వారిని గురించి ప్రత్యేకమయిన పరిశీలన తక్కువగా వున్నట్లు కన్పిస్తున్నది. హరిజనులు హరిజనులుగా వున్నట్లయితే మన ప్రక్కన కూర్చొనివ్వడానికి జంకుతున్నాము. వారు ఏ క్రైస్తవమతమో, ఇంకొకమతమో తీసుకున్నట్లయితే మనతో సమానముగా కూర్చొనే అధికృతను ఇస్తున్నాము. సమాజములో ఏర్పడిన ఈ దౌర్భాగ్యస్థితిని రూపుమాపకపోతే చాల ప్రమాదము వస్తుంది.

మునిసిపల్ ఎన్నికలు ఏ కారణముచేతనో ఇంతవరకు పెట్టలేదు.

శ్రీ పి సుబ్బయ్య —అధ్యక్షా, వికేంద్రీకరణ సూత్రానికి మేము వ్యతిరేకము కాదు కాని అధికార వికేంద్రీకరణ అనే పేరుతో అక్రమాలు, అన్యాయాలు జరిగితే దానికి మాత్రము వ్యతిరేకమని చెప్పక తప్పదు. గాంధీజీ కావాలన్న పంచాయతీరాజ్ ఇది కాదు ఇది రామరాజ్యం, శ్రేయోరాజ్యము కాదు కాని ఇది కాంగ్రెసు రాజ్యము. ఇది మాత్రం అందరూ తప్పక ఆలోచించాలని కోరుతున్నాను పంచాయతీ సమితులను జిల్లా పరిషత్తులను తీసివేసి ప్రజలను వారి దగ్గరకు వచ్చేవిధంగా ఆలోచన చేయమనండి ఎవరూపోరు సమితులు, పరిషత్తులు వారి చేతులలో వున్నవి టీచర్సును transfer చేయడము, కంట్రాక్టులు ఇప్పించడము రకరకాలైన పనులు జరుగుతున్నవి. Transfer కాబడిన టీచరు ఎవరో ఒకరిని ఆశ్రయించాలి. అధికారములోవున్న వారిని ఆశ్రయిస్తే ఆయన ఇంకొకరికి సిఫార్సు చేయడము. ఆయన ఇంకొకరికి ఈ విధంగా ప్రజలు వారి చుట్టూ తిరుగుతున్నారు కాని నిజముగా ప్రజలకు ఉపకారము చేస్తున్నారని చెప్పడము సబబు అయిన విషయము కాదు. కాంగ్రెసువారు వారిలోవారే ప్రశ్నలు వేసుకొని సమాధానము ఆలోచించాలని కోరుతున్నాను పంచాయతీరాజ్ ఆభాసుపాలు అయినదంటె నేను చెప్పడమే కాదు వారిలోవారే సమర్థిస్తూ విమర్శిస్తూ మాట్లాడేమాటలు దేశీయాచేసిచూస్తే దానికి జవాబు అదే తిరిగిఎందుకని ఆలోచించరు. రెండు కారణాలున్నవి 1 రాజకీయాలు, (2) ప్రభుత్వ అసమర్థత. ఈ రెండూ పంచాయతీరాజ్‌ను వేధిస్తూ, పీడిస్తూ నానా భీభత్సము చేస్తున్నవి రాజకీయ కారణాలు ఏమిటి ? తన పార్టీని ఏదోవిధముగా నిలబెట్టుకోవాలి. అధికారమును నిలబెట్టుకోవాలి కాబట్టి ఏమైన వారివర్గానికి చేయాలి. ఎటువంటి కంట్రాక్టు అయినా ఇప్పించాలి ఎటువంటి అక్రమమైన transfer అయినా చేయాలి. 'గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా భార్యా భర్తలను విడదీసి ఎక్కడైన post చేయడము ఇదా పంచాయతీరాజ్. ఇదా గాంధీజీ కలలుకన్న శ్రేయోరాజ్యము రామరాజ్యము అని ప్రజలందరూ అనుకొంటున్నారు అక్కడ funds వుండవు. పంచాయతీ సమితి అధ్యక్షులు వారి ఉపయోగముకోసము చేసే పనులు, వారు ఉపయోగించే జీపులు, పెట్రోలు చూసి దీనివల్ల గ్రామాలలో living standard పెరుగుతుందా ? [illegible] దొరుకుతాయా. జీవనస్థాయిలో మార్పు [illegible] రాదు అని మనవి చేస్తున్నాను. అధికారవర్గాలకు [illegible] గము గా వున్నది. [illegible] ఉపయోగపడుతుందనేది ప్రజల [illegible] వుంది. [illegible] ఎంత మంచి సూత్రము అయినాదానికి తుప్పు పట్టింది. ఇప్పుడైనా తిరిగి ఆలోచన చేయాలని కోరుతున్నాను అధికారులపైన confidentials వ్రాయడము ఎందుకు ఆ అధికారాన్ని ఇచ్చి వేయండి జిల్లా పరిషత్తు అధ్యక్షులు సెక్రటరీల confidentials వ్రాస్తారట ఒకసారి నేను పరిషత్తు సెక్రటరీని ప్రశ్న వేశాను ఏమిటి, ఇట్లా transfer చేస్తున్నారు. ఇది అన్యాయము కాదా అంటె ఆయనను కోరతారు పాపమును చేశారు అని జవాబు చెప్పారు "పైకి పోవాలనే [illegible] confidentials వ్రాసేది పరిషత్తు చైర్మన్. అయినప్పుడు నేను చేసేది ఏమి" అని

చిన్న మొహం పెట్టారు. B. D O. పైన సమితి ప్రెసిడెంటు వ్రాస్తాడు కనీసము మీ చేతులలో వున్నది చేయండి. మీరు ఎందుకు ఆ పాపము కట్టుకొంటారు టీచర్సును మార్పుచేసే వ్యవహారం అధికారులకు అప్పగించండి వారు చూసుకొంటారు వారు తప్పుచేస్తే పైనుంచి మీరు సవరించవచ్చు. మంచి పేరు వస్తుంది మీరు సవరించే పద్ధతికి దిగితే దానివల్ల వచ్చే చెడ్డ ఫలితానికి మీరే కారకులు అవుతారు అంతకూ మీరే బాధ్యత వహించవలసివుంటుంది మీరు ఇక్కడ జి. ఓ లు pass చేస్తారు సమితులు ఆటనమస్ బాడీలు, పరిషత్తులు ఆ నమస్ బాడీలు. గవర్నమెంటు ఇన్ని దొంతరల పాలనలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఒక టీచరును వేస్తే సమితి అధ్యక్షులు నేను ఎందుకు తీసుకోవాలి తీసుకోను అంటారు. మంత్రిగారి దగ్గరకువస్తే ఆయనపైన నాకు అధికారము ఏమి వుంది అంటారు. ఇలా ఉపాధ్యాయులు త్రిశంకు స్వర్గములో తిరుగాడుతున్నారు. ఎవరైన వ్యక్తిగతముగా హోదాను నిలబెట్టుకోవాలంటె జరుగుతున్న వ్యవహారము ఆది పంచాయతీరాజ్ వల్ల ప్రజలకు ఎలాంటి లాభము కలుగలేదు. హక్కులను కోల్పోయినది ఉపాధ్యాయులని చెప్పక తప్పదు కాంగ్రెసు పెద్దలకు జో హుకుం అని అనకపోతే వీరిని transfer చేయకుండా వుంచరు. నిన్న వస్తూవుంటే ఒకరు చెప్పారు అధికారములోవున్న పెద్ద మనిషి వెంబడిలేకపోతే ఎవరో వచ్చి transf r చేస్తారు. ఈ అవస్థపడలేకుండా వున్నాము అని చెప్పారు పంచాయతీరాజ్ మంత్రిగారు చెబుతూ 3 సంవత్సరాలకొకసారి transfer చేస్తాము. అంతవరకు ముట్టుకోము అనిఅన్నారు. కనీసము దానినిఅయినా నెరవేర్చండి అని మనవిచేస్తున్నాను. తరువాత, భార్యా భర్తలను మేము విడదీయము అని అన్నారు. కనీసం దానికైనా స్టికప్ కండి ఆ transfers చేసేది మీరు వదులుకోండి-ప్రైమరి హెల్త్ సెంటర్స్‌కు 15% ఇవ్వాలని జి వో వుంటే అది జనరల్ ఫండ్ నుండి ఇవ్వరు . అక్కడ వుండే సమితి అధ్యక్షుడు తన శిష్టమైన కంట్రాక్టరుకు ఇస్తాడు. అక్కడ మందులు వుండవు వారి పరిస్థితి చెప్పటానికి వీలు లేదు. Tribal welfare కు 3% ఇవ్వాలని వుంటే అది వారికి పోదు. General fund లో కలసి మాయమై పోతున్నది. Teachers కు జీతాలు ముట్టటంలేదు ఎర్రగొండపాలెం సమితిలో సమితి staff కు జీతాలు లేవు. గత 3 మాసాలుగా అక్కడ teachers కు జీతాలు ఇవ్వటానికి డబ్బు లేదు. వారిని అడిగితే cess మీకు adjust చేయలేదు అంటున్నారు వారికి వేరుగా డబ్బు రిలీజ్ చేసి సెస్ మినహాయించకుండా డబ్బు ఇస్తామంటున్నారు ఈ పుణ్యం అయినా కట్టుకోండి ఏ విధంగానైనా teachers కు ప్రతి నెలా 5వ తేదీలోపు జీతాలు ముట్టేటట్లు చూడాలి

... అధ్యక్షా, మన కార్పొరేషన్‌కు రూల్స్ లేవు. పోయినసంవత్సరం సూపర్‌సీడ్ లెజిస్లేషన్‌లో రూల్స్ పరిశీలన చేశాము. ఒక పోర్‌మిల్లు మీద పన్ను వేయాలన్నా ... తీసేయాలన్నా రూల్స్ లేవు వున్నవి పాత రూల్స్ ఎడ్ హాక్ రూల్స్ ... చరిత్ర కార్పొరేషన్స్‌కు రూల్స్ లేవు అంటె వారు చిక్కు మొహం వేశారు ... కార్పొరేషన్స్ ... రూల్స్ తయారు చేస్తే రెవెన్యూ వస్తుంది కనుక ... ఆలోచించండి. అక్కడాయిన

ఎబాలిష్ చేశారు. ఆ ఉద్యోగులకు ఉద్యోగం ఇవ్వకుండా కొత్తగా యింకోదానిని సృష్టించి సూపరెంటెండింట్స్ గ్రేడ్ అని 6 గురికే కాకుండా యింకా కొత్తగా 8 మందిని వేశారు కార్పొరేషన్‌కు కావలసిన పరికరాలకు Autofins Company కి 5 లక్షలకు indent చేసిన తరువాత వారు specification ప్రకారం చేయలేదు 80 వేల రూపాయలు ఇచ్చిన తరువాత specification ప్రకారం లేదని చెప్పారు. Specification ప్రకారం చేస్తామని చెప్పి సంవత్సరం అయినా ఇంతవరకూ ఏమీ లేదు 80 వేల రూపాయలు వడ్డీకట్టివేశారు ఇక, ఎకామడేషన్ విషయంలో ఇదివరకు ప్రెయారిటిలిస్ట్ అన్నారు అదిపోయి special list వచ్చింది. 1956లో ఎవరు వచ్చారో వారికే ఇస్తారన్న సిద్ధాంతం పెట్టారు అదే ముందు పెట్టి వుంటే చాలా correct అయిన సిద్ధాంతమని నా అభిప్రాయం ఆ లిస్టులన్నీ పోయి మంత్రిగారి list అని ఒకటి వుందిట. వారికి ఇష్టమైన వారికి ఇస్తారుట అవేమో నాకు తెలియదు 56 నాటికి వచ్చినవారి list అంటే ఇక్కడ వున్నవారికి చాలా మందికి అన్యాయం జరిగింది ప్రత్యేకంగా గుమాస్తాలకు. ప్యూన్స్‌కు చాలా నష్టం జరిగింది కనుక మంత్రివర్గం దానిని దీర్ఘంగా ఆలోచించి తక్కువ వేతనాలు వచ్చే వారికి Quarters allot చేసి వారి జీవితాలను సక్రమ పర్చాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

*Mrs. M Godfrey (Nominated)* :— Mr Speaker, Sir, I would like to speak just as general topic regarding the roads in the Twin Cities of Hyderabad and Secunderabad and districts of Andhra Pradesh

The main Roads are some of the best in India I would like to say a few words about the lanes and bylanes which are so dirty and narrow that one would not like to pass through them and yet hundreds of people are passing through those lanes every day and inhaling all the diseases germs that dirt can breed Besides this, there are a number of small houses on either side of these lanes where people are living under these unhealthy conditions.

Urinals are not being maintained well and no sweeper comes to clean the urinals. The tanks are either overflowing thus causing awful mess on the roads or there is no water flowing to wash away the dirt in the urinals thus causing much inconvenience to the public.

There are hundreds of very old houses in the twin cities, these houses besides giving a drab and poor appearance to the city are very dangerous to the inmates as they may collapse at any time causing destruction to life and property.

The dust bins are not cleaned regularly I suggest that a cover be provided for every bin and a regular clean up every day

Municipal Parks have increased in number in the past few years to beautify the city and much money has been spent on this. But it will be better if part of that money is spent on keeping the roads clean and improving the drainage system,

The covers that are now being provided for the man-holes are not helping the drainage system It would be better if the old metal man-hole covers with openings could be used as the water will easily drain off.

I request the honourable Minister for Municipal Administration to instruct each councillor to inspect his or her ward at least once a week and that should not be on the same day every week so that a check could be kept.

Thank you, Sir.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం).—అధ్యక్షా, పంచాయితి రాజ్ డిమాండుపై మాట్లాడిన సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కానివ్వండి, ప్రభుత్వ పక్ష సభ్యులు కానివ్వండి పంచాయితి రాజ్‌లో అనేక లోపాలు వున్నాయని చెప్పారు. నిజానికి నా ఉద్దేశంలో ఆదర్శం మంచిదే కాని ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌లో వుండే లోపానికి ప్రభుత్వాన్ని నిందించి లాభం లేదని చెబుతున్నాను. ఎన్నికైన ప్రసిడెంట్ ఫలానా వార్డులో నాకు వోట్లు రాలేదు కాబట్టి అక్కడ ఎందుకు డబ్బు ఖర్చు పెట్టాలి అని అనుకొంటే ఆ లోపానికి ప్రభుత్వాన్ని నిందించి లాభం లేదు మనకు కాన్‌షస్‌నెస్ సరిగా డెవలప్ కాలేదు, ఆ కారణం వల్ల ప్రభుత్వాన్ని నిందించడం మంచిది కాదు ఆటువంటి ప్రెసిడెంట్లను తగిన విధంగా కంట్రోల్‌లో పెట్టవలసిన బాధ్యత ప్రజల మీద వుంది. ఆ సివిక్ కాన్‌షస్‌నెస్ డెవలప్ కావడం కామన్‌మాన్ నుండి వుండాలి. సమితి, పంచాయితీల ప్రెసిడెంట్స్‌ను ప్రశ్నించేతీరులో వుండాలి కాని కేవలం ప్రభుత్వమును నిందించడం వల్ల ఫలితం లభించదని నేను అనుకొంటున్నాను. ఈనాడు మునిసిపాలిటి ఏరియాలలో నైతేనేమి, పంచాయితీ ఏరియాలలో నైతేనేమి మైలేరియా, హైడ్రొసిల్ మొదలైన వ్యాధులు తీవ్రంగా వున్నాయి. అమలాపురం తాలూకాలో అమలాపురం మునిసిపాలిటీలో జగన్నాథపురం అనే గ్రామంలో, బండార్లలంక అనే గ్రామంలో ఎలిఫెంట్ లెగ్స్, హైడ్రొసిల్ వ్యాధులు ఎక్కువగా వున్నాయి. అక్కడ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము వెంటనే ఇంప్లిమెంట్ చేస్తే కాని వాటిని నిరోధించడం సాధ్యపడదు. ప్రభుత్వం దీనిగురించి శ్రద్ధ తీసుకొని ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి చేయించడానికి ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను.

మునిసిపాలిటీలలో, పంచాయితీలలో టాక్స్‌ఎవేజన్ పెద్ద న్యూసెన్స్‌గా వుంది. ఇల్లు అద్దెకు ఇస్తే తక్కువ అద్దెకు ఇచ్చినట్లుగా వ్రాయించుకొని చెల్లించవలసిన టాక్సును ఎగవేయడానికి ప్రయత్నించడం చాలా చోట్ల వుంది. సినిమా హాల్స్‌లో కమ్మర్షియల్ టాక్స్ వారు వేసే స్టాంప్ లేకుండా దొంగ స్టాంపుతో టిక్కెట్లు అమ్ముతూ మునిసిపాలిటీలకు, పంచాయితీలకు రావలసిన టాక్స్ రాకుండా చేస్తున్న కేసులు వున్నాయి. కనుక ఇటువంటి వాటిపై సర్‌ప్రైజ్ విజిట్ వుండాలి. మునిసిపల్, పంచాయితి రాజ్ మంత్రులు ఇన్‌కాగ్నిటోగా వెళ్ళి యాజ్ ఎ మినిష్టరు కాకుండా సామాన్య పౌరుడిగా వెళ్ళి ఆరునెలల కొకసారైనా సర్‌ప్రైజ్ చెక్స్ జరిపి కేసులు పట్టుకొంటే ఆదర్శప్రాయంగా వుంటుంది. రిజర్వ్ పోరంబోకులు, బంచ, రాయితి, వేస్టులాండ్స్ విషయంలో ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకోవాలని మనవి

చేస్తున్నాను. పంచాయితీ రాజ్‌లో విలేజ్ కంట్రిబ్యూషన్‌తో రోడ్లు వేస్తామన్నారు. అది ఎక్కడా జయప్రదం కాలేదు చాలా గ్రామాలలో ఇన్టెన్సివ్ కన్పించలేదు. ప్రభుత్వమే ఇన్‌టెన్‌సివ్ తీసుకొని వీలైనంతవరకు కంట్రిబ్యూషన్ సిస్టమ్‌ను తీసేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను మద్రాస్ మెరినా బీచ్ వంటిది విశాఖ పట్టణం బీచ్, నాచురల్ బీచ్. సముద్రం ఎరోజన్ వల్ల రోజురోజుకు టౌన్‌లోకి చొచ్చుకువస్తుంది. ఫస్ట్ క్లాస్ బీచ్‌గా తయారుచేయడానికి బదులు ప్రభుత్వం అలాగే చూస్తూ కూర్చున్నది. కేంద్ర ప్రభుత్వానికి నేను రిప్రజెంట్ చేశాను. కాని దానిపై శ్రద్ధ తీసుకొన్నట్లు కన్పించదు మునిసిపల్ శాఖామాత్యులు వెంటనే తగు శ్రద్ధ తీసుకొని ఆంధ్ర దేశానికి బ్యూటీ స్పాట్‌గా దానిని క్రియేట్ చేస్తారని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి కృష్ణంనాయుడు (గొంప) —అధ్యక్షా, పంచాయితి శాఖామాత్యులు, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను బలపరుస్తున్నాను. నా నియోజకవర్గంలో నాలుగు సమితులు వున్నాయి. అవి నాలుగు వెనకబడిన ఏరియాలు, ఒక్క సమితిలో 86 స్కూల్స్‌వున్నాయి కాని 7 స్కూల్స్‌కు మాత్రమే బిల్డింగులు వున్నాయి కాని మిగిలినవాటికి పాకలు కూడ లేనిపరిస్థితి వుంది ఇక జిల్లా పరిషత్ స్కూల్స్ వున్నాయంటే ప్రెసిడెంటుగారికి టీచర్ వ్యతిరేకం అయితే ఆ టీచర్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తాడు. రోలిగుంట ఫిర్కా సమితికి ఇంతకు ముందు నేను అధ్యక్షుడుగా వున్నప్పుడు నాకు ఈ ట్రాన్స్‌ఫర్స్ అనేవే విని ఎరుగను. అదిప్పుడు నర్సీపట్నం సమితిలో కలసింది ఒక్కొక్కసారి 80, 90 మంది టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు బి.డి.వో. కు ఇష్టం లేకపోతే వారిని ఒక రోజు సెలవు పెట్టించి హెల్త్ ఆఫీసర్ అయిన డాక్టర్‌గారిని ఒక్క రోజు వుంచి వారిచేత 80 మంది టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయించడం జరిగింది. అది ఏమిటని అడిగితే నేను నిద్రపోతున్నాను, ప్రెసిడెంటుగారు ఫైల్ తీసుకువచ్చి సంతకం పెట్టమంటే పెట్టాను అని ఆ డాక్టరుగారు సమాధానం చెప్పారు బాగా చదువుకొన్న డాక్టర్ ఇలాంటి పనులు చేస్తారంటే ఇక ప్రజల గతి ఎ విధంగా బాగుపడుతుందో గమనించాలి. ఇక ప్రెసిడెంట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం ఇస్తే అసలు చెప్పవలసిన పని లేదు. ట్రాన్స్‌ఫర్స్ చేసినప్పుడు వారికి ఇవ్వవలసిన టి.ఎ. వాటిలో కూడ ఇబ్బంది పెట్టడం జరుగుతున్నది. ఆ విషయాలన్నిటిని జాగ్రత్తగా విచారించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక, ఎరువుల విషయం చూస్తే వరి, చెరకుకు ఏకరేజ్ మీద ఇవ్వడం లేదు. ప్రెసిడెంటుకు, బి డి వో.కు ఇష్టమైన వారికి ఇవ్వడం జరుగుతున్నది ఆ విషయం గురించి ప్రజల్లో గోలగా వుంది నిరుడు పంటలు పోవడం వల్ల రైతులు విత్తనాలు కావాలని కోరుతున్న కారణంగా ప్రభుత్వం సమితులకు ఎలాట్ చేయడం జరిగింది. పొద్దున గోవిందరావుగారు చెప్పింది నిజం విత్తనాలు మందులు కలిపి ఇవ్వకూడదని చాలామంది ప్రెసిడెంట్స్ కోరడం నేను విన్నాను. విత్తనాలలో మందు కలిపితే బ్లాక్ మార్కెట్ చేసుకోటానికి వీలు లేదు. విత్తనాలు ఇచ్చేది బ్లాక్ మార్కెటులో అమ్ముకోటానికి కాదు కనుక రైతులకు మంచి విత్తనాలను ప్రెసిడెంట్స్

బ్లాకు మార్కెటులో అమ్ముకోకుండా వుండేవే అందచేయాలి ఇక, మంచి నీటి విషయంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోలిగుంట, కొమరవోలు, కొత్తకోట మొదలైన ప్రాంతాలలో నాలుగైదు ఫర్లాంగుల దూరం నుండి నీరు తెచ్చుకోవలసి వస్తున్నది వాటర్ పంపింగ్ స్కీముకు సంవత్సరం క్రిందట లిస్టు తయారు చేసి పంపడం జరిగింది అన్ని జిల్లాలతో పాటు విశాఖపట్టణం జిల్లాను కూడా సమానంగా చూసి అక్కడ కూడ ప్రెయారిటి ఇవ్వాలని కోరుతున్నాను. మా జిల్లాలో రహదారులు చాలా వెనుకబడివున్నాయి. రోడ్లు వున్నవి కూడా గ్రామానికి గ్రామానికి నాలుగైదు ఫర్లాంగుల దూరంలో వుంటే వాటికి మంచి రోడ్లు లేవు. మీరీవిషయాలన్నిటిలో తగినంత శ్రద్ధ తీసుకోవాలి. అక్కడ గ్రామాలలో పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లు చాలా అమాయకులు. పండుగనాడు తప్ప ప్రతి రోజూ కూడా అన్నం తింటారా అని అనుకొనే గ్రామాలు కూడా వున్నాయి గంటి, చోడి, జొన్న తినేవారు వున్నారు గొర్రెలు మేకలు అమ్ముకుంటూ వరి అన్నం తినని వారు వున్నారు అటువంటి ప్రాంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

శ్రీ డి సత్యనారాయణ (చేవెళ్ళ) :—అధ్యక్షా, పంచాయితి రాజ్ వ్యవస్థ మంచిదే కాని ఆచరణలో స్వార్థపరత్వమునకు ఉపయోగపడుచున్నది. ఎందుకంటే జరిగిన సమితి ఎన్నికలు సమీక్షించండి. సర్‌పంచ్‌లను చాలావరకు ఎత్తుకు పోయారు. ప్రెసిడెంట్ ఎలక్షన్ డైరెక్టుగా ప్రజలు ఎన్నుకొనే పద్ధతి చాలా బాగుంటుంది ఇంతవరకు సర్‌పంచ్‌లు మళ్లీ జన్మలో నరులై పుడతామన్నారు. నేను అంటాను, సర్‌పంచ్‌లు ఏ జన్మలో పాపం చేసుకొన్నారో ఈ జన్మలో సర్‌పంచ్‌లుగా పుట్టారు అని, సర్‌పంచ్‌లపై గల బాధ్యత చాలా క్లిష్టమైనది. టాక్సు వసూలు చేయకపోతే సర్జార్జి యుక్తంగా అతని నుండి వసూలు చేసేవిధంగా చట్టం చేయడం అన్యాయం, అలాటి చెక్‌డ్రాయింగ్ పవరు టాక్సు కలెక్షన్ పవరు సర్‌పంచ్ నుండి తీసుకొని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుకు లేదా పటేల్ పట్వారీలకు అప్పగిస్తే బాగుంటుంది. పట్వారీల సమస్య కూడ తీరుతుంది పంచాయితి సమితుల అభివృద్ధికి ఇచ్చే నిధులు జీతాలకే ఎక్కువ ఖర్చు అవుతున్నది, కొద్ది డబ్బు మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలకు మిగులు తున్నది రోడ్డు కావాలన్నా. బావులు కావాలన్నా నిధులు లేవంటారు సగం అయిన పనులు కూడా వర్షాకాలంలో పూడ్చుకు పోతున్నాయి నిర్మాణ కార్యక్రమ వ్యవహారమంతా వారి వారి బంధువులకో, వారి వారి గ్రూపులకో ఇస్తూవుండటం వల్ల పనులు సక్రమంగా జరగటం లేదు కనుక రూల్సు ప్రకారం టెండర్సు ద్వారా ఇవ్వాలని మనవిచేస్తున్నాను
సమితి, పరిషత్తుల మరియు ప్రభుత్వమునకు సంబంధించిన పనులు ఒకేపద్ధతిద్వారా contract యివ్వాలి, Contractors వద్ద ఒక complaint book, site లో వుండాలి. ఏప్రజాప్రతినిధిఅయినా ఆపనికి సంబంధించిన మంచీ, చెడూ వ్రాసే అవకాశముండాలి. Teachers' transfers విషయములో మిత్రులు వివరించారు.

'సోనాకీకోటా,' 'సునార్ కీకోటా'

యెలాఅంటే పమితులోనుండెడి ఉపాధ్యాయులు సర్‌పంచ్ కొడుకో, తమ్ముడో, బంధువో లేక కావలసినవారో కనుక వారికి రాజకీయములతో సంబంధముండుట

సహజము అందువలన మిగతా ఉపాధ్యాయులుకూడా రాజకీయములకు గురిఅవుతున్నారు పనికిమాలినవాడు బడిపంతులనే సామెత ప్రకారము ఉపాధ్యాయులజీతాలు, నియామకాలు జరుగుతున్నాయి వారి పదవి జాతి మనుగడకు ముఖ్యమైనది ఒక సమితికి చెందిన వ్యక్తిని ఆసమితిలో నియమించకూడదు నియామకం, బదిలీలు సమితులకుగాని, పరిషత్తులకుగాని వుండకూడదు EducationStanding Committee లతో department నిర్వహించేట్లు చేయాలి. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాత యుగములో వున్నామనుకొంటున్నాను ఎందువలనంటే ఒక సమితి President నిధులను దుర్వినియోగముచేశారు ఆవిషయము ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావడము జరిగినది తీరాపోతే వారు మంత్రివర్యులకు దగ్గర బంధువు కనుక కాలగర్భములో కలసిపోయినది. మీరు యిలాచేస్తున్నారు కనుక మేము నిందించుట సహజము మీరూ తప్పించుకొనుటకూడ సహజము కాని భగవంతుడే రక్షించాలి మునిసిపాలిటీలంటే ప్రభుత్వానికి భయమా? ఎందువల్లనంటే సమితిఅధ్యక్షుడు M L A. గా వుండరాదు. చాలాసంతోషమే కాని Municipal Member గా, M.L A గా వుండవచ్చునన్న పక్షపాతముఎందుకో అర్థంకావడంలేదు Municipal వ్యవహారాల సంగతి నాకు అంతగా తెలియదు కాని హైదరాబాదు మునిసిపాలిటీవారు అత్యధిక cases తీసుకొంటున్నారుగాని రోడ్ల నిర్వహణ సక్రమంగా లేదని మనవిచేస్తూ యీ అవకాశమిచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ డి. వెంకటేశన్ (కుప్పం) _అధ్యక్షా, గౌరవ పంచాయతిశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సులో చాలా ఆదర్శమైనవిగా వున్నాయి సభ్యులందరూ చాలా విమర్శచేశారు ప్రభుత్వ వికేంద్రీకరణ సూత్రాలను గురించి చర్చించారు. గాంధేయ సూత్రాలపై ఆధారపడి దేశాన్ని set up చేయడం జరిగింది. 1959 నుండి దానికి ప్రాముఖ్యతనిచ్చారు ఈ 7 సంవత్సరాలలో కొన్ని సాధకబాధకాలు యింతులో వుంటాయనడంలో కొంత సంకోచంవుంది పంచాయితిసమితులు సరిగాపనిచేయడం లేదన్నారు. సమితుల అధ్యక్షులుగా ఎన్నికైనవారు యేపార్టీసిద్ధాంతాలకు సంబంధం వున్నవారుకాదు. Direct గా యెన్నికవుతారు. వారి individual పలుకుబడితో యెన్నికవుతున్నారు. అలాంటిపరిస్థితిలో అవి సక్రమంగా పనిచేయడం లేదనడంలో [illegible] అధ్యక్షులయొక్క ప్రతిపాదనపై ఆధారపడివుంటుంది కాని అధ్యక్షులు [illegible] అయినా సక్రమంగా పనిచేస్తారు. గత సెలక్షన్లలో [illegible] పంచాయతిసమితి 10 వేల రూపాయల బహుమానం పొందింది. అక్కడ కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు అధ్యక్షులుగా వున్నారు. కాబట్టి యితరపార్టీలకు సంబంధించిన అధ్యక్షుల ప్రథమబహుమానం పొందినాడంటే దానికికారణం ఎవరని అడుగుతున్నాను. ఈ బడ్జెటులో relief measure of agriculture యిస్తున్నామన్నారు వాటికి penal interest 50% కోసివేసినాము కనుక 50% వసూలు చేయాలంటున్నారు ఈ penal interest వారిచ్చినడబ్బుకంటె యెక్కువైవది. కాబట్టి loans పైన వ్యవసాయదారులపైన penal interest రద్దుచేయాలి. మంచిపిటి [illegible]లకు యెక్కువ priority యివ్వాలి. Special works Programme for integration of man power అనేది పెట్టారు. ఇది కేంద్రప్రభుత్వ స్కీము అని

చెబుతున్నారు. ఈ బావులను త్రవ్వుకొనుటకుగాను 50 గ్రాంటు, 50 loan రైతుల కిచ్చారు. ఇది చాలక బావులను త్రవ్వుకొనుటకు వారిఆస్తులను సహితం తాకట్టుపెట్టి loans తీసుకోనడం జరుగుతున్నది. అయినప్పటికే ఆ బావులను పూర్తి చేసుకొన లేని పరిస్థితిలో వున్నారు పూర్తి చేసుకోవాలని డబ్బు అడిగితే ప్రభుత్వ డబ్బు లేదంటుంది మీఆస్తిని మరొకరికి తాకట్టుపెట్టారుకనుక మీఆస్తులపై అప్పులివ్వడానికి వీలుకాదంటున్నారు ఇలాంటిపరిస్థితులలో వాటిని యేవిధంగా పూర్తిచేయగలరో ఆలోచించాలి కనీసం వారిభూములనైనా వదలినచో అవి తాకట్టుపెట్టి పూర్తిచేసి subsidy పొందుటకు అవకాశమేర్పడుతుంది. Sudsidy schemes గురించి శివయ్యగారు మాట్లాడినారు. ప్రభుత్వంకూడా వాయిదాయిచ్చినట్లుగా చెప్పారు. అయినప్పటికి అవి పూర్తికాలేదంటే దానికి ప్రభుత్వమే కారణమని మనవిచేస్తున్నాను. 1962 అత్యవసరపరిస్థితి వచ్చిందనే కారణంవలన detonators, blasting matierial లేదంటూ లైసెన్సులను రద్దుచేశారు. సకాలంలో blasting material దొరక నందున ఆబావులు పూర్తికాలేదు పూర్తిచేయలేదనే కారణంవలన రైతులకిచ్చిన loan subsidy లేకుండా recovery చేయాలని orders వేస్తున్నారు. కాని బావులు పూర్తి కాకుండుటకు బాధ్యులెవరో తెలుసుకోవలని మనవిచేస్తున్నాను. కాలపరిమితి దాటి వాటిని పూర్తిచేసినప్పటికే subsidy మంజూరుచేయాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను Communications విషయంలో ప్రస్తుతం 10 n p. గ్రాంటు యిస్తున్నారు. కాని యిదివరకు 20 n.p గ్రాంటు యిచ్చేవారు. ఈ డబ్బుతో వేసినరోడ్లను maintain చేయుటకుకూడా సమితులవద్ద డబ్బు లేనిపరిస్థితి వుంది. కనీసం పంచాయతీలకు వాళివద్దనున్న డబ్బు ఖర్చుచేసుకొనుటకు orders వేయాలి మా నియోజకవర్గం అటు మద్రాసుకు, యిటు మైసూరుకు సరిహద్దులోనున్నది. అక్కడ primary health centre లేదు. ఆ ప్రాంతంలోని స్త్రీలు delivery కొరకు యితరరాష్ట్రాలకు పోవలసివస్తున్నది ఇతరరాష్ట్రాలలో సవతితల్లి ప్రేమగా వుంటి. ఇలాంటిపరిస్థితిలో ఆ ప్రాంతంలో సమితికొక primary health centre ను ఏర్పాటుచేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను

శ్రీ. పి. గున్నయ్య —అధ్యక్షా, మునిసిపాలిటీ, పంచాయితిరాజ్ డిమాండులను సమర్థిస్తున్నాను. ప్రజల కష్టసుఖాలనుగురించి రెండురోజులుగా చర్చచేయుటం జరుగుతున్నది. 1962 సం.లో అధికారవికేంద్రీకరణ జరిగింది గ్రామాలలో పంచాయితిబోర్డు ప్రసిడెంటు మూడువేల ఓటర్లకు ప్రతినిధి. అలాంటివారు యీరోజు ముగ్గురికి మాత్రమే ఉపయోగపడుతున్నారనే విషయం స్పష్టమైనది. ఈ ఛస్మాసుర హస్తం పోవాలంటే నావిజ్ఞప్తి వినాలని మనవిచేస్తున్నాను. గ్రామస్థాయితో direct elections వుండాలి, మన elections మాదిరిగా సమితి అధ్యక్షులనుకూడా [illegible] అప్పుడే వారికి మేలుకలుగుటకు అవకాశముంటుంది. చెరువుల [illegible] క్షీణించిన [illegible] మరమ్మత్తుకు వినియోగించకుండా [illegible] ఉదంతాలు చాలావున్నాయి. కాని ప్రభుత్వం చూస్తూ వూరుకొనడం జరిగింది. కనుక ఈ [illegible] రద్దుచేయడం మంచిది. చెరువుల మరమ్మత్తుల విషయం P W D. కి గాని [illegible] స్వాధీనంలోగాని వుంచినప్పుడు నిధులు కొంత

సక్రమంగా. వినియోగమవుతుందని మనవిచేస్తున్నాను 1947 లో వున్నదానికంటే యీరోజు హరిజనులు మరీ అధ్వాన్నస్థితిలో వున్నారని మనవిచేస్తున్నాను. హరిజనాభివృద్ధికై హరిజనోత్సవములు జరిపించాలి బెజవాడ, విశాఖపట్టణం మొదలగు పట్టణాలలో నివసిస్తున్న హరిజనుల పరిస్థితి చాలా హీనంగా వుంది వారియిళ్ళలో కుక్కలుకూడ నివసించేపరిస్థితిలో లేవు కేంద్రప్రభుత్వ సహాయంపొంది అలాంటి వారికి గృహవసతులు కలుగచేయాలని మనవిచేస్తున్నాను సమితులేర్పడ్డనాటినుండి హరిజనులకు న్యాయం జరుగుటలేదు హరిజనుల సమస్యలను కలెక్టర్లు చూసేట్లుగా చేయాలని మనవిచేస్తున్నాను వీలయినంతత్వరలో యీ సమితులను రద్దుచేయుటకు ఆలోచనచేస్తే బాగుంటుందని ప్రార్థిస్తూ శెలవుతీసుకొంటున్నాను

శ్రీ ఎం. చిన నాగయ్య:— అధ్యక్షా, ఈరోజు పంచాయితీల, పంచాయితీ సమితుల పరిపాలనా వ్యవస్థ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలుచుకొన్నాను ఈ పంచాయితీలు గ్రామాలకు చాలా అవుసరం ఈ సంస్థలలో జరుగుతున్న అవకతవకలు ప్రభుత్వానికి తెలిసినవే. సమితి అధ్యక్షుల ఎన్నిక సందర్భంలో సర్‌పంచ్‌లను యెత్తుకొనిపోవడం జరుగుతున్నది. కనుక ఈ ఎన్నికలలో ప్రజలచే యెన్నుకొనబడేట్లుగా వుంటే చాలా బాగుంటుంది పోరంబోక భూముల, చెరువుగట్లపైనున్న చెట్లవిషయంలో సర్‌పంచ్‌లకు రెవిన్యూ అధికారులకు తగాదాలు వస్తున్నాయి. చెరువు కట్లపై నున్న చెట్లు పంచాయితీలవనీ, చెరువులోనివి రెవిన్యూడిపార్టుమెంటువారివనీ అనుకొనడం జరుగుతున్నది. వీరి హక్కులేమిటో అర్థం కాకుండావుంది. ఈ విషయంలో ప్రభుత్వం orders జారీచేయబోతున్నదని జిల్లాకలెక్టరు ఆఫీసునుండి తెలుస్తున్నది కాని ఈనాడు సమితులలో ఎక్కువ దుబారా జరుగుతున్నది Extenssion officers వారి కర్తవ్యాలను సరిగా నిర్వర్తించుటలేదు ధర్మసంస్థల తాలూకు ఆదాయాన్ని దేవుళ్లు భక్షించుటలేదు మానవులమే భక్షించడంజరుగుతున్నది కనుక దేవస్థానముల ఆస్తులను కాకుండా వాటిపై వచ్చే ఆదాయాన్ని పంచాయితీలకు యిచ్చినచో పంచాయితీలు బాగుపడగలవని మనవిచేస్తున్నాను నా నియోజకవర్గములో నాదెళ్ళ ప్రత్తిపాడు అనే రెండు సమితులు మరియు గుంటూరు తాలూకాలో చాలా వెనుకబడిన ప్రాంతాలు, ఈ విషయం ప్రభుత్వదృష్టికి రావడం జరిగింది గ్రామాలకు Roads drainage, drinking water facilities వెంటనేకలుగజేయాలని అనేకపర్యాయములు ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. వాటివిషయంలో తగిన శ్రద్ధ చూపించాలని మనవిచేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు:— అధ్యక్షా! గత మూడురోజులనుండి municipalities గురించి, పంచాయతీరాజ్ డిమాండ్ గురించి గౌరవసభ్యులు అనేక రకాలుగా విమర్శిస్తూ అనేక సూచనలు చేస్తూవచ్చారు. నేనుకూడా కొన్ని సూచనలు చేయబోతున్నాను. మురికినీటి స్కీముల గురించి యెక్కువ శ్రద్ధతీసుకొనినందున ప్రతి పట్టణంలోనూ దోమలబాధ ఎక్కువైనది దానిఫలితంగా అనేక వ్యాధులు రావడం జరుగుతున్నది ఈ విషయంలో ఆ శాఖామాత్యులు తగిన శ్రద్ధ తీసుకొని మురికినీటి పథకాలను అమలు చేయించాలని కోరుతున్నాను. Aggresion time లో Municipalities elections గురించి నామినేషన్స్ అయిన తరువాత, ఎన్నికలు ఆపుజేయబం

జరిగింది. తిరిగి రేపు అక్టోబరులో జరుగుతాయంటున్నారు. వివిధరకముల పలుకు బడులవలనగాని, రాజకీయ వత్తిడులకు లొంగిగాని యీ ఎన్నికలను మరల postpone చేయవద్దని మనవిచేస్తున్నాను ఇవి సాధ్యమైనంత త్వరలో జరగాలి. Special Officers నిరంకుశ పరిపాలననుండి muncipalities ను బాగుచేయాలి. పంచాయితీ రాజ్ శాఖ గురించి చాలా విషయాలు మాట్లాడవలసివున్నదిగాన మంత్రిగారు House లోకి వస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈశాఖామాత్యులు తూర్పుగోదావరి వాస్తవ్యులు. అదిమాత్రమే కాకుండా మా ప్రత్తిపాడు తాలూకాకు చెందినవారు మా యిద్దరి గ్రామంకూడా ఒకటే-కిర్లంపూడి అంతేకాకుండా వారింటికి మాయింటికి సరిహద్దుగోడే అడ్డు. ఈ పంచాయితీరాజ్ డిమాండ్ గురించి విపులంగా మాట్లాడే time తీసుకొనుట కంటే బాధ్యతగల పంచాయితీ వ్యవహారాలవల్ల రామరాజ్యం యేర్పడుతుందనీ, గ్రామ స్థాయిలో అభివృద్ధిచేస్తామనిచెప్పి కాంగ్రెసువారు బల్వంతరాయ్ మెహతా కమిటీలో ఒక రిపోర్టు తయారుచేయించి, దానిని ఆధారంగా చేసుకొని సమితులను, పరిషత్తులను యేర్పాటుచేయడం జరిగింది. పంచాయితీరాజ్ వ్యవస్థ పూర్తిగా చెడిపోయిందనీ, యెన్నో అన్యాయాలు జరుగుతున్నాయని చెప్పేరోజులలో మన ఆంధ్రనాయకులైన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వారి ప్రభుత్వంలోకి ఒకరిని మంత్రిగా తీసుకొని ఈ పంచాయితీరాజ్ శాఖను వప్పగించారంటే నాకు ఎన్నో రకాలైన భయాలు. అనుమానాలు యేర్పడి చాలా విషయాలను సభద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తూ, నేను పేర్కొన్న ఆరోపణలు కాదని మంత్రిగారు రుజువుచేయగలిగితే నా శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యిస్తాననీ, judicial enquiry కి పెట్టాలనీ, అందులో ఆరోపణలు విచారణ చేయించాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 20 జిల్లాలుండగా మంత్రిగారు సాధారణంగానెలకు 2, 3 సార్లు tour వేసుకొని తూర్పుగోదావరికి వస్తున్నారు. వారి సోదరులు, అనుచరులు ప్రతిఒక్కరూ మా జిల్లాలోని ప్రభుత్వ ఆఫీసులకుపోయి మంత్రిగారులాగా యాక్టుచేసి, officers ను దబాయించి మంత్రిగారు చేయమన్నారనీ, యిప్పుడే telephone వచ్చిందనీ అనేక రూపాలలోఉద్యోగస్తులపై వత్తిడిచేస్తూ పరిపాలనా వ్యవహారాలలో కలుగజేసుకొని ప్రజలకు ఎన్నోరకాలుగా యిబ్బందులు కలుగజేస్తున్నారని చెప్పుటకు నాకు చాలా ఆరోపణలున్నాయి. ప్రత్తిపాడు తాలూకాకుచెందిన శంకవరంసమితి అధ్యక్షులు పంచాయితీరాజ్ మంత్రిగారికివ్యతిరేకులు. ఆయన 7-3-67 న సమితి అధ్యక్షుల హోదాలో, B. D. O. శెలవులో వుండగా Manager B. D O incharge గా వుండి 10 elementary school teachers mutual transfers కోరుకొంటున్నారు. కనుక వారు ఒక వారంరోజులలో శెలవులపై యింటికి వెళుతున్నాముకాబట్టి mutual transfers శెలవలు యివ్వకముందే చేస్తే శెలవులు అయినతరువాత యెవరిచోట్లకు వాళ్ళం వెళతామని చెప్పారు. శెలవులు అయినతరువాత, స్కూలుకు వచ్చినతరువాత transfers చేస్తే ఖర్చు తక్కువ [illegible] mutual గా పెట్టుకొన్న transfers విచారణ చేసి [illegible] manager B. D. O in charge గా వుంటూ note put [illegible] 10 mutual transfers విషయంలో సమితి అధ్యక్షులు orders [illegible] దానికికూడా ఒకరిని apppoint చేయుటకు note put [illegible] సమితి అధ్యక్షులు orders

వేశారు. మరో యిద్దరిపై ప్రజలనుండి complaint వచ్చినందున వారినికూడా transfer చేశారు. సమితి అధ్యక్షులు పంచాయితీరాజ్ చట్టరీత్యా కొత్త appointment చేసే అధికారముంది బదలీవిషయంలో B D O శెలవులో వుండగా mutual transfers విషయంలో incharge గా వున్న manager పెట్టిన note పై orders వేశారు. దానిపై ప్రభుత్వం యెంతవరకు కలుగజేసుకొనవచ్చునో అనేదిమాస్తే పంచాయితీరాజ్ పరిషత్తుల చట్టంలో section 72 లో మాత్రమే provision వుంది. సమితులలో transfers గురించి అన్యాయం చేశారనే ఫిర్యాదు వస్తే, అదైనా 15రూ. చలానా కట్టి ప్రభుత్వానికి తెలియపరుచుకుంటే. అప్పుడు ఆ బదిలీ విషయంలో రికార్డు తెప్పించి విచారణచేసి సవరణ చేస్తే చేయవచ్చుని వుంది Section 72 ప్రకారంగా న్యాయమైన విచారణ చేయాలని, against అయిన సమితి అధ్యక్షులుకనుక వారిని సమితినుండి రిలీవ్ చేయాలనే ఉద్దేశంతో పంచాయితీరాజ్ department నుంచి ఒక telegram పంపించారు Copy of telegram -28-4-67, from Panchayatraj to Samithi- Sankavaram proceedings-5501-16/66' 17-3 received by Samithi president, Sankavaram illegal Since power to transfer teachers are withdrawn, Cancel all these transfers and intimate the facts to the Government immediately, panchayatraj' అని telegram యిచ్చారు. B D. O గారు సమితి అధ్యక్షులు వేసిన orders రద్దు చేయవచ్చునో లేదో తెలియ పర్చవలసినదిగా R D O గారికి ఒక urgent D O letter పంపించారు. ప్రభుత్వ G O ప్రకారంగా transter చేయాలంటే నాకు అధికారం లేదు కాబట్టి దీనిపై తమ సలహా వెంటనే పంపించినచో ప్రభుత్వానికి తెలియపరచుకొనగలనని వ్రాశారు ఈ లోగా సమితి అధ్యక్షులు వెంటనే High Court లో పంచాయితీరాజ్ మంత్రిగారు తనను దెబ్బకొడతాడేమోననే భయంతో అధికార దుర్వినియోగంచేసి రిట్ దాఖలుచేసి ప్రభుత్వ రిట్పైన మళ్ళా స్టే తెచ్చారు ఈ ఉత్తరువు pass చేయించారు ఈ సమితి హద్దులలో నున్న యేలేశ్వరంగ్రామంలోని ఒక మార్కెట్ పాట గత 3 సం. లుగా కూడా అదే పంచాయితీకి సమితి ఆధ్వర్యాన సం నకు 68 రూ. లకు పాట పెట్టడం జరిగింది. ఆ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగారు ఈ పంచాయితీరాజ్ మంత్రిగారికి సన్నిహితులైన కారణంవలన ఈ సంవత్సరం ఏమిచేశారంటె 350 రూ ల కంటె ఎక్కువ నేను ఇవ్వలేను, అందుచేత నాకు ఇప్పించాలని సమితి అధ్యక్షులను కోరారు. దాని [illegible] public auction పెట్టాలని, ఎంతడబ్బు వస్తే అంత రాబట్టాలని సమితి అధ్యక్షులు దానికి ఒప్పుకోలేదు. ఒప్పుకోకపోతే, వారు వెళ్లి మా మంత్రిగారితో మా ఊరిలో కలుసుకొని మొరపెట్టుకొంటె వారు వెంటనే జిల్లా పంచాయితీ ఆఫీసరుకు telephone చేసి చెప్పారు ఏదో ఒక రూపములో ఫలానా పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుకు ఈ పాట ఇప్పించమని చెప్పి,అ D P O కూడా ఏమీ చేయలేక పోయి వారు తదుపరి B D. O. శంఖవరం ఏమి చేశారంటె, జిల్లా కలెక్టరు అనుమతి తీసుకొని sealed tenders పిలవాలనే ఉద్దేశంతో ఒక letter పంపిస్తే కలెక్టరు దానికి అనుమతించారు. జిల్లా కలెక్టరు అనుమతించి sealed tenders పిలవాలని చెప్పినప్పుడు ఈ B.D.O గారు papers ద్వారా wide publicity చేసి sealed tenders తీసు

కొంటున్నామని advertise చేయగా, ఆ sealed tenders తీసుకొనే time కు ఇక్కడ నుంచి పంచాయితీరాజ్ మినిస్టరుగారు telegrams ఇచ్చారు. ఒకే రోజున అదే B D O కు, ఇదే affair మీద మూడు టెలిగ్రాములు ఇచ్చారు.

(1) TELEGRAM EXPRESS

B.D.O Eleswaram

"Stay further action on the sale Eleswaram market lease 67-68 until further orders–order follows Panchayat Raj"

(2) EXPRESS TELEGRAM

B D O, Sankhavaram

"Stay further action on the sale Eleswaram market lease 67-68 until further orders–order follows '

మళ్లీ అదే B D.O గారికి ఇంకొక telegram ఇచ్చారు మొత్తం మూడు టెలిగ్రాములు ఇచ్చి ఆ విధంగా ఆ పాటలో interfere అయినారు. Interefere కావడంవలన, sealed tenders పిలవడానికి జిల్లా కలెక్టరు అనుమతించినప్పటికీ, ఆ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుకు తక్కువ పాటకు ఇప్పించినట్లయితే, అతను లోపాయికారిగా మళ్లీ resale చేసుకొని లాభము పొందడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో అతనికి ఇవ్వడం కోసం ఈ పంచాయితీ రాజ్ మినిస్టరుగారు దానిలో interfere అయిన కారణంవలన ఆ పాట ఆగిపోయింది తరువాత దానికి పట్టిన సంగతి ఏమిటంటె పంచాయితీ సమితిప్రెసిడెంటు, B D.O Extension officers, V L.Ws. వాళ్లందరు కలిసి, ప్రతివారము అక్కడ market లో దుకాణాలకు తిరిగి వసూలు చేస్తున్నారు. సమితి ప్రెసిడెంటు వగైరా అంతా కక్షగా వసూలు చేస్తున్నారు. ఆ విధంగా వారు వసూలు చేస్తూ ఉన్నమూలంగా ఆదాయం బాగా వస్తుంది, కాని సమితి సిబ్బంది మాత్రం ఆ సంతలో వసూలు చేసే నిమిత్తం ఉపయోగపడినారు, మిగతా కార్యక్రమాలలో పాల్గొన లేకుండా పోతున్నారు, ఈ మంత్రిగారు ఈ రకంగా interefere అయిన కారణం వలన, తదుపరి ఇంకొక auction లో అంటె తూర్పు గోదావరి జిల్లాలో కత్తిపూడు సత్రం భూమి అని రమారమి 500 ఎకరాలు పల్లపుభూమి ఉన్నది. ఈ పల్లపు భూమికి కూడా వెనుక ఈ పంచాయితీరాజ్ మినిస్టరు గారు అక్కడ Chairman గా ఉండినప్పుడు తక్కువ పాటకు ఒక గ్రూపుకు confirm చేశారు 28 వేలకు అదే భూమి గురించి 6 సంవత్సరములు అయిపోయిన తరువాత మరల ఆ tenant వెళ్లిపోను అంటె మళ్లీ ఇంకొక పార్టీకి ఇప్పించి ఆ పార్టీద్వారా లాభం పొందుతాము అనే ఉద్దేశంతో వెంటనే stay vacate చేయించి, కొత్త పాట పెట్టమని order వేయించారు కొత్త పాట పెట్టమని order వేయించి చెప్పుడు. 32 వేలకు పాటలో ఒక అసామి, మంత్రిగారికి అభిమానులు, ఒక మనిషి పాడితే, మిగతా వాళ్ళు ఎవరు పాటకు వెళ్లకుండా నిరోధించే ఏర్పాటు చేశారు. లోపాయకారిగా, రెండుసార్లు పాట అయినప్పటికీ కూడా ఎవరూ రాలేక పోయినారు. కాని మా జిల్లా పరిషత్తు Chairman దై పలుకుబడి గలిగిన మనిషి కావడంవలన, దానికి రావలసినటువంటి ఆదాయము నిరాభట్టలేకుండా పోతున్నామని

విచారించి, మొత్తం ఈ భూములన్నిటికి కూడా మరల ఎక్కువ డబ్బు రాబట్టించాలని మళ్లీ మాతో చెప్పించి tenders పిలచారు ఆ tenders పిలవడంలో ఎక్కువ డబ్బు రాబట్టడానికోసం మేము కూడా ప్రయత్నం చేశాము ఈలోగా అప్పుడే మంత్రి గారు 2,3 సార్లువచ్చేశారు ఆ గ్రామానికి Secretary చేత note put up చేయించారు chairman కు, ఏమని, confirm చేయమని చెప్పి Confirm చేయమని చెప్పితే, secretary తో మాట్లాడుతాను అని ఆ note మీద అతను సంతకం పెట్టకుండా పంపించి వేశారు తదుపరి, tenders పెట్టించారు అప్పుడు 32 వేలు పాడినటు వంటిది 57 వేలకు పెరిగిపోయింది ఆ 57 వేలు కూడా చాలదని చెప్పి మళ్లీ పార్టీని లేవదీసి ఎక్కువ ఆదాయం రాబట్టే ఉద్దేశంతో tenders పిలిస్తే 74 వేల రూపాయల వరకు పాట పెరిగింది అది 4వ తేదీ మధ్యాహ్నం కత్తిపూడిలో జరిగింది. నాకు నిన్న ఉదయం telephone వచ్చింది 32 వేల రూపాయలకు, ఒక గ్రూపుకు ఇప్పించాలి అని లోపాయికారిగా, కుట్రకు ప్రయత్నం చేస్తే, దానిమీద chairman ధైర్యము బూని ఎక్కువ ఆదాయం రాబట్టాలని ప్రయత్నం చేస్తే, 32 వేల మీద 42 వేలు ఎక్కువ వచ్చింది. అంటె 74 వేలకు వచ్చి ఒక level లో పాట స్థిరమైంది. అది ఇంకా confirm చేయలేదు ఇంకా ఎంత వస్తుందో చెప్పలేము అందుకోసం ఏమిటంటె, మా మంత్రిగారు మా జిల్లాకు వచ్చి అన్ని విషయాలలో పాల్గొంటున్నారు. అంతేకాకుండా ఈ మంత్రిగారు మా కిర్లంపూడిలో ఉన్న జిల్లా పరిషత్తు High school గురించి కొన్ని transfers చేయించారు. ఏమిటి transfers అంటె 1966 జులై, ఆగస్టు నెలలో ఇద్దరు మాష్టర్లు ఎప్పుడు school కు రాకుండా salaries తీసుకొంటారని, ఈ మంత్రి గారి పిల్లలతో తిరుగుతున్నారనే ఉద్దేశంతో, అక్కడ పంచాయితీ రాజ్ వ్యవహారాలలో పాల్గొంటున్నారు అనే ఉద్దేశంతో పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు పెట్టిన petition పైన జిల్లా పరిషత్తు Chairman గారు transfer చేశారు అంతేకాకుండా ఇంకొక Head master ను కూడా transfer చేసినారు మిగతా schools కు పనికిరాని ఆ master ను మా school కు వేసినారు chairman గారు, ఈ Headmaster policy ఏ విధంగా ఉన్నదంటె, 1966 జులై, ఆగస్టు మొదలుకొని 67 జూన్ వరకు, school teacher ఎవరైనా 5 నిమిషాలు late గా వస్తే, gate వేయించి strict గా discipline పెట్టి, explanation call for చేసి కఠినమైన చర్య తీసుకొంటున్నారు. పిల్లవాళ్ళ చదువు ఏ విధంగా ఉన్నదంటె మా కిర్లంపూడి జిల్లా పరిషద్ High School స్థాపించిన తరువాత ఎప్పుడూ లేనంత development వచ్చింది. కారణం ఏమిటంటె, S.S.L.C. లో 70 percent students Pass అయినారు. అంతకుముందు ఎప్పుడూ 47 percent కు దాటలేదు, ఇదంతా recorded evidence ఆ మాష్టరుగారు చేసిన పొరబాటు గత 3 సంవత్సరాల క్రితం, ఈ మంత్రిగారు, జిల్లా పరిషత్తు Chairman గా ఉన్నప్పుడు ఒక Y వీరరాజు అనే ఒక అసామిని జిల్లా పరిషత్తు బంట్రోతుగా appoint చేసి అక్కడ నుంచి కిర్లంపాడు High School కు transfer చేశారు. Transfer ఎందుకు చేశారంటే, వారి ఇంటిలో వెట్టిచాకరీ చేయించుకొనడం కోసం అతనిని transfer చేసి, సుమారు 3½ సంవత్సరములనుంచి రాత్రింబగళ్లు వీరి ఇంటిలోనే పెట్టుకొని వాడుకొంటున్నారు. ఈ కొత్త

Head-master వచ్చిన తరువాత working hours లో నీవు బయటికి వెళ్లడానికి వీలు లేదు, school అయిపోయిన తరువాత చేసుకోవచ్చు నేను వద్దనను అని ఆంక్ష పెట్టేటప్పటికీ ఆ Headmaster మంత్రిగారి కోపమునకు గురిఅయ్యె ఆయన జూన్ 21 తేదీన సెక్రటరీగారితో మంత్రిగారు చెప్పి ఆయనను అక్రమంగా transfer చేయించారు. అంతే కాకుండా ఇంకొక ఇద్దరు teachers ప్రజలను పార్టీలోపెట్టి పంచాయితీ బోర్డు elections లో పాల్గొనిన master ను Chairman transfer చేస్తే, ఇప్పుడు సెక్రటరీగారి చేతిలో powers ఉన్నాయని చెప్పి ఈ మధ్య రఫాదఫా 4, 5 సార్లు వచ్చినప్పుడు, సెక్రటరీగారిని వెంట పెట్టుకొని ఆ teachers ను మళ్లీ యధావిధిగా కిర్లంపూడి school లో వేయించారు. ఇప్పుడు కొత్తగా కిర్లంపూడు school కు ఈవేళ transfer చేయించిన Headmaster యొక్క చరిత్ర ఏమిటి అంటె, 65–66 సంవత్సరంలో 4 వేల రూపాయలకు Audit objection వచ్చింది, కొంత డబ్బు కొట్టే మనిషి అతను, అతనిని తిరిగి అక్కడే వేయించేశారు. ఈ రకంగా ఆ school teachers విషయంలో మంత్రిగారు ప్రవర్తిస్తున్నారు. అంతే కాకుండా, కత్తిపూడి నుంచి 8 మైళ్లు దూరముగల ఒక రోడ్డుకు లక్ష అయిదువేల రూపాయలకు estimate చేయబడింది. ఆ రోడ్డు పనిని మంత్రిగారి తాలూకు బంధువులు ఒక ఆయన contract తీసుకొని, specification ప్రకారంగా ఆ work చెయని పరిస్థితులలో ఆ జిల్లా కలెక్టరుకు, జిల్లా పరిషత్తు Chairman గారికి, Executive Engineer కు నేను Complaint ఇచ్చాను, దానితో Chairman గారు Executive Engineer వీళ్లు ఆ చేసిన road work అంతా కూడా చూచి, అది గుర్తించి 12 వేలు, 14 వేలు రూపాయలు బిల్లు cut చేశారు. ఆ cut చేసిన కారణం వలన, అది contractor కు లభించాలనే ఉద్దేశంతో దరిమిలా Superintending Engineer గారిని ఈ పంచాయత్‌రాజ్ మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు వెళ్లి చూచి estimate revise చేయమని ఏదో కారణం చూపించి కాస్త road వెడల్పు అయినా పెట్టి revise చేసి పంపమన్నారు. ఆ estimate proposal అన్ని ఇప్పుడు కూడా Department లో ఉన్నాయి లక్ష అయిదువేలకు ఇచ్చిన work specification ప్రకారం చేయకపోతే 12 వేలు, 14 వేలు తెగగోసేస్తె ఆ బిల్లులో Executive Engineer అదే contractor కు మళ్లీ revise చేయడంకోసం Superintending Engineer పంపించి revise చేసే proposals పంపించారు. ఈ రకంగా పంచాయతీరాజ్ మినిస్టరుగారు ఆ రోడ్డు వ్యవహారంలో అలా పనిచేశారు. అంతే కాకుండా వీరు Road Transport meeting లో జిల్లా కలెక్టరుగారిని, మిగతా మెంబర్లును influence చేసి వీరి అల్లుడిగారికి బస్సు రూటు ఒకటి ఇప్పించారు. [illegible] area లో అల్లుడుగారు ఈ bus route తో satisfy అయి ఊరుకొన్నారా [illegible], వీరి దగ్గర పని చేస్తున్న గోపాల్ అనే ఆయన ఒకరు ఉన్నాడు. [illegible] L.D.C. గా పనిచేస్తూ జిల్లా పరిషత్ Chairman కు P.A. గా వచ్చాడు. వచ్చిన తరువాత [illegible]గా 30 వేల రూపాయల బంగళా కాకినాడలో కట్టాడు. తదుపరి ఆయన [illegible] పేరుతో ఒక bus route వారికి కూడా ఇప్పించారు. ఈ P.A. గారి [illegible] contracts [illegible] ఇంజనీర్లను దబాయించి బిల్లులు pass చేయించుకొని [illegible] సంపాదించు కొంటున్నాడు. మంత్రి

గారి దయవల్ల ఇటువంటి న్యాయం జరుగుతుందంటె ఒక విధంగా ఆలోచిస్తే సంతోషం, ఇంకొక విధంగా ఆలోచిస్తే ఎక్కువ బాధ్యతగల శాఖను వీరికి అప్ప జెప్పారు ఈ శాఖలో ఇంక ఇటువంటివి వస్తాయనే ఒక భయముతో ఈ విషయా లన్నీ సభముందు పెడుతున్నాను అంతే కాకుండా మంత్రిగారు B A. pass అయినారని, సత్యాగ్రహంచేసి జైలుకు వెళ్లారని పత్రిక విలేఖరులు papers లో వేయడం చాలా సార్లు చూశాను కాని ఈ రెంగా అబద్దమే B A pass అయి ఉన్నట్లయితే ఆయన Degree Certificate produce చెస్తే చూచి సంతోషిస్తాను. కాని Intermediate pass అయి B A చదువు incomplete చేసిన వ్యక్తి ఆయన. అదే రకంగా సత్యాగ్రహం వారు చేయలేదు, జైలుకు వెళ్ల లేదు కాని పత్రికా విలేఖరులు papers లో మరీమరీ వేసి పొగడుతున్నప్పుడు, ఆయన అది contradict చేస్తూ ఒక statement ఒకసారి అయినా ఇచ్చినట్లయితే, మిగతావారు మోసపోయి ఉండేవారు కాదు ఈ రకంగా అన్నీ తెలిసి కూడా తెలియనట్లుగా తమాషా చూస్తూ ఈ బ్రహ్మానందరెడ్డిగారి రాజ్యంలో ఒక బలమైన శాఖను పుచ్చుకొని 4 కోట్లు, 60 లక్షలు ...

ఒక గౌరవ సభ్యుడు :— అధ్యక్షా, point of order ఇది మంత్రిగారిని వ్యక్తిగతంగా విమర్శించడమా లేక పంచాయతీరాజ్‌ను విమర్శించడమా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—మంత్రిగారి మీద వ్యక్తిగతంగా allegations ఉన్నాయి

మిస్టర్ చైర్మన్ :— ఇది కొంత trickish గానే కన్పడుతూందనుకోండి, కాని మంత్రిగారు direct గా వారు Panchayat Raj కు responsible గనుక అటువంటి విషయాలు మాట్లాడకూడదని చెప్పే అధికారము నాకు ఉన్నదా అని నాకు సందేహంగా ఉన్నది.

ఇరిగేషన్ మంత్రి (శ్రీ ఎస్. సిద్దారెడ్డి ):— ఏదైనా transfers గురించి చెప్పండి. Headmaster గురించి చెప్పండి గాని ఆయన B. A. pass అయ్యారా, లేకపోతే జైలుకు పోయారా అని ఇవన్నీ ఎందుకు ? ఇవి ఏ సందర్భంలో వచ్చాయి......

మిస్టర్ చైర్మన్ :—మంత్రిగారికి ఈ Panchayat Raj తో సంబంధం ఉన్నంతవరకు చెప్పండి. ఈ Panchayat Raj కు సంబంధించి మంత్రిగారి చర్యలు చెప్పవచ్చు కాని వ్యక్తిగతంగా మిగిలిన విషయాలన్నీ దీంట్లో చెప్పడం బాగుండదేమో అని మనవిచేస్తున్నాను ఇది వారిమీద no confidence motion కాదు కదా ! కనుక పంచాయితీరాజ్‌కు సంబంధించిన విషయాలన్నీ చెప్పండి

శ్రీ పి. వి కె రావు —మంత్రిగారు సభలో ఉండాలికదరడి. ఆయనకేదా అడగవలసినటువంటిది. ఆయనకు సంబంధించిన విషయాలు ఆయన direct గా అడగవచ్చుకదండి.

శ్రీ ఎస్, సిద్దారెడ్డి :—మంత్రిగారు ఉదయం 8 గంటల నుండి ఇక్కడ కూర్చొన్నారు. ఇక్కడ ఈ సభలో 287 మంది సభ్యులు, ఉన్నారు. ఇంతమంది మాట్లాడేటప్పుడు మంత్రిగారు అంతసేపూ ఇక్కడ ఉండాలని ఆశించడం అంటె అది ఎంతవరకు సత్యమో మీరే చెప్పాలి. వారు లేనప్పుడు, ఎవరో ఒక మంత్రిఉంటారు

మిస్టర్ చైర్మన్ —నా కంటె తెలియనుకోండి నేను క్రొత్తవాణ్ణి. కాని మంత్రిగారు ఒకరుఉండెచాలు. Cabinet ను represent చేయడానికి ఈ debate లో పడిపోతే time అయిపోతుంది. కాబట్టి మీరు చెప్పదలచుకొన్నదేదో చెప్పండి, time అయిపోతున్నది

శ్రీ ఎం. వీరరాఘవరావు —తదుపరి ఈ పంచాయితీరాజ్ Demand ను ప్రతిపాదిస్తూ మొత్తం దేశంలో 300 Blocks ఉన్నాయని, 44 Blocks పూర్తిగా అభివృద్ధి చెందినాయనన్ని సాధారణ పరిస్థితులలో 142 Blocks ఉన్నాయనన్నీ, వెనుకబడినవి 107 Blocks ఉన్నాయనన్నీ వారి రిపోర్టులో చెప్పారు. అభివృద్ధి చెందిన 44 Blocks గురించి, ఈ వేళ మనము సిబ్బందిని ఎక్కువగా పెట్టుకొని డబ్బు వారికి ఇవ్వలేని పరిస్థితులలో, అభివృద్ధిచెందిన Blocks లో ఈ wastage ని అరికట్టడానికోసం ఈ 44 Blocks తాలూకు ఆ ఇచ్చే డబ్బు ఏమైన development works కు ఖర్చుపెడుతూ ఈ Blocks ను రద్దుచేస్తే బాగుంటుందేమో అనేది సభ వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అభివృద్ధి ఇంక ఆ Blocks లో అక్కడ అవసరంలేదు అంతేకాకుండా తూర్పుగోదావరి జిల్లాలో పెద్దాపురం తాలూకాకు సంబంధించి రెండు బ్లాక్కు ఉన్నాయి. ఒకటి రంగూన్‌పేట Block, రెండవది పెద్దాపురం Block రెండూ ఒకే తాలూకాకు చెందిఉన్నాయి. 64 సంవత్సరంలో గవర్నమెంటు వేసిన ప్రకటన ఏమిటంటె, తాలూకా అంతా ఒక బ్లాకు చేస్తామని, Taluk Office, Block headquarters ఒకేచోట పెడతామని ప్రకటనచేసి, తదుపరి fail అయినారు. ఇప్పటికైన ఈ రెండు Blocks ను కలిపి ఒక Block గా చేస్తే దుబారా తగ్గుతుందేమోననే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అంతేకాకుండా protected water supply schemes గురించి, 58 తెలంగాణాలో ప్రారంభించి, ఇప్పటికి రెండు స్కీములు మాత్రం పూర్తిచేసామని మంత్రిగారు statement లో చెప్పారు. 58 ప్రారంభించడం ఏమిటి, 2 మాత్రం ఇప్పటికి పూర్తికావడం ఏమిటి! కేవలం contractors వగైరా పెద్దలమధ్య ఈ schemes నలిగిపోతూ ఉంటె, అక్కడ ఉన్న జనము మంచినీళ్ళ లేక రోజురోజుకు బాధపడుతూ ఉండవలసిందేనా! ఇదీ రామరాజ్యం పంచాయితీరాజ్యమండి. ఈ సందర్భంలో protected water supply scheme ఒకటి మా కిర్లంపూడి పంచాయితీ ఇదివరలో three years back చేసి 18 వేలు రూపాయలు material, టాంకులు, పంపులు వగైరా ఆ కిర్లంపూడి పంచాయితీలో ధర్మ ఫలించారు. ఆ material అంతా తుక్కుపట్టి పోతున్నది. ఇప్పుడు still over works క్రింద ఆ work take up చేయ లేదు. ఇప్పుడైనా ఆ work take up చేయడం చాలా అవసరమనేది ప్రభుత్వ దృష్టికి తీసుకొని : గ్రామాల్లోను పంచాయితీ సమితులలో, జిల్లాపరిషత్తులలో, ముఖ్యంగా transfers గురించి చాలామంది సభ్యులు చెప్పారు. ఈ transfers

పూర్వంవలె Education శాఖలో D E.O level-లో ఉన్నట్లయితే చాలా గౌరవంగా ఉంటుందేమో. అంతకు మినహా మనము ఇది వారిచేతిలో, వీరిచేతిలో పెట్టి party ప్రయోజనాలకోసం. ఈ సంఘాల ద్వారా, చిన్న నౌకరీ చేసుకొంటున్న Teachers ను వగైరా బాధపెట్టడం ఎట్టి పరిస్థితులలోను కూడా ప్రభుత్వానికి శ్రేయోదాయకం కాదు అని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ పంచాయితీరాజ్ మంత్రి గారు, వారి సోదరులు తూర్పుగోదావరి జిల్లాలో ఈ ప్రభుత్వ వ్యవహారాలలో కలుగజేసుకొని ప్రజానీకానికి అనేక రూపాలలో నష్టంకలుగజేస్తున్నారు కాబట్టి, వీటన్నింటికి రుజువులు, సాక్ష్యాలు, ఆధారాలు ఉన్నాయి కాబట్టి ఇకముందైనా ఈ శాఖను వీరి దగ్గరనుంచి తప్పించి ఇంకొకరికి ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని నేను కోరుతూ ఇటువంటి అరాచకాలు, అన్యాయాలు జరగకుండా వారికి నాయకుడు అనే పేరు అప్రతిష్టపాలు కాకుండా చేసుకోవాలని, ప్రజాక్షేమంకోసం న్యాయం నూటికి నూరుపాళ్లు జరిగేలాగా కృషిచేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

The House then adjourned till Half-past eight of the clock on Friday, the 7th Feb. 1967.